ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విశాఖపట్నం : fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

24-10-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 262 పేజీలు: 16 వెల: 6.50

ఆసియాన్ సదస్సుకు వెళ్లని ప్రధాని
బీహార్‌లో విపక్ష కూటమి సిఎం అభ్యర్థిగా తేజస్వి 5లో



## నవంబరు 1 నుంచి డిడిఒ కార్యాలయాలు

### పంచాయతీ పాలనలో పలు సంస్కరణలు: డిసిఎం పవన్

**విజయవాడ, అక్టోబరు 23,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ పాలనాపరమైన సంస్కరణలు తీసుకువచ్చామని, వాటి ఫలాలు ప్రజలకు సక్రమంగా అందించే బాధ్యత ఉద్యోగులపై ఉందని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో ప్రభుత్వం తీసుకుని వచ్చిన నాలుగు అంచెల వ్యవస్థ మంచి ఫలితాలను ఇచ్చే దిశలో ఉండాలన్నారు. నవంబరు 1నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రాంతీయ అభివృద్ధిఅధికారులు (డిడిఒ) కార్యాలయాలు ప్రారంభించాలని ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం పంచాయతీరాజ్ ఉన్నతాధికారులతో ఉపముఖ్యమంత్రి సమావేశమయ్యారు. క్లస్టర్ విధానంరద్దుచేసి 13,351 గ్రామ పంచాయతీలను స్వతంత్ర యూనిట్లు చేయడం ద్వారా గ్రామీణులకు మెరుగైన సేవలు అందించే వెసులు బాటు తీసుకువచ్చామని డి.సిఎంచెప్పారు. పల్లెల్లో కనీస మౌలిక వసతుల కల్పనకు >>2

## పెట్రో కెమికల్ రంగంలో
# పెట్టుబడులు పెట్టండి

### అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులతో సిఎం చంద్రబాబు

### దక్షిణాసియాకు చేరువలో వ్యూహాత్మక ప్రాంతంగా ఎపి



గురువారం అబుదాబిలో ఎడిఎన్‌ఒసి గ్లోబల్ ట్రేడింగ్ ప్రతినిధి అహ్మద్ బిన్ తలిత్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణాసియాకు చేరువగా సుదీర్ఘ సముద్ర తీర ప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్... ఇంధన రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు అత్యంత అనుకూలమని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ రంగంలో పెట్టుబడులకు ఎపిలో విస్తృతంగా అవకాశాలు ఉన్నాయని అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులకు వివరించారు. యూఎఇ పర్యటనలో భాగంగా రెండో రోజు గురువారం అబుదాబీలో అల్ మైరాహ్ ఐలాండ్‌లోని ఎడిజిఎ స్క్వేర్‌లో ఎడిఎన్‌ఒసి గ్లోబల్ ట్రేడింగ్ ప్రతినిధి అహ్మద్ బిన్ తలిత్‌తో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. ఈ భేటీలో పెట్రోకెమికల్, ఇంధన, ఎల్ఎన్‌జి, గ్యాస్ ప్రాసెసింగ్, పోర్ట్ లాజిస్టిక్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అవకాశాలు గురించి చర్చిం చారు. కృష్ణపట్నం, మచిలీపట్నం, రామాయపట్నం, కాకినాడ వంటి పోర్టుల సమీపంలో పెట్రోకెమికల్, ఎనర్జీ రంగాల పెట్టుబడులకు అనువుగా ఉంటాయని సిఎం అన్నారు. ఎడిఎన్ఒసి- ఆంధ్రప్రదేశ్ మధ్య సాంకేతిక సహకారం పైనా స్పష్టమైన రోడ్‌మ్యాప్ సిద్ధం చేయాలని భేటీలో ఇరువురు నిర్ణయించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' దశను దాటి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' దిశగా వేగంగా సాగుతోందని తెలిపారు. రాష్ట్ర >>2

### ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలు కూడా ముందంజ 2లో



కృష్ణాజిల్లాలో గురువారం కురిసిన భారీ వర్షాలకు నీటమునిగిన పంట పొలాలు

## వర్షాలపై అప్రమత్తం

### దుబాయ్ నుంచి పరిస్థితిని సమీక్షించిన సిఎం చంద్రబాబు

### నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు రూ. 2 కోట్ల అత్యవసర నిధులు మంజూరు, మిగిలిన జిల్లాలకు రూ. కోటి సాయం

**విజయవాడ అక్టోబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై దుబాయ్ నుంచి సిఎం చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షప్రభావిత జిల్లాలు నెల్లూరు, ప్రకాశం, కడప, తిరుపతి, అన్నమయ్య తదితర జిల్లాల పరిస్థితిపై మంత్రులు, సీఎస్, కలెక్టర్లు, ఆర్టిజీఎస్అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాల్లో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ >>2

## పలు జిల్లాలు అతలాకుతలం

**విజయవాడ,అక్టోబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి బంగాళాఖాతంలో సుస్పష్ట అల్పపీడనం కొనసాగుతోంది. 12 గంటల్లో క్రమంగా బలహీనపడి అల్పపీడనంగా మారే అవకాశముంది. అండమాన్ సముద్ర తీరంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. 24 గంటల్లో రాష్ట్రంలో అతిభారీ వర్షాలు కురిసే అవకాశముంది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వాతావరణశాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కర్నూలు జిల్లాలతో పాటు యానాంలో ఆకస్మిక వరదలు వచ్చే >>2



## రాష్ట్రమంతా నకిలీమద్యం దందాయే

### బాలకృష్ణ మద్యంతాగి అసెంబ్లీకి వచ్చారు: మాజీ సిఎం జగన్

**విజయవాడ, అక్టోబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో నకిలీ మద్యం దందా వ్యవస్థీకృతమైందని మాజీ సిఎం వైఎస్ జగన్ విమర్శించారు. తాడేపల్లిలోని జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నకిలీ మద్యం కేసులో నిందితుడుగా ఉన్న టిడిపి నాయకుడు జయచంద్రారెడ్డిని ఇప్పటివరకు ఎందుకు అరెస్ట్ చేయలేదని సీఎం చంద్రబాబు నాయుడుని ప్రశ్నించారు. పరవాడ, పాలకొల్లు, నెల్లూరు వంటి ప్రాంతాలలో నకిలీ మద్యం తయారీ జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీ చిన్నపాటి పరిశ్రమగా మారిందని ధ్వజమెత్తారు. ఇలా వ్యవస్థీకృతంగా వ్యాపారం చేయడం చంద్రబాబుకే సాధ్యమని ఆరోపించారు. ఈ విషయాన్ని తప్పుదోవ పట్టించడానికి >>2



## సుప్రీం సిజెగా జస్టిస్ సూర్యకాంత్!

### నవంబరు 23న జస్టిస్ గవాయ్ రిటైర్మెంట్, నియామక ప్రక్రియ ప్రారంభించిన కేంద్రం

**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌గా జస్టిస్ సూర్య కాంత్ నియమితులు కానున్నారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎంపిక ప్రక్రియను ప్రారంభించింది. తదుపరి చీఫ్ జస్టిస్ పేరును సిఫారసు చేయమని కోరుతూ సిజెఐ జస్టిస్ గవాయ్‌కు కేంద్రం లేఖ రాసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. సంప్రదాయకంగా, ప్రస్తుత సిజెఐ 65 యేళ్లు నిండినప్పుడు పదవీ విరమణ చేయడానికి దాదాపు నెల ముందు తదుపరి సిజెఐ ఎంపిక ప్రక్రియ ప్రారంభిస్తారు. అందులో భాగంగానే తాజాగా సిజెఐ జస్టిస్ గవాయ్‌కు కేంద్ర న్యాయ >>2



24-10pg2exHMNWJQE.qxd:24-10pg2exHMNWJQE.qxd 1/1/02 6:29 AM Page 1






గురువారం అబుదాబిలో లులు గ్రూపు ప్రతినిధులతో భేటీ అయిన సిఎం చంద్రబాబు

# ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలు కూడా ముందంజ

## అబుదాబి పారిశ్రామికవేత్తలతో సిఎం చంద్రబాబు

**విజయవాడ, అక్టోబరు 23. ప్రభాతవార్తప్రతినిధి:** ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని ఏపి సిఎం చంద్రబాబునాయుడు కోరారు. యూఏఇలోని రెండోరోజు పర్యటనలో భాగంగా సిఎం చంద్రబాబు అబుదాబిలోని వివిధ పారిశ్రామికవేత్తలతో వన్ టూ వన్ సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టడానికి ఏయే ప్రాంతాలు అనుకూలంగా ఉంటాయనే అంశాలను పారిశ్రామికవేత్తలకు వివరించారు. ఫుడ్ ప్రాసెసింగ్, ఎనర్జీ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. అపెక్స్ ఇన్వెస్ట్మెంట్స్, మస్దార్, అగ్తియా గ్రూప్, లులు గ్రూప్ వంటి సంస్థలకు చెందిన ప్రతినిధులతో సిఎం చంద్రబాబు విడివిడిగా భేటీ అయ్యారు. ఎనర్జీ రంగంలో పెట్టుబడులు పెట్టాలని అపెక్స్ ఇన్వెస్ట్మెంట్ ఛైర్మన్ ఖలీఫాఖౌరీ, మస్దార్ సిఇఒ. మొహమ్మద్ జమీల్ అల్ రమాహినీ ముఖ్యమంత్రి కోరారు. విశాఖలో అతి పెద్ద గూగుల్ డేటా సెంటర్ వస్తున్న నేపథ్యంలో గ్రీన్ ఎనర్జీపై ఫోకస్ పెట్టామని అపెక్స్, మస్దార్ సంస్థల ప్రతినిధులకు సిఎం వివరించారు. ఇక క్వాంటం బ్యాటరీ స్టోరేజ్ రంగంలో పెట్టుబడులపై అపెక్స్ ప్రతినిధులు చర్చించారు. సూపర్ కెపాసిటర్ రంగంలో పేరొందిన అపెక్స్ సంస్థను ఆ రంగంలో పెట్టుబడులు పెట్టాలని సిఎం ఆహ్వానించారు. ఏపీలోని సూపర్ కెపాసిటర్ ఉత్పత్తులను రాష్ట్రానికి పంపాలని అపెక్స్ ప్రతినిధులను సిఎం కోరిన మీదట.. సూపర్ కెపాసిటర్ ప్రొడక్టులను పంపేందుకు అపెక్స్ ప్రతినిధులు అంగీకరించారు. ఇక ఆతిథ్య రంగంలోనూ పెట్టుబడులు పెట్టాలని ఎపెక్స్ సంస్థను సిఎం ఆహ్వానించారు. సౌర, పవన, గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టాలని మస్దార్ సిఇఒను చంద్రబాబు ఆహ్వానించారు. ఇక అగ్తియా గ్రూప్ సిఇఒతో సల్మీన్ అలమేరీ, లులు గ్రూప్ ఛైర్మన్ యూసఫ్ అలీతో జరిపిన వేర్వేరు భేటీల్లో ఫుడ్ ప్రాసెస్ రంగంలో పెట్టుబడులు పెట్టాలని ఆ రెండు సంస్థలను సిఎం ఆహ్వానించారు. ఎపిలో కోకో ఉత్పత్తి బాగుంటుందని... తమ దగ్గర చాక్లెట్ పరిశ్రమ పెట్టే అంశంపై ఆలోచన చేయాలని ముఖ్యమంత్రి అగ్తియా గ్రూప్‌కు సూచించారు. అలాగే గల్ఫ్ దేశాల నుంచి పారిశ్రామిక వేత్తలను తీసుకుని విశాఖ పెట్టుబడుల సదస్సుకు రావాలని సిఎం ఆహ్వానించారు.

# నవంబరు 1 నుంచి డిడిఓ కార్యాలయాలు

>> ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పంచాయతీలు, గ్రామీణాభివృద్ధికి నిధులు సమకూరుస్తున్నామని తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులతోపాటు పంచాయతీలు ఆర్థిక స్వయం ప్రతిపత్తి సాధించే విధంగా సరికొత్త ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. నిధులు సమకూర్చడంలోను, పాలనాపరమైన సంస్కరణల్లోనూ కూటమి ప్రభుత్వం ఎంతో సానుకూల దృక్పథంతో ఉందన్నారు. ఆ ఫలితాలు ప్రజలకు చేర్చి పల్లెల అభివృద్ధిలో ఉద్యోగులు క్రియాశీలక బాధ్యత తీసుకోవాలన్నారు. నిధుల వినియోగం, పాలన సంస్కరణల అమలుపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు సమీక్షలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. పల్లె పండగ 2.0 ద్వారా గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి ప్రణాళిక అందించాలని ఆదేశించారు. గ్రామీణ ముఖ చిత్రం మారే విధంగా పంచాయతీరాజ్ వ్యవస్థలో ప్రతిపాదిత అంశాలు అమలు కావాలన్నారు. శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ పిడుగు హరిప్రసాద్, పంచాయతీరాజ్ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# నకిలీమద్యం దందాయే

>> వివిధ రకాల ఆరోపణలు చేయడం, తప్పుడు విచారణ చేయడం, సాక్ష్యాలను సృష్టించడం, ప్రలోభపెట్టడం అలాంటివి పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఫేక్ చాట్లను సృష్టించి జోగి రమేష్‌పై ఆరోపణలు చేస్తున్నారని ఆక్షేపించారు. తనకు నిందితుడితో సంబంధం లేదని, ఆ చాట్లు అబద్ధమని తన దగ్గర ఉన్న రెండు ఫోన్లలో చాట్లను బహిరంగంగా చూపించారని తెలిపారు. సిబిఐకి అప్పగిస్తే నిజాలు తెలుస్తాయని, అది చేయకుండా సిట్ వేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. నకిలీ మద్యం వెనక ఉన్నది టిడిపి ఇన్‌ఛార్జ్. ఆయన గత ఎన్నికల్లో పోటీ కూడా చేశారు. మరో వ్యక్తి జనార్దనరావు. మరో వ్యక్తి సురేంద్రనాయుడు. వీరంతా ఒక మాఫియా. వారు గత ఎన్నికల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం కూడా చేశారు. ఇదే జనార్దనరావు విదేశాల్లో ఉండి, రెండు రోజుల్లో వచ్చి రెండు రోజుల్లో లొంగిపోతానని ఎల్లో మీడియాలో ముందే ఊదరగొట్టారు. ఆయన వచ్చిన తర్వాత ఆయనతో ఒక వీడియో రిలీజ్ చేయించారు. అది తాను రెండేళ్ళ నుంచి దందా చేస్తున్నట్లు, దాని వెనక వైయస్సార్సీపి నాయకుడు ఉన్నట్లు దుష్ప్రచారం చేశారు. ఇంకా జయచంద్రారెడ్డి వైయస్సార్సీపి నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రధాన అనుచరుడని ప్రచారం చేశారు. ఇంకా మరో అడుగు ముందుకేసి, నకిలీ మద్యం మూలాలు ఆఫ్రికాలో ఉన్నాయంటూ ఎల్లో మీడియాలో దుష్ప్రచారం చేశారు. జనార్దనరావుతో వీడియో రికార్డు చేసి, దాన్లో జోగి రమేష్ పేరు చెప్పించారు. నకిలీ మద్యం గుర్తించిన తర్వాత ఎన్ని షాపుల్లో దాడి చేశారు. ఎక్కడెక్కడ నకిలీ మద్యం గుర్తించారు? జనార్దనరావు విదేశం నుంచి వస్తున్నాడని ముందే తెలిసినా, అక్కడే ఎందుకు ఆయన్ను అరెస్టు చేయలేదు..ఇక్కడికి వచ్చిన జనార్దనరావు వీడియోలో ఎలా మాట్లాడారు? అది బయటకు ఎలా వచ్చింది? ఇంకా తన ఫోన్ పోయిందని అదే జనార్దనరావు చెప్పారు. మరి ఏ ఫోన్లో ఆయన రికార్డు చేశారు? వాట్సాప్ చాటింగ్‌ను ఎలా బయటపెట్టారు? నకిలీ మద్యం ఫ్యాక్టరీ ఈనెల 3న బయట పడింది. ఇప్పటికే 20 రోజులు గడిచాయి. అయినా మీ పార్టీ అభ్యర్థి, గత ఎన్నికల్లో పోటీ చేసిన, ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న జయచంద్రారెడ్డిని ఎందుకు అరెస్టు చేయలేదు? ఆయన పాస్‌పోర్టు ఎందుకు సీజ్ చేయలేదు? రెండేళ్ల నుంచి అదే జయచంద్రారెడ్డి నకిలీ మద్యం తయారు చేస్తున్నాడని అంటున్నారు కదా? మరి అలాంటప్పుడు ఎందుకు ఆయన్ను గత ఎన్నికల్లో తంబళ్లపల్లిలో పెద్దిరెడ్డిగారి తమ్ముడు ద్వారకానాథ్‌రెడ్డిపై ఎలా నిలబెట్టారు? అదే జయచంద్రారెడ్డి తన ఎన్నికల అఫిడవిట్లో తనకు ఆఫ్రికాలో డిస్టిలరీలు ఉన్నట్లు చెప్పారు. మరి ఆ విషయం ఎందుకు రాయడం లేదు? అమలాపురం, అనకాపల్లి జిల్లా పరవాడ, పాలకొల్లులో దొరికిన నకిలీ మద్యం ఎవరిది? ఇంకా ఏలూరు జిల్లాకు చెందిన టిడిపి నాయకుడికి డబుల్ కౌంట్ చేసుకున్నాయి. నకిలీ మద్యం ఫ్యాక్టరీలు పెట్టింది చంద్రబాబు మనుషులు. దాన్ని తమ మాఫియా నియంత్రణలో ఉన్న లిక్కర్ షాపులు, బెల్టుషాపులకు సరఫరా చేసింది చంద్రబాబు మనుషులే. దీన్ని సీబీఐకి అప్పగిస్తే, అన్ని వాస్తవాలు తెలుస్తాయి. కానీ, చంద్రబాబు ఆ పని చేయకుండా, ఎప్పుడూ సిట్‌పైనే ఆధారపడతారు. ఎందుకంటే ఆ సిట్ పూర్తిగా చంద్రబాబు ఆధీనంలోనే ఉంటుంది అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల మేలు చంద్రబాబుకు అర్థం కావడం లేదు. అందుకే ఆ వ్యవస్థను తప్పు పడుతున్నారు. ఆయన వైఖరి, నిర్ణయాల వల్ల గ్రామం ఉత్పాతకుతలం అవుతోంది. బాలికపై టిడిపి నాయకుడి అత్యాచారం. ఒక నాయకుడు ఎస్పీని నిందించడం ఇవన్నీ ఎందుకు జరుగుతున్నాయంటే.. జిల్లా పోలీసులో గవర్నెన్స్ నడుస్తోంది.. అవసరం లేని అంశాన్ని వాలంటీర్ల ప్రస్తావించారు. ఆయన మద్యం సేవించి, అసెంబ్లీకి వచ్చి మాట్లాడారు. దాన్ని స్పీకర్ చూడాలి. సభా నియమాల విషయంలో వివక్ష ఉండకూడదన్నారు.

# ఎసిబి డైరెక్టర్ జనరల్ లేఖపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంది? - హైకోర్టు

**విజయవాడ,అక్టోబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** గత వైఎస్సార్సీ ప్రభుత్వంలో కాకినాడ జిల్లా పరిధిలో 'నవరత్నాలుపేదలందరికీ ఇళ్లు' పథకం కింద భూసేకరణ అక్రమాలపై విచారణకు అనుమతి కోరుతూ ఎసిబి డైరెక్టర్ జనరల్ రాసిన లేఖపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుందో చెప్పాలని హైకోర్టు కోరింది. అక్రమాలు, ఇళ్ల స్థలాలను మెరక చేయడం, స్థలాలను చదును చేయడం, లేఅవుట్ల పేరుతో అక్రమాలు జరిగాయనే వ్యవహారంపై విచారణకు అనుమతి కోరుతూ ఎసిబి డైరెక్టర్ జనరల్ లేఖ రాశారు. దీనిపై వివరణ ఇవ్వాలని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. ఎసిబి విచారణకు అనుమనితిచ్చారో లేదో చెప్పాలని కోరింది.

విచారణను 2026 ఫిబ్రవరి 4కు వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. కాకినాడ జిల్లా తాళ్లరేవు మండల పరిధిలో 5 వేల ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు జరిగిన భూసేకరణలో అక్రమాలు జరిగాయంటూ గడిమోగ గ్రామస్తుడు పివి భద్రరావు పిల్ దాఖలు చేశారు. దీనిపై అధికారులకు గతేడాది ఏప్రిల్‌లో వినతిపత్రం ఇచ్చినా అధికారులు చర్యలు తీసుకోలేదన్నారు. ఇందులో ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్, కాంట్రాక్టర్ కాటంశెట్టి వెంకట రమణమూర్తి ఇతరులను ప్రతివాదులుగా చేర్చారు.



గురువారం డి.సిఎం పవన్‌తో భేటీ అయిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్

# డి. సిఎం పవన్ కల్యాణ్‌తో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ భేటీ

**విజయవాడ,అక్టోబరు 23.ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా సమస్యలపై నిర్మోహమాటంగా స్పందిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిస్వార్థ రాజకీయనేత అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ అన్నారు. ఫిర్యాదులను స్వీకరించడంతో వాటి పరిష్కారానికి జాప్యం లేకుండా కృషి చేస్తున్న పవన్ కూటమి ప్రభుత్వానికి వన్నె తీసుకుని వస్తున్నారన్నారు. గురువారం సాయంత్రం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఆర్గనైజేషన్ జనరల్ సెక్రెటరీ ఎన్.మధుకర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్. చీఫ్ మోహన్ భగవత్ ఆదివాసీ యోధుడు బిర్సా ముండా గురించి రాసిన పుస్తకాన్ని పవన్ కల్యాణ్‌కు అందించారు. వీటితోపాటు భారత భారతి సంస్థ స్వాతంత్ర్య సమరయోధుల జీవితాల గురించి ప్రచురించిన 175 పుస్తకాలను ఇచ్చారు. బిర్సా ముండా జయంతి వేడుకల గురించి, స్వదేశీ వస్తువుల వినియోగాన్ని విస్తృతం చేయడం గురించి ఉప ముఖ్యమంత్రితో చర్చించారు. ఏ అంశమైనా నిష్కర్షగా వ్యవహరిస్తామని పవన్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు మంచి చేయాలనే ఆలోచనతో సిఎం చంద్రబాబు పనిచేస్తున్నారన్నారు. ఎన్డీఏ కూటమి 16 నెలల్లో సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్తామన్నారు.

# పలు జిల్లాలు అతలాకుతలం



గురువారం కురిసిన భారీ వర్షాలకు నీటమునిగిన రావులపాలెం బస్టాండు

>> అవకాశముందని పేర్కొంది. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. అల్పపీడన ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. నెల్లూరు జిల్లాలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పునరావాస కేంద్రాలు సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. నెల్లూరు కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. అనంతసాగరం మండలం కమ్మవారిపల్లెలో చప్టాపై వరద ప్రవహిస్తోంది. ఈ జిల్లా వ్యాప్తంగా రెండో రోజూ విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. కృష్ణపట్నం పోర్టులో మూడో నంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. లింగసముద్రంలో 8.3 సెం.మీ, ఉలవపాడులో 6.2 సెం.మీ, రాపూరులో 5.6 సెం.మీ, మర్రిపాడులో 5.3 సెం.మీ, ఉదయగిరిలో 4.7 సెం.మీ, అనంతసాగరం, కొండాపురంలో 4.6 సెం.మీ, కోవూరులో 4.1 సెం.మీ, కొడవలూరులో 4 సెం.మీ వర్షపాతం నమోదైంది. ఐదు రోజులుగా కురుస్తున్న వర్షానికి పెన్నా నదిలో వరద ప్రవాహం పెరిగింది. ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. మచిలీపట్నంలో ఉదయం నుంచి కుండపోత వర్షం కురిసింది. వర్షం కారణంగా ప్రధాన రహదారులు కాల్వలను తలపిస్తున్నాయి. బస్టాండ్ ప్రాంతం నీటమునిగింది. రహదారులపై వర్షపు నీటి ప్రవాహంతో వాహనాదారుల ఇబ్బందులకు గురయ్యారు. వర్షాల దృష్ట్యా నేడు విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. కృష్ణా జిల్లా దివిసీమలో ఎడతెరపి లేని వర్షం కురిసింది. పల్నాడు జిల్లావ్యాప్తంగా వర్షాలు కురిసాయి. నరసరావుపేట, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, పెదకూరపాడులో వర్షాలు కురిసాయి. బాపట్ల జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురిసాయి. బాపట్ల జిల్లాలో విద్యాసంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. గుంటూరులో వర్షం కారణంగా రహదారులు జలమయ మయ్యాయి. నెల్లూరు జిల్లా చేజెర్ల మండలం యనమదల వద్ద నల్లవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. మర్రిపాడు మండలం బొగ్గేరు, సైదాపురం మండలం పిన్నేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.

# వర్షాలపై అప్రమత్తం

>>చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భారీవర్షాల కారణంగా తీవ్రంగా ప్రభావితం అయిన నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు రూ.2 కోట్ల చొప్పున, మిగతా వర్ష ప్రభావిత జిల్లాలకు రూ.1 కోటి చొప్పున అత్యవసర నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కడప, నెల్లూరు, ప్రకాశం, తిరుపతి జిల్లాలకు ఎస్డీఆర్ బృందాలను, నెల్లూరు జిల్లాలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలను తక్షణం మొహరించాలని ముఖ్యమంత్రి సూచనలిచ్చారు. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరక్కుండా చర్యలు తీసుకోవాలని సిఎం దిశానిర్దేశం చేశారు. రెవెన్యూ, డిజాస్టర్, పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్, రహదారులు, భవనాలు, విద్యుత్‌శాఖలు సమన్వయంతో పనిచేయాలనీ ముఖ్యమంత్రి సూచించారు. భారీవర్షాలతో నీట మునిగిన లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించా లని స్పష్టం చేశారు. పునరావాస కేంద్రాల్లో బాధితులకు ఆహారం, పిల్లలకు పాలు లాంటి ఆహారపదార్థాలను అందుబాటులో ఉంచాలన్నారు. దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలలో ఇప్పటికే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్టు జిల్లా కలెక్టర్లు ముఖ్యమంత్రికి వివరించారు. తీవ్ర వర్షాల కారణంగా కాలువ, చెరువు గట్లకు గండ్లు పడకుండా బలహీనంగా ఉన్నచోట్ల పటిష్టపరచాలని సిఎం అధికారులకు సూచనలు ఇచ్చారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. అలాగే పంట నష్టం జరక్కుండా చూడాలని సిఎం సూచనలిచ్చారు.

# రెండురోజుల వైకుంఠద్వార దర్శనాలకే మొగ్గు!

## ఆగమసలహాదారులతో కీలక సమావేశంలోనూ ఇదే చర్చ

## ఇక పదిరోజుల దర్శనాలు లేనట్లే?

**తిరుమల, అక్టోబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోని వైకుంఠద్వార దర్శనాలను రెండురోజులు (వైకుంఠ ఏకాదశి, ద్వాదశి ఘడియలు)మాత్రమే పరిమితంచేసే దిశగా సమాలోచనలు జరిగినట్లు తెలుస్తోంది. 2021 సంవత్సరంలో అమలైన తరహాలోనే ఈ ఏడాదికూడా రెండురోజులు వైకుంఠద్వారాలను తెరచి భక్తులకు దర్శనాలు చేయించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ విషయంపై ఈనెల 28వతేదీ తిరుమలలో జరగనున్న టిటిడి బోర్డు సమావేశంలో స్పష్టత రానుంది. ఈ యేడాది డిసెంబరు 30వతేదీ వైకుంఠ ఏకాదశి, 31న వైకుంఠద్వాదశి ఘడియలు. గతంలో మాదిరి రెండురోజులకే పరిమితం చేయాలనేది టిటిడి బోర్డు, అధికారులు, ఆగమసలహామండలి ఇప్పటికే ఒక అభిప్రాయానికి వచ్చిందనేది విశ్వసనీయ సమాచారం. వైష్ణవ ఆలయాల్లో ఉత్తరవైకుంఠద్వార దర్శనం ఉంటుంది. తిరుమల ఆలయంలో వైకుంఠద్వారం మాత్రమేననేది పండితుల వివరణ. ఈ నేపథ్యంలో మోక్ష మార్గం వైకుంఠద్వారాలను ఏకాదశి, ద్వాదశి ఘడియల్లో మాత్రమే తెరచి దర్శనం చేయించడం మంచిదనే అభిప్రాయంతో ఉన్నారనేది తెలుస్తోంది. గతంలో ఆ రెండురోజుల్లో సుమారు 1.80లక్షలమంది వరకు సామాన్యభక్తులకు దర్శనాలు చేయించిన సందర్భాలు ఉన్నాయి. 2021వ సంవత్సరంలో అప్పటి వైఎస్సార్సీ ప్రభుత్వంలోని టిటిడిబోర్డు ఎక్కువమంది సామాన్య భక్తులకు వైకుంఠద్వార దర్శనం కల్పించాలనే ఉద్దేశ్యంతో తమిళనాడు శ్రీరంగంలోని ఆలయంలోఉన్న విధానాన్ని తిరుమల ఆలయంలోనూ అమలుచేసి పదిరోజులు ద్వారాలను తెరచివుంచి దర్శనం కల్పించేలా చూస్తున్నారు. పదిరోజులు దర్శనాలకు దాదాపు ఏడెనిమిది లక్షలమంది వరకు భక్తులకు మోక్షమార్గం దర్శనం చేయించారు. ఇదేవిధానం కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత సామాన్యభక్తులకు వైకుంఠద్వారదర్శనం ముక్తి కల్పించాలనే అమలుచేసేలా చూశారు. ఈ ఏడాది జనవరి 10వతేదీ వైకుంఠ ఏకాదశి, 11న ద్వాదశి ఘడియల్లో భక్తులను అనుమతించేందుకు తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో జారీచేసిన సర్వదర్శన టోకెన్ విధానంలో భక్తులు భారీగా రావడంతో తోపులాటతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. యాభైమందికిపైగా తీవ్రంగా క్షతగాత్రులయ్యారు.

అప్పట్లోనే ఈ విషయంపై భక్తుల నుండి వచ్చిన విజ్ఞప్తులు, వాదనలతో సిఎం చంద్రబాబునాయుడు ఒకింత అసహనం వ్యక్తం చేశారుకూడా. గత ప్రభుత్వం అమలుచేసిన విధానం కొనసాగించాలని ఏముంది? బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తారా?ఆలోచన చేయరా అని టిటిడి అధికారులపై తీవ్రస్థాయిలో ఆగ్రహం చెందారు. టిటిడిలో ప్రస్తుత బోర్డు ఛైర్మన్ బిఆర్‌నాయుడు, అధికారులు పూర్తిగా సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు, సూచనల మేరకు పాలన సాగిస్తున్నారు. అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. సామాన్యభక్తులకు మరింత సౌకర్యంగా దర్శనాలు, వసతి కల్పించేందుకు కదులుతున్నారు. ఇప్పుడు ఈ యేడాది వైకుంఠద్వార దర్శనాలను రెండురోజులకే పరిమితం చేయాలనేది టిటిడి బోర్డు, ఆగమ సలహా మండలి, టిటిడి అధికారులు నిర్ణయంతో ఉన్నారు.

# పెట్టుబడులు పెట్టండి

>> ప్రభుత్వ విధానాలు, పారదర్శకత, సాంకేతిక వినియోగం కారణంగా పెట్టుబడిదారుల విశ్వాసం పెరిగిందని చెప్పారు. సాంకేతికతలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉంటుందని తెలిపారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సేవలు జనవరి నుంచి అందుబాటులోకి వస్తాయని ఆయన వెల్లడించారు. ఇది దేశంలో సాంకేతిక విప్లవానికి దారితీసే అడుగు అవుతుందని చెప్పారు. 'అమరావతి భవిష్యత్తు సాంకేతికత, ఇన్నోవేషన్, పెట్టుబడులకు హబ్‌గా మారుతుంది. ఇక్కడి నుంచి ఆవిష్కరణలు ప్రపంచానికి చేరుతాయి' అని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**విశాఖలో భాగస్వామ్య సదస్సుకు ఆహ్వానం:**

నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ (భాగస్వామ్య సదస్సు)కు రావాలని ఆయన అబుదాబీ ప్రతినిధులను ఆహ్వానించారు. పెట్టుబడుల దిశగా ఎపి తీసుకుంటున్న వేగవంతమైన చర్యలను ప్రత్యక్షంగా చూడాలని సూచించారు. అబుదాబీ ప్రతినిధులు స్పందిస్తూ, త్వరలో ఎపి పర్యటనకు వస్తామని, రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలను పరిశీలిస్తామని తెలిపారు.

**అబుదాబీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్‌తోనూ భేటీ**

అబుదాబీ చాంబర్ ఛైర్మన్ అహ్మద్ జాసిమ్ అల్ జాబీతో, జి 42 సిఇఒ మాన్సూర్ అల్ మాన్సూరీతోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ఎపి పయనిస్తోందని, రాజధాని అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సేవలు జనవరి నుంచి అందుబాటులోకి వస్తున్నాయని సిఎం తెలిపారు. కొత్త అవకాశాలకు, ఇన్నోవేషన్‌కు అమరావతి కేంద్రంగా ఉంటుందన్నారు. విశాఖలో నవంబరు 14, 15 తేదీల్లో జరిగే భాగస్వామ్య సదస్సుకు రావాలని ఈ సందర్భంగా వారిని సిఎం ఆహ్వానించారు. కృత్రిమ మేధస్సు, క్లౌడ్ కంప్యూటింగ్, హెల్త్‌టెక్ రంగాల్లో నూతన ఆవిష్కరణలపై పనిచేస్తున్న జి42 ఇంటర్నేషనల్ సంస్థను ఎఐ డేటా సెంటర్లు, ఇన్నోవేషన్ ల్యాబ్స్, స్మార్ట్ గవర్నెన్స్ టెక్నాలజీని రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు స్వాగతించారు.

**టెక్ కంపెనీ ప్రతినిధులతో నెట్వర్క్ లంచ్**

అనంతరంఅబుదాబీలోని పారిశ్రామికవేత్తలతో సిఎం చంద్రబాబు బృందం నెట్వర్క్ లంచ్ సమావేశంలో పాల్గొంది. దీనిలో జీ 42 సిఇఒ మనుకుమార్ జైన్, ఎడిఐసి గ్లోబల్‌హెడ్ లలిత్ అగర్వాల్, ఐహెచ్‌సి సిఇఒ అజయ్ భాటియా, డబ్ల్యుఐఓ బ్యాంక్ సిఇఒ జయేష్ పాటిల్, పాలిగాన్ మార్ఫిక్ సిఇఒ జయంతి కనాని, ట్రక్కర్ సిఇఒ గౌరవ్ బిశ్వాస్, పాలసీ బజార్ గ్రూప్ సిఇఒ యశిష్ దహియా, ఇన్సూరెన్స్ మార్కెట్ సిఇఒ అవినాష్, ఇన్సార్ట్స్ సిఇఒ అజార్ ఇక్బాల్, జీఐఐ సిఇఒ పంకజ్ గుప్తా, నూన్ సిఇఒ ఫరాజ్ ఖలీద్, ఇన్సెప్షన్ సిఇఒ ఆశీష్ కోషి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశానికి టెక్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దే లక్ష్యాన్ని వారికి వివరించారు. రాష్ట్రంలో డేటా సెంటర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్, ఫిన్ టెక్, హెల్త్ టెక్, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ గవర్నెన్స్ వంటిరంగాల్లో పెట్టుబడులకు గల అవకాశాలనుసూచించారు. త్వరలో రతన్ టాటా ఇన్నోవేషన్‌హబ్‌ద్వారా ఎపిలో ఇన్నోవేషన్‌ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. యూఏఈలో టెక్నాలజీ ఆధారిత కంపెనీలతో సంయుక్త వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు చేసి ఏపీలో భవిష్యత్ ప్రాజెక్టులను వేగంగా అమలు చేయాలని సిఎం తన ఆకాంక్షను వ్యక్తంచేశారు. ఈ పర్యటనలో మంత్రులు బిసి జనార్ధన్ రెడ్డి, టిజి భరత్‌తో ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**దుబాయ్‌లో ముగిసిన సిఎం పర్యటన, ఎపిలో పెట్టుబడులకు ఆసక్తి కనపరిచిన పరిశ్రమలు**

దుబాయ్‌లో సిఎం పర్యటన ముగించుకుని గురువారం అబుదాబి చేరుకున్నారు. సిఎం దుబాయ్ పర్యటనల్లో పలు అంశాలకు సంబంధించి, వారిని ఎపికి ఆహ్వానించారు. విశాఖలో జరిగే పెట్టుబడిదారుల సదస్సులో తమ సంస్థలు రాష్ట్రంలో ఏఏ రంగాల్లో పెట్టుబడులకు ఆసక్తిని కనపరుస్తుందనే విషయాన్ని వెల్లడించాలని కోరారు. రాష్ట్రంలో రియాల్టీ రంగంలో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ క్రమంలో అమరావతి విశాఖ, తిరుపతి వంటి ప్రాంతాల్లో కూడా బిజినెస్ ఐటీ పార్కులు, మాల్స్, హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లతో పాటు ఉన్నతశ్రేణి వర్గాలకు హౌసింగ్ ప్రాజెక్టులను చేపట్టేందుకు అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో నిర్మితం అవుతున్న పారిశ్రామిక కారిడార్లు, పోర్టులకు అనుసంధానంగా ఇండస్ట్రియల్ టౌన్ షిప్, హౌసింగ్ ప్రాజెక్టులకు అవకాశం ఉందని శోభా రియాల్టీ ఛైర్మన్ రవి పిఎన్సీ మీనన్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా శోభా గ్రూప్ సంస్థ చేస్తున్న ఛారిటీని సిఎం అభినందించారు.

## వారం - వర్జ్యం

24-10-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
తదియ రా.1.19
అనూరాధ పూర్తి
వర్జ్యం : ఉ.9.21-11.09
దు.ఉ.8.23-9.10, మ.12.16-1.03
శుభసమయం : ఉ.7.30-8.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ఇంటర్వ్యూలకు హాజరవుతారు. సంఘ సేవా కార్య క్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం:** ఆర్థికంగా పరిస్థితి బాగున్నా ఖర్చు అధికమవుతుంది.

**మిథునం:** నూతన వస్తు, వస్త్రా, ఆభరణాలకు గాను అధికంగా ఖర్చు చేస్తారు.

**కర్కాటకం:** జీవితములో ముఖ్యము అని భావించే కార్యక్రమణాలను ప్రారంభించటానికి కృషి చేస్తారు.

**సింహం:** కాంట్రాక్ట్ పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించడం చెప్పదగినది.

**కన్య :** రాయభారములు నడిపి లాభపడుతారు. నూతన విద్యావకాశాలు లాభిస్తాయి.

**తుల :** సుదూర ప్రాంతములలోని వారి యొక్క క్షేమ సమాచారం తెలుసుకుంటారు.

**వృశ్చికం:** మీరు చేసే ప్రతి పని వివేకంతో కూడిఉంటుంది. ప్రయాణాలు.

**ధనుస్సు:** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడుతాయి ఇంటా బయటా ప్రోత్సాహం.

**మకరం:**దూరపు బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:** వివాహ, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**మీనం :** చిన్ననాటి మిత్రులు నుండి కీలక సమాచారం అందుతుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# హెరిటేజ్ టూరిజం అభివృద్ధికి సహకరించండి

## విక్టోరియా టూరిజం, స్పోర్ట్స్ మంత్రి స్టీవ్ విమోపోలోస్‌తో మంత్రి లోకేష్

**విజయవాడ,అక్టోబరు 23, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో హెరిటేజ్ టూరిజం అభివృద్ధికి సహకారం అందించమని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మెల్‌బోర్న్ విక్టోరియా రాష్ట్ర పర్యావరణ, టూరిజం, స్పోర్ట్స్ శాఖల మంత్రి స్టీవ్ డిమోపౌలోస్‌ను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మెల్‌బోర్న్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... వారసత్వ పర్యాటకంలో విక్టోరియా ప్రపంచ ప్రసిద్ధి చెందింది. ఎపిలో పాపికొండలు, విశాఖ బీచ్ వంటి సుందరమైన ప్రదేశాలు ఉన్నాయి. గ్రేట్ ఓషన్ రోడ్ తరహా పర్యావరణ బ్రాండింగ్ కు విక్టోరియా నైపుణ్యాన్ని ఎపికి అందించండి. ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖతో కలిసి హెరిటేజ్ టూరిజం, మార్కెటింగ్, ఎకో సర్టిఫికేషన్ పై కలిసి పనిచేయండి. ఆంధ్రప్రదేశ్ లో 1053 కి.మీ.ల సువిశాల తీరం ఉంది.

విక్టోరియా పోర్టు ఫిలిప్ బే ప్రాజెక్టు తరహాలో వాతావరణ సాంకేతికతను ఉపయోగించి ఏపీలో తీరప్రాంత స్థితిస్థాపకతపై ఉమ్మడి పరిశోధన, అభివృద్ధి (ఆర్‌డి) కార్యక్రమాలు చేపట్టండి. విక్టోరియా సర్క్యులర్ ఎకానమీకి చేయూతనిస్తున్న వ్యర్థాల నిర్వహణ, కార్బన్ న్యూట్రల్ టూరిజం తరహా ప్రాజెక్టులపై ఆంధ్రప్రదేశ్‌తో కలిసి పనిచేయండి. విక్టోరియా మెల్‌బోర్న్ గ్రాండ్ ప్రిక్స్ తరహాలో ఆంధ్రప్రదేశ్‌లో గ్లోబల్ ఈవెంట్ల నిర్వహణకు సహకారం అందించండ అన్నారు. ఆంధ్రప్రదేశ్/విక్టోరియాలలో క్రికెట్, హాకీ వంటి క్రీడలకు సంబంధించి ఉమ్మడి శిక్షణా శిబిరాలు, స్నేహపూర్వక మ్యాచ్‌లు నిర్వహించండి. స్పోర్ట్స్ సైన్స్‌పై ఎపివిక్టోరియా నడుమ స్టూడెంట్ ఎక్స్చేంజి కార్యక్రమాలకు సహకారం అందించండి. విక్టోరియా అడ్వెంచర్ టూరిజం గవర్నెన్స్ (ఆల్పిన్ నేషనల్ పార్క్) తరహాలో ఆంధ్రప్రదేశ్ లోని అరకు (ట్రెక్కింగ్), పులికాట్ (వాటర్ స్పోర్ట్స్) అభివృద్ధికి చేయూతనివ్వండి. విక్టోరియాలోని ఆఫ్ షోర్‌విండ్, సోలార్ రెన్యువబుల్ ప్రాజె క్టులు విజయవంతంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఎపిలో యువతకు గ్రీన్ జాబ్స్ పై స్కిల్ డెవలప్ మంట్ కార్యక్రమాలకు సహకారం అందించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

# సుప్రీం సిజెగా జస్టిస్ సూర్యకాంత్!

>> మంత్రిత్వ శాఖ లేఖ రాసినట్లు తెలుస్తోంది. ప్రస్తుత సిజెఐ గవాయ్ తర్వాత అత్యంత సీనియర్ న్యాయమూర్తి అయిన జస్టిస్ సూర్యకాంత్ భారత న్యాయవ్యవస్థకు నాయకత్వం వహించే అవకాశం దక్కనుంది. అధికారికంగా ఆయన నియామకం అయితే, జస్టిస్ సూర్యకాంత్ నవంబరు 24న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. దాదాపు 15 నెలలపాటు సుప్రీం సిజెగా సేవలందిస్తారు. ఆయన పదవీ కాలం 2027 ఫిబ్రవరి 9న ముగిసే అవకాశముంది.

## ఎస్పీడిసిఎల్ డిస్ట్రిక్ట్ స్టోర్స్ ఎఇ, డిప్యూటీ ఇఇల సస్పెన్షన్

**తిరుపతిరూరల్, అక్టోబర్ 23 ప్రభాతవార్త:** ఏపిఎస్పీడిసిఎల్ సంస్థ పరిధిలోని గూడూరు డిస్ట్రిక్ స్టోర్స్‌లో అసిస్టెంట్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న బి.మల్లిఖార్జున, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న పి.శివశంకరయ్యలను సస్పెండ్ చేస్తూ చైర్మెన్ శివశంకర్ లోతేటి ఉత్తర్వులు జారీ చేసారు. గూడూరు డిస్ట్రిక్ స్టోర్స్‌లో విద్యుత్ పరికరాలకు సంబంధించి అవకతవకలు జరిగినట్లు ఆరోపణల నేపథ్యంలో వారిద్దర్ని విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు. ఈ అంశంపై వివరణ కోరుతూ నెల్లూరు సర్కిల్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/ టెక్నికల్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్.బాలచంద్రకు షోకాజ్ నోటీసును జారీ చేసినట్లు పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ వైద్య సేవల బకాయిలు చెల్లించండి : వైఎస్ షర్మిల

**విజయవాడ,అక్టోబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రైవేటు ఆస్పత్రులకు ఎన్టీఆర్ వైద్యసేవ బకాయిలు రూ.2,700 కోట్ల మేర ఉన్నాయని వాటిని చెల్లించాలని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. వైద్యసేవలు 14 రోజులుగా నిలిచిపోవడంపై ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మీడియాతో మాట్లాడుతూ వైకాపా హయాంలో ఆస్పత్రులకు రూ.2వేల కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.5,900 కోట్లు చెల్లించాల్సి ఉండగా...వాటిలో రూ.5,200 కోట్లు చెల్లిం చిందని వివరించారు. కూటమి ప్రభుత్వ బకా యిలు రూ.700 కోట్లతో పాటు వైకాపా పాలన లోని రూ.2వేల కోట్లు కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు.

# విద్యుత్ టెండర్లలో మాయాజాలం

### ట్రాన్స్‌ఫార్మర్ కొనుగోళ్లలో రూ.40.000 కోట్ల అవకతవకలు
### ఎపిఎస్పీడిసిఎల్, డిస్కంలలో ఒకే కంపెనీ ఆధిపత్యం
### విచారణ చేపట్టాలని సెంటర్ ఫర్ లిబర్టీ ప్రతినిధులు డిమాండ్



**తిరుపతిరూరల్, అక్టోబర్ 23 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (ఏపిఎస్పీడిసిఎల్), అనుబంధ విద్యుత్ డిస్కాంలలో ట్రాన్స్‌ఫార్మర్స్ కొనుగోళ్లలో భారీ అవకతవకలు జరిగాయని సెంటర్ ఫర్ లిబర్టీ ప్రతినిధులు ఏబి వెంకటేశ్వరరావు, చక్రవర్తిలు ఆరోపించారు. డాక్యుమెంటరీ ఆధారాలు, ఆర్‌టిఐ రికార్డులు, తనిఖీ నివేదికలు, కొనుగోళ్ల ఆర్డర్స్ ఆధారంగా షిర్డీ సాయి ఎక్ట్రికల్స్ ప్రవేట్ లిమిటెడ్ అనే ప్రవేట్ కంపెనీకి ప్రయోజనం చేకూర్చటానికి రూ.40,000కోట్ల విలువైన టెండర్లు, కొనుగోళ్ల అమోదాలను తారుమారు జరిగినట్లు తెలిపారు. ఈ మేరకు గురువారం ఏపిఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి కలిసి వినతిపత్రం అందజేసారు. అనంతరం ఏబి వెంకటేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ " కర్మను తప్పించుకోగలమేమో గానీ కరెంట్ బిల్లును మాత్రం తప్పించుకోలేం" మన పిల్లలైన ఆ బిల్లులు కట్టాల్సిందేనని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఎవరో చేసిన అవినీతికి సామాన్య వినియోగదారుడు ఎందు భారం మోయాలని ప్రశ్నించారు. రూపాయి విలువ చేసే వస్తువును మూడు రుపాయాలకు కొనుగోలు చేసి, ఆ భారాన్ని ప్రజలపై మోపడం అన్యాయమన్నారు. గత ప్రభుత్వంలో ఎపిఎస్పీడిసిఎల్ చైర్మెన్‌గా నియమితులైన సంతోషరావు హయాంలోనే భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు. ఆరోపణలకు సంబంధించి సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా వివరాలు కోరినా అధికారులు ఇవ్వలేదన్నారు. 12సార్లు అప్పీలు చేసినా సమాచారం ఇవ్వకుండా దాచిపెట్టారని, 2023 నుండి ఎస్పీడిసిఎల్‌లో అవినీతి వ్యవస్థీకృతంగా మరిందన్నారు. అధికారులు, కంపెనీలు కుమ్మకై అవినీతి సొమ్మును పంచుకున్నారని ఆరోఫించారు. టెండర్స్‌లో బహుళ సంస్థలు పాల్గొనే విధంగా పోటీ పెంచాల్సి ఉండగా ఒకే సంస్థకు కాంట్రాక్టులు అన్నీ ఎందుకు కట్టబెట్టారని ప్రశ్నించారు. టెండర్ నిబంధనలు మారుస్తూ...సాంకేతిక ప్రమాణాలను సడలిస్తూ ఇతర కంపెనీలను అర్హత రహితంగా మార్చినట్లు పత్రాలు తెలియజేస్తున్నాయని తెలిపారు. విద్యుత్ కొనుగోలు చట్టం ప్రభుత్వ ప్రొక్యూర్‌మెంట్ మాన్యువల్ ప్రకారం ఉండాల్సిన అనుమతులు లేకుండా ఉన్నతాది .కారులే అప్రూవల్ ఇచ్చినట్లు రికార్డ్స్ వెల్లడిస్తున్నాయని తెలిపారు. ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్ రిపోర్టుల్లో ఫెయిలైన ట్రాన్స్ ఫార్మర్స్‌కు కూడా బిల్లులు అమోదించినట్లు బయటపడినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధిక రేట్లకు ట్రాన్స్‌ఫార్మర్ కొనుగోళ్ల చేసినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 25కెవి 2-స్టార్ ట్రాన్స్‌ఫార్మర్స్‌కు రూ.1,19,899 చెల్లించగా అదే సామర్థ్యం కలిగిన ట్రాన్స్‌ఫార్మర్‌లకు తెలంగాణా ప్రభుత్వం రూ.87,791, చత్తీస్‌గర్ రూ.75,496, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రూ.73,101 రుపాయాలకే కొనుగోలు చేసినట్లు రికార్డులు తెలుపుతున్నాయని తెలిపారు. 5స్టార్ మోడల్ ట్రాన్స్‌ఫార్మర్‌ల కొనుగోలుకు ఏపి ప్రభుత్వం రూ.1,36,46,499 చెల్లించారని తెలిపారు. ఇతర రాష్ట్రాల కంటే భారీగా చెల్లించిన ఈ ధరల వ్యత్యాసం అనేక అనుమానాలకు తావిస్తోందని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ చర్యల వల్ల ప్రభుత్వ ఖజానకు కోట్ల నష్టం వాటిల్లిందని తెలిపారు. టెండర్ మాయా జాలానికి సంబంధించిన విచారణను ఏసిబిచే చేయించాలని డిమాండ్ చేసారు.

# తిరుమల సమాచారం

## 30న తిరుమలేశునికి పుష్పయాగం - ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,అక్టోబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 30వతేదీ గురు వారం పుష్పయాగమహోత్సవం ఆగ మోక్తంగా నిర్వహించనున్నారు. 29వ తేదీ సాయంత్రం అంకురార్పణ జరగ నుంది. పుష్పయాగంరోజు ఆలయంలో ఉదయం రెండవ అర్చన, రెండవ గంట,నైవేద్యం అనంతరం ఉత్సవ మూర్తులు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి సంపంగి ప్రాకారంలోని కల్యాణమండపానికి వేంచేపు చేస్తారు, అక్కడ విశేష స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. 30వతేదీ మధ్యాహ్నం 1గంట నుండి చామంతి, గన్నేరు, మొగలి, సంపంగి, కనకాంబరాలు, జాజి,రోజా,తామర, మల్లి, వృక్షి, బిల్వపత్రం, తులసి, పన్నీరు ఆరురకాల ఆకులతో 12రకాల పుష్పాలతో ఉత్సవమూర్తులకు పుష్పాలు, పత్రాలతో పుష్పయాగం నిర్వహిస్తారు. సాయంత్రం ఉత్సవమూర్తులు ఆలయమాడవీదుల్లో భక్తులకు దర్శనమిస్తారు. ఆ రోజు ఆర్జితసేవలు తిరుప్పావడ,కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం రద్దయ్యాయి. వేకువజామున తోమాల,అర్చన సేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు. 29వతేదీ బుధవారం సాయంత్రం సహస్రదీపాలంకారసేవ రద్దయ్యింది.

## అలిపిరి 'విడిదిమండపం' పునర్ నిర్మాణం

### - రూ.4కోట్లతో త్వరలో పనులు



**తిరుమల,అక్టోబర్ 23ప్రభాత వార్త ప్రతినిధి:** తిరుపతి అలిపిరిలోని పురాతన విడిది మండ పం(రాతి మండపం) కూలేందుకు శిధిలావస్థకు చేరుకోవడంతో దాన్ని పూర్తిస్తాయిలో పున:నిర్మాణానికి టిటిడి అధికారులు నిర్ణయించారు. ఇందుకు పూర్తిగా దాతల సహకారంతో 4కోట్ల రూపాయలు వ్యయం చేయడానికి సిద్దమయ్యారు. 2023లోనే అప్పట్లోనే అధికారులు దీన్ని మరమ్మతులు చేయాలని భావించారు. కూల్చికొత్తది నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించారు. అయితే పురావస్తుశాఖ నుండి అనుమతులు రాకపోవడం, దీనిపై విమర్శలు రావడంతో అంతటితో ఆగింది. మళ్ళీ ఇప్పుడు దాన్ని పున:నిర్మించేందుకు టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి జీర్ణోద్ధారణకు నిర్ణయించారు. పురావస్తుశాఖ సంచాలకుడు మునిరత్నంరెడ్డి చొరవతో పనులు చేపట్టేందుకు తాజాగా పూణేకు చెందిన వెంకటేశ్వర ఛారిటబుల్‌ట్రస్ట్ దాతల సహకారంతో మొదలుకానున్నాయి. అలిపిరి పాదాలమండపం వెళ్ళే మార్గంలోని 'భక్తుల విడివి మండపం"పూర్తిస్థాయిలో కనుమరుగు కాకుండా పున:నిర్మాణానికి సిద్దమయ్యారు.తిరుమలకు కాలినడకన వచ్చే భక్తులకోసం 16వశతాబ్ధంలో అలిపిరి వద్ద రాతిమండపంలో సేదదీరి ఆ తరువాత తిరుమల ఆలయానికి చేరుకునేవారని శాసనాలు ద్వారా తెలుస్తోంది. నడకమార్గంలో భక్తులు తరచూ ఈ విడిది మండపాన్ని సందర్శించి సేదదీరేవారు.

# అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏపి ముందంజ

### - నీతి ఆయోగ్ సిఇఒ బివిఆర్ సుబ్రహ్మణ్యం




నీతి ఆయోగ్ సిఇఓ బివిఆర్ సుబ్రహ్మణ్యంతో ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ బేటీ దృశ్యం

**విజయవాడ,అక్టోబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ తూర్పు తీరంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రపదేశ్ ముందుందని నీతి ఆయోగ్ సిఇఒ బివిఆర్ సుబ్రహ్మణ్యం అన్నారు. పూర్వోదయ పథకం ద్వారా తీరప్రాంతంలో మరింత అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయన్నారు. విశాఖపట్నం గ్రోత్ హబ్, పూర్వోదయ పథకాల పై గురువారం ఎపి సచివాలయంలో నీతి ఆయోగ్ సిఇఒ బివిఆర్ సుబ్రహ్మణ్యం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌తో సమావేశమై చర్చించారు. ఈసందర్భంగా నీతి ఆయోగ్ సిఇఒ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో పలు ఓడరేవులు ఉన్నప్పటికీ ప్రత్యేకంగా ఒక కంటైనర్ మెగాపోర్టు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆదిశగా తగిన ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి సూచించారు. అదే విధంగా రానున్న చీఫ్ సెక్రటరీల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి తీసుకుంటున్న వినూత్న పథకాలపై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చేందుకు వీలుగా తగిన నివేదికను సిద్దం చేసుకోవాలని సిఎస్ విజయానంద్‌కు ఆయన సూచించారు. అనంతరం విశాఖపట్నం, అమరావతి, తిరుపతి గ్రోత్ కారిడార్ల ఏర్పాటు తద్వారా జరిగే అభివృద్ధి ప్రయోజనాలపై ఆయన చర్చిం చారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయా నంద్ మాట్లాడుతూ విశాఖ పట్నం గ్రోత్ హబ్ పనులు వేగవంతం చేసేందుకు ప్రత్యేకంగా ఒక అధికారిని ఇన్చార్జిగా నియమించడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులను వేగవతంగా ముందుకు తీసుకువెళ్ళడం తోపాటు అనేక నూతన ప్రాజెక్టులు,పరిశ్రమలు ఏర్పాటు అయ్యేలా ప్రభుత్వం పెద్దఎత్తున ప్రయత్నాలు చేస్తోందని వివరించారు.కేంద్రం నుండి వివిధ ప్రాజెక్టులు,పథకాలకు సకాలంలో తగిన నిధులు మంజూరు అయ్యేలా కృషి చేయడం జరుగుతోందని కేంద్రం నుండి తగిన నిధులు మంజూరు అయ్యేలా నీతి ఆయోగ్ సిఫార్సు చేయాలని సిఎస్ విజయానంద్ నీతి ఆయోగ్ సిఇఒ సుబ్రహ్మణ్యంకు విజ్ఞప్తి చేశారు. కాగా పూర్వోదయ అనేది దేశ తూర్పుతీరంలోని ఆంధ్రప్రదేశ్,ఒడిస్సా,పశ్చిమ బెంగాల్, ఝార్ఖండ్, బీహార్ ఐదు రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఒక వినూత్న పథకం.ఇది సాంస్కృతిక వారసత్వం మరియు సహజ వనరులను ఉపయోగించుకోవడం,కొత్త మోలిక సదుపాయాలను సృష్టించడం,ఉపాధిని సృష్టించడం మరియు స్థిరమైన ఆర్థికవృద్ధిని ప్రోత్సహించడం ద్వారా తూర్పు భారతదేశాన్ని జాతీయ పురోగతికి కీలకమైన చోదకంగా మార్చాలనే లక్ష్యంతో పూర్వోదయ పథకాన్ని చేపట్టడం జరిగింది.దీనిద్వారా పెద్దఎత్తున రహదారులు వంతెనలు, విమానాశ్రయాలు, విద్యుత్ ప్లాంట్లు వంటి ముఖ్యమైన మోలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టడం జరుగుతుంది.ఈ ప్రాజెక్టులు ప్రాంతీయ కనెక్టివిటీని మెరుగుపరచడానికి, పారిశ్రామికాభి వృద్ధికి మరింత దోహద చేస్తాయి.

## పుర, నగరపాలక, పట్టణాభివృద్ధి సంస్థల్లో ఒకే విధమైన జోనింగ్ నిబంధనలు

### - గందరగోళ పరిస్థితులకు తెరదించుతూ కీలక నిర్ణయం

**విజయవాడ,అక్టోబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం లోని అన్ని పుర,నగరపాలక సంస్థలు, నగర పంచాయితీలు,పట్టణాభివృద్ధి సంస్థల్లో ఒకే విధమైన జోనింగ్ నిబంధనలు ఇక అమలులోకి రానున్నాయి. ఒక్కో నగరం, పట్టణంలో ఒక్కో రకమైన నిబంధనల కారణంగా తలెత్తుతున్న గందరగోళ పరిస్థితుల కు తెరదించుతూ ప్రభుత్వం కొత్త విధానం తీసుకొచ్చింది. ఇప్పటి వరకు ఉన్న 16 రకాల భూ వినియోగాన్ని కూడా 9కి తగ్గించారు.



## ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధంకండి

### - కాంగ్రెస్ శ్రేణులకు పిసిసి చీఫ్ షర్మిల నిర్దేశం

**తిరుపతి,అక్టోబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రం లోని బిజెపి,రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్దంకావాలని పిసిసి చీఫ్ వైఎస్‌షర్మిల పార్టీ శ్రేణులకు నిర్దేశం చేశారు. ప్రజల తరపున చైతన్యవంతమైన పోరాటాలకు సిద్దంకావాలని ఆమె పిలుపునిచ్చారు. ఏఐసిసి,పిసిసి పిలుపుతో ఓట్‌చోరీకి వ్యతిరేకంగా తిరుపతి నియోజకవర్గ పరిధిలో సేకరించిన 21వేల సంతకాలను గురువారం ఉదయం తిరుపతినగర కాంగ్రెస్ అధ్యక్షుడు గౌడపేరుచిట్టిబాబు, పార్లమెంట్ అధ్యక్షుడు బాలగురవంబాబు, రాయలసీమ జిల్లాల ఇన్‌ఛార్జి మస్తాన్‌వలీ, తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి ఈద సుధాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో అందజేశారు.

## మీరు తాగే మద్యం నిజమైనదేనా తెలుసుకోండి

### అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎక్సైజ్ కమీషనర్ శ్రీధర్

**విజయవాడ, అక్టోబర్ 23,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కొనుగోలు చేసే వినియోగదారులు నకిలీ మద్యం బారిన పడకుండా ఉండేందుకు, ఆంధ్రప్రదేశ్ మద్య నిషేధం, ఎక్సైజ్ శాఖ"మీరు తాగే మద్యం నిజమైనదేనా తెలుసుకోండి" అనే రాష్ట్రవ్యాప్త అవగాహన కార్యక్రమాన్ని డైరెక్టర్ చామకూరి శ్రీధర్ ప్రారంభించారు. వినియోగదారులలో అవగాహనకు విజయవాడ ఒక రిటైల్ మద్యం దుకాణంలో అవగాహన పోస్టర్‌ను శ్రీధర్ ఆవిష్కరించారు.

## సమర్ధవంతమైన విద్యుత్ కొనుగోలు వ్యూహాలపై దృష్టి సారించండి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**విజయవాడ, అక్టోబరు 23,ప్రభాతవార్త ప్రతినిధి :**నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ సంస్థలు విద్యుత్ కొనుగోళ్ల విషయంలో ఖచ్చితమైన ఆర్థిక పరమైన జాగ్రత్తలు పాటించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఆదేశించారు. 2025 నవంబర్ నెలలో విద్యుత్ కొనుగోలు కు సంబంధించి విద్యుత్ సంస్థలతో గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏ పీ జెన్కో ఎండీ ఎస్. నాగలక్ష్మి, ఏపీట్రాన్స్కో జెఎండీ జి. సూర్య సాయి ప్రవీణ్ చంద్ , ఏ పీ ట్రాన్స్కో డైరెక్టర్లు ఏ.కె.వి. భాస్కర్, శ్రై .వి. రావు, ఎన్.వి. రమణమూర్తి, ఏ పీ జెన్కో డైరెక్టర్లు ఎం. సుజయ కుమార్, పి. అశోక్ కుమార్ రెడ్డి, ఏపీపీడీసిఎల్ డైరెక్టర్ శ్రీనివాస రావు, నెడ్క్యాప్ ఎండీ ఎం. కమలాకర్ బాబు, విద్యుత్ సంస్థల ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


మార్కెట్ లో విద్యుత్ ధరలు, పునరుత్పాదక ఉత్పత్తి ధోరణులను నిరంతరం పర్యవేక్షి స్తూ సమర్థవంతమైన విద్యుత్ కొనుగోలు వ్యూహాలు రూపొందించాలని విద్యుత్ సంస్థలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచించారు. 2025 నవంబర్ నెలకు సంబంధించి 213 మిల్లియన్ యూనిట్ల విద్యుత్ అందుబాటులో ఉందని, గ్రిడ్ డిమాండ్ 218 మిలియన్ యూనిట్లు గా అంచనా వేసినట్లు సిఎస్ తెలిపారు .

# మీ వద్ద ఆధారాలు ఉంటే ఇవ్వండి

### గోవుల మృతిపై - టిటిడి మాజీ ఛైర్మన్ భూమనను ప్రశ్నించిన డిఎస్పీ



**తిరుమల,అక్టోబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** ఎంతో పవిత్రమైన గోమాతలు టిటిడి గోశాలలో మృతిచెందాయనే ఆరోపణలపై మీవద్ద ఆధారాలు ఉంటే ఇవ్వాలని టిటిడి మాజీఛైర్మన్, వైసిపి ఉమ్మడిజిల్లాల అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డిని తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం ప్రశ్నించారు. ఏప్రిల్‌లో మీడియాతో గోవులు అధికంగా మృతి చెందాయని ఫోటోలతో మీడియాతో మాట్లాడిన అంశంపై టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై కేసులో భూమన కరుణాకర్‌రెడ్డిని గురువారం ఉదయం తిరుపతి ఎస్వీయూనివర్సిటీ పోలీస్‌స్టేషన్‌కు రావాలని నోటీసులిచ్చారు. ఉదయం 11గంటలకు పార్టీ శ్రేణులతో కలిసి ప్రదర్శనగా భూమన స్టేషన్‌కు వచ్చారు.పార్టీ న్యాయవాదితో కలిసి వచ్చిన ఆయనను అక్కడ డిఎస్పీ భక్తవత్సలం కొన్ని ప్రశ్నలను కరుణాకర్‌రెడ్డికి సంధించి సమాధానాలు రాబట్టారనేది తెలుస్తోంది. గోవుల మృతిపై చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నానని, గోవులు అధికంగా మరణిస్తున్నాయని మాట్లాడానని తెలిపినట్లు సమాచారం. పోలీసులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడంతో ఆయన్ను పంపివేశారు. అయితే దీనిపై భూమన కరుణాకర్‌రెడ్డి గురువారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. టిటిడి బోర్డు గోవుల పట్ల నిర్లక్ష్యం తగదని, గోవులు మరణిస్తున్నాయని తెలిపానన్నారు. అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా అసభ్యపదజాలంతో కూటమి నేతలు ఆరోపణలు చేస్తున్నారని అసహనం చెందారు. ఇప్పటివరకు తాను చేసిన ఆరోపణలపై ఏ ఒక్క ఆరోపణలు తేల్చిందిలేదన్నారు. వాస్తవాలు చెబుతుంటే నిందారోపణలు చేస్తున్నారని, తనపై విషప్రచారం చేస్తున్నారన్నారు. టిటిడిలో పనిచేసే వారికి తనపై నమ్మకం, గౌరవం వుందని, టిటిడి ఉద్యోగులతో ఒకరకమైన బాండింగ్ ఉందన్నారు.



వార్త

పువ్వు ఎంత అందంగా ఉన్నా పరిమళం లేకపోతే అది వ్యర్థమే. అలాగే క్రియాశూన్యమైన మాటలు వినడానికి ఎంత సొంపుగా ఉన్నా నిష్ప్రయోజనమే.

న-మెకాలే

# ఏదీ 'అటవీ' భద్రత?

అటవీ రక్షణకు వేలాది కోట్లరూపాయలు వెచ్చిస్తున్నాం, అడవులను ధ్వంసం చేసే వారిని ఉక్కుపాదంతో అణచివేస్తామని అటు కేంద్రపాల కులు, ఇటు రాష్ట్రాల పాలకులు ఎన్ని హెచ్చరికలు చేసినా, మరెన్ని ప్రకటనలు చేసినా ఆశించిన ఫలితాలు లభించడం లేదు. అంతకంతకు అటవీ విధ్వంసం పెరిగి పోతున్నది. కొందరు అధికారుల అవినీతి, నిర్లక్ష్యం అన్ని టికంటే మించి రాజకీయ జోక్యంతో అటవీ రక్షణ కోసం ఏర్పాటు చేసుకున్న చట్టాలు నిరుపయోగం అవుతున్నాయి. అరణ్యాలను స్మగ్లర్లు వేటగాళ్లకు వదలి కొందరు అధికారులు జనారణ్యంలో ఉండడంతో పరిస్థితి అంత కంతకు దిగజారిపోతున్నది. తెలుగు రాష్ట్రాల్లో ఒకనాడు కాకులు దూరని కీకారణ్యాలుగా పేరు పొందిన నల్లమల, దండకారణ్యాలు సైతం మైదానాలుగా మారిపోతున్నాయి. మరొకపక్క ప్రభుత్వాలు కూడా అటవీ విధ్వంసానికి అభివృద్ధి పేరుతో పాల్పడుతున్నాయనే విమర్శలను కొట్టి వేయలేం. రోడ్లు, ప్రాజెక్టులు, గనుల తవ్వకం తదితర అవసరాల కోసం అడవులను నిర్దాక్షిణ్యంగా నరికివేస్తున్నారు. మరొకపక్క పెరుగుతున్న జన అవసరాలు కూడా ముఖ్యంగా వంటచెరుకుకు ప్రధాన ఆధారంగా అడవులే ఉంటున్నాయి. ప్రతిరోజూ భారత్‌లో మూడవందల ముప్పై ఎకరాలకుపైగా అడవులు అదృశ్యమైపోతున్నాయని గతంలో ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించింది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రాబోయే రెండు, మూడు దశాబ్దాల్లో ముఖ్యంగా గ్రామీణులు అడవులపై వంట చెరుకుకు ఆధారపడాల్సిన పరిస్థితులు పెరుగు తాయని నిపుణులే అభిప్రాయపడుతున్నారు. దీంతో అడవుల నరికివేత మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. ఈ అటవీ సంపద ఇలా అదృశ్యమైపోతుంటే వీటి ఆధారంగా శతాబ్దాల తరబడి జీవనం సాగిస్తున్న పెద్ద పులులు, చిరుత పులులు, దుప్పులు, అడవి పం దులు, కుందేళ్లు, అడవికోళ్లు ఇలా ఒక్కటేమిటి సమస్త వన్యప్రాణులు వేటగాళ్ల బారి నుంచి తప్పించుకోలేక కాల గర్భంలో కలిసిపోతున్నాయి. అడవుల విస్తీర్ణం తగ్గడం, స్మగ్లర్ల కార్యకలాపాలు పెరగడంతో ఈ వన్యప్రాణులు అక్కడ ఆహారం దొరకక జనారణ్యంలోకి చొచ్చుకు వస్తు న్నాయి. ఇటీవల అనేక ప్రాంతాల్లో గ్రామాల్లోకి పులులు, ఎలుగుబంట్లు, అడవిపందులు, ఏనుగులు, తదితర వన్యప్రాణులు ఎన్నో జనారణ్యంలోకి చొచ్చుకువచ్చి ఆహారం కోసం రైతుల పంటలపై పడుతున్నాయి. శ్రీకాకుళం తదితర ఉత్తరాంధ్ర జిల్లాల్లో రాయలసీమలోని చిత్తూరు ప్రాంతంలో అడవి ఏనుగుల గుంపులు చొచ్చుకువస్తున్నాయి. దీంతో ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సాగు చేసుకున్న పంటలు నోటికి అందుతున్న దశలో వన్యప్రాణులు ధ్వంసంచేస్తున్నాయి. కొన్నిప్రాంతాల్లో రైతులపై కూడా దాడులు చేస్తున్నాయి. మొన్న తెలంగాణలో పులిదాడిలో అన్నదాత ఒకరు అసువులు బాశారు. ఇలాంటి సంఘటనలు తరుచుగా చోటు చేసుకుంటున్నాయి. దీంతో కొన్నిప్రాంతాల్లో క్రిమిసంహారక మందుల ప్రయోగంతోనో, కరెంటు తీగలుపెట్టి వన్యప్రాణుల ప్రాణాలు తీస్తున్నారు. ఇక రాయలసీమలోని కడప, చిత్తూరు, నెల్లూరు, తదితర జిల్లాల్లో ఎర్రచందనం కోసం స్మగ్లర్లు చేస్తున్న ఆగడాలకు అంతే లేకుండా పోతున్నది. పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసికాల్పులు జరుపుతున్నా ప్రాణాలు కూడా లెక్క చేయకుండా స్మగ్లింగ్ కొనసాగిస్తున్నారు. అత్యంత విలువైన ఈఅటవీ సంపద కేవలం నెల్లూరు, చిత్తూరు, కడప సరిహద్దుల్లోని వెలుగొండలు, శేషాచలం అడువుల్లో మాత్రమే దొరుకుతాయి. అందుకు కారణం ఏమిటో కొన్నివందల సంవత్స రాలుగా పరిశోధనలు చేసినా వృక్షశాస్త్రజ్ఞులు కనుగొన లేకపోయారు. గతంలో ఒకసారి బ్రిటిష్‌పాలకులు ఇంగ్లాండ్‌కు తీసుకువెళ్లి అక్కడ పెంచే ప్రయత్నంలో కూడా సఫలీకృతం కాలేదు. ఈ అరుదైన వృక్ష సంపదను కాపా డేందుకు 1973లో (కన్వెన్షన్ ఆన్ ఇంటర్నేషనల్ ట్రేండ్ ఇన్ ఎన్‌డేంజర్డ్ స్పీసిస్)లోకి చేర్చారు. దాంతో ఎర్రచందనం ఎగుమతులపై నిషేధం అమలులోకి వచ్చింది. పరిమితిగా ఉన్న వృక్షాలను సంరక్షించుకునేందుకు వెసులుబాటు లభించింది. అయినా ఆనాటి నుంచి ఏదోఒక రూపంలో ఇది ముఖ్యంగా జపాన్‌లాంటి దేశాలకు ఎగుమతి అవుతూనేఉంది. సముద్ర మార్గం ద్వారా దేశసరిహద్దులు దాటించేందుకు ఎప్పటికప్పుడు కొత్త విధానాలు అనుసరిస్తూనే ఉన్నారు. రోడ్డు మార్గం ద్వారా కూడా ఈ అక్రమ రవాణా సాగుతూనే ఉంది. మొన్న ఢిల్లీలో దాదాపు ఎనిమిదికోట్ల విలువైన ఎర్రచందనం దుంగలను అధికారులు కనుగొన్నా రు. మూలాలు ఆంధ్రప్రదేశ్ నుంచే ఉన్నాయి. ఢిల్లీ, చండీగఢ్‌లోని గోదాముల్లో దాచిన సరుకును సమయం చూసి నేపాల్‌కు తరలించి అక్కడి నుంచి చైనాకు చేరవేస్తున్నారు. మణిపూర్, మిజోరం రాష్ట్రాలు ఈ అక్రమ రవాణాకు అడ్డాగా మారిపోయాయి. అయితే ఈ అక్రమ రవాణాను ఆపేందుకు గతంలో భారీ ఎత్తున పోలీసు బలగాలను రంగంలోకి దించి భద్రతను కట్టుదిట్టం చేశారు. పోలీసులు జరిపిన కాల్పుల్లో ఆనాడు ఇరవైమందికిపైగా కూలీలు చనిపోయారు. స్మగ్లర్ల పదఘట్ట నలతో నల్లమల, శేషాచలం అడవులు నేటికీ అతలాకుత లం అవుతున్నాయి. దీంతో వన్యప్రాణులు తలదాచుకునేం దుకు స్థావరాలు లేకుండాపోతున్నాయి. ఇకపక్క అడువు లు తగ్గిపోతున్నాయి. మరొకపక్క విషప్రయోగాలతో వన్యప్రాణులను మట్టుబెట్టే కార్యక్రమం నిర్విఘ్నంగా జరుగుతున్నది. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. అడవులను, వాటి ఆధారంగా జీవనం సాగిస్తున్న వన్యప్రాణులను కాపాడేందుకు త్రికరణశుద్ధిగా అన్ని స్థాయిల్లో ప్రయత్నాలు జరగాలి.



మనం ఉన్నత లక్షణాలు కలిగి ఉంటే సరిపోదు. వాటిని నిలబెట్టుకోవడానికి తగిన సామర్థ్యం కూడా కలిగి ఉండాలి.

సెయింట్ థెరిస్సా



నేర్చుకున్నదాంట్లో ఒక గ్రాము ఆచరణలో పెట్టేందుకు పది గ్రాముల ఇంగిత జ్ఞానం అవసరం.

ఆల్బర్ట్ కామూ

# ప్రజావాక్కు



### రవాణా సంస్కరణల దిశగా తెలంగాణ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న చెక్‌పోస్టుల మూసివేత నిర్ణయం, అలాగే కేంద్రం సూచించిన జీఎస్టీ 2.0 తరువాతి రవాణా సంస్కరణల దిశగా తెలంగాణలో ఒక సాహసోపేతమైన అడుగుగా నిలిచింది. ఈనిర్ణయం రవాణారంగంలో పారదర్శకత, సమర్థతను పెంపొందించడమే కాకుండా అవినీతిని అరికట్టడంలో కీలక పాత్ర పోషించనుంది. ఇంతకాలం రోడ్డు రవాణా చెక్‌పోస్టులు వాణిజ్య రవాణాదారులకు ఇబ్బందికరంగా మారాయి. అనవసర ఆలస్యం, లంచాల వ్యవహారం, ఇంధన వ్యయం వంటి సమస్యలతో వ్యాపార కార్యకలాపాలు దెబ్బతిన్నాయి. ఆ చెక్‌పోస్టులను తొలగించడం ద్వారా ప్రభుత్వం వ్యాపార సౌలభ్యాన్ని పెంచుతూ, సమయ నష్టాన్ని తగ్గించగలదు.

**- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి**

### గురువులను గౌరవించండి

విద్యార్థులజీవితంలో గురువులు ఎంతోముఖ్యమైన స్థానాన్ని కలిగి ఉంటారు. వారు మనకు పాఠాలు నేర్పడమే కాకుండా, మంచి మనుషులుగా మారే మార్గాన్ని చూపిస్తారు. జీవిత విలువలనునేర్పిస్తారు. అందుకే విద్యార్థులు తమ గురువులను గౌరవించాలి, వారు చెప్పిన మాటలను ఆచరించాలి. గురువులను గౌరవించడం అంటే కేవలం నమస్కారంచేయడంకాదు. వారి బోధనలను గుండె చప్పుళ్లలోనిలుపుకోవడం, జీవితంలో ఆచరించడం కూడా. గురువులు చూపిన దారిలో నడిస్తేనే విద్యార్థులు విజయం సాధిస్తారు. గురువు ఆశీర్వాదం పొందిన విద్యార్థి ఎప్పుడూ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తాడు.

**- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్**

### పరిశోధకులను ప్రోత్సహించాలి

రాష్ట్రంలో ఉన్నపర్యాటక ప్రాంతాలను, కట్టడాలను, నిర్మాణాలను, త్రవ్వకాలను, పురావస్తుశాఖ ఆధ్వర్యంలో పరిశోధనలను మెరుగుపరచాలి. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల నుండి డాక్టరేట్ పట్టా పొందిన వారిచేత చారిత్రాత్మకమైన ప్రదేశాల ప్రాముఖ్యత గురించి ప్రజలకు తెలియజేయడం కోసం రచనల ద్వారా ఫోటోల ద్వారా సేకరించడానికి పరిశోధనలను జరిపించాలి. నేటి సమాజానికి చరిత్రత్మకమైన ప్రదేశాల గురించి తెలియజేయాలి.

**- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా**

### సిఎన్జి స్టేషన్ల సంఖ్యను పెంచాలి

నేటి ఆధునిక కాలంలో సిఎన్జి (కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్) వాహనాల సంఖ్య క్రమంగా పెరుగుతుంది. వివిధ కార్ల కంపెనీలు సిఎన్జి వాహనాలను మార్కెట్లోకి విడుదల చేస్తున్నాయి. దీంతోపాటు అనేకమంది సిఎన్జి కార్ల కొనుగోలు మీద మక్కువ చూపిస్తున్నారు. పెట్రోల్ డీజిల్‌తో పోలిస్తే ధర తక్కువగా వుంది. మైలేజీ రావడం జరుగుతుంది. కార్ల సంఖ్యకు అనుగుణంగా సిఎన్జి స్టేషన్లసంఖ్య తక్కువగా ఉండడంతో కార్ల వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా హనుమకొండ నగరంలో భీమారం వైపు ఒకటి నక్కలగుట ప్రాంతంలో మరొకటి కాజీపేటలో ఒకటి వున్నాయి. అదేవిధంగా హనుమకొండ నుంచి భూపాలపల్లి వెళ్లే దారిలో చెల్పూరు వద్ద మాత్రమే సిఎన్జి స్టేషన్ ఉంది కాబట్టి ఆయా పెట్రోల్ కంపెనీ యాజమాన్యాలు స్పందించి కార్ల వాహనదారుల అవసరార్థం సిఎన్జి స్టేషన్ల సంఖ్య పెంచాలి.

**- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా**

### బదలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు 2025 జూన్ నెలలో బదిలీలు చేపట్టింది. బదలీ అయిన వారిని పాతస్కూల్లో 50శాతం ఉపాధ్యాయులు లేని కారణంగా పాఠశాలలకు తిరిగి డిప్యూటేషన్ ద్వారాచేరమని ప్రభుత్వం ఉత్తర్వులు జీఓ 22ఇచ్చింది. దీంతో ఉపాధ్యాయులు సర్దుబాటు కోసమేనని పాత పాఠశాలలోనే పని చేస్తున్నారు. వీరు బదలీ అయ్యి నాలుగునెలలు గడుస్తున్నా రిలీవ్ చేయలేదు. వీరిలో ఎనిమిది సంవత్సరాలకుపైగా పని చేసి తప్పనిసరిగా బదలీ అయిన ఉపాధ్యాయులు, మారుమూల ప్రాంతాలలో ఇబ్బంది పడుతున్న మహిళా ఉపాధ్యాయులు, వయస్సు మళ్లిన ఉపాధ్యాయులు ఉన్నారు.

**-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా**

### ట్రంప్ తిక్క నిర్ణయాలు

అమెరికా అవలంబిస్తున్న వైఖరి అలాగేఉన్నది. ఇందుకు రెండు కారణాలున్నాయి. ఉక్రెయిన్‌ను ఇజ్రాయెల్ చెప్పు చేతల్లో ఉండమని అంటున్నది మరోవైపు చైనా తో ఆపన్న హస్తము చాస్తున్నది. మరొకవైపు భారత్ వంటి నమ్మకస్తుడు అయిన మిత్ర దేశాన్ని రష్యా నుండి చమురూ కొనుగోలు చేయకూడదు అని అంటుంది ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కానీ విషయం.

**-భారత అవినాష్, జనగామ**

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ప్రమాదంలో ఐక్యరాజ్యసమితి అస్తిత్వం

***ధనిక దేశాల ఆగడాలను నిలువరించలేక, అడకత్తెరలో పోకచెక్కలా నలిగిపోతూ, కొన్నిదేశాలు మౌనముద్ర వహిస్తూ, తటస్థంగా మనుగడ సాగిస్తున్నాయి. ఎంతో విస్తృతమైన యంత్రాంగం కలిగి ఉండి, ప్రపంచ శాంతిసాధన కోసం ఏర్పడిన అంతర్జాతీయ సంస్థ ఐక్యరాజ్య సమితి నిర్వీర్యమైపోయింది. ఐక్యరాజ్య సమితి యుద్ధాలను నివారించడంలో వైఫల్యం చెందిందని డోనాల్డ్ ట్రంప్ స్వయంగా ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలోనే తీవ్రమైన విమర్శ చేయడం జరిగింది. శాంతి స్థాపనలో ఘోర వైఫల్యం చెందిన ఐక్యరాజ్య సమితి మనుగడ ఇక ప్రశ్నార్థకమే. ఐ.రా.స మరో నానాజాతి సమితి (లీగ్ ఆఫ్ నేషన్స్)లా మిగిలిపోయే అవకాశముంది. యుద్ధాలను నివారించడానికి, ప్రపంచంలో శాంతిని స్థాపించడానికి ఇతర దేశాల కలిమిపై, బలిమిపై, ఆదేశాలపై ఆధారపడని శక్తివంతమైన మరో అంతర్జాతీయ వేదిక నిర్మించవలసిన అవసరం ఎంతైనా ఉంది.***



సుంకవల్లి సత్తిరాజు

ప్రపంచ యుద్ధాల వలన నెల కొంటున్న అశాంతిని రూపుమాపి, ప్రపంచంలో శాంతిని నెలకొల్పి, ప్రజల ప్రాణాలను కాపాడి వారిని భయం నుండి భద్రత వైపు నడిపించి, ప్రజల మధ్య సామరస్యాన్ని నెలకొల్పడానికి, 1945 అక్టోబర్ 24వ తేదీన 51 సభ్యదేశాల చేరికతో ఐక్యరాజ్య సమితి అధికారికంగా ఆవిర్భవించింది. ఇంతింతై వటుడింతై... మాదిరిగా ఐక్యరాజ్య సమితిలో ప్రస్తుత సభ్య దేశాల సంఖ్య 193కి పెరిగింది. మొదటి మహా సంగ్రామంలో సుమారు 40 మిలియన్ల మంది ప్రజలు, సైనికులు మృత్యువాత పడ్డారు. 1939-45 సంవత్సరాల మధ్య ఆరు సంవత్సరాల పాటు అక్షరాజ్యాలు, మిత్ర రాజ్యాల మధ్య సుదీర్ఘంగా కొనసాగిన రెండవ మహా ప్రపంచ సంగ్రామం చరిత్రలో భయంకరమైన మారణహోమానికి సజీవ సాక్ష్యంగా నిలిచింది. సైనికులు ప్రజలతో సహ సుమారు 70మిలియన్ల మందికిపైగా ఈ యుద్ధంలో మరణించినట్టు గణాంకాలు సూచిస్తున్నాయి. ఈ మహా యుద్ధ ప్రళయాన్ని నిలువరించడంలో అప్పటి నానాజాతి సమితి (లీగ్ ఆఫ్ నేషన్స్) ఘోరమైన వైఫల్యాన్ని మూటగట్టుకుంది. లీగ్ ఆఫ్ నేషన్స్‌కు ప్రత్యామ్నాయ అంతర్జాతీయ వేదికగా ఐక్యరాజ్య సమితి ఆవిర్భవించింది. అయితే ఐక్యరాజ్య సమితి కూడా లీగ్ ఆఫ్ నేషన్స్ దారిలోనే పయనిస్తూ, తన మనుగడను కోల్పోయి, అదృశ్యమయ్యే ప్రమాదం పొంచి ఉంది. ప్రపంచ జనాభా 8.2 బిలియన్లకు చేరింది. కొన్ని దేశాలుజనాభా సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, మరికొన్ని దేశాల్లో జన సంఖ్య తగ్గి, యువ తరం లేక అనేక ఇబ్బందులు పడుతున్నాయి. కొన్ని దేశాలు ఆర్థిక మందగమనంతో ప్రజల అవసరాలు తీర్చలేక సతమతమవుతున్నాయి. కోవిడ్ సంక్షోభం వలన ఆర్థికంగా అనేక దేశాలు అస్తవ్యస్త పరిస్థితులను చవిచూసాయి. కోవిడ్‌తర్వాత రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఎప్పటికి ముగుస్తుందో తెలియదు. అలాస్కాలో ట్రంప్, పుతిన్‌ల మధ్య జరిగిన శాంతి చర్చలు అసంపూర్తిగా ముగియడంతో మరో దఫా చర్చలు బుడాపెస్ట్‌లో జరగబోతున్నాయి. ఉక్రెయిన్ డొనెట్స్క్ ప్రాంతాన్ని వదిలేస్తే, యుద్ధాన్ని ఆపేస్తానని రష్యా అధ్యక్షుడు పుతిన్ షరతు పెట్టడం జరిగింది. ఇప్పటికే డొనెట్స్క్ లోని 75 శాతం భూభాగం రష్యా అధీనంలో ఉంది. తన షరతును ఉక్రెయిన్ అంగీకరిస్తే, తన అధీనంలోని కొన్ని భూభాగాలను ఉక్రెయిన్‌కు అప్పగిస్తానని పుతిన్ ట్రంప్‌తో జరిపినటెలిఫోన్ సంభాషణ సమయంలో పేర్కొనడం జరిగింది. పుతిన్ షరతును జెలెన్‌స్కీ తిరస్కరించినట్టు, ట్రంప్ మౌనం వహించినట్టు వార్తా కథనాలు వెలువడ్డాయి. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో ట్రంప్ పుతిన్‌ల మధ్య జరగబోయే ముఖాముఖి చర్చలు ఎలాంటి ఫలితాలనిస్తాయో ఊహించడం కష్టం. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న రష్యా, ఉక్రెయిన్ యుద్ధం వలన అనేక విపత్కర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రష్యా వద్ద చమురు దిగుమతి చేసుకుంటున్న కారణంగా భారత్‌పై ట్రంప్ ట్రేడ్ వార్, వీసా నిబంధలు, నిర్బంధాలు కొనసాగిస్తున్నారు. చైనా, అమెరికాల మధ్య టారిఫ్‌ల గోల పతాక స్థాయికి చేరింది. ఏడు యుద్ధాలను ఆపానంటున్న ట్రంప్‌కు శాంతిబహుమతి దక్కలేదు. ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య శాంతియుత వాతావరణం నెలకొన్నా, ఈ దేశాల మధ్య ఎప్పుడైనా అగ్గి రాజుకునే అవకాశం లేదు. హమాస్ లక్ష్యంగా గాజాలో కొనసాగుతున్న రక్తపాతానికి స్వస్తిచెప్పడానికి ట్రంప్ మధ్యవర్తిత్వంతో ఇజ్రాయిల్ అంగీ కారం తెలపడం ముదావహం. భారత్ చేతిలో చావుదెబ్బ తిన్న పాక్ తన వక్రబుద్ధి విడనాడడం




లేదు. భారత్‌ను ఏదో చేయాలనే పైశాచిక ధోరణితో పాక్ నేల విడిచి సాము చేస్తున్నది. పాకిస్థాన్‌లోని బలూచిస్తాన్, సింధ్, పాక్ ఆక్ర మిత కాశ్మీర్ ప్రాంతాలు భగ్గమంటున్నాయి. వేరు కుంపటి పెట్టుకోవాలని ప్రయత్నిస్తున్నాయి. పులిమీద పుట్రలా అఫ్ఘా నిస్థాన్ పాక్‌కు ముచ్చెమటలు పట్టిస్తున్నది. పాక్‌కుఇస్లామిక్ దేశాలు కూడా సంఘీభావం తెలపడం లేదు. అఫ్ఘానిస్థాన్ దాడులతో పాక్ భీతిల్లుతున్నది. స్వంత ఇంటిని చక్కదిద్దుకోలేని పాక్ అమెరికా చెంత పదాక్రాంతమయింది. నేపాల్‌లో ఇటీవల చోటుచేసుకున్న జన్‌జడ్ ఉద్యమం ప్రపంచదేశాలకు ఒక హెచ్చరిక వంటిది. బంగ్లాదేశ్‌లో అరాచక పరిస్థితులు నెలకొన్నాయి. ప్రపంచంలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. ఈజిప్టు ఇథియోపియా, థాయ్‌లాండ్‌కంబోడియా, భారత్ పాక్, ఇజ్రాయిల్ ఇరాన్, ఇజ్రాయిల్ పాలస్తీనా, రువాండా కాంగో, అజర్ బైజాన్ ఆర్మీనియా తదితర యుద్ధాలను తానే ఆపానంటూ ట్రంప్ పదే పదే వల్లె వేస్తున్నా, ఆయా దేశాల మధ్య కుదిరిన శాంతి ఒప్పందాలు కేవలం తాత్కాలికమే. ప్రస్తుతం కాల్పుల విరమణ పేరుతోనే, ట్రంప్ బెదిరింపుల వలనో వివిధ దేశాల మధ్య సంఘర్షణలు తాత్కాలికంగానే సర్దుమణిగాయి. భవిష్యత్తులో ఏం జరుగుతుందో ఊహించలేం. ప్రపంచంలో అశాంతి రాజ్యమేలుతున్నది. ప్రపంచంలోని పలుదేశాల మధ్య ఆధిపత్య భావజాలంతో, ఇతర దేశాల భూభాగాలను, సహజ సంపదను కబళించాలనే దుగ్ధతో, అత్యాశతో యుద్ధాలు జరుగుతున్నాయి. భారత్ లాంటి దేశాలను ఆర్థికంగా ఎదగకుండా చేయడానికి అగ్రదేశాలు విశ్వప్రయత్నం చేస్తున్నాయి. పాక్ లాంటి దేశాలు ఆర్థికంగా చితికిపోయినా ఉగ్రవాదులకు స్వర్గధామంగా నిలుస్తున్నాయి. మయన్మార్, వెనిజులా వంటి దేశాల్లో ప్రజలకు స్వేచ్ఛలేదు. కొన్ని దేశాలు నియంతృత్వపు పోకడలు కొనసాగిస్తున్నాయి. అగ్రదేశాల పడగ నీడలో కొన్ని దేశాలు మొద్దునిద్దుర పోతుంటే, మరికొన్నిదేశాలు ఐ.ఎం.ఎఫ్, వరల్డ్ బ్యాంకు వంటి ఆర్థిక సంస్థల సహాయంతో తమతమ దేశాల ఆర్థిక అవసరాలను తీర్చడంలో తాత్కాలికంగా నెట్టుకొస్తున్నాయి. వీటో అధికార దర్పంతో అగ్రరాజ్యాలు చెలరేగిపోతున్నాయి. భద్రతామండలిలో భారత దేశానికి శాశ్వత సభ్యత్వం అందని ద్రాక్షలా మారింది. ప్రపంచ శాంతిని కాపాడడంలోను, యుద్ధాలను నివారించడంలోను ఐక్యరాజ్య సమితి ఘోరంగా వైఫల్యం చెందింది. ఐక్యరాజ్య సమితి ఒక అవశేష అవయంగా, ఆరో వేలిలా రూపాంతరం చెందింది. ఏ లక్ష్య సాధన కోసం ఐక్యరాజ్య సమితి అవతరిం చిందో, ఆ లక్ష్యాల సాధనలో విఫలం కావడం దురదృష్ట కరం. పేద దేశాల పక్షాన, యుద్ధపీడిత దేశాల పక్షాన నిల బడవలసిన ఐక్యరాజ్య సమితి కేవలం ధనిక దేశాలకువంత పాడే పరిస్థితి తలెత్తడం సముచితం కాదు. ఏడు దశాబ్దాలకు పైగా భారత్ పొరుగునున్న పాక్ ప్రేరిత ఉగ్రవాద చర్యలతో విసుగెత్తిపోతుంటే, ఇప్పటి వరకు ఐ. రా. స ఒరగబెట్టిం దేమీ లేదు. అదే అగ్రదేశాలు ఇతర దేశాలపై దాడి చేస్తుంటే, ఆ దేశాల ఆదేశాలకు, వారి అడుగులకు మడుగులొత్తడం విచిత్రం. గాజాలో రక్తపాతం ఐక్యరాజ్య సమితికి కనిపించ లేదా? బలూచిస్తాన్, సింధ్, పి.ఓ.కె ప్రజలు పాక్ నుండి స్వేచ్ఛ కోసం తపించడం ఐ.రా.స దృష్టికి రాలేదా? ఉక్రె యిన్ రష్యా యుద్ధంలో అమాయక ప్రజలు చనిపోతుంటే, ఆ దృశ్యం ఐ.రా.స కంటికి కనిపించలేదా? అన్ని దేశాల ప్రజలు యుద్ధాలను నిరసిస్తున్నారు. తినడానికి తిండిలేక, ఉపాధి అవకాశాలు లేక, తీవ్రమైన ఆర్థిక అంతరాల మధ్య అవినీతి, దరిద్రం వంటి అస్తవ్యస్త పరిస్థితుల్లో జీవిస్తూ, ఆకలి కేకలతో అలమటిస్తున్న సామాన్య ప్రజల గోడు పై గొడ్డలి పోటులా యుద్ధాలు పరిణమించాయి. ధనిక దేశాల ఆగడాలను నిలువరించలేక, అడకత్తెరలో పోకచెక్కలా నలిగి పోతూ, కొన్నిదేశాలు మౌనముద్ర వహిస్తూ, తటస్థంగా మను గడ సాగిస్తున్నాయి. ఎంతో విస్తృతమైన యంత్రాంగం కలిగి ఉండి, ప్రపంచ శాంతిసాధన కోసం ఏర్పడిన అంతర్జాతీయ సంస్థ ఐక్యరాజ్య సమితి నిర్వీర్యమైపోయింది. ఐక్యరాజ్య సమితి యుద్ధాలను నివారించడంలో వైఫల్యం చెందిందని డోనాల్డ్ ట్రంప్ స్వయంగా ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలోనే తీవ్రమైన విమర్శ చేయడం జరిగింది. శాంతి స్థాపనలో ఘోర వైఫల్యం చెందిన ఐక్యరాజ్య సమితి మనుగడ ఇక ప్రశ్నార్థకమే. ఐ.రా.స మరో నానా జాతి సమితి (లీగ్ ఆఫ్ నేషన్స్)లా మిగిలిపోయే అవకాశముంది. యుద్ధాలను నివారించడానికి, ప్రపంచంలో శాంతిని స్థాపించడానికి ఇతర దేశాల కలిమిపై, బలిమిపై, ఆదేశాలపై ఆధారపడని

# యువత ఆత్మహత్యలను అరికట్టలేమా?

మేకిరి దామోదర్

మన దేశంలో సంవత్సరానికోసారి ఆత్మహత్యల సంఖ్య ఆందోళనకరంగా పెరుగుతోంది. సాగు రంగంలో సంక్షోభం, కుటుంబ కలహాలు, నిరుద్యోగం, ఉపాధి అవకాశాల లేమి వంటి కారణాలతో రైతులు, గృహిణులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇప్పుడు విద్యార్థుల వరకూ ఈ విషాద గాథ విస్తరించింది. 2019లో దేశవ్యాప్తంగా 1,39,123 ఆత్మహత్యలు నమోదయ్యాయి. 2023 నాటికి ఈ సంఖ్య 1,71,418కి పెరిగింది. వీటిలో పెద్దవాటా రైతులకూ, విద్యార్థులకూ చెందింది. ముఖ్యంగా మార్కులు, ర్యాంకుల ఒత్తిడికి తాళలేక, పరీక్షల్లో వైఫల్యం భయంతో అనేకమంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. 2017లో దేశవ్యాప్తంగా 1.29 లక్షల మందితమ ప్రాణాలను తామే తీసుకుంటే, 2023లో ఈ సంఖ్య 1.71 లక్షలకు చేరింది. విద్యార్థుల ఆత్మహత్యలు 2017లో9,905 ఉండగా 2023లో 13,892కి పెరిగాయి. ఇవి పోలీసుల ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఎన్‌సీఆర్బీ సేకరించిన గణాంకాలు మాత్రమే. వెలుగులోకి రాని సంఘటనలను పరిగణిస్తే ఈ సంఖ్య మరింతగా ఉందనే అంచనా నిపుణులు చెబుతున్నారు. పిల్లల ఇష్టాలు, సామర్థ్యాలను పక్కన పెట్టి పెద్దలు బలవంతంగా కోర్సులు ఎంచి పెడుతున్నారు. ఆటవిడుపుకి అవకాశం లేకుండా బడి, కోచింగ్ సెంటర్ అనే బంధ బాధలతో పిల్లల బాల్యం మసకబారుతోంది. అందరి తెలివితేటలను ఒకే త్రాసుపల్లెలో కొలిచే అశాస్త్రీయ పరీక్షా విధానం యువత మనసును విసిగిస్తోంది. ఎన్‌సీఆర్బీ తాజా నివేదిక ప్రకారం, 2023లో దేశవ్యాప్తంగా ఆత్మహత్యలకు పాల్పడిన విద్యార్థులు 13,892 మంది. వీరిలో 7,300 మంది బాలురు, 6,559మంది బాలికలు, ముగ్గురు ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. ఇది రైతు, రైతు కూలీల ఆత్మహత్యల కంటే



28.79 అధికం. ఈ మరణాల అధిక భాగం మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో చోటుచేసుకున్నాయి. 2014తో పోలిస్తే 2023 నాటికి విద్యార్థుల ఆత్మహత్యలు 72 శాతం పెరిగాయి. తెలంగాణలో 4,732, ఆంధ్రప్రదేశ్‌లో 4,188 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఇది "చదువుతారా, చస్తారా?" అనే భయభ్రాంత వాతావరణం సృష్టిస్తున్న మన విద్యా వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనం. ర్యాగింగ్, కులవివక్ష, ఉపాధి లేమి, మత్తు పదార్థాల వినియోగం కూడా విద్యార్థులను మానసికంగా కుంగదీస్తున్నాయి. ఈ సమస్యలు ఎదుర్కోలేక చాలామంది యువత ఆత్మహత్యల దారిని ఎంచుకుంటున్నారు. విద్య అంటే కేవలం పాఠాలు కాదు. స్వతంత్రంగా ఆలోచించే శక్తి, సరికొత్త మార్గాలు కనుగొనగల ధైర్యం, జీవిత ఆటుపోట్లను ఎదుర్కొనే సహనం నేర్పే ప్రక్రియ అది. కానీ మన వ్యవస్థలో ఈ అంశాలన్నీ విస్మరించబడ్డాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల ప్రకారం, ప్రతి లక్ష జనాభాకు కనీసం ముగ్గురు సైక్రియాట్రిస్టులు అవసరం. కానీ మన దేశంలో కేవలం 0.75 మంది మాత్రమే ఉన్నారు. మానసిక వైద్యుల కొరతను తగ్గించేందుకు వ్యవస్థాగత చర్యలు తీసుకోవడం అత్యవసరం. ఇటీవల సుప్రీంకోర్టు విద్యాసంస్థల్లో మానసికఆరోగ్య సాయం, కౌన్సెలింగ్ వ్యవస్థ తప్పనిసరి చేయాలని సూచించింది. ఈ మార్గదర్శకాలు కఠినంగా అమలైతేనే విద్యార్థుల ప్రాణాలు కాపాడగలం. ప్రభుత్వాలు, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, సమాజం -అందరూ కలసి ఈ సమస్యను ఎదుర్కొనాలి. మనకెందుకులే?" అనే నిర్లక్ష్యపు ధోరణి నుంచి బయటపడి మన సమాజం, మన బాధ్యత అనే చైతన్యం అవసరం. యువత మన దేశ భవిష్యత్తు. వారిని రక్షించడం, ప్రోత్సహించడం మన సమిష్టి ధర్మం. మానసిక ప్రశాంతత కలిగిన మనిషి చీకట్లలో కూడా దారి కనుగొంటాడు. అలాంటి ధైర్యం, స్థిరత్వం కలిగిన తరం కోసం కుటుంబాలు, పాఠశాలలు,

# 'జెండర్ స్టడీస్' విద్యార్థులకు ఉపాధి కల్పించాలి

సోరుపాక అనిల్ కుమార్

మహిళల భద్రత అనే అంశం ఈ రోజుల్లో భారత సమాజంలో అత్యంత ప్రాధాన్యం పొందిన చర్చాంశంగా మారింది. ప్రతిరోజూ వార్తలలో కనబడుతున్న లైంగిక వేధింపులు, గృహ హింస, మానసిక బాధలు ఇవి. మహిళల భద్రత కేవలం చట్టపరమైన అంశం కాకుండా, మానసిక, సామాజిక, సాంస్కృతిక సమస్య కూడా అని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలు, ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం, మహిళల రక్షణ కోసం ప్రత్యేకంగా ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్, భారోసా సెంటర్స్ వంటి విభాగాలను ఏర్పాటు చేసి, మహిళలకు న్యాయం చేయడంలో విశేష పాత్ర పోషిస్తున్నాయి. అయితే ఈ విభాగాల్లో అత్యంత ముఖ్యమైన స్థానం పొందిన కౌన్సిలర్ పోస్టుల విషయంలో ఒక పెద్ద లోపం ఇప్పటికీ కొనసాగుతోంది. ఆ లోపం ఏమిటంటే జెండర్ స్టడీస్ పూర్తి చేసిన విద్యార్థులను ఇప్పటికీ అర్హులుగా పరిగణించకపోవడం. జెండర్ స్టడీస్ అనే విద్యా కోర్సు ప్రస్తుతం భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న శాస్త్రం. ఈ కోర్సు చదివే విద్యార్థులు కేవలం లింగ సమానత్వం గురించి సిద్ధాంతాత్మక పరిజ్ఞానం మాత్రమే కాకుండా, మహిళలపై హింస, లైంగిక వేధింపులు, ట్రాఫికింగ్, మానసిక ఆందోళనలు వంటి సమస్యలను లోతుగా అధ్యయనం చేస్తారు. వారు లింగ సున్నిత దృక్పథంను అభివృద్ధి చేసుకుంటారు, హ్యూమన్ రైట్స్ సోషల్ వర్క్ పద్ధతులపై సమగ్ర అవగాహన పొందుతారు. ఇలాంటి సమగ్ర శిక్షణ పొందిన వారు ఉమెన్ సేఫ్టీ వింగ్‌లో కౌన్సిలర్‌గా పనిచేస్తే, బాధిత మహిళలతో మరింత సున్నితంగా, మానవీయంగా వ్యవహరించగలరు. బాధితురాలి మానసిక స్థితి అర్థం చేసుకోవడం, ఆమె భయాన్ని తగ్గించడం, చట్టపరమైన మార్గదర్శనం ఇవ్వడం ఇవన్నీ కౌన్సిలర్ బాధ్యతలు. ఈ పనిలో భావోద్వేగపరమైన సహనం, జెండర్ అవగాహన, మానసిక ధృఢత అవసరం. ఇవన్నీ జెండర్ స్టడీస్ విద్యార్థుల శిక్షణలో ప్రధాన భాగంగా ఉంటాయి. అయితే ప్రస్తుత నియామక విధానాలు మాత్రం ఇంకా పాత విధానాలకే పరిమితమై ఉన్నాయి. కౌన్సిలర్ పోస్టులకు సాధారణంగా సైకాలజీ లేదా సోషల్ వర్క్ చేసినవారినే ఎంపిక చేస్తున్నారు. కానీ జెండర్ స్టడీస్ కూడా ఈ రెండింటిని సమ్మిళితంగా కలిగిన ఆధునిక విద్యా రంగం. సైకాలజీ మానసిక ఆరోగ్యంపై



దృష్టి పెడితే, సోషల్ వర్క్ సమాజంలోని వ్యక్తిగత సమస్యల పరిష్కారాన్ని సూచిస్తుంది. కానీ జెండర్ స్టడీస్ ఈ రెండింటిని మించి, లింగ అసమానతల మూలాలను అర్థం చేసుకుని వాటిని సామాజిక మార్పు ద్వారా పరిష్కరించే దిశగా దృష్టి సారిస్తుంది. తెలంగాణలో గతంలో కాకతీయ యూనివర్సిటీ, ప్రస్తుతం హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీలు ఎం ఏ జెండర్ స్టడీస్ కోర్సును నాణ్యతతో బోధిస్తున్నాయి. ఈ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు ప్రస్తుతం ఉద్యోగ రహితులుగా ఉన్నారు. వారు ప్రభుత్వ ప్రాజెక్టులు, మహిళా కమిషన్‌లు, ఉమెన్ సేఫ్టీ వింగ్‌లలో పని చేసే అవకాశం కోరుతున్నారు. కానీ నియామకాలలో కోర్సు పేరు లేకపోవడం వల్ల వారు అర్హత కోల్పోతున్నారు. ఇది కేవలం ఉద్యోగ రహిత సమస్య కాదు. ఇది విద్యా సమానత్వానికి విరుద్ధమైన అంశం. ప్రభుత్వం ఈ అంశాన్ని గమనించి, ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్, 181 వుమెన్ హెల్ప్‌లైన్ వంటి విభాగాల్లో కౌన్సిలర్ పోస్టులకు జెండర్ స్టడీస్ విద్యార్థులను కూడా అర్హులుగా గుర్తించాలి. వారు ఫీల్డ్ ట్రైనింగ్ పొందినవారు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన అనుభవం ఉన్నవారు. ఇటువంటి వ్యక్తులు బాధితురాళ్లతో మాట్లాడినప్పుడు వారు కేవలం సలహాదారులుగా కాకుండా, ఒక మానవీయ ఆధారంగా నిలుస్తారు. ఇక ఈ మార్పు కేవలం ఉద్యోగ అవకాశాల పరిమితిలోనే ఉండదు. జెండర్ స్టడీస్ విద్యార్థులు వ్యవస్థలో చేరడం ద్వారా పోలీస్ వ్యవస్థలోనే జెండర్ సెన్సిటివిటీ పెరుగుతుంది. మహిళా భద్రతా విధానాలు మరింత మానవీయంగా మారతాయి. చట్టపరమైన వ్యవహారాల్లో కూడా సానుభూతి ప్రధాన పాత్ర పోషిస్తుంది. ప్రస్తుతం ఉన్న ప్రపంచంలో మహిళా భద్రత అంటే కేవలం రక్షణ చర్యలు కాదు. అది మానసిక, సామాజిక, భావోద్వేగ స్థిరత్వాన్ని పునరుద్ధరించే ప్రక్రియ. ఈ ప్రక్రియలో జెండర్ స్టడీస్ విద్యార్థులు ముందుండాలి. వారు మహిళా హక్కుల ఉద్యమానికి శాస్త్రీయ దృష్టికోణం తీసుకురాగలరు. కాబట్టి, ప్రభుత్వం ఈ కోర్సు విద్యార్థులను కూడా ఉమెన్ సేఫ్టీ వింగ్ కౌన్సిలర్ పోస్టులకు అర్హులుగా గుర్తించి, ప్రత్యేక నోటిఫికేషన్లు ఇవ్వడం అవసరం. ఇది కేవలం విద్యార్థుల భవిష్యత్తు పరిరక్షణ మాత్రమే కాదు మహిళా భద్రతా వ్యవస్థను మరింత సున్నితమైన, సమర్థవంతమైన, మానవీయ దిశగా నడిపించే ఒక ప్రగతిశీల అడుగు అవుతుంది. అంతేకాకుండా జెండర్ స్టడీస్ పూర్తి చేసిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించినట్లు అవుతుంది. కొంతవరకు నిరుద్యోగ సమస్య కూడా తీరుతుంది. ప్రభుత్వం వెంటనే జెండర్ స్టడీస్ పూర్తి చేసిన విద్యార్థులకు అవకాశం కల్పించాలి.

24-10Pg5.qxd:24-10Pg5.qxd 1/1/02 5:54 AM Page 1





## మహాఘట్‌బంధన్ సిఎం అభ్యర్థిగా తేజస్వీ యాదవ్

- ఉప ముఖ్యమంత్రిగా ముఖేశ్ సహాని
- పేర్లు ప్రకటించిన కాంగ్రెస్ నేత అశోక్ గెహ్లాట్

**పాట్నా, అక్టోబరు 23:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు విపక్ష కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్‌జెడి అగ్రనేత తేజస్వీ యాదవ్‌ను మహాఘట్‌బంధన్ ప్రకటించింది. అలాగే ఉపముఖ్యమంత్రి అభ్యర్థిగా కూటమికి చెందిన వికాస్ శీల్ ఇన్సాన్ పార్టీ(విఎస్‌పి) అధినేత ముఖేశ్ సహాని పేరును వెల్లడించింది. గురువారం పట్నాలో నిర్వహించిన సమావేశంలో మహాఘట్‌బంధన్ పార్టీల నేతలు హాజరయ్యారు. కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిపై ఏకాభిప్రాయానికి వచ్చి తేజస్వీ పేరును ఖరారు చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ సీనియర్ నేత అశోక్ గెహ్లాట్ ప్రకటించారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, తమతో పాటు ఉన్న నేతలంతా కలిసి ఈ నిర్ణయం తీసుకున్నట్లు అశోక్ గెహ్లాట్ ప్రకటించారు. అనంతరం తేజస్వీ యాదవ్ మాట్లాడుతూ... 'ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కాదు, బీహార్ అభివృద్ధి కోసం చేతులు కలిపాం. అవినీతి, నేరం అనే ఎన్ డీఏ డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని తరిమికొట్టడానికి కలిసి పనిచేస్తాం. తమకు బీహార్ ప్రజలు 20 నెలలు అవకాశమిస్తే, 20 నెలల్లోనే 20 సంవత్సరాలలో చేయని పనిని పూర్తి చేస్తాం' స్పష్టం చేశారు. ప్రస్తుతం తేజస్వీ యాదవ్ బీహార్ ప్రతిపక్ష నేతగా ఉన్నారు. గతంలో ఉపముఖ్యమమంత్రిగా పనిచేశారు. మహాఘట్‌బంధన్‌లో విభేదాల నేపథ్యంలో కొన్ని స్థానాల్లో ఆర్‌జెడి, కాంగ్రెస్ పరస్పరం పోటీ చేస్తున్నాయి. కాంగ్రెస్ 61 స్థానాల్లో పోటీ చేయగా, ఆర్‌జెడి 143 మంది అభ్యర్థులను ప్రకటించింది. ఈ పరిణామంతో కూటమిలో చీలిక వచ్చిందనే వార్తలకు బలం చేకూర్చినట్లు అయ్యింది. ఈ క్రమంలో ఇరు పక్షాలు సమావేశమై తేజస్వీ యాదవ్ పేరు ఖరారు చేశాయి.

## ఆసియాన్ సదస్సుకు వెళ్లని ప్రధాని

### వర్చువల్‌గా పాల్గొంటా: మోడీ

### ట్రంప్, మోడీ భేటీ లేనట్లే ..

### భారత్ ప్రతినిధిగా హాజరుకానున్న జైశంకర్



**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** కౌలాలంపూర్‌లో ఈ నెల 26 నుంచి జరగనున్న 22వ ఆసియాన్ శిఖరాగ్ర సదస్సుకు తాను వెళ్లడం లేదు. వర్చువల్‌గా హాజరవుతున్నట్లు ప్రధాని మోడీ స్వయంగా ప్రకటించారు. ఆసియాన్- భారత్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా బలోపేతం చేయడానికి ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఈ సదస్సు నేపథ్యంలో మలేషియాతోపాటూ కంబోడియాలో కూడా ప్రధాని పర్యటించాలని తొలుత భావించారు. అయితే, తాజాగా ఆయన ఈ సదస్సుకు వెళ్లకపోవడంతో.. కంబోడియా పర్యటన కూడా వాయిదా పడింది. ఈ సమ్మిట్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా అనేక దేశాల నాయకులు హాజరుకానున్నారు. ప్రధాని మోడీ గైర్హాజరు నేపథ్యంలో ట్రంప్ - మోడీ భేటీ ఈసారి కూడా లేనట్లే. ఈ ఆసియాన్‌లో మలేసియా, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయ్‌లాండ్, వియత్నాం, మయన్మార్ వంటి 10 దేశాలు సభ్యదేశాలుగా ఉన్నాయి. ప్రధాని మోడీ తరఫున విదేశాంగ మంత్రి జైశంకర్ మలేసియా వెళ్తారని, ఆసియాన్ శిఖరాగ్ర సమావేశాల్లో భారత్ తరఫున జైశంకర్ ప్రాతినిధ్యం వహిస్తారని ఈ మేరకు మలేసియాకు న్యూఢిల్లీ సమాచారం ఇచ్చింది. తాజాగా మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో ఫోన్‌లో ప్రధాని మోడీ సంభాషించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. "నా ప్రియమైన స్నేహితుడు మలేసియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీంతో హృదయపూర్వక సంభాషణ జరిగింది. మలేసియా ఆసియాన్ అధ్యక్షత వహించినందుకు ఆయనకు అభినందనలు.. ఆసియాన్ - భారత్ శిఖరాగ్ర సమావేశంలో వర్చువల్‌గా పాల్గొనడానికి, ఆసియాన్- భారత్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా బలోపేతం చేయడానికి ఎదురుచూస్తున్నాను" అని ప్రధాని మోడీ ట్వీట్ చేశారు. ఇక ఆసియాన్ శిఖరాగ్ర సదస్సుకు ప్రధాని మోడీ వెళ్లకపోవడాన్ని కాంగ్రెస్ తప్పుపట్టింది. ఆ సదస్సుకు ట్రంప్ రావడంతోనే మోడీ వెళ్లడం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ విమర్శలు గుప్పించారు. ట్రంప్ నుంచి తప్పించుకునేందుకే ఈ సమావేశానికి వెళ్లడం లేదంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ మేరకు జైరాం రమేష్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిఏ అభ్యర్థుల తరఫున ప్రధానమంత్రి నరేంద్రమోడీ శుక్రవారం నుంచి ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి, భారతరత్న కర్పూరి ఠాకూర్ స్వస్థలం సమస్తిపూర్ నుంచే మోడీ ఎన్నికల శంఖారావం పూరించనున్నారు. సమస్తిపూర్‌లో ప్రధాని మోడీ తొలుత కర్పూరి ఠాకూర్‌కు నివాళి అర్పించి, అనంతరం సమస్తిపూర్, బెగుసరాయ్‌లలో ఎన్నికల ర్యాలీలు చేపట్టనున్నారని బిజెపి బీహార్ రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్ జైస్వాల్ వెల్లడించారు.

## హెచ్-1బి వీసాపై లక్ష డాలర్ల ఫీజు తొలగించండి

### అమెరికా చట్టసభ సభ్యుల లేఖ




**వాషింగ్టన్, అక్టోబరు 23:** హెచ్-1బి వీసా ఫీజు లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై సొంత దేశంలోనే వ్యతిరేకత వ్యక్తమవుతోంది. తాజాగా ఈ ఫీజు నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకోవాలంటూ అమెరికా చట్టసభ సభ్యులు ట్రంప్, వాణిజ్య మంత్రి లుట్నిక్‌కు లేఖ రాశారు. డెమోక్రాట్లు, రిపబ్లికన్ పార్టీలకు చెందిన ఏడుగురు చట్టసభ సభ్యులు ఈ లేఖ రాశారు. హెచ్-1బి వీసా ఫీజును పెంచడం వల్ల ఆ వీసా దుర్వినియోగం ఏమాత్రం ఆగదని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి బదులుగా అమెరికాలోని స్టార్టప్ కంపెనీలపై తీవ్ర ప్రభావం పడుతోందని, ఆవిష్కరణలు తగ్గిపోతాయని పేర్కొన్నారు. దీని కారణంగా భారత్‌తో సహా అనేక దేశాల నుంచి వచ్చిన నైపుణ్యం కలిగటిన వ్యక్తులను కోల్పోవాల్సి ఉంటుందన్నారు. హెచ్-1బి వీసా దుర్వినియోగం కాకుండా మార్పులు అవసరమని తాము కూడా భావిస్తున్నట్లు చెప్పారు. అయితే, ఫీజు పెంచడం అనేది సరైన చర్య కాదన్నారు. ఇది ప్రతికూలమైన ప్రభావాన్ని చూపుతుందన్నారు. పెద్ద కంపెనీలు ఈ మొత్తాన్ని భరించగలిగినప్పటికీ.. చిన్న కంపెనీలు ఆ వీసా అభ్యర్థుల నియామకాలను నిలిపివేసుకోవాల్సి వస్తోందన్నారు. ఇదే క్రమంలో ప్రాజెక్టులు కూడా విదేశాలకు తరలి పోతాయన్నారు. అధిక నైపుణ్యం కలిగిన వలసదారులు చరిత్రాత్మకంగా అమెరికాకు బలమని వ్యాఖ్యానించారు. అమెరికన్ల స్థానంలో తక్కువ జీతంతో విదేశీయులను నియమించుకునే అవుట్‌సోర్సింగ్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. అధిక నైపుణ్యం కలిగిన వలసదారులు మన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో సహా అమెరికా పౌరులకు అవకాశాలను విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వ్యవస్థను ఆధునీకీకరించేందుకు అధ్యక్షుడు ట్రంప్ కాంగ్రెస్‌తో కలిసి పని చేయాలని అభ్యర్థించారు. హెచ్-1బి వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ ట్రంప్ చేసిన ప్రకటన ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అయితే, హెచ్-1బి వీసాపై వన్‌టైమ్ ఫీజు అని వైట్‌హౌస్ ఆ తర్వాత స్పష్టతనిచ్చింది. ఇక, వీసా ఫీజు పెంపుపై అమెరికా ఛాంబర్ ఆఫ్ కామర్స్ న్యాయస్థానాన్ని ఆశ్రయించిన నేపథ్యంలో.. ట్రంప్ సర్కారు మార్గదర్శకాలు జారీ చేసింది. దాని ప్రకారం.. విదేశాల నుంచి నేరుగా హెచ్-1బి వీసాలకు దరఖాస్తు చేసుకునేవారు మాత్రమే లక్ష డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది.

## 'వికాసానికి' 'వినాశనానికి' మధ్య పోరు

### బీహార్ ఎన్నికలపై కేంద్ర మంత్రి జెపి నడ్డా తీవ్ర వ్యాఖ్యలు!

**పాట్నా, అక్టోబర్ 23:** బీహార్ ఎన్నికలను ఎన్డీయే 'వికాసానికి', ఇండియా కూటమి 'వినాశనానికి' మధ్య జరుగుతున్న పోరుగా బిజెపి అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జెపి నడ్డా పేర్కొన్నారు. భాగస్వామ్య పక్షాలను అంతం చేసే పరాన్నజీవి పార్టీగా కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. లాలూప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ఆర్జెడీ.. రంగ్‌దారీ, జంగల్‌రాజ్, దాదాగిరీలకు ప్రతీక అని విమర్శించారు. బీహార్‌లోని ఔరంగాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ఈ మేరకు ప్రసంగించారు. తాను పాట్నాలోనే పుట్టానని, బీహార్‌లోనే 20 ఏళ్ల గడిపానని, ఆర్జెడీ చీకటి యుగం గురించి తనకు తెలుసని కేంద్ర మంత్రి నడ్డా పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తామని, వలసలను అడ్డుకుంటామని తేజస్వీయాదవ్ ఇచ్చిన హామీలు.. భూమికి ఉద్యోగం కుంభకోణంలో ఆర్జేడీ ప్రమేయాన్ని గుర్తుచేస్తున్నాయన్నారు. మాజీ గ్యాంగ్‌స్టర్ షహబుద్దీన్ తనయుడు ఒసామాకు రఘునాథ్‌పూర్ నుంచి టికెట్ ఇవ్వడంపై మండిపడ్డారు. బీహార్ విషయంలో ఆ పార్టీకి ఎంత శ్రద్ధ ఉందో ఇది తేటతెల్లం చేస్తోందన్నారు. తేజస్వీ యాదవ్ ఆచరణలో సాధ్యం కాని హామీలు ఇస్తున్నారని బిజెపి ఎంపి, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. 2.6 కోట్ల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని తేజస్వీ చెబుతున్నారు. దీనికి రూ.12 లక్షల కోట్లు అవసరం అవుతాయి.



## భారత్‌లో 'జన్‌జెడ్' ఉద్యమాలకు ఛాన్స్ తక్కువే!

**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** ఆసియా, ఆఫ్రికాలోని పలు దేశాల్లో జెన్‌జడ్ (1997 -2012 మధ్య పుట్టిన తరం) యువత ప్రభుత్వాలనే కూల్చేస్తుంటే, ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా ఉన్న భారత్‌లో మాత్రం అలాంటి వాతావరణం కనిపించడం లేదు. దేశంలో దాదాపు 37 కోట్ల మంది జెన్ జడ్ యువత ఉన్నప్పటికీ, అవినీతి, నిరుద్యోగం, అసమానతలపై తీవ్ర అసంతృప్తితో ఉన్నా వారు భారీ ఉద్యమాలకు ఎందుకు దూరంగా ఉంటున్నారనే విషయంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఇటీవల నేపాల్‌లో యువత కేవలం 48 గంటల్లో ప్రభుత్వాన్ని గద్దెదించింది. బంగ్లాదేశ్, ఇండోనేషియా వంటి దేశాల్లోనూ యువతరం ఆందోళనలతో ప్రభుత్వాలు దిగివచ్చిన సంఘటనలు ఉన్నాయి. సోషల్ మీడియా, ఎన్‌క్రిప్టెడ్ యాప్‌ల ద్వారా వేగంగా ఏకమై, అవినీతిపై పోరాడుతూ వారు సంచలనాలు సృష్టిస్తున్నారు. ఈ పరిణామాలను గమనిస్తున్న భారత ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. ముఖ్యంగా నేపాల్ పరిణామాల నేపథ్యంలో, ఢిల్లీలో యువత ఆందోళనలు చేపట్టే అవకాశం ఉందన్న అంచనాలతో పోలీసులు అత్యవసర ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. భారత్‌లో యువత రోడ్ల మీదకు వచ్చి పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టకపోవడానికి అనేక కారణాలు కనిపిస్తున్నాయి. నిపుణుల విశ్లేషణ ప్రకారం, ప్రధాన కారణం వారి మధ్య ఐక్యత లేకపోవడమే. భారత్‌లో యువత కులం, మతం, ప్రాంతం, భాష వంటి గుర్తింపులతో బలంగా ముడిపడి ఉంది. దీంతో వారి సమస్యలు, ఆకాంక్షలు కూడా వేర్వేరుగా ఉంటున్నాయని సెంటర్ ఫర్ యూత్ పాలసీకి చెందిన సుధాంశు కౌశిక్ వివరించారు. ఉదాహరణకు, తమిళనాడులో జల్లికట్టు కోసం, గుజరాత్‌లో రిజర్వేషన్ల కోసం జరిగిన నిరసనలు స్థానిక సమస్యలకే పరిమితమయ్యాయి తప్ప దేశవ్యాప్త ఉద్యమాలుగా మారలేదు. మరోవైపు, నిరసనల్లో పాల్గొంటే దేశ వ్యతిరేకులు అనే ముద్ర వేస్తారనే భయం కూడా యువతను వెనక్కి లాగుతోంది. ఈ రోజుల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే దేశద్రోహిగా చిత్రీకరిస్తున్నారు. ఈ భయంతో చాలామంది మౌనంగా ఉంటున్నారని ఓ పొలిటికల్ సైన్స్ గ్రాడ్యుయేట్ అభిప్రాయపడ్డారు. దీనికి తోడు, ఒకప్పుడు రాజకీయ చర్చలకు కేంద్రంగా ఉన్న యూనివర్సిటీల్లో కూడా ఇప్పుడు నిరసనలపై ఆంక్షలు పెరిగాయి. ఆర్థిక ఒత్తిళ్లు కూడా యువత దృక్పథాన్ని మారుస్తున్నాయి. ఉద్యమాలు చేయడం కంటే మంచి ఉద్యోగం సంపాదించి స్థిరపడటం లేదా విదేశాలకు వలస వెళ్లడంపైనే ఎక్కువ మంది దృష్టి పెడుతున్నారని నిపుణులు చెబుతున్నారు. రాజకీయ వ్యవస్థపై నమ్మకం సన్నగిల్లడం కూడా మరో కారణం. 2024 ఎన్నికల్లో 18 ఏళ్ల వయసున్న వారిలో కేవలం 38శాతం మాత్రమే ఓటర్లుగా నమోదు చేసుకోవడం దీనికి నిదర్శనం. యువతలో 29శాతం మంది రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటున్నట్లు ఓ సర్వేలో తేలింది. ఈ కారణాలన్నీ కలిసి, అపారమైన శక్తి ఉన్నప్పటికీ భారత జెన్‌జడ్ ఒకేతాటిపైకి వచ్చి భారీ ఉద్యమాలు చేసే అవకాశాలు ప్రస్తుతానికి తక్కువగా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

## అత్యవసర గర్భనిరోధక పిల్స్‌కు జపాన్‌లో ఫ్రీమార్కెట్!

**టోక్యో, అక్టోబరు 23:** మహిళల ఆరోగ్య హక్కుల విషయంలో జపాన్ ప్రభుత్వం ఒక సంచలననిర్ణయం తీసుకుంది. దేశంలో మొట్టమొదటిసారిగా అత్యవసర గర్భనిరోధక మాత్రలను (మార్నింగ్‌ఆఫ్టర్ పిల్) డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా నేరుగా ఫార్మసీల్లో విక్రయించడానికి అనుమతి ఇచ్చింది. ఈ నిర్ణయం దేశంలోని మహిళల పునరుత్పత్తి ఆరోగ్య హక్కుల సాధనలో ఒక కీలక ముందడుగుగా భావిస్తున్నారు. ప్రముఖ ఔషధ తయారీ సంస్థ ఆస్కా ఫార్మాస్యూటికల్ తయారు చేస్తున్న 'నార్లెవో' అనే ఈ పిల్ అమ్మకాలకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. అయితే, దీనిని గైడెన్స్ అవసరమైన మందుల కేటగిరీలో చేర్చారు. అంటే, ఈ మాత్రను కొనుగోలు చేసే మహిళలు తప్పనిసరిగా ఫార్మసిస్ట్ సమక్షంలోనే దాన్ని తీసుకోవాల్సి ఉంటుంది. కాగా, ఈ పిల్ ఎప్పటి నుంచి మార్కెట్లో అందుబాటులోకి వస్తుందనే తేదీని కంపెనీ ఇంకా ప్రకటించలేదు. ఈ మాత్ర కొనుగోలుకు ఎలాంటి వయోపరిమితి గానీ, తల్లిదండ్రుల అనుమతి గానీ అవసరం లేదని అక్కడి మీడియా కథనాలు స్పష్టం చేశాయి. సురక్షితం కాని లైంగిక చర్య జరిగిన 72 గంటల్లోపు ఈ మాత్రను తీసుకుంటే గర్భం దాల్చకుండా 80 శాతం వరకు నివారించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇది అండం పూర్తిగా అభివృద్ధి చెందకుండా లేదా గర్భాశయానికి అంటుకోకుండా నిరోధిస్తుంది. సంప్రదాయ, పితృస్వామ్య భావజాలం బలంగా ఉన్న జపాన్‌లో మహిళల ఆరోగ్యానికి సంబంధించిన ఔషధాలపై ఆమోదం పొందడం అంత సులభం కాదు. ప్రపంచవ్యాప్తంగా 90కి పైగా దేశాల్లో ఈ తరహా అత్యవసర గర్భనిరోధక మాత్రలు ప్రిస్క్రిప్షన్ లేకుండా లభిస్తున్నప్పటికీ, జపాన్‌లో మాత్రం ఇన్నేళ్లుగా దీనిపై చర్చ జరుగుతూనే ఉంది.

## సంక్షిప్తంగా..

### అమెరికా ఆంక్షలపై రష్యా హెచ్చరిక



**మాస్కో, అక్టోబరు 23:** ఉక్రెయిన్-రష్యా యుద్ధానికి తెరదించేందుకుగానూ మాస్కోపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఒత్తిడిని తీవ్రతరం చేశారు. ఈ క్రమంలోనే రష్యాకు చెందిన రెండు అతిపెద్ద చమురు కంపెనీలు రోస్‌నెఫ్ట్, లుకోయిల్‌పై ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అయితే.. రష్యా దీన్ని తీవ్రంగా ఖండించింది. ఈ ఆంక్షలు బెడిసికొడతాయని రష్యా విదేశాంగశాఖ ప్రతినిధి మరియా జఖరోవా హెచ్చరించారు. చర్చలు కొనసాగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. 'రష్యా చమురు సంస్థలపై అమెరికా విధించిన ఆంక్షలు మాస్కో కన్నా.. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థనే దెబ్బతీస్తాయి. జాతీయ ప్రయోజనాల విషయంలో రష్యాను రాజీ పడేలా చేయడంలో ఇటువంటి చర్యలు సఫలీకృతం కావు. పాశ్చాత్య ఆంక్షలను తట్టుకుని నిలబడే సామర్థ్యాన్ని పెంపొందించుకున్నాం. ఈ విషయంలో పెద్ద అడ్డంకులేమీ లేవు. రాజకీయ దురుద్దేశ ప్రకటనల కన్నా.. దౌత్యమార్గాల ద్వారా జరగాలి.

### హాసనాంబ ఆలయంలో ఐఎఎస్ అధికారిణి నిప్పులపై నడక



**బెంగళూరు, అక్టోబరు 23:** ఓ ఐఎఎస్ అధికారిణి హాసనాంబ ఆలయంలో నిప్పులపై నడిచి తన భక్తిని చాటుకున్నారు. హాసన్ జిల్లా డిప్యూటీ కమిషనర్ కెఎస్ లతాకుమారి.. ప్రసిద్ధ హాసనాంబ ఆలయంలో జరిగిన అగ్నిగుండం (కెండోత్సవం) కార్యక్రమంలో పాల్గొని, నిప్పులపై నడిచి అందరినీ ఆశ్చర్యపరిచారు. నిప్పు కణికలపై నడిచినందుకు భక్తుల నుంచి ఆమె ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. హాసనాంబ ఆలయ వార్షికోత్సవాలు బుధవారం రాత్రితో ముగిశాయి. ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం ఉదయం ఆలయ ప్రాంగణంలో సంప్రదాయబద్ధంగా 'కెండోత్సవం' నిర్వహించారు. యేడాదిపాటు ఆలయ గర్భగుడిని మూసివేసే ముందు ఈ క్రతువును జరపడం ఆనవాయతీ. ఈ కార్యక్రమంలో డిసి లతాకుమారి స్వయంగా పాల్గొని, కణకణలాడే నిప్పులపై చెప్పులు లేకుండా నడిచారు. ఆమె నిప్పులపై నడుస్తున్నప్పుడు భక్తులు హర్షధ్వానాలు చేశారు.

### 55 యేళ్లుగా వీడని చిన్నారి కిడ్నాప్ మిస్టరీ



**న్యూసౌత్‌వేల్స్, అక్టోబరు 23:** ఆస్ట్రేలియాలో 55 ఏళ్లుగా మిస్టరీగా మారిన మూడేళ్ల చిన్నారి అదృశ్యం కేసులో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి ప్రధాన నిందితుడిగా భావిస్తున్న వ్యక్తిపేరును ఓరాజకీయ నాయకుడు పార్లమెంటులోనే బహిర్గతం చేశారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. 1970 జనవరి 12న వోలోంగాంగ్‌లోని ఫెయిరీ మేడో బీచ్‌లో చెరిల్ గ్రిమ్మర్ (3) అనే చిన్నారి అదృశ్యమైంది. కేసులో మెర్క్యురీ అనే మారుపేరుతో ఉన్న వ్యక్తిపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. నేరం జరిగినప్పుడు అతను మైనర్ కావడంతో చట్టపరంగా అతని పేరును గోప్యంగా ఉంచారు. తాజాగా, న్యూసౌత్ వేల్స్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు జెరెమీ బకింగ్‌హామ్, తనకున్న ప్రత్యేకాధికారాలను ఉపయోగించి సభలో ఈరోజు నిందితుడి అసలు పేరును వెల్లడించారు. చెరిల్ గ్రిమ్మర్ హత్యపై దర్యాప్తు జరపాలన్నారు.

### దేశరాజధానిలో నలుగురు బీహారీ గ్యాంగ్‌స్టర్ల ఎన్‌కౌంటర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** దేశ రాజధాని ఢిల్లీలో తెల్లవారుజామున భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పెద్ద కుట్రకు పథకం రచిస్తున్నారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న నలుగురు మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్లను పోలీసులు మట్టుబెట్టారు. ఢిల్లీ, బీహార్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించారు. వాయవ్య ఢిల్లీలో తెల్లవారుజామున 2:20 గంటల సమయంలో ఈ కాల్పులు చోటుచేసుకున్నాయి. పోలీసుల నుంచి తప్పించుకునేందుకు ఢిల్లీలో తలదాచుకుంటున్న గ్యాంగ్‌స్టర్లను అడ్డుకునేందుకు ప్రయత్నించగా, వారు పోలీసులపై కాల్పులు జరిపారు. ఆత్మరక్షణ కోసం పోలీసులు జరిపిన ఎదురుకాల్పుల్లో నలుగురూ తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే రోహిణిలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మరణించిన వారిని సిగ్మా గ్యాంగ్‌కు చెందిన రంజన్ పాఠక్ (25), బిమ్లేష్ మహ్తో (25), మనీష్ పాఠక్ (33), అమన్ ఠాకూర్ (21)గా గుర్తించారు.

## దమ్ముంటే మమ్మల్ని ఎదుర్కో

### పాక్ ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్‌కు టిటిపి హెచ్చరికలు!



**ఇస్లామాబాద్, అక్టోబరు 23:** తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టిటిపి) ఉగ్రవాదులు ఒకవైపు.. అఫ్ఘానిస్థాన్‌తో ఉద్రిక్త పరిస్థితులు మరోవైపు పాకిస్థాన్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇప్పుడు టిటిపి పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్‌ను హెచ్చరించింది. దమ్ముంటే తమను ఎదుర్కోవాలని సవాల్ విసురుతూ విడియోలు విడుదల చేసింది. తమ మీదకు సిపాయిలను పంపించడం మానేసి.. ఉన్నతాధికారులే యుద్ధభూమికి రావాలని వ్యాఖ్యలు చేసింది. అలాగే ఈ నెల 8న ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో దాడి జరిపిన దృశ్యాలను విడుదల చేసింది. ఒక విడియోలో కనిపించిన కమాండర్ పేరు కాజిమ్ అని పాక్ అధికారులు వెల్లడించారు. 'దమ్ముంటే మమ్మల్ని ఎదుర్కో' అని అందులో మునీర్‌ను హెచ్చరించాడు. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా తీసుకున్న పాక్ అధికారులు కాజిమ్ తలపై 10 కోట్ల పాకిస్థానీ రూపాయల రివార్డు ప్రకటించారు. అతడి గురించి సమాచారం ఇచ్చిన వారికి ఆ మొత్తం ఇస్తామని వెల్లడించింది. తన భూభాగాన్ని ఉపయోగించుకుంటున్న తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టిటిపి) ఉగ్రవాదులపై అఫ్ఘానిస్థాన్ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.

సరిహద్దుల్లో దాడులకు పాల్పడే ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తున్నారనే ఆరోపణలను అఫ్ఘాన్ ఖండించింది. ఆ అంశమే ఇరుదేశాల మధ్య తీవ్ర ఘర్షణలకు దారితీసింది. ఉగ్రవాదుల ఏరివేత పేరుతో ఇటీవల పాక్ చేసిన దాడులపై అఫ్ఘాన్ ప్రతీకార దాడులు చేసింది. కొన్ని రోజుల పాటు జరిగిన ఘర్షణలకు ఖతార్ రాజధాని దోహాలో ముగింపు పడింది. రెండు దఫాలుగా జరిగిన చర్చల్లో శాశ్వత శాంతి, స్థిరత్వం కోసం ఇరు దేశాలు తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయని ఖతార్ విదేశాంగ శాఖ ప్రకటించిన సంగతి తెలిసిందే.

## ఐక్యరాజ్యసమితిలో మరోసారి పాక్ వక్రబుద్ధి!

### ఉగ్రవాదులను స్వాతంత్ర్య సమరయోధులన్న పాక్ ప్రతినిధికి కౌంటర్



**న్యూయార్కు, అక్టోబరు 23:** అంతర్జాతీయ వేదికపై పాకిస్థాన్ మరోసారి తన వక్రబుద్ధిని ప్రదర్శించింది. భారత్‌పై దాడులకు పాల్పడుతున్న ఉగ్రవాదులను స్వాతంత్ర్య యోధులుగా చిత్రీకరించి, వారి చర్యలను సమర్థించేందుకు విఫలయత్నం చేసింది. పాక్ కుట్రలను భారత్ తీవ్రంగా తిప్పికొట్టింది. ప్రపంచ ఉగ్రవాదానికి పాకిస్థానే కేంద్ర స్థానమని, దాని ద్వంద్వ నీతి, కపట వైఖరి మరోసారి బట్టబయలయ్యాయని ఐక్యరాజ్యసమితి వేదికగా గట్టిగా నిలదీసింది. సమితి సాధారణ సభలోని మూడో కమిటీ బుధవారం ఉగ్రవాద నిరోధక చర్యలపై చర్చ నిర్వహించింది. ఈ సందర్భంగా పాకిస్థాన్ ప్రతినిధి ముహమ్మద్ జావేద్ అజ్మల్ మాట్లాడుతూ, విదేశీ ఆక్రమణను ఎదిరించే ప్రజల హక్కును, ఉగ్రవాదాన్ని వేరుగా చూడాలని వాదించారు. అంతర్జాతీయ చట్టాలు, సమితితీర్మానం 46/51 కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని తప్పుడు వాదనలు వినిపించారు. పాకిస్థాన్ వాదనను భారత ప్రతినిధి, ఫస్ట్ సెక్రటరీ రఘూ పురి తీవ్రంగా ఖండించారు. మానవత్వానికే పెను ముప్పుగా పరిణమించిన ఉగ్రవాదాన్ని సమర్థించడం సిగ్గుచేటని అన్నారు. "ఉగ్రవాదం అనేది మానవత్వపు మూలాలపై దాడి చేసే అత్యంత ఘోరమైన నేరం. పాకిస్థాన్ ద్వంద్వ నీతి, కపటత్వం ప్రపంచానికి తెలుసు. ప్రపంచవ్యాప్తంగా జరిగిన ఎన్నో ఉగ్రదాడులతో పాకిస్థాన్‌కు సంబంధాలున్నాయి. అలాంటి దేశం ఉగ్రవాదానికి కేంద్ర స్థానంగా మారింది" అని ఆయన స్పష్టం చేశారు. పాకిస్థాన్ తప్పుగా ఉటంకించిన అంతర్జాతీయ చట్టాల గురించి వివరిస్తూ, ఐరాస ప్రకటన రాజకీయ కారణాలతోభయభ్రాంతులకు గురిచేసే చర్య ఉగ్రవాదమే.

## రూ.79వేల కోట్ల రక్షణరంగ ప్రతిపాదనలకు ఆమోదం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 23:** భారత రక్షణ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. రూ.79,000 కోట్ల విలువైన సైనిక పరికరాల కొనుగోళ్లకు అనుమతి ఇచ్చింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన రక్షణ కొనుగోళ్ల మండలి (డిఎసి) సమావేశంలో ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలుఆమోదించారు. ఫలితంగా భారత సైన్యం, నావికాదళం, వాయుసేనల యుద్ధ సామర్థ్యాన్ని ఇది గణనీయంగా పెంచేందుకు తోడ్పడుతుంది. ఈ కార్యాచరణతో భారత సైన్యానికి నాగ్ మిస్సైల్ వ్యవస్థ ఎంకె-2 నామిస్, గ్రౌండ్ బేస్డ్ మొబైల్ ఇఎల్ఐఎన్‌టి సిస్టమ్‌లు (నామిస్) అందుబాటులోకి వస్తాయి. నామిస్ శత్రు యుద్ధ వాహనాలు, బంకర్ల వంటి, దుర్భేద్యమైన నిర్మాణాలను సైతం విధ్వంసం చేసే సామర్థ్యం భారత్ కలిగి ఉంటుంది. అంతేకాదు జిబిఎంఇఎస్ 24 గంటల ఎలక్ట్రానిక్ ఇంటెలిజెన్స్, టాక్టికల్ సమాచార సేకరణకు కూడా ఈ నిధులు సహాయపడతాయి. అలాగే, డైవర్స్ టెరైన్‌లలో లాజిస్టిక్స్ మద్దతును మెరుగుపరచడానికి హైమొబిలిటీ వెహికల్స్ (క్రేన్‌లు) కూడా ఈ కొనుగోళ్ల జాబితాలో చేర్చారు. నావికాదళానికి ల్యాండింగ్ ప్లాట్‌ఫాం డాక్‌లు (ఎల్పీడీ) 30 మి.మీ. నావల్ సర్ఫేస్ గన్‌ల కొనుగోళ్లకు ఆమోదం లభించింది. ఎల్పీడీలు సైన్యం, వాయుసేనతో కలిసి జాయింట్ అంఫిబియస్ అసాల్ట్ ఆపరేషన్‌లకు, శాంతి స్థాపన, మానవతా సహాయం, విపత్తు నివారణలకు ఇవి ఉపయోగపడతాయి.

ఇక, 30 మి.మీ. గన్‌లు తక్కువ తీవ్రత కలిగిన మారిటైమ్, యాంటీపైరసీ ఆపరేషన్‌లకు సహాయపడతాయి. డిఆర్‌డిఒ నావల్ సైన్స్ అండ్ టెక్నాలజీ లాబ్ అభివృద్ధి చేసిన అడ్వాన్స్‌డ్ లైట్‌వెయిట్ టార్పెడోలు సాంప్రదాయ, న్యూక్లియర్, మిడ్జెట్ సబ్‌మెరైన్‌లను కూడా అందుబాటులోకి తెచ్చుకోవచ్చు. మరోవైపు, 76 మి.మీ. సూపర్ ర్యాపిడ్ గన్ మోంట్ కోసం స్మార్ట్ అమ్యూనిషన్, ఎలక్ట్రోఆప్టికల్ ఇన్‌ఫ్రారెడ్ సెర్చ్ అండ్ ట్రాక్ సిస్టమ్ కూడా మన రక్షణ వ్యవస్థలోకి చేరతాయి.

24-10pg6exHMNWJQE.qxd:24-10pg6exHMNWJQE.qxd 1/1/02 5:57 AM Page 1



# పుట్టగొడుగుల పరిశోధన కేంద్రంగా శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాల

- పుట్టగొడుగుల ఉత్పత్తిని పెంచడానికి ఎపి అనుకూలం
- పుట్టగొడుగులు మధుమేహ వ్యాధిగ్రస్తులకు మేలు
- జాతీయ పరిశోధన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ వి.పి శర్మ



తిరుపతి విద్య, అక్టోబరు 23 ప్రభాతవార్త: భారత వ్యవసాయ పరిశోధనా మండలి ఆధ్వర్యంలో జాతీయ పుట్టగొడుగుల పరిశోధన కేంద్రం ద్వారా శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో పుట్టగొడుగుల పెంపకంపై 2014 సంవత్సరం నుంచి పరిశోధన నిర్వహిస్తున్నట్లు ఎన్జీరంగా వర్సిటీ ఉపకులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీదేవి తెలిపారు. పుట్టగొడుగుల జాతీయ పరిశోధన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ వి.పి శర్మతో కలిసి తిరుపతి శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల నందు ఏర్పాటుచేసిన పుట్టగొడుగుల పరిశోధన కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ 2014 సంవత్సరం నుంచి ఈ పరిశోధన కేంద్రం ద్వారా రైతులకు, యువకులకు గ్రామీణ మహిళలకు శిక్షణతో పాటు స్వయం ఉపాధిగా పుట్టగొడుగుల పెంపకాన్ని ఎంచుకున్న యువతకు సలహాలు సూచనలు అందిస్తున్నామని తెలిపారు. పుట్టగొడుగులలో 35 శాతం ప్రోటీన్ ఉంటుందని, మన రాష్ట్రంలో బటన్ ఆయిస్టర్ పాల పుట్టగొడుగులను ఎక్కువగా వాడుతున్నారని వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పుట్టగొడుగుల పెంపకానికి ఎంతో అనుకూలంగా ఉంటుందని, యువత ఈ రంగంలో స్వయం ఉపాధి పొందడంతో పాటు దీనిని ఒక వ్యాపారంగా నిర్వహించడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. ఇక్కడి పుట్టగొడుగుల పరిశోధన కేంద్రం నందు విత్తన ఉత్పత్తి (స్పాన్) కూడా చేపట్టడానికి గల అవకాశాలను పరిశీలిస్తున్నామని తెలియజేశారు.

అనంతరం జాతీయ పుట్టగొడుగుల పరిశోధన కేంద్రం, సోలాన్, హిమాచల్ ప్రదేశ్, డైరెక్టర్ డాక్టర్ విపి శర్మ మాట్లాడుతూ భారతదేశంలో ప్రస్తుతం సంవత్సరానికి నాలుగు లక్షల టన్నుల పుట్టగొడుగుల ఉత్పత్తి జరుగుతున్నదని వివరించారు. పుట్టగొడుగుల ఉత్పత్తిని పెంచడానికి వాతావరణ పరంగా ఆంధ్ర రాష్ట్రం ఎంతో అనుకూలమైనదని తెలిపారు. ఈ సాగును చేపట్టడానికి అధిక స్థలం అవసరం లేదని, తక్కువ పెట్టుబడితో వ్యవసాయ వ్యర్థాలను వినియోగించుకొని స్వయం ఉపాధిగా చేపట్టవచ్చని పేర్కొన్నారు. ఈ రంగంలో ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా ఎదగడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అంతేకాకుండా పుట్టగొడుగులకు ఉన్న గణనీయమైన పోషక విలువల కారణంగా ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు విటమిన్ బి 12, డి విటమిన్ పుష్కలంగా ఉండాయన్నారు. కొన్ని రకాల పుట్టగొడుగులకు ఉన్న ఔషధ గుణాల వలన ఆంధ్రప్రదేశ్‌లో పుట్టగొడుగుల సాగుకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని, అందువలన తిరుపతి వ్యవసాయ కళాశాల నందు గల స్వచ్ఛంద పరిశోధనా కేంద్రాన్ని ప్రధాన పరిశోధన కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనను సిద్ధం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పుట్టగొడుగులపై జరుగుతున్న పరిశోధనలను క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం రెడ్డి శేఖర్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ వి సుమతి, అధ్యాపక పరిశోధన సిబ్బంది పాల్గొన్నారు.



## గుల్బర్గా- బెంగళూరు మధ్య
# ప్రత్యేక రైళ్లు

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 23 ప్రభాతవార్త: ప్రస్తుత పండుగల సీజన్‌లో ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వేశాఖ రాయలసీమ జిల్లాల మీదుగా గుల్బర్గా నుంచి బెంగళూరు కంటోన్మెంట్‌కు ప్రత్యేక రైలు సర్వీసును నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. గుల్బర్గా నుంచి బెంగళూరు కంటోన్మెంట్ వెళ్ళే నెంబర్ 06558 ప్రత్యేక రైలు ఈనెల 24న, శుక్రవారం ఉదయం 0935 గంటలకు గుల్బర్గా నుంచి బయలుదేరి, షాహాబాద్ 10:00/02, యాద్గిర్ 10:38/48, క్రిష్ణా 11:20/30, రాయచూరు 11:53/55, మంత్రాలయం 12:18/20, ఆదోని 12:53/55, గుంతకల్లు మధ్యాహ్నం 02:00/05, అనంతపురం 03:03/05, ధర్మవరం 03:35/40, హిందూపురం సాయంత్రం 04:50/52, యలహంక 06:08/10, బెంగళూరు కంటోన్మెంట్‌కు రాత్రి 08:30 గంటలకు చేరుకుంటుంది.

## నేటి నుంచి రైల్వే ట్రాక్ వేగ నిర్ధారణ పరీక్షలు

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 23 ప్రభాతవార్త: రాయలసీమ జిల్లాలలోని దక్షి ణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో పలు సెక్షన్లలో రైళ్ల గరిష్ట వేగాన్ని పెంచేందుకు రైలుమార్గం పటిష్టత, సామర్థ్య నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఈనెల 24న శుక్రవారం గుంతకల్లు -గూళ్యపాలెం- కల్లూరు, గుంతకల్లు- బళ్ళారి మధ్య, 28న మంగళవారం ధర్మవరం- పాకాల, పాకాల- కాట్పాడి, తిరుపతి- రేణిగుంటల మధ్య, 29న బుధవారం గూడూరు- రేణిగుంటతిరుపతి- పాకాల మధ్య, 30న గురువారం గుంతకల్లు- నంద్యాల మార్గాలలో ప్రస్తుతం ఎగువ, దిగువ రైలుమార్గంలో ఉన్న రైళ్ళ గరిష్ట వేగం 110 కిలోమీటర్ల నుంచి 130 కిలోమీటర్లకు పెంచేందుకు ముందుగా రైలుట్రాక్ సామర్థ్యాన్ని పరిశీలించి, నిర్ధారించే క్రమంలో ప్రత్యేక బోగీలో అమర్చిన ఓఎంఎస్ యాంత్ర సహాయంతో రైలుమార్గం సామర్థ్యాన్ని నిర్ణయించేందుకు దక్షి ణ మధ్య రైల్వే చీఫ్ ట్రాక్ ఇంజనీర్, సంబంధిత అధికారులు ప్రత్యేక రైలులో పర్యటించి గరిష్ట వేగాన్ని నిర్ణయించి పై అధికారులకు నివేదిస్తారు. ఈ నివేదిక ఆధారంగా సంబంధిత ఉన్నతాధికారులు ఆయా సెక్షన్లలో రైళ్ల గరిష్ట వేగాన్ని పెంచేందుకు నిర్ణయం

# ఎస్.ఆర్.శంకరన్ విధానాలు అనుసరణీయం

విజయవాడ, అక్టోబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి: ఉన్నతాధికారి హోదాలో ఎస్.ఆర్.శంకరన్ అమలు చేసిన పలు విప్లవాత్మక విధానాలు సామాజిక అసమానతల తొలగింపునకు దోహదం చేశాయని పలువురు వక్తలు కొనియాడారు. అటువంటి మహోన్నతమైన అధికారిని స్మరించుకోవడం ద్వారా నేటితరం స్ఫూర్తిపొందాలన్నారు. నిరంతరం ప్రజా సేవలోనే ఉంటూ పేదల కోసం పరితపించిన శంకరన్ అందరికీ ఆదర్శప్రాయులని పలువురు వక్తలు అన్నారు. పేదల అభ్యున్నతికి ఎన్నో చట్టాలు, పథకాలను రూపొందించిన మాజీ ఐఎఎస్ అధికారి ఎస్ఆర్ శంకరన్ 91వ జయంతి విజయవాడ బిఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్ ఐక్యతా భవన్‌లో ఘనంగా జరిగింది. ఎస్.ఆర్.శంకరన్ మెమోరియల్ కమిటీ ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ ఐఎఎస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని శంకరన్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కాకి సునీత, ఎస్‌సి కమిషన్ కార్యదర్శి చినరాముడు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, ఎపి ఎన్‌జిఓ రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొలనుకొండ శివాజీ, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు కె.సుబ్బారావు, బుట్టి రాయప్ప, సిపిఐ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఇక రిటైర్డు ఐఎఎస్ అధికారి ఎస్.ఆర్.శంకరన్ జయంతి సభ నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాలలో మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యాన జరిగింది. ఈ కార్యక్రమంలో కేరళ మాజీ చీఫ్ సెక్రటరీ ఎస్.ఎం.విజయానంద్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి.నరేంద్ర కుమార్, బెంగుళూరు ఎస్ఎస్ఎల ఐయు విజిటింగ్ ప్రొఫెసర్ జి.హరగోపాల్, ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ అసిస్టెంట్ రీజినల్ డైరెక్టర్ పి.ఎం.సౌజన్య, రిటైర్డ్ ఐఎఎస్ డాక్టర్ చక్రపాణి, లయోలా కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ జి.కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణముఖి పరవళ్లు



శ్రీకాళహస్తి, అక్టోబరు 23 ప్రభాతవార్త: తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాలు నాలుగురోజులుగా కురుస్తున్న వర్షాలతో తల్లడిల్లుతున్నాయి. వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. ఇక శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలంలోని పలు ప్రాంతాలకు రాకపోకలు స్తంభించాయి. గురువారం మల్లిమడుగు రిజర్వాయర్ నిండటంతో ముందుజాగ్రత్తగా గేట్లు ఎత్తివేయటంతో స్వర్ణముఖిలో వరద ఉధృతి పెరిగింది. శ్రీకాళహస్తీశ్వరుని ఆలయానికి సమీపంలో స్వర్ణముఖి నది వంతెనను తాకుతూ పరుగులు తీస్తుంది. 7316 క్యూసెక్కులు నీరు ప్రవహిస్తోంది. అయితే సుమారు 10,800 ఎకరాలకు అధికారికంగా సాగునీరు అందిస్తున్న చెంబేడు కాలువకు నీటిని సరఫరాను ఆపివేసినట్లు ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. గురువారం స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో కలసి ఏర్పేడు, శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లో తుపాను తాకిడి ప్రాంతాల్లో పర్యటించారు. చెరువుల్లో చేరిన నీరు వృధా పోకుండా కాపాడుకోవాలని సూచించారు.

# కుట్రలతో రాష్ట్రాభివృద్ధిని ఆపలేరు

## ప్రభుత్వ విప్, కడ పిఎసి చైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్



కుప్పం, అక్టోబరు 23 ప్రభాతవార్త: వైఎస్సార్సీ నేతలు కుట్రలు, అబద్ధాలతో రాష్ట్రాభివృద్ధిని ఆపలేరని ప్రభుత్వ విప్, కడ పిఎసి చైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, కడ సభ్యులు రాజ్‌కుమార్, రామచంద్ర, సుగుణమ్మ, వెంకీ, పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, రాజగోపాల్, ఉదయ్, సుబ్బులతో కలసి పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్తీ మద్యంపై వైఎస్సార్సీనేతల మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లేనన్నారు. మద్య నిషేధం అంటూ అధికారంలో వచ్చిన మాజీ సిఎం జగన్, మద్యం ఆదాయాన్నే ప్రధాన వనరుగా మార్చేశారన్నారు. వేల కోట్లు పోగేసుకున్నారన్నారు. వైఎస్సార్సీ హయాంలో నకిలీ మద్యం ధాటికి 30వేల మంది మంది ప్రాణాలు కోల్పోయారనేది నిజం కాదా అని ప్రశ్నించారు. సిఎం చంద్రబాబునాయుడు, డిసిఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌లు ప్రపంచ దేశాల్లో ఎపి బ్రాండ్‌ను ఎగరేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వాన్ని వైఎస్సార్సీ నేతలు ఏమీ చేయలేరని పేర్కొన్నారు. 2029లో సైతం కూటమి ప్రభుత్వం మరలా అధికార ంలో రావడం తథ్యమన్నారు. ఇప్పటికే మద ్యం కేసులో ఎంపి మిథున్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి జైలుకు వెళ్లారన్నారు. ములకలచెరువు ఘటనలో నిందితుడు జనార్దనరావు మాజీ మంత్రి జోగి రమేష్‌కు సన్నిహితుడని పేర్కొన్నారు. ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ రాష్ట్రప్రజలు అంతా గమనిస్తున్నారన్నారు. సిఎం చంద్రబాబు, జగన్ పాలనలపై ప్రజలు ఇప్పటికే అవగాహనకు వచ్చారన్నారు. వైఎస్సార్సీకి 11సీట్లు వచ్చినా వారిలో ఇంకా మార్పురాలేదని పేర్కొన్నారు. సమావేశంలో నేతలు డా॥ వెంకటేష్, మణి, వాసు, బాలకృష్ణ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



## జేసీ ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదు
### ఖండించిన అనంతపురం రేంజ్ డీఐజీ

అనంతపురం, అక్టోబరు 23 ప్రభాతవార్త బ్యూరో: తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి. ప్రభాకర్ రెడ్డి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిపై చేసిన అవమానకర, అనుచిత వ్యాఖ్యలను అనంతపురం రేంజ్ డిఐజి డా. షిముసి ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. తాము అఖిల భారత సర్వీసు సభ్యులం, తమకు దేశం సేవ, భారత పౌరుల సేవ చేయడమే ప్రధాన ధ్యేయం. మతం, ప్రాంతం, కులం, వర్ణం మొదలైన వాటి తేడాలు మా సేవా ధోరణిని ఏమాత్రం ప్రభావితం చేయవు అని పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు మా విధి నిర్వహణలో ఎటువంటి ఆటంకం కలిగించవనీ, మా నిబద్ధతను లేదా మనోధైర్యాన్ని దెబ్బతీయవనీ తెలిపారు. రాజ్యాంగం మరియు దేశములోని చట్టాలు మా దృష్టిలో అత్యున్నతమైనవనీ, మా చర్యలే మాటలకంటే బలంగా మాట్లాడతాయనీ పేర్కొన్నారు. ఒక ఐపీఎస్ అధికారి లేదా ఏ ప్రభుత్వ ఉద్యోగిని, అవమానకర భాషలో సంబోధించడం పరిపాలనా ప్రమాణాలకు విరుద్ధమని డిఐజి పేర్కొన్నారు. "పోలీసు శాఖ ప్రజా శాంతి, భద్రత మరియు చట్టస్వతంత్రత కాపాడటానికి నిరంతరం కృషి చేస్తుందనీ, ఈ విధమైన వ్యాఖ్యలు ప్రజలకు మా సేవా భావం మరియు నిబద్ధతను ఏమాత్రం ప్రభావితం చేయవనీ పేర్కొన్నారు. తాము తమ పోలీస్ విధులను నిబద్ధతతో, నిష్పాక్షికంగా కొనసాగిస్తాము" అని డిఐజి వెల్లడించారు.

# జెసి వర్సెస్ పోలీస్ వార్

- తాడిపత్రి ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌పై జెసి ప్రభాకర్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు
- ఎస్పీ, డిఐజి సీరియస్
- ఎస్పీని కలిసేందుకు వచ్చిన జెసి ప్రభాకర్‌రెడ్డి



అనంతపురం జిల్లా ఎస్పీ కార్యాలయానికి వచ్చిన తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి

అనంతపురం, అక్టోబరు 23 ప్రభాతవార్త బ్యూరో: పోలీసుల అమరవీరుల దినోత్సవ పురస్కారాల సందర్భంగా ఈ నెల 21వ తేదిన టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రి ఏఎస్‌పి రోహిత్‌కుమార్ చౌదరిపై చేసిన అనుచిత వ్యాఖ్యలు వివాదాన్ని రేపాయి. జెసి వర్సెస్ పోలీస్ అధికారుల వార్‌గా తయారైంది. తాడిపత్రి ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌కు జిల్లా పోలీసు అధికారుల సంఘం, జిల్లా ఎస్పీ జగదీష్, అనంతపురం డిఐజి షిమోసి అండగా నిలిచారు. ఏఎస్‌పి రోహిత్‌కుమార్ చౌదరిపై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను జిల్లా ఎస్పీ, అనంతపురం రేంజ్ డిఐజి తీవ్రంగా ఖండించారు. జెసి ప్రభాకర్‌రెడ్డిపై చట్టపరంగా చర్యలు తీసుకునే విషయాన్ని పరిశీలిస్తున్నామని, న్యాయ నిపుణులతో చర్చిస్తామని జిల్లా ఎస్పీ జగదీష్ ప్రకటించడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ నేపథ్యంలో తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేకంగా గురువారం అనంతపురం ఎస్పీ జగదీష్‌ను కలిసేందుకు రావడం చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళ్తే ఈ నెల 21వ తేదిన జిల్లా పోలీసు అమరవీరుల దినోత్సవం రోజు తాడిపత్రిలో ఏఎస్‌పి రోహిత్‌కుమార్ చౌదరి విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి తాడిపత్రి ప్రాంతంలో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు పోలీసు అధికారులు తీసుకుంటున్న చర్యలను వివరించారు. పోలీసు అధికారులు, సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవడం వల్లే అసాంఘీక కార్యకలాపాలు తగ్గాయని, శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని, రౌడీ మూకల చర్యలను కఠినంగా అణచివేస్తామని ఏఎస్‌పి వివరించారు. అదేరోజు తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి స్పందిస్తూ.. తాడిపత్రి ప్రాంతంలో శాంతి భద్రతలు అదుపులో ఉండేందుకు ఏఎస్‌పి రోహిత్‌కుమార్ చేసిందేమీ లేదన్నారు. అంతేగాకుండా ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌పై పత్రికల్లో రాయలేని విధంగా జెసి ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యానిస్తూ తీవ్రంగా విమర్శించారు. ఈ సంఘటన పోలీసు వర్గాల్లో తీవ్ర స్థాయిలో చర్చనీయాంశమైంది. ఈ సంఘటన జరిగిన మరుసటి రోజు 22న అనంతపురంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం నాయకులు సాకే త్రిలోక్‌నాథ్, జాఫర్ తదితరులు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి జెసి ప్రభాకర్‌రెడ్డి బేషరతుగా ఏఎస్‌పి రోహిత్‌కుమార్ చౌదరికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీసుల అమరవీరుల దినోత్సవం రోజు పోలీసులను కించ పరిచే విధంగా జెసి ప్రభాకర్‌రెడ్డి ఒక ఐపిఎస్ అధికారిని మాట్లాడటం దారుణమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పోలీసు శాఖకు మంచి పేరు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటుంటే జెసి ప్రభాకర్‌రెడ్డి ఇలా మాట్లాడటం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. ఇదిలా ఉండగా ఈనెల 22న తాడిపత్రిలో జిల్లా పోలీసు అధికారుల సంఘాన్ని ప్రశ్నిస్తూ, ఏఎస్‌పి రోహిత్‌కుమార్ చర్యలను విమర్శిస్తూ తాడిపత్రి టిడిపి నాయకులు, కౌన్సిలర్లు విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఖండించారు. పోలీసు అధికారుల సంఘం తీరుపై విమర్శలు గుప్పించడంతోపాటు తాడిపత్రి ఏఎస్‌పి రోహిత్‌కుమార్ చౌదరికి ఎందుకు క్షమాపణ చెప్పాలని తాడిపత్రి టిడిపి నాయకులు ప్రశ్నించడం జరిగింది. ఈ నేపథ్యంలో అదే రోజున గుత్తి పోలీస్‌స్టేషన్ తనిఖీకి వెళ్లిన అనంతపురం ఎస్పీ డి.జగదీష్ వద్ద విలేకర్లు తాడిపత్రి విషయాన్ని ప్రస్తావించగా జెసి ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రి ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరిపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని, చట్టపరంగా చర్యలు తీసుకునే విషయాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. ఈ నేపథ్యంలో గురువారం అనంతపురం రేంజ్ డిఐజి షిమోసి కూడా ఏఎస్‌పి రోహిత్‌కుమార్ చౌదరిపై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించడం గమనించ దగ్గ విషయం. ఈ నేపథ్యంలో తాడిప్రతిలో మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి, తాడిపత్రి ఏఎస్‌పి రోహిత్‌కుమార్ చౌదరి మధ్య నెలకొన్న వివాదం జెసి వర్సెస్ పోలీస్ అధికారుల వార్‌గా తయారైంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.



# నేరెళ్ళవాగులో వ్యక్తి గల్లంతు

జలదంకి (నెల్లూరు), అక్టోబరు 23 ప్రభాతవార్త: నెల్లూరు జిల్లా జలదంకి మండలం చామదల నేరెళ్ళవాగులో గ్రామానికి చెందిన దంపూరి మల్లికార్జున (45) గురువారం గల్లంతయ్యాడు. గ్రామస్తుల కదనంమేరకు మల్లికార్జున ప్రతిరోజు కావలికి కూలి పనులకై వెళుతుంటాడు. ఆ క్రమంలో ఉదయం తనకు చెందిన బైక్‌పై కిలోమీటరు దూరంలోవున్న వాగువద్దకు చేరుకున్నాడు. ఆ సమయంలో వాగు చప్టాపై కొద్దిపాటి నీరుపారుతుంది. దీంతో దాటి పోవచ్చులే అనుకొని బైక్‌ను కొద్దిదూరం పోనిచ్చాడు. అలాగే వెళ్తుండగా బైక్ అదుపుతప్పి చప్టా పైనుంచి వాగులోకి కొట్టుకుపోయాడు. గమనిస్తున్న కొంత మంది రక్షించే ప్రయత్నం చేశారు. అయితే వారి ప్రయత్నం విఫలమైంది. మల్లికార్జున గల్లంతైన విషయం గ్రామంలో దావనంలా వ్యాపించింది. అందరు పరుగున వాగువద్దకు చేరుకున్నారు. అదికారులకు సమాచారమందించారు. తహసీల్దార్ ప్రమీల, ఎంపిడిఒ బ్రహ్మయ్య, ఎస్ఐ లతీవున్నీషలు వాగువద్దకు చేరుకున్నారు. సంఘటనపై ఆరాతీశారు. రిస్క్యూ టీమ్‌ను రప్పించి గాలించారు. మృతదేహాన్ని గుర్తించి ఒడ్డుకు చేర్చారు. పోస్టుమార్టమ్ నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. కాగా కుటుంబ యజమాని అకాల మృత్యువాత పడడంతో భార్య, పాపతో పాటు బంధువర్గాలు కన్నీరుమున్నీరయ్యారు. గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

## విద్యుదాఘాతానికి ఐదు గేదెలు మృతి

చేజర్ల (నెల్లూరు), అక్టోబరు 23 ప్రభాతవార్త: మండలకేంద్రమైన చేజర్లలలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పొలంలో విద్యుత్ తీగ తెగిపడి విద్యుత్ ఘాతానికి ఐదు గేదెలు మృతి చెందాయి. భాదితరులు తెలిపిన వివరాల మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లూరు జిల్లా చేజర్ల గ్రామానికి చెందిన మద్దిరెడ్డి శారదా అనే మహిళ రైతు మేత కోసం పొలానికి తొలుకొని వెళ్ళడంతో పొలంలో విద్యుత్ తీగ తెగి పడింది. ఆ తీగలో విద్యుత్ సరఫరా కావడంతో ఐదు గేదెలు మృతి చెందాయి. బాధితురాలు ఈమేరకు చేజర్ల పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశారు. గేదెలు తమ కుటుంబానికి ఆధారంగా ఉండడంతో అవి మృతి చెందడంతో తీవ్రంగా నష్టపోయామని బాధితురాలు తెలిపారు. ప్రభుత్వం ఉదారంగా ఆదుకోవాలని కోరారు. ఈవిషయంపై విద్యుత్‌శాఖ ఏఇ లిఖిత్‌రెడ్డిని ప్రభాతవార్త వివరణ కోరగా వర్షాల కారణంగా విద్యుత్ లైన్ తెగిపోవడంతో, అదే సమయంలో గేదెలు పొల్లాలోకి వెళ్ళడంతో ఐదు గేదెలు మృతి చెందాయని తెలిపారు.

# గాజుల అలంకరణతో దుర్గమ్మ అనుగ్రహం



గాజుల అలంకరణలో దుర్గమ్మవారిని దర్శించుకుంటున్న చైర్మన్ దంపతులు

ఇంద్రకీలాద్రి, అక్టోబరు 23 ప్రభాతవార్త: శ్రీ కనకదుర్గ అమ్మవారు సుమంగళి చిహ్నమైన గాజుల అలంకరణలో భక్తులను అనుగ్రహించారు. ఆలయ ప్రాంగణమంతటా 4,31,932 గాజులతో చూడముచ్చటగా అలంకరించడంతో దేదీప్యమాన శోభతో వెలుగొందుతున్న శ్రీ అమ్మవారిని భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. వర్ణమయ గాజుల అలంకరణలో దుర్గమ్మవారి ఆలయం ఇంద్రధనస్సులా వెలుగులీనింది. ముందుగా ఇఓ దంపతులు, చైర్మన్ దంపతులు, పాలకమండలి సభ్యులు గాజుల ఉత్సవ పూజాదికాల్లో పాల్గొన్నారు. శుక్ర, శనివారాల్లో కూడా ఆలయమంతా గాజుల అలంకారం వుంచుతామని, శ్రీ అమ్మవారికి మాత్రం అలంకారం వుండదని ఇఓ వికె శీనా నాయక్ ఈ సందర్భంగా తెలిపారు. 300 మంది సేవాదారులు భక్తులకు ఈ ఉత్సవంలో సేవలందించారని వారి సేవలను ఇఓ ప్రస్తుతించారు. గాజులు సమర్పించిన దాతలను కూడా ఆయన ప్రస్తుతించారు. ఉత్సవం సందర్భంగా ఆలయంలో పెరిగిన భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ఇఓ వికె శీనా నాయక్ అధికారులకు సూచనలు చేస్తూ చర్యలు తీసుకున్నారు.



## వేదోక్తంగా సహస్ర లింగార్చన

ఇంద్రకీలాద్రి, అక్టోబరు 23 ప్రభాతవార్త: పవిత్ర కార్తీకమాసం సందర్భంగా సహస్ర లింగార్చన సేవలో పాల్గొనాలని భక్తులకు ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు తెలిపారు. అర్చకస్వాములు వేదమంత్ర పఠనాలతో శ్రీ స్వామివారికి సేవలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. సాయంసంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లు ఊంజల్‌పై భక్తుల సేవలందుకుని అనుగ్రహించారు. ఈ సందర్భంగా చతుర్వేద పఠనాలు పండితులు చేశారు.

## వేదోక్తంగా కార్తీకమాస పూజలు

ఇంద్రకీలాద్రి, అక్టోబరు 23 ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో గురువారం కార్తీకమాస పూజలు వేదోక్తంగా నిర్వహించారు. ఇఓ, చైర్మన్లు కార్యక్రమంలో పాల్గొనగా వేదపండితులు అర్చనలు చేశారు. కార్తీకమాస పూజల్లో భక్తులు పాల్గొనాలని ఇఓ చైర్మన్లు తెలిపారు. సహస్ర దీపకాంతులతో శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను ఊంజల్ సేవలందుకుని అనుగ్రహించారు.



గాజుల అలంకరణలో దేదీప్యమానశోభతో భక్తులను అనుగ్రహిస్తున్న దుర్గమ్మ

23-10-TERA PAGE 8.qxd:23-10-TERA PAGE 8.qxd 1/1/02 6:04 AM Page 1



# కొన్ని సంవత్సరాల పాటు మీతో ఉండిపోతుంది అప్రీషియేట్ మీట్‌లో స్టార్ బాయ్

**స్టార్‌బాయ్ సిద్ధు జొన్నల గడ్డ**



స్టార్ బాయ్ సిద్ధు జొన్న లగడ్డ లేటెస్ట్ రాడికల్ బ్లాక్ బస్టర్ 'తెలుసు కదా'. మిరాయ్ లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తర్వాత పీపుల్‌మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశిఖన్నా హీరోయిన్స్. ప్రముఖ స్టైలిస్ట్‌ఫిల్మ్ మేకర్ నీరజా కోన దర్శకత్వం వహించారు. అక్టోబర్ 17న గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ రెస్పాన్స్‌తో హౌస్ ఫుల్‌గా రన్ అవుతుంది. ఈ సందర్భంగా మేకర్స్ అప్రిషియేషన్ మీట్ నిర్వహించారు. అప్రిసియేషన్ మీట్ లో స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ,మీడియాకి థాంక్ యు. టిల్లు రిలీజ్ అయినప్పుడు ఎక్సైజ్మెంట్ ఫీల్ అయ్యాను. టిల్లు స్క్వేర్ రిలీజ్ అయిన తర్వాత ఒక కాన్ఫిడెన్స్ ఫీల్ అయ్యాను. జాక్ రిలీజ్ అయిన తర్వాత ఎమోషనల్ లాస్ ఫీల్ అయ్యాను. వీటన్నిటికంటే ఒక ఇంపార్టెంట్ ఫీలింగు తెలుసు కదా రిలీజ్ అయిన తర్వాత ఫీలయ్యాను. ఒక మనశ్శాంతిని ఫీలయ్యాను. ఈ సినిమా నన్ను ప్రశాంతంగా పడుకునేలా చేసింది. దీనికి అందరికంటే ముందుగా డైరెక్టర్ నీరజ కోనకి థాంక్స్ చెప్పాలి. నితిన్ అన్నకి థాంక్స్ చెప్పాలి. ఈ కథకు నేనైతేనే కరెక్ట్‌గా ఉంటుందని నాకు కనెక్ట్ చేశారు. నీరజ్ నేను అనుకున్న ఆలోచనలు తను చాలా గొప్పగా తీసుకుని ఈ కథలో ఇంప్లిమెంట్ చేసుకున్నందుకు తనకు థాంక్స్ చెప్పాలి. ఈ సినిమానే అందరు రాడికల్ అనుకుంటున్నారు. కానీ తన నెక్స్ట్ సినిమాలో ఓపెనింగ్ సీక్వెన్స్ చూస్తే మామూలుగా ఉండదు. మా విజన్ సపోర్ట్ చేసిన నిర్మాత విశ్వకి థాంక్యూ. ఆయన డబ్బు గురించి ఆలోచించలేదు. ఒక మంచి సినిమా తీద్దామని ముందుకు వచ్చారు. తమన్ ఫెంటాస్టిక్ మ్యూజిక్ ఇచ్చారు. ఈ ఆల్బమ్ నా కెరీర్లో ఎప్పటికీ మిగిలిపోతుంది. నవీన్ నూలి సినిమాని అద్భుతంగా ఎడిట్ చేశారు. అవినాష్ అద్భుతమైన ప్రొడక్షన్ డిజైన్ చేశారు. హర్ష శ్రీనిధి రాశి ఈ ముగ్గురు కూడా స్పెషల్ థాంక్స్. అద్భుతంగా పెర్ఫార్ చేశారు. ఈ సినిమాకి పనిచేసిన మమ్మల్ని అప్రిషియేట్ చేయడానికి వచ్చిన సందీప్‌కి ఎస్ కే ఎన్‌కి బండ్ల గణేష్‌కి కోన వెంకట్ కి, రవికి, శశికి థాంక్యూ. తెలుసు కదా థియేటర్స్‌లో వుంది. ఇది పక్కా మాస్ సినిమా. థియేటర్స్‌కి వెళ్లి చూడండి. ఈ సినిమా మీకు నచ్చుతుంది. మీకు గుర్తుండి పోతుంది. కొన్ని సంవత్సరాలు పాటు మీతో ఉండి పోతుంది. ఈ సినిమాని చూసి అప్రిషియేట్ చేసిన అందరికీ థాంక్యూ. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ, ఈ సినిమాకి మంచి విజయాన్ని అందించిన ఆడియన్స్ కి కృతజ్ఞతలు. ఈ సినిమాకి చాలా మంచి రివ్యూస్ వచ్చాయి. అందరు కంటెంట్‌ని చాలా డీటెయిల్ గా అనలైజ్ చేశారు. అది మాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఇలాంటి యూనిక్ పాయింట్ మీద కొత్త డైరెక్టర్‌కి సిద్ధు అవకాశం ఇవ్వడం అనేది గొప్ప విషయం. మేము ఒక యూనిక్ స్టోరీని చెప్పాము. చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. సినిమాని తప్పకుండా అందరూ చూడాలని కోరుకుంటున్నాను.డైరెక్టర్ నీరజకోన మాట్లాడుతూ, మాకు సపోర్ట్ చేయడానికి వచ్చిన అందరికీ థాంక్యు. ఈ సినిమాకి సిద్ధు బ్యాక్ బోన్. ఒక డెబ్యూ డైరెక్టర్‌గా నన్ను బిలివ్ చేసిన నిర్మాత విశ్వప్రసాద్‌కి ధన్యవాదాలు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో నా జర్నీ ప్రారంభమైంది. డిఓపి జ్ఞానసాగర్, తమన్ ఈ సినిమాకి చాలా బిగ్ టెక్నికల్ సపోర్టు. తమన్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. పాటలన్నీ చాలా సూపర్ హిట్. మా డైరెక్షన్ డిపార్ట్మెంట్‌కి, అందరికీ కృతజ్ఞతలు. రామజోగయ్య శాస్త్రి మాట్లాడుతూ, ఇందులో సీమంతం సాంగ్ రాశాను. ఇది చాలా కొత్త కథ.చాలా అద్భుతంగా తీశారు. టీజర్ దగ్గర్నుంచి ఈ సినిమాలో సిద్ధు మార్క్ కనిపించింది. చూస్తున్నప్పుడు చాలా ఆనందంగా అనిపిస్తుంది. ఈ విజయంలో భాగస్వామ్యం అయినందుకు చాలా ఆనందంగా ఉంది.పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఇలాంటి మరెన్నో అద్భుతమైన సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. మూవీ యూనిట్ అందరూ ఈ వేడుకలో పాల్గొన్నారు.



# 'ఇట్లు మీ ఎదవ' చిత్రం నుంచి 'ఉన్నట్ట మరి లేనట్ట' సాంగ్ రిలీజ్

త్రినాధ్ కఠారి హీరోగా ఆయన స్వీయ దర్శకత్వంలో సంజీవని ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మాత బళ్లారి శంకర్ నిర్మిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ఇట్లు మీ ఎదవ. తెలుగు అమ్మాయి సాహితీ అవాంచ హీరోయిన్ గా నటిస్తున్నారు. వెయ్యేళ్ళు ధర్మంగా వర్ధిల్లు అనేది ట్యాగ్ లైన్. ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది.ఆర్పీ పట్నాయక్ ఈ సాంగ్ ని అద్భుతమైన మెలోడీగా కంపోజ్ చేశారు. పూర్ణాచారి ఆకట్టుకునే లిరిక్స్ రాశారు. చరణ్, శృతిక సముద్రాల వోకల్స్ మెస్మరైజ్ చేశాయి. సాంగ్ కి చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ,ఇట్లు మీ ఎదవ టైటిల్ చాలా కొత్తగా వుంది. ఉన్నట్ట మరి లేనట్ట సాంగ్ చాలా అద్భుతంగా వుంది. ఆర్పీ పట్నాయక్ : ఎక్స్ట్రార్డినరీగా కంపోజ్ చేశారు. త్రినాధ్, సాహితీ జోడి చాలా బావుంది. ప్రొడ్యూసర్ శంకర్, డిఓపి జగదీష్ నాకు మంచి మిత్రులు. టీమ్ అందరికీ ఆల్‌దివెరీ బెస్ట్ చెప్తూ ఈ సినిమా విజయవంతం కావాలని కోరుకుంటున్నాను అని చెప్పారు.ఈచిత్రంలో తనికెళ్ల భరణి, గోపరాజురమణ, దేవీ ప్రసాద్, సురభి ప్రభావతి, మధుమణి, తాగుబోతు రమేష్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకులు పట్నాయక్ మ్యూజిక్ అందించడం విశేషం. జగదీష్ చీకటి డీవోపీగా పని చేస్తున్న ఈ చిత్రానికి ఉద్ధవ్. ఎడిటర్. ఈచిత్రం షూటింగ్ పూర్తయింది. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. తారాగణం: త్రినాధ్ కఠారి, సాహితీ అవాంచ, తనికెళ్ల భరణి, గోపరాజు రమణ, దేవీ ప్రసాద్, నవీన్ నేని, సురభి ప్రభావతి, మధుమణి, తాగుబోతు రమేష్, చలాకీ చంటి, జబర్దస్త్ నూకరాజు, జెమినీ సురేష్, డీడీ శ్రీనివాస్, రామజగన్. టెక్నికల్ టీం: రచన, దర్శకత్వం: త్రినాధ్‌కఠారి, నిర్మాత: బళ్లారి శంకర్‌బ్యానర్: సంజీవని ప్రొడక్షన్స్ డీవోపీ: జగదీష్ చీకటి సంగీతం.. పట్నాయక్‌ఎడిటర్: ఉద్ధవ్.ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: మల్లికార్జున్, లైన్ ప్రొడ్యూసర్: బృంధావన్ కేతిరెడ్డి: కాస్ట్యూమ్ డిజైనర్: బృందావర్ధని అవ్వారుపీఆర్వో: తేజస్వి సజ్జా.

# 'మన శంకరవరప్రసాద్ గారు' షూటింగ్‌లో జాయిన్ అయిన విక్టరీ వెంకటేష్




మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మన శంకర వర ప్రసాద్ గారు. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం 2026 సంక్రాంతి పండుగకు ప్రేక్షకుల ముందుకు రానుంది. కామెడీ, ఎమోషన్, మాస్ ఎలిమెంట్స్ కలగలిపిన ఈ సినిమా పండగ సీజన్‌కు పర్ఫెక్ట్ ట్రీట్. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రాన్ని అర్చన సమర్పిస్తున్నారు.ఎఫ్2 ఎఫ్3లాంటి లాఫ్ రయాట్స్ ఇచ్చిన అనిల్ రావిపూడి, 'మన శంకర వర ప్రసాద్ గారు'మరోసారి విక్టరీ వెంకటేశ్‌తో జట్టుకట్టారు. ఐకానిక్ హీరోస్ చిరంజీవి – వెంకటేశ్ ఒకే ఫ్రేమ్‌లో కనిపించడం అభిమానులకు డబుల్ ఫెస్టివల్. ఈ సినిమాలో వెంకటేశ్ లెంగ్తీ, క్రూషియల్ పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతంహైదరాబాద్‌లోని భారీ సెట్‌లో షూటింగ్ జరుగుతోంది. వెంకటేశ్ ఈరోజు షూట్‌కి జాయిన్ అయ్యారు. చిరంజీవి – వెంకటేశ్‌లపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. మేకర్స్ విడుదల చేసిన వీడియోలో చిరంజీవి సంతోషంగా వెంకటేశ్‌ను వెల్‌కమ్ చెబుతుండగా, వెంకటేశ్ తన మిత్రుడైన మెగాస్టార్ ను స్నేహంగా పలకరిస్తూ కనిపించారు. సెట్‌లో పండగ వాతావరణం స్పష్టంగా తెలుస్తోంది. 'మన శంకరవరప్రసాద్‌గారు' తెలుగు సినిమాలో బిగ్గెస్ట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఈచిత్రం మ్యూజిక్ జర్నీ అట్టహాసంగా ప్రారంభమైయింది. ఫస్ట్‌సింగిల్ మీసాల పిల్ల బ్లాక్‌బస్టర్ హిట్ అయ్యింది. ఈసాంగ్ లో చిరంజీవి ప్లే ఫుల్ అవతార్‌లో నయనతారను ఆటపట్టిస్తూ స్క్రీన్ పై అద్భుతమైన కెమిస్ట్రీని షేర్ చేసుకున్నారు. ఈ చిత్రానికి సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియోసంగీతం అందించగా,సమీర్ రెడ్డి సినిమా టోగ్రాఫర్‌గా, తమ్మిరాజు ఎడిటర్‌గా, ఎఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు.

# 'మాస్ జాతర' నుండి 'సూపర్ డూపర్' పాట విడుదల

'మాస్ జాతర'చిత్రం నుండి మాస్ గీతం 'సూపర్ డూపర్' విడుదల

'సూపర్ డూపర్' గీతంతో మాస్ విందు ఇచ్చిన 'మాస్ జాతర' చిత్ర బృందం 'మాస్ జాతర' చిత్రం నుండి ఇప్పటికే విడుదలైన 'తు మేరా లవర్', 'ఓలే ఓలే', 'హుడియో హుడియో' గీతాలు శ్రోతలను శేషంగా ఆకట్టుకొని, సామాజిక మాధ్యమాల్లో ఉర్రూతలూగించాయి. తాజాగా చిత్ర బృందం, నాలుగో గీతంగా ఉత్సాహభరితమైన మాస్ పాట 'సూపర్ డూపర్‌ను విడుదల చేసింది. రవితేజ మాస్ కి, శ్రీలీల ఎనర్జీకి తగ్గట్టుగా స్వరపరిచిన ఈ బ్లాక్ బస్టర్ ట్యూన్ అందరినీ కట్టిపడేస్తోంది. 'మాస్ జాతర' చిత్రాన్ని, ఆల్బమ్‌ని మరింతగా ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లేలా ఈ సూపర్ డూపర్ గీతముంది. రెండు ఉత్సాహభరితమైన పాటలు, ఓ మంచి మెలోడీతో ఇప్పటికే మాస్ జాతర ఆల్బమ్ ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. తాజాగా విడుదలైన మాస్ ని ఉర్రూతలూగించే ఈ సూపర్ డూపర్ గీతం, ఆ స్థానాన్ని మరింత పదిలం చేసింది. మునుపటి మాస్ మహారాజా రవితేజను గుర్తుచేసేలా, ఆయనకు మాత్రమే సాధ్యమయ్యే స్వాగ్ ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీలీల తన అద్భుతమైన నృత్య ప్రదర్శనతో మరోసారి తెరపై వెలుగులు వెదజల్లారు. రవితేజ,శ్రీలీల ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ, ఈ మాస్ గీతాన్ని ప్రేక్షకులు మెచ్చే నిజమైన వేడుకలా మలిచాయి. 'సూపర్ డూపర్' గీతాన్ని సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో తనదైన శైలిలో అద్భుతంగా స్వరపరిచారు. మాస్‌ని మెప్పించడంతో పాటు, అందరినీ కాలు కదిపేలా చేసేలా ఎంతో హుషారుగా ఈ




గీతముంది. భీమ్స్ సిసిరోలియోతో కలిసి రోహిణి సోరట్ ఆలపించడం ఈ పాటకు మరింత హుషారుని తీసుకొని వచ్చింది. గీత రచయిత సురేష్ గంగుల అందరూ పాడుకునేలా ఉల్లాసభరితమైన సాహిత్యాన్ని అందించి ఆకట్టుకున్నారు. సంగీతం, గానం, సాహిత్యం అన్నీ చక్కగా కుదిరి.. 'సూపర్ డూపర్'ను ఓ గొప్ప మాస్ గీతంగా తీర్చిదిద్దాయి.తెలుగులో ఎన్నో విజయవంతమైన చిత్రాలకు రచయితగా పనిచేసిన భాను భోగవరపు, 'మాస్ జాతర' చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.చిత్ర ప్రకటన వచ్చినప్పటి నుండి 'మాస్ జాతర'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, మూడు పాటలకు విశేష స్పందన లభించింది. తాజాగా విడుదలైన నాలుగో గీతం 'సూపర్ డూపర్', సినిమా పట్ల ఆసక్తిని మరింత పెంచుతోంది. చిత్ర బృందం ప్రచార కార్యక్రమాల్లో జోరు పెంచింది. కొద్దిరోజులుగా ప్రత్యేక ఇంటర్వ్యూలతో సామాజిక మాధ్యమాల్లో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అలాగే, అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ట్రైలర్ కూడా త్వరలో రానుంది. ప్రేక్షకులకు పూర్తి స్థాయి మాస్ విందుని అందించడానికి అక్టోబర్ 31న 'మాస్ జాతర' చిత్రం థియేటర్లలో అడుగుపెట్టనుంది.

# 'ఫౌజీ' నుండి అద్భుతమైన పోస్టర్ రిలీజ్



రెబెల్‌స్టార్ ప్రభాస్, క్రియేటివ్ డైరెక్టర్ హను రాఘవపూడి, ప్రతిష్టాత్మక బ్యానర్ మైత్రి మూవీ మేకర్స్, టి సిరీస్ ప్రజెంట్స్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ టైటిల్ రెబెల్ స్టార్ ప్రభాస్, క్రియేటివ్ ఫిల్మ్ మేకర్ హను రాఘవపూడి దర్శకత్వంలో చేస్తున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్‌ఇండియా ప్రాజెక్ట్ ప్రభాస్ హను కాన్సెప్ట్ పోస్టర్, ప్రీ లుక్‌తోభారీఅంచనాలను సృష్టించింది. మేకర్స్ ఈ రోజు టైటిల్‌ని రివల్ చేశారు. సక్సెస్ ఫుల్ పాన్‌ఇండియా బ్యానర్ మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో టిసిరీస్ గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్ సమర్పిస్తున్న ఈ చిత్రానికి 'ఫౌజీ' అనే పవర్ ఫుల్ టైటిల్ పెట్టారు.ఫౌజీ టైటిల్ ప్రభాస్ సైనికుడి పాత్రను సూచిస్తుంది. 1940 నేపథ్యంలో సాగే ఈకథలో కాలిపోయినబ్రిటిష్ జెండా తిరుగుబాటుకు సంకేతంగా కనిపిస్తోంది. చుట్టూ వ్యాపించిన అగ్నిజ్వాలలు, అందులో దాగి ఉన్నసంస్కృత శ్లోకాలు, కోడ్‌లాంటి చిహ్నాలుఈకథలోని మిథాలజికల్,హిస్టారికల్‌అంశాలనుసూచిస్తున్నాయి. ముఖ్యంగామహాభారతంలోని కర్ణుడి ప్రతిరూపంగా హీరోను చూపించే తీరు అద్భుతం. పోస్టర్‌లో ఉన్న శ్లోకాలు చెబుతున్న భావం గమనిస్తే..అతను పద్మవ్యూహాన్ని ఛేదించిన అర్జునుడిలా, పాండవుల పక్షాన నిలిచేధర్మయోధుడు. గురువులేని యోధుడు అయిన ఏకలవ్యుడిలా, సహజసిద్ధమైన శౌర్యం కలవాడు. బ్రాహ్మణుడి జ్ఞానం, క్షత్రియుడిధర్మం రెండూ అతనిలో వున్నాయి. ప్రభాస్‌ను క్లోజప్ షాట్‌లోచూపించిన తీరుఅద్భుతం. అతని కళ్ళలో ఉన్న ఇంటెసిటీ, ఒకయోధుడి ఆత్మవిశ్వాసాన్ని తెలియజేస్తాయి .అనేట్యాగ్‌లైన్‌దేశం కోసం ఒంటరిగా పోరాడేసైనికుడి కథని సూచిస్తోంది. "ఫౌజీ"టైటిల్ పోస్టర్‌అంచనాలకు మించివుంది. ఎమోషన్‌కి ,గ్రాండ్యూర్‌కిపేరుపొందిన హనురాఘవపూడి,ప్రభాస్‌ని ఇంతకు ముందు ఎప్పుడూ చూడని పవర్‌ఫుల అవతార్‌లోచూపించ బోతున్నారు. ప్రభాస్ సరసన హీరోయిన్‌గా ఇమాన్వీ నటిస్తోంది. అనుపమ్‌ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద, భానుచందర్ కీలకపాత్రల్లో కనిపించనున్నారు.ఈ చిత్రాన్ని నవీన్ ఎర్నేని, వై.రవి శంకర్‌లు మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు.ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పనిచేస్తోంది. సినిమాటోగ్రఫీని సుదీప్ చటర్జీ,నిర్వహిస్తుండగా, సంగీతాన్ని విశాల్ చంద్రశేఖర్ అందిస్తున్నారు. అనిల్ విలాస్ జాధవ్ ప్రొడక్షన్ డిజైనర్, కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్.పవర్ ఫుల్ టైటిల్, గ్రేట్ విజువల్ ప్రెజెంటేషన్, టెక్నికల్ టాలెంట్ అన్నింటి కలయికతో ఫౌజీ ప్రభాస్ కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచే పాన్ ఇండియా చిత్రం అవుతుంది.ఈ చిత్రంతెలుగు,హిందీ,తమిళం,కన్నడ,మలయాళం, బెంగాలీ భాషల్లో విడుదలకానుంది .తారాగణం: ప్రభాస్,ఇమాన్వి, మిథున్‌చక్రవర్తి, అనుపమ్‌ఖేర్, జయప్రద, భానుచందర్ తదితరులు.

# ఇంగ్లీష్ డబ్బింగ్ వెర్షన్‌లో విడుదలవుతున్న కాంతారా: చాప్టర్ 1



ఇంగ్లీష్‌డబ్బింగ్‌వెర్షన్‌తో విడుదలౌతున్నతొలి భారతీయ చిత్రంగా రికార్డ్ క్రియేట్‌చేసిన రిషబ్‌శెట్టి,హోంబలే ఫిల్మ్స్ కాంతార: చాప్టర్1 అక్టోబర్31న రిలీజ్ రిషబ్‌శెట్టి బిగ్గెస్ట్‌పాన్ ఇండియాబ్లాక్‌బస్టర్ కాంతార: చాప్టర్1.ప్రఖ్యాత పాన్‌ఇండియానిర్మాణసంస్థహోంబలేఫిల్మ్స్ నిర్మించిన ఈచిత్రం అక్టోబర్2న విడుదలైనఅన్నివర్గాల ప్రేక్షకులని ఆకట్టుకొని ఘనవిజయాన్ని అందుకుంది. రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్ తో కొత్త బెంచ్ మార్క్ ని క్రియేట్ చేసింది. కాంతార: చాప్టర్ 1 విజువల్ వండర్‌గా ప్రేక్షకులని మెస్మరైజ్ చేస్తోంది. ప్రేక్షకులువి మర్శకులనుంచి అద్భుతమైన ప్రశంసలు అందుకుంది .ఇప్పుడీ సినిమామరో మైల్ స్టోన్ క్రియేట్ చేసింది. ఇంగ్లీష్ డబ్బింగ్ వెర్షన్‌తో విడుదలౌతున్న తొలి భారతీయ చిత్రంగా రికార్డ్ క్రియేట్ చేసింది. అక్టోబర్ 31న ఇంగ్లీష్ వెర్షన్ వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. లేటెస్ట్ వెర్షన్‌లో రన్ టైం తగ్గించారు. 2గంటలు, 45 నిమిషాలు 40 సెకన్లు రన్ టైం వుంటుంది.కాంతార: చాప్టర్ 1 తెలుగులో 100 కోట్లు కలెక్ట్ చేసింది. ప్రపంచ వ్యాప్తంగా 800 కోట్లు కలెక్ట్ చేసింది. కన్నడ బిగ్గెస్ట్ హిట్ మూవీగా నిలిచింది. అన్ని భాషల్లో ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయింది. పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ కాంతారకి ప్రీక్వెల్‌గా వచ్చిన కాంతార: చాప్టర్ 1 ప్రస్తుతం బాక్సాఫీసు వద్ద సంచలనం సృష్టిస్తూ సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది.

# నేషనల్ క్రష్ రశ్మిక మందన్న 'ది గర్ల్ ఫ్రెండ్'ట్రైలర్ రిలీజ్



నవంబర్ 7న పాన్ ఇండియా భాషలలో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతున్న మూవీ నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా 'ది గర్ల్ ఫ్రెండ్'. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు.

ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.ఈ రోజు 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా ట్రైలర్ రిలీజ్ డేట్ ను మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ నెల 25న ట్రైలర్ రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా ట్రైలర్ పై అందరిలో క్యూరియాసిటీ ఏర్పడుతోంది. సరికొత్త ప్రేమ కథగా తెరకెక్కుతున్న ఈ సినిమా నవంబర్ 7న హిందీతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది.నటీనటులు :రశ్మిక మందన్న, దీక్షిత్ శెట్టి, తదితరులు. టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ కృష్ణన్ వసంత్‌సంగీతం: హేషమ్ అబ్దుల్ వాహబ్ కాస్ట్యూమ్స్ శ్రావ్య వర్మ ప్రొడక్షన్ డిజైన్ ఎస్ రామకృష్ణ, మోనిక నిగోత్రి, పీఆర్ఓ జి.ఎస్.కే మీడియా,వంశీ కాక మార్కెటింగ్: ఫస్ట్ షో: సమర్పణ: అల్లు అరవింద్ బ్యానర్స్: గీతా ఆర్ట్స్,ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్: నిర్మాతలు :ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి రచన,దర్శకత్వం రాహుల్ రవీంద్రన్ .

# 'గుమ్మడి నర్సయ్య' నుంచి మోషన్ పోస్టర్ విడుదల

కరుణాడ చక్రవర్తి శివ రాజ్ కుమార్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న 'గుమ్మడి నర్సయ్య' చిత్రం నుంచి మోషన్ పోస్టర్ విడుదల..ప్రఖ్యాత రాజకీయ నాయకుడు, ప్రజామనిషి గుమ్మడి నర్సయ్య జీవిత చరిత్రను తెరపైకి తీసుకు వస్తున్నారు. పేద ప్రజల గురించి ఆలోచించే రాజకీయ నాయకుడిగా గుమ్మడి నర్సయ్యకు తెలుగురాష్ట్రాల్లో ఉన్న మంచి పేరు అందరికీ తెలిసిందే. ఇక గుమ్మడి నర్సయ్య పాత్రలో కరుణాడ చక్రవర్తి శివరాజ్ కుమార్ నటించబోతున్నారు. ప్రవల్లిక ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్ మీద ఎన్. సురేష్ రెడ్డి నిర్మాతగా పరమేశ్వర్ హివ్రాలే దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కబోతోంది. ఈ మేరకు చిత్రానికి సంబంధించిన పోస్టర్‌ను, మోషన్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.ఇక ఈ పోస్టర్‌ను, మోషన్ పోస్టర్‌ను చూస్తుంటే గుమ్మడి నర్సయ్య పాత్రకు శివ రాజ్‌కుమార్ ప్రాణం పోసినట్టుగా కనిపిస్తోంది. ఆలుక్, వేషధారణ అన్నీ కూడా అద్భుతంగా ఉన్నాయి. సైకిల్, వెనకాల ఉన్న అసెంబ్లీ, ఎర్రకండువా ఇలా అన్నీ కూడా ఎంతో అథెంటిక్‌గా ఉన్నాయి. ఇక ఈ పోస్టర్‌తో ఒక్కసారిగా అంచనాలు పెంచేసినట్టు అయింది. ఇక మోషన్ పోస్టర్‌లో ఎమ్మెల్యేలు అంతా కూడా కారులో వస్తుంటే.. గుమ్మడి నర్సయ్య మాత్రం సైకిల్‌లో రావడం.. ఆ మ్యూజిక్, ఆర్ఆర్ విజువల్స్ అన్నీ కూడా అద్భుతంగా అనిపిస్తోంది.నిర్మాత ఎన్. సురేష్ రెడ్డి ఈ ప్రాజెక్ట్‌ని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా భారీ ఎత్తున నిర్మించబోతోన్నారు. ఈ చిత్రానికి కెమెరామెన్‌గా సతీష్ ముత్యాల, సంగీత దర్శకుడిగా సురేష్ బొబ్బిలి, ఎడిటర్‌గా సత్య గిడుటూరి పని చేస్తున్నారు. త్వరలోనే మూవీకి సంబంధించిన ఇతర విషయాల్ని ప్రకటించనున్నారు.తారాగణం : డా. శివరాజ్‌కుమార్ తదితరులు.





# పాక్‌కు ఘోర ఓటమి

## దక్షిణాఫ్రికా చేతిలో 8 వికెట్ల తేడాతో చిత్తు

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌కు ఘోర ఓటమి ఎదురైంది. రెండో టెస్టులో 8 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా చేతిలో చిత్తుగా ఓడింది. పాక్ నిర్దేశించిన 72 పరుగుల లక్ష్యాన్ని ప్రోటీస్ కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. దీంతో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ సమమైంది. రావాల్పిండి వేదికగాగురువారం జరిగిన దక్షిణాఫ్రికా సెకెండ్‌ఇన్నింగ్స్‌లో ఐడైన్ మార్‌క్రమ్ (42) టాప్ స్కోరర్‌గా నిలవగా, రికెల్టన్ 25 పరుగులతో రాణించాడు. పాక్ బౌలర్లలో నోమన్ అలీ ఒక్కడే 2 వికెట్లు సాధించాడు. అంతకు ముందుకు 94/4 ఓవర్‌నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన పాక్‌కు సౌతాఫ్రికా స్పిన్నర్ హార్మర్ చుక్కలు చూపించాడు. అతడు స్పిన్ ఉచ్చులో చిక్కుకున్న పాక్ సెకండ్ ఇన్నింగ్స్‌లోకేవలం 138 పరుగులకే కుప్పకూలింది. 44 పరుగులు వ్యవధిలో ఆతిధ్య జట్టు ఏకంగా 6 వికెట్లు కోల్పోయింది. దీంతో సఫారీలు ముందు పాక్ జట్టు కేవలం 72 పరుగుల లక్ష్యాన్ని మాత్రమే ఉంచగలిగింది. సౌతాఫ్రికా బౌలర్లలో హార్మర్ 6 వికెట్లు, మహారాజ్ 2, రబాడ ఒక్క వికెట్ పడగొట్టారు. పాక్ బ్యాటర్లలో బాబర్ అజం (50) టాప్ స్కోరర్ కాగా, మిగిలిన వారంతా దారుణంగా విఫలమయ్యారు.కాగా తొలిఇన్నింగ్స్‌లో సౌతాఫ్రికా 404పరుగుల భారీస్కోర్ సాధించింది. టెయిలాండర్ బ్యాటర్లు సెనురన్ ముత్తుస్వామి (155 బంతుల్లో 89 నాటౌట్) అజేయ అర్ధ శతకం చేయగా, కగిసో రబడ (61 బంతుల్లో 71) అదరగొట్టాడు. పాక్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 333 పరుగులు చేసింది.



# టి20 సిరీస్ ఇంగ్లండ్‌దే

## న్యూజిలాండ్‌కు వర్షం దెబ్బ

**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఇంగ్లండ్ కైవసం చేసుకుంది. ఆక్లాండ్ వేదికగా గురువారం జరగాల్సిన మూడో మ్యాచ్ మధ్యలో వర్షం కారణంగా రద్దైంది. మూడో టీ20 3.4 ఓవర్ల పాటు సాగింది. టాస్ ఓడి ఇంగ్లండ్ అహ్వానం మేరకు బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ వర్షం ప్రారంభమయ్యే సమయానికి 1 వికెట్ నష్టానికి 38 పరుగులు చేసింది. టిమ్ రాబిన్సన్ (2) ఔట్ కాగా, టిమ్ సిఫర్ట్ (23), రచిన్ రవీంద్ర (10) క్రీజులో ఉన్నారు. తదుపరి వర్షం పెరగడంతో ఆటను రద్దు చేస్తూ రిఫరీ నిర్ణయం తీసుకున్నాడు. అంతకు ముందుకు క్రైస్ట్‌చర్చ్‌లో జరగాల్సిన తొలి టీ20 కూడా వర్షం కారణంగా ఫలితం తేలకుండా ముగిసింది. మధ్యలో రెండో టీ20లో 65 పరుగుల తేడాతో గెలవడంతో 1-0తో సిరీస్ ఇంగ్లండ్ వశమైంది. ఆ మ్యాచ్‌లో విధ్వంసం సృష్టించిన హ్యారీ బ్రూక్ 35 బంతుల్లో 78 పరుగులు సాధించాడు.




## వరల్డ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో విశ్వజిత్‌కు

# రెండో కాంస్యం

**న్యూఢిల్లీ:** ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్-2025లలో విశ్వజిత్ మోర్ వరుసగా రెండో కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. సెర్బియాలో జరిగిన అండర్ 23 ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో విశ్వజిత్ మోర్ తన 55 కిలోల కాంస్య పతకంతో భారతదేశం యొక్క మొట్టమొదటి మరియు ఏకైక గ్రీకోరోమన్ పతకాన్ని సాధించాడు. కాంస్య పతక పోరులో ప్రస్తుత ఆసియా అండర్ 23 ఛాంపియన్, కజకిస్తాన్‌కు చెందిన యెరాస్సిల్ మామిర్బె కోవ్‌ను 5-4 తేడాతో ఓడించాడు. గత ఏడాది అల్బేనియాలో కాంస్య పతకం సాధించిన తర్వాత అండర్ 23 వరల్డ్స్‌లో విశ్వజిత్ వరుసగా రెండో పతకం సాధించాడు. అక్కడ భారత్ తరపున గ్రీకోరోమన్ పతక విజేతగా నిలిచాడు. ఈ ఏడాది తన తొలి అంతర్జాతీయ బౌట్ ఆడుతున్న విశ్వజిత్, సీనియర్ ప్రపంచ పతక విజేత, రొమేనియాకు చెందిన డెనిస్ మిహైతో జరిగిన మొదటి రౌండ్‌లో కఠినమైన ఆటను ఎదుర్కొన్నా ఆ బౌట్‌ను 6-2 తేడాతో గెలిచి ఉత్కంఠభరితమైన ఆరంభాన్ని ఇచ్చాడు. అయితే, రష్యాకు చెందిన అలీబెక్ అమిరోవ్ చేతిలో తన సెమీఫైనల్ బౌట్‌ను ఓడిపోయినా పతక పోటీలో తన స్థానాన్ని నిర్ధారించుకున్నాడు. 60 కిలోల విభాగంలో కునాల్ తన క్వార్టర్ ఫైనల్ బౌట్‌లో ఇజ్రాయెల్‌కు చెందిన మెల్కాము ఫెటేనే చేతిలో ఓడిపోవడంతో, గ్రీకోరోమన్‌లో భారత్ తరపున పతకం సాధించిన ఏకైక వ్యక్తిగా విశ్వజిత్ నిలిచాడు. ఇక మహిళల విభాగంలో హన్నీ కుమారి (50 కిలోలు), దీక్షా మాలిక్ (72 కిలోలు) వరుసగా బెలారసియన్, చైనా ప్రత్యర్థులపై జరిగిన 16వ రౌండ్‌లో ఓటమితో నిష్క్రమించారు. ప్రియా మాలిక్ (76 కిలోలు) అమెరికాకు చెందిన కైలీ వెల్కర్ చేతిలో 16వ రౌండ్ బౌట్‌లో ఓడిపోయినప్పటికీ, కైలీ ఫైనల్‌కు చేరుకోవడంతో ఆమెకు రెపిచేజ్ ద్వారా రెండవ అవకాశం లభించనుంది.

# డబ్ల్యుపిఎల్ మెగా వేలం

## ఐదుగురిని మాత్రమే రిటైన్.. లాస్ట్ డేట్ వచ్చే నెల 5

## ఫ్రాంచైజీ పర్స్ వాల్యూ రూ.15 కోట్లు

**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) విజయవంతంగా మూడు సీజన్లు పూర్తి చేసుకుంది. ఇప్పుడు నాలుగో సీజన్‌కు సిద్ధమవుతోంది. డబ్ల్యూపీఎల్-2026 సీజన్ కన్నా ముందు మెగా వేలాన్ని నిర్వహించేందుకు బీసీసీఐ సిద్ధమైంది. వేలం తేదీని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) అధికారికంగా ప్రకటించనప్పటికి నవంబర్ 26 లేదా 27 తేదీల్లో ఢిల్లీ వేదికగా నిర్వహించేందుకు నిర్వాహకులు సన్నాహకాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఫ్రాంఛైజీలు ఎంత మంది ప్లేయర్లు అట్టిపెట్టుకోవాలి? రైటు టు మ్యాచ్? వంటి నిబంధనలు గురించి ఇప్పటికే ఫ్రాంఛైజీలకు బీసీసీఐ సమాచారం ఇచ్చింది. ఈ నిబంధనల ప్రకారం ఒక్కో ఫ్రాంఛైజీ గరిష్టంగా ఐదుగురిని మాత్రమే రిటైన్ చేసుకోవచ్చు. ఇందులో ముగ్గురు భారత ప్లేయర్లు, ఇద్దరు విదేశీ ఆటగాళ్లను అట్టిపెట్టుకునేందుకు అనుమతి ఉంది. ఫ్రాంఛైజీలు అట్టి పెట్టుకునే ప్లేయర్లలో తొలి ప్లేయర్‌కు రూ.3.5 కోట్లు, రెండో ప్లేయర్‌కు రూ.2.5 కోట్లు, మూడో ప్లేయర్‌కు రూ.1.75 కోట్లు, నాలుగో ప్లేయర్‌కు కోటీ, ఐదో ప్లేయర్‌కు రూ.50లక్షలు గా నిర్ణయిం చారు. ఇక వేలంలో ఫ్రాంఛైజీ పర్స్ వాల్యూను రూ.15 కోట్లుగా నిర్ణయిం చారు.
ఐదుగురిని రిటైన్ చేసుకుంటే పర్స్ వాల్యూ నుంచి 9.75 కోట్లు కట్ అవుతుంది. ఒక్కో ఫ్రాంఛైజీ గరిష్టంగా 18 మందిని తీసుకోవచ్చు. మొత్తం ఐదు ఫ్రాంఛైజీలు 90 మంది ప్లేయర్లు కలిగి ఉండనున్నాయి. ఇక ఫ్రాంఛైజీలు అన్ని తాము అట్టి పెట్టుకునే ప్లేయర్ల జాబితాను నవంబర్ 5లోపు బీసీసీఐకి సమర్పించాల్సి ఉంటుంది. బీసీసీఐ ఐదు రైట్‌టు మ్యాచ్ (ఆర్‌టీఎమ్) ఎంపికలను ఆమో దించింది. కానీ ఒక ఫ్రాంఛైజీకి అందుబాటులో ఉన్న ఆర్‌టీఎమ్‌ల సంఖ్య అనేది నిలుపుకున్న ఆటగాళ్ల సంఖ్యపై ఆధారపడి ఉంటుంది. అట్టిపెట్టుకున్న ప్రతి ఆటగాడికి, ఫ్రాంఛైజీ ఒక ఆర్‌టీఎమ్ ఎంపికను కోల్పోతుంది. ఒక జట్టు ఐదుగురు ఆటగాళ్లను నిలుపుకుంటే వేలంలో ఆర్‌టీఎంను ఉపయోగించుకునే అవకాశం ఉండదు. మరోవైపు ఎటువంటి రిటెన్షన్లు లేకుండా వేలంలోకి వెళ్లే జట్టు ఐదు ఆర్‌టీఎమ్‌లను ఉపయోగించుకోవచ్చు.



## రెండో వన్డేలోనూ భారత్‌కు

# ఘోర పరాజయం

## 2-0తో సిరీస్ ఆస్ట్రేలియా కైవసం

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా పర్యటనలో భారత్‌కు వరుసగా రెండో ఓటమి ఎదురైంది. అడిలైడ్ వేదికగా జరిగిన రెండో వన్డేలోనూ టీమ్‌ఇండియా ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో ఆసీస్ 2 వికెట్ల తేడాతో నెగ్గింది. 265 పరుగులలక్ష్యాన్ని ఆసీస్ 8వికెట్లు కోల్పోయి ఛేదించింది. కూపర్‌కొనోలీ (61 పరుగులు), మ్యాథ్యూ షార్ట్ (74 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. చివర్లో మిచెల్ ఓవెన్ (36 పరుగులు)





మెరుపులు మెరిపించాడు. దీంతో ఆస్ట్రేలియా 46.3 ఓవర్లలోనే టార్గెట్ అందుకుంది. భారత్ బౌలర్లలో అర్షదీప్ సింగ్, హర్షిత్ రానా, వాషింగ్టన్ సుందర్ తలో 2 వికెట్లు, అక్షర్ పటేల్, సిరాజ్ చెరో ఒక వికెట్ పడగొట్టారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 264 పరుగులు చేసింది. ఓపెనర్ రోహిత్ శర్మ (73) అర్ధ శతకంతో రాణించగా, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (9) విఫలమయ్యాడు. విరాట్ కోహ్లీ మరోసారి డకౌట్ అయ్యి తీవ్ర నిరాశ పర్చాడు. దీంతో భారత్ 17 రన్స్‌కే 2 కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో రోహిత్, శ్రేయస్ అయ్యర్ (61) హాఫ్ సెంచరీలతో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. మూడో వికెట్‌కు 118 పరుగులు జోడించి జట్టును మంచి స్థితిలో నిలిపారు. తర్వాత రోహిత్‌ను స్టార్క్ ఔట్ చేయగా, శ్రేయస్‌ను జంపా పెవిలియన్‌కు పంపాడు. అక్షర్ పటేల్ (44)ఆకట్టుకోగా, కేఎల్‌రాహుల్ (11),వాషింగ్టన్ సుందర్(12), నితీశ్ (8) విఫలమయ్యారు. చివర్లో పేస్ బౌలర్ హర్షిత్ రానా (24), అర్షదీప్ సింగ్ (13) తొమ్మిదో వికెట్‌కు 37 రన్స్ జోడించారు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా 4, జెవియర్ బార్ట్‌లెట్ 3, మిచెల్ స్టార్క్ 2 వికెట్లు పడగొట్టారు. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను ఆస్ట్రేలియా ఇంకో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0 తేడాతో దక్కించుకుంది. గత ఆదివారం పెర్త్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో నెగ్గిన ఆసీస్, తాజాగా అడిలైడ్ లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. ఇక చివరిదైన నామమాత్రపు వన్డే ఈ నెల 25న జరగనుంది.

# సెన్సెక్స్, నిఫ్టీలకు ఐటి రంగాల మద్దతు

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబయి, అక్టోబరు 23:** భారత స్టాక్ మార్కెట్లు వరుసగా ఆరో రోజూ లాభాల్లోనే ముగిసాయి. ప్రధానంగా ఐటి షేర్లలో వెల్లువెత్తిన కొనుగోళ్ల మద్దతుతో సూచీలు గురువారం కూడా లాభాలతో ముగిశాయి. అయితే, ట్రేడింగ్ చివరి గంటల్లో లాభాల స్వీకరణ జరగడంతో ఇంట్రాడే గరిష్ఠాల నుంచి కిందకు జారాయి. ట్రేడింగ్ సమయంలో బిఎస్‌ఇ సెన్సెక్స్ 864 పాయింట్ల వరకు లాభపడి 85,290 వద్ద కొత్త 52 వారాల గరిష్ఠాన్ని తాకింది. కానీ చివరికి 130 పాయింట్ల స్వల్ప లాభంతో 84,556 వద్ద ముగిసింది. అదేవిధంగా, ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ కూడా ఇంట్రాడేలో 26,104 స్థాయికి చేరినప్పటికీ, చివరకు కేవలం 23 పాయింట్ల లాభంతో 25,891 వద్ద ఫ్లాట్‌గా స్థిరపడింది. ఉదయం వచ్చిన లాభాలను నిఫ్టీ పూర్తిగా కోల్పోయిందని విశ్లేషకులు తెలిపారు. ఐటి రంగ షేర్లు ఈ ర్యాలీని



ముందుండి నడిపించాయి. ఇన్ఫోసిస్ ప్రమోటర్లు రూ.18,000 కోట్ల షేర్ల బైబ్యాక్‌లో పాల్గొనబోమని ప్రకటించడంతో ఆ సంస్థ షేరు ఏకంగా 4 శాతం పెరిగింది. దీనికి తోడు, భారత్, అమెరికా మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరవచ్చన్న వార్తల నేపథ్యంలో హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టిసిఎస్ షేర్లు కూడా రెండు శాతానికి పైగా లాభపడ్డాయి. బిఎస్‌ఇ ఐటి ఇండెక్స్ 2.2 శాతం పెరిగింది. ఇతర లాభపడిన షేర్లలో యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, టైటాన్, టాటా మోటార్స్ ఒక శాతానికి పైగా వృద్ధి చెందాయి. మరోవైపు, ఎటర్నల్ 3 శాతంతో టాప్ లూజర్‌గా నిలవగా, భారతీ ఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఐసిఐసిఐ బ్యాంక్, రిలయన్స్ షేర్లు 1 నుంచి 2 శాతం మధ్య నష్టపోయాయి. మిడ్‌స్మాల్‌క్యాప్ మార్కెట్‌లో సెంటిమెంట్ బలహీనంగానే ఉంది. బిఎస్‌ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.2 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం చొప్పున క్షీణించాయి. ఇదే సమయంలో, అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదరవచ్చన్న ఆశలతో రూపాయి బలపడింది. డాలర్‌తో పోలిస్తే 19 పైసలు లాభపడి 87.82 వద్ద స్థిరపడింది.

గుడ్ న్యూస్

# నలుగురికి మించకుండా నామినీలు

## బ్యాంకు లావాదేవీల్లో సడలింపులు తెచ్చిన కేంద్ర ఆర్థికశాఖ




**ముంబయి, అక్టోబరు 23:** బ్యాంకు ఖాతాదా రులకు కేంద్రంఊరటనిచ్చింది. డిపాజిట్ ఖాతాలు, సేఫ్టీ లాకర్లకు సంబంధించిన నామినేషన్ సౌకర్యాలలో కీలక మార్పులు తీసుకువచ్చింది. కొత్త నిబంధనల ప్రకారం, ఖాతాదారులు ఇకపై ఒకరికి బదులుగా గరిష్ఠంగా నలుగురిని నామినీలుగా నియమించుకోవచ్చు. ఈ కొత్త విధానం నవంబర్ 1 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. బ్యాంకింగ్ చట్టాల (సవరణ) చట్టం 2025లో భాగంగా ఈ కొత్త నిబంధనలను ప్రవేశ పెట్టారు.
దీని ప్రకారం బ్యాంకు డిపాజిట్లకు నామినీలను రెండు విధాలుగా నియమించుకునే అవకాశం కల్పిం చారు. ఖాతాదారులు తమకు నచ్చిన విధంగా నలుగురు నామినీలకు ఒకేసారి లేదా ఒకరి తర్వాత మరొకరికి ప్రయోజనం అందేలా ఎంచుకోవచ్చు. అయితే, బ్యాంకుల్లోని సేఫ్ కస్టడీ వస్తువులకు, సేఫ్టీ లాకర్లకు మాత్రం ఒకరి తర్వాత మరొకరు అనే పద్ధతిలోనే నామినేషన్ చేసుకునేందుకు అనుమతి ఉంటుంది. ఈ కొత్త విధానంలో మరో ముఖ్యమైన సౌలభ్యం కూడా ఉంది. నలుగురు నామినీలను ఎంచుకున్నప్పుడు, ఎవరికి ఎంత వాటా (శాతం) చెందాలో కూడా ఖాతాదారులే ముందుగా నిర్దేశించవచ్చు. అయితే, మొత్తం వాటా లన్నీ కలిపి 100 శాతానికి సమానంగా ఉండాలి. ఈ నిర్ణయంవల్ల భవిష్యత్తులో క్లెయిమ్ సెటిల్ మెంట్లు చాలా సులభంగా, పారదర్శకంగా పూర్త వుతాయని ప్రభుత్వం భావిస్తోంది. డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడటం, కష్టమర్లకు సౌకర్యాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ మార్పులు చేసినట్లు ఆర్థిక శాఖ తెలిపింది. బ్యాంకింగ్ చట్టాల సవరణ చట్టంలోని సెక్షన్లు 10,11, 12, 13.. నవంబర్ 1 నుంచి అమల్లోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం నోటిఫైచేసింది. ఈనిబంధనలను అన్ని బ్యాంకుల్లో ఒకే విధంగా అమలు చేయడానికి అవసరమైన బ్యాంకింగ్ కంపెనీల (నామినేషన్) నిబంధనలు 2025ను, సంబంధిత ఫారాలను త్వరలోనే విడుదల చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

# పసిడి నిల్వలు భారీగా పెంచుకుంటున్న ఆర్బీఐ

**ముంబయి, అక్టోబరు 23:** భారతీయ రిజర్వ్ బ్యాంక్ తన పసిడి నిల్వలను భారీగా పెంచు కుంటోంది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో, సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం కొనుగోళ్లను వేగవంతం చేసింది. ఫలితంగా, ఆర్బీఐ వద్ద ఉన్న బంగారం నిల్వలు 880 మెట్రిక్ టన్నుల మైలురాయిని దాటాయి. ఆర్బీఐ విడుదల చేసిన తాజా గణాం కాల ప్రకారం, 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగంలో అంటే సెప్టెంబర్ చివరి నాటికి 0.6 టన్నుల సుమారు 600 కిలోలు బంగారాన్ని కొనుగోలు చేసింది. ఇందులో జూన్ నెలలో 0.4 టన్నులు, సెప్టెంబర్ నెలలో 0.2 టన్నులు అంటే 200 కిలోలు సమీకరించింది. దీంతో సెప్టెంబర్ చివరినాటికి ఆర్బీఐ మొత్తం బంగారం నిల్వలు 880.18 టన్నులకు చేరాయి. ఈ నిల్వల మొత్తం విలువ 95 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉందని ఆర్బీఐ తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక,



రాజకీయ అనిశ్చితులు పెరిగిపోవడమే బంగారం కొనుగోళ్లకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ఇలాంటి సమయాల్లో బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా సెంట్రల్ బ్యాంకులతో పాటు సాధారణ పెట్టుబడిదారులు కూడా భావిస్తారు. ఈ డిమాండ్ కారణంగానే దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో బంగారం ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయని ఆర్బీఐ తన బులెటిన్‌లో పేర్కొంది. ముఖ్యంగా సెప్టెంబర్‌లో పసిడి ధరలు ఆల్‌టైమ్ గరిష్ఠాన్ని తాకాయి. కేవలం ఆర్బీఐ మాత్రమే కాకుండా, ప్రపంచ వ్యాప్తంగా ఇతర దేశాల సెంట్రల్ బ్యాంకులు కూడా ఇదే బాటలో పయనిస్తున్నాయి. వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు కలిసి సుమారు 166 టన్నుల బంగారాన్ని తమ అధికారిక నిల్వలకు జోడించినట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆర్బీఐ మొత్తం 54.13 మెట్రిక్ టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసిన విషయం తెలిసిందే.



# టాటా ట్రస్టుల్లోకి మెహ్లీ మిస్త్రీ!

**ముంబయి, అక్టోబరు 23:** టాటాట్రస్ట్‌ల్లో కొనసా గుతున్న అంతర్గత వివాదాలకు చెక్‌పెడుతూ టాటాట్రస్ట్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నది. ఇప్పటివరకూ వివాదాస్పదంగా మారిన ట్రస్టీల నియామకంలో మెహ్లి మిస్త్రీని లైఫ్‌టైమ్ ట్రస్టీగా నియమించేందుకు ట్రస్ట్‌బోర్డు నిర్ణయించింది. మిస్త్రీ పదవీకాలం మూడురోజులకు ముగుస్తుం దనగా ట్రస్ట్ బోర్డుఈనిర్ణయం తీసుకుందని అంచనా. సర్ దొరాబ్జీ టాటాట్రస్ట్, సర్ రతన్ టాటా ట్రస్ట్‌ల్లో ఆయన జీవితకాలపు సభ్యునిగా ఉంటారు. ఈ రెండుసంస్థలకే టాటాసన్స్‌లో మెజార్టీ వాటాలున్నాయి. రతన్‌టాటా కన్ను మూసిన తర్వాత టాటాసన్స్‌లో విభేదాలు చెలరేగుతూనే ఉన్నాయి. నోయెల్ టాటా ఛైర్మన్‌గా వచ్చిన తర్వాత ట్రస్టుబోర్డుల్లో మెహ్లీమిస్త్రీ నియామకంతోనే ప్రారంభం అయ్యాయి. నోయెల్ నిర్ణయాలను తరచూ వ్యతిరేకిస్తూ వస్తున్నందున ట్రస్టుల బోర్డుల్లో మిస్త్రీని తప్పించాలన్న నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అయితే అనూహ్యారీతిలో మెహ్లీమిస్త్రీని మళ్లీ ట్రస్టుబోర్డు శాశ్వత సభ్యునిగా నియమించే కీలకనిర్ణయం తీసుకోవడం చర్చకు తావిచ్చింది. షాపూర్‌జీ పల్లోంజీ కుటుంబానికి చెందిన మిస్త్రీ 18శాతం వాటా కలిగి ఉన్నారు. ఇటీవలే వేణు శ్రీనివాసన్‌ను టాటాట్రస్టుల్లో జీవితకాలపు సభ్యునిగా నియమించిన వెనువెంటనే మిస్త్రీపేరుకూడా తెరపైకి రావడం గమనార్హం.

## దేశంలోనే అత్యధిక అప్పుల్లో

# ‘తెలుగు’ కుటుంబాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** దేశంలోనే అత్యధికంగా తెలుగు రాష్ట్రాల ప్రజలు అప్పుల భారంతో సతమతమవుతు న్నారు. కేంద్ర గణాంకాల శాఖ విడు దల చేసిన ఒక సర్వేలో ఈసమాచారం వెలుగుచూసింది. 2020-21 గణాం కాల ఆధారంగా రూపొందించిన ఈ నివేదిక ప్రకారం, అప్పుల్లో కూరుకుపో యిన జనాభా విషయంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో నిలవగా, తెలంగాణ రెండోస్థానాన్ని ఆక్రమించింది. ఈ సర్వే ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లో ఏకంగా 43.7 శాతం మంది ప్రజలు అప్పులతో జీవిస్తున్నారు. ఇక తెలంగాణలో ఈ సంఖ్య 37.2 శాతంగా నమోదైంది. ఈ రెండు రాష్ట్రాలు దేశంలోనే తొలి రెండు స్థానాల్లోఉండటం తీవ్రఆందోళన కలిగిస్తోంది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. బ్యాంకింగ్ సేవలను ప్రజలకు చేరువ చేయడంలో ఆర్థిక సమ్మిళితంలో ఏపి దేశంలోనే రెండో స్థానంలో ఉంది.




రాష్ట్రంలో 15 యేళ్లు పైబడిన వారిలో 92.3 శాతం మంది బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానమై ఉన్నారు. కర్ణాటక (95.9శాతం) మాత్రమే ఏపి కన్నా ముందుంది. అయితే, కర్ణాటకలో కేవలం 23.2 శాతం మందే అప్పులపాలు కావడంగమనార్హం. మరోవైపు, తెలంగాణలో బ్యాంకింగ్ సేవలవిస్తరణ ఇంకా మెరుగుప డాల్సి ఉందని ఈసర్వే స్పష్టంచేసింది. ఇక్కడ 86.5 శాతం మంది మాత్రమే ఫైనాన్షియల్ ఇంక్లూజన్ పరిధిలో ఉండగా, ఈ విషయంలో పెద్ద రాష్ట్రాల్లో తెలంగాణ 14వ స్థానంలో నిలిచింది. ప్రాంతాల వారీగా చూస్తే, దక్షిణాది రాష్ట్రాల్లో సగటున 31.8 శాతం మంది అప్పుల్లో ఉండగా, ఈశాన్య రాష్ట్రాల్లో ఈ సంఖ్య కేవలం 7.4 శాతంగానే ఉంది. అక్కడ ఫైనాన్షియల్ ఇంక్లూజన్ 80.2 శాతంగా నమోదైంది.

# పసిడి, వెండి ధరల్లో తగ్గని దూకుడు

## తులం బంగారం రూ.1.28 లక్షలు పైమాటే

**ముంబయి, అక్టోబరు 23:** బులియన్ మార్కెట్‌లో ధోరణులు రోజురోజుకూ మారుతున్నాయి. అంతర్జాతీయ పరిణామాలు, ప్రపంచ బ్యాంకుల మానిటరీ పాలసీ నిర్ణయాలు, డాలరుతో రూపాయి మారకం విలువలు, ముఖ్యంగా ఫెడ్‌రిజర్వు నిర్ణయాలు వంటివి బులియన్ మార్కెట్‌పై తీవ్రస్థాయి ప్రభావం చూపిస్తున్నాయి. గత కొన్నిరోజులుగా రాకెట్ వేగంతో దూసుకుపోయిన బంగారం, వెండి ధరలు అంతే వేగంగా తగ్గుముఖం పడుతున్నాయి. గత వారం ఆల్‌టైమ్ హైరికార్డులతో పరుగులు పెట్టిన రేట్లుఅదే తీరులో కొనసాగు తున్నాయి. నేడు వరుసగా రెండో రోజుకూడా బంగారం ధరలు పెరిగాయి. మార్కెట్ వర్గాల



ప్రకారం గురువారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24క్యారెట్ల స్వచ్ఛమైన 10గ్రాముల బంగారం ధర రూ.1,28, 300కి చేరింది. అంటే ముందురోజుతో పోలిస్తే పదిగ్రాములు పసిడిధరలు రూ.2600పైగానే పెరిగింది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,15,390గా ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,26,030గా, 22 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,14,650గా ఉంది. అటు వెండి ధరలుకూడా కిలోకుసుమారు మూడువేలకుపైగా పెరిగింది. గురువారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో కిలోవెండి రూ.1,59,500గా ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.


విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శుక్రవారం 24, అక్టోబర్ 2025





# నర్సీపట్నంలో ఘనంగా 31న కార్తీక దీపోత్సవం, 3న శ్రీనివాస కళ్యాణం

## స్పీకర్ అయ్యన్న పర్యవేక్షణలో తొలిసారిగా కార్తీక దీపోత్సవం

**నర్సీపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త:**

నర్సీపట్నంలో ఈ నెల 31వ తేదీ సాయంత్రం కార్తీక దీపోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ తెలిపారు. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పర్యవేక్షణలో ఓ ఎలక్ట్రానిక్ ఛానల్ ఆధ్వర్యంలో జరగనున్న ఈ కార్యక్రమం, నర్సీపట్నం చరిత్రలో ఇదే ప్రథమమని పేర్కొన్నారు. సుమారు రెండు గంటల పాటు ఈ కార్యక్రమాన్ని ఈటీవీలో ప్రత్యక్ష ప్రసారం కూడా చేయనున్నారని వివరించారు. 31వ తేదీ 10వ పేజీలో

# రాష్ట్ర గవర్నర్‌కు ఆత్మీయ వీడ్కోలు



10లో

# తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా నకిలీ మద్యం కుట్రకు వైసీపీ నేతల పన్నాగం

**ఏపీ సురక్షా యాప్'తో మద్యం పారదర్శకతకు కొత్త యుగం -రూ 1.30 లక్షల కోట్లు పెట్టుబడితో విశాఖలో గూగుల్ డేటా సెంటర్ - చంద్రబాబు విజన్, లోకేష్ కృషి ఫలితంగానే డేటా సెంటర్ -రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు -రాష్ట్ర మైనింగ్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

**గాజువాక, అక్టోబర్ 23, ప్రభాతవార్త:**

తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా నకిలీ మద్యం కుట్రకు వైసీపీ నేతల కుట్ర పన్నుతున్నారని, విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో నగర అభివృద్ధికి కొత్త అధ్యాయమని రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర మైనింగ్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గురువారం గాజువాక టీడీపీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. ముందుగా మంత్రి కొల్లు రవీంద్ర ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో "ఏపీ సురక్షా యాప్"ను ఆవిష్కరించారు. అనంతరం పాత గాజువాక సెంటర్‌లో ర్యాలీ నిర్వహించి, దగ్గరలోని మద్యం షాపులో ప్రజలకు యాప్ పనితీరుపై అవగాహన కల్పించారు. అనంతరం మీడియా సమావేశంలో రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు , రాష్ట్ర మైనింగ్,ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రలు వైసీపీ నకిలీ మద్యం దందా, గూగుల్ పెట్టుబడులపై అసత్య ప్రచారం, రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే కుట్రలపై ఘాటు 10వ పేజీలో



# బుపా సీఓఓ బిజల్ సెజ్ పాల్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ

## విశాఖలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి


**విశాఖపట్నం, అక్టోబర్ 23 ప్రభాతవార్త:**



బ్రిటీష్ మల్టీనేషనల్ హెల్త్ కేర్, ఇన్సూరెన్స్ సంస్థ బుపా ఆసియా పసిఫిక్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీఓఓ) బిజల్ సెజ్ పాల్, దినేష్ కంతేటి (హెడ్, ఎంటర్ ప్రైజ్ ఇంటిలిజెన్స్)లతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మెల్‌బోర్న్‌లో భేటీ అయ్యారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఐటీ, డేటా సెంటర్ రంగాల్లో శరవేగంగా విస్తరిస్తున్న విశాఖలో బుపా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జిసిసి) ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని కోరారు. గ్రామీణ డిజిటల్ ఆరోగ్య సేవల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని సూచించారు. బుపా సీఓఓ బిజల్ సెజ్ పాల్ మాట్లాడుతూ. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న తమ సంస్థకు 190 దేశాల్లో 38 మిలియన్ల కస్టమర్లు ఉన్నారని తెలిపారు. ఆరోగ్య బీమా, డిజిటల్ ఆరోగ్య సేవలతో పాటు యూకే, ఆస్ట్రేలియా, స్పెయిన్‌లలో వృద్ధుల సంరక్షణ కోసం కేర్ హోమ్‌లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆస్ట్రేలియా, హాంగ్ కాంగ్‌తో పాటు ఇతర అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో తాము బలమైన ఉనికి కలిగి ఉన్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలపై ఉన్నతస్థాయి బృందంతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

# వ్యర్థాల పారవేయడంపై నిత్య పర్యవేక్షణకు డ్రోన్లు, కృత్రిమ మేధస్సు వినియోగం

## నియంత్రణ చర్యల దిశగా 'షీ' టీమ్స్ తనిఖీలు : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



10లో

# ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటు వ్యక్తులకు కేటాయిస్తే సహించేది లేదు

## మాజీ ఎమ్మెల్యే తెనాలి గాజువాక సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి



10లో

# వైసీపీ మనుగడ కాపాడుకునేందుకే అసత్య ప్రచారాలు

## -గూగుల్‌కి స్వాగతిస్తున్నట్లు కనీసం ట్వీట్ కూడా చేయలేని వైసీపీ నాయకులు : టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, అక్టోబర్ 23 ప్రభాతవార్త**

రాష్ట్రంలో వైసిపి ప్రజల్లో విశ్వాసం కోల్పోతుందని వాటిని కాపాడుకునేందుకే అసత్య ప్రచారాలు చేస్తున్నాయని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. గూగుల్ లాంటి సంస్థలు విశాఖపట్నం రావడం వైసిపి జీర్ణించుకోలేకపోతుందని రాజకీయ ప్రయోజనాల కోసమే గూగుల్ పై అసత్య ప్రచారాలు చేస్తుందని ఆయన దుయ్యబట్టారు. గూగుల్ సంస్థ విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుకు రూ13 లక్షల కోట్లు పెట్టుబడులు పెడుతుందన్నారు. దీంతో విశాఖలో తిరిగి ఐటి విస్తరిస్తుందని 10వ పేజీలో

# శివరాత్రి నాటికి అందుబాటులోకి త్రిశూల్ ప్రాజెక్ట్



10లో

# కల్తీ మద్యంలో జగన్‌కు బినామీలు బోలెడు

## ప్రభుత్వ విప్ గణబాబు ఎద్దేవా



**గోపాలపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

మద్యం మాఫియా నడిపి 3500 కోట్లు ప్రజాధనాన్ని దోచు కున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డికి బినామీలు బోలెడు మంది ఉన్నారని, తాము చేసిన అవినీతి, అక్రమాలను, పాపాలను కూటమి ప్రభుత్వంపై నెట్టడానికి శతవిధాలుగా ప్రయాస పడు తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్ విశాఖపట్నం పశ్చిమ ఎమ్మెల్యే పి గణబాబు ఎద్దేవా చేశారు. జగన్ ధన దాహానికి సుమారుగా 30000 మంది కల్తీ మద్యం తాగి తనువులు 10వ పేజీలో

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ధ్యేయం

## 34వ వార్డు పర్యటనలో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



10లో

# క్రికెట్ బెట్టింగ్‌లపై ఉక్కుపాదం

## - బెట్టింగ్ ముఠా అరెస్టు



**( విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)**

విశాఖ నగర సైబర్ క్రైమ్ పోలీసులు ఫోర్స్ ఫుల్‌గా ముందుకు దూసుకుపోతున్నారు.. నేరస్తులు ఎక్కడున్నా కనిపెట్టి కటకటాల వెనక్కు నెడుతున్నారు. పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు క్రికెట్ బెట్టింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి ఆ ముఠా కార్యకలాపాలకు చెక్కు పెడుతున్నారు.. తాజాగా క్రికెట్ బెట్టింగ్ ముఠాను చాకచక్యంగా అరెస్ట్ చేశారు.. క్రికెట్ బెట్టింగ్ కేసులో ఇది వరకే కొంత మంది ముద్దాయిలని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించిన సంగతి తెలిసిందే.. తాజాగా లోతయిన దర్యాప్తు లో బాగం గా మరో ఇద్దరు ముద్దాయిలను అత్యంత సాంకేతిక నైపుణ్యంతో చాకచక్యం గా పట్టుకొని రిమాండ్ కి తరలించారు..వివరాల్లోకి వెళ్తే అమాయక ప్రజలకు మాయ మాటలు చెప్పి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, డబ్బుల ఆశ చూపించి, వాళ్ళ దగ్గర ఉన్న డబ్బు అంత ఖాళీ చేసే బెట్టింగ్ వెబ్ సైట్‌లలో 10వ పేజీలో

# విశాఖలో నకిలీ నోట్ల తయారీ ముఠా గుట్టురట్టు

## పక్కా సమాచారంతో దాడులు నిర్వహించిన టాస్క్ ఫోర్స్, ఎంవిపి పోలీసులు - అంతర్రాష్ట్ర పాత నేరస్థుడు అరెస్టు -ఫేక్ కరెన్సీ తయారీ వస్తువులు స్వాధీనం




10లో

# మావోయిస్టులు భారత్ బంద్‌కు పిలుపు

## మన్యంలో పోలీసుల హై అలర్ట్.. బస్సుల బంద్. వాహనాల దారి మళ్లింపు



10లో

# చందన మోహనరావు మృతి వ్యాపార రంగానికి తీరనిలోటు

## మృతిచెందిన నాలుగు రోజులు కావస్తున్నా.. ఆయన ఇకలేరన్నది జీర్ణించుకోలేకపోతున్నారు -రెండు తెలుగు రాష్ట్రాల్లో చందన మోహనరావు తెలియనివారు లేరు -ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్న పలువురు -విశాఖలో 1984లో తొలిసారిగా చందన బ్రదర్స్ -ప్రోత్సాహంతో తిరుగులేని శక్తిగా 'మావూరి'



**(విశాఖపట్నం-ప్రభాతవార్త)**

తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రాల్లో కూడా పరిచయం అవసరం లేని వ్యక్తి చందన మోహన రావు. ఆయన మృతి చెంది నాలుగు రోజులు కావస్తున్నా.. ఆయన్ని మృతిని జీర్ణించుకోలేకపోతున్నారు. పలువురు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేస్తున్నారు. ప్రముఖ వ్యాపారవేత్త చందన మోహనరావు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో జన్మించారు. ఆయన వస్త్ర, జ్యూయలరీ వ్యాపార రంగంలో అంచలంచెలుగా తిరుగులేని శక్తిగా ఎదిగారు. ఇదే సమయం లో ఏంతో మంది నిరుద్యోగులకు తన ఆపన్నహస్తం అందించి అండగా నిలిచారు. ఇక సేవా కార్యక్రమాలకు కొదవ లేదు. అయితే తన బాటలోనే తన అల్లుడు మావూరి వెంకటరమణ వి హడా ఇదే రంగంలో దశల వారిగా ఎదిగేందుకు చందన మోహనరావు ఎంతగానో తోడ్పాటునందించారు. చందన బ్రదర్స్ పేరుతో విశాఖలో తొలిసారిగా 10వ పేజీలో




## నర్సీపట్నంలో ఘనంగా 31న కార్తీక దీపోత్సవం, 3న శ్రీనివాస కళ్యాణం

9వ పేజీ తరువాయి ..

సాయంత్రం 5 గంటలకు ఈ దీపారాధన కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. మహిళలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్తీక మాసం అత్యంత పవిత్రమైనదని, ఈ మాసంలో దీపాలు వెలిగించి, 'సర్వే భవంతు సుఖినః' అన్నట్లుగా, లోక కల్యాణం కోసం ప్రార్థించడం సనాతన ధర్మమని అన్నారు. 'ఏకం సత్ విప్రా బహుధా వదంతి' (నిజం ఒక్కటే, జ్ఞానులు దానిని పలు విధాలుగా పిలుస్తారు) అనే సూక్తిని ప్రస్తావిస్తూ, సనాతన ధర్మాన్ని కాపాడే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని అయ్యన్నపాత్రుడు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా, దీపాలు వెలిగించే మహిళల కోసం సుమారు 1500 నుంచి 1600 ప్రత్యేక పాసులను జారీ చేయనున్నారు. మిగతా భక్తులు, ప్రజలు స్టేడియం స్టెప్స్‌పై కూర్చుని కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక ప్రవచనం, ఈటీవీ 'పాడుతా తీయగా' గాయకులు చే గానం కూడా ఉంటాయి. అయ్యన్నపాత్రుడు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రసంగిస్తారు అని తెలిపారు. ?దీనితో పాటు, 3వ తేదీన శ్రీనివాస కళ్యాణం కూడా నర్సీపట్నంలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారని తెలిపారు. సాక్షాత్తూ తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వారే ఈ కళ్యాణాన్ని ఇక్కడ నిర్వహించేందుకు ముందుకు రావడం ఎంతో అదృష్టమని అన్నారు. నర్సీపట్నం ప్రాంత ప్రజలకు వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండా లనే సదుద్దేశ్యంతో ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గత కొన్నేళ్లుగా నర్సీపట్నంలో ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు తక్కువయ్యాయని, అందుకే అయ్యన్నపాత్రుడు ఈ బృహత్తర కార్యక్రమాలను ముందు కు తీసుకెళ్తున్నారని అన్నారు. భక్తులందరూ 31వ తేదీ కార్తీక దీపోత్సవంలో, 3వ తేదీ శ్రీనివాస కళ్యాణంలో పెద్ద సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాలను విజయవంతం చేసి, భగవంతుని ఆశీస్సులు పొందాలని కోరారు.

## కల్తీ మద్యంలో జగన్‌కు బినామీలు బోలెడు

9వ పేజీ తరువాయి ..

విడిచారని ఆరోపిం చారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో గణబాబు మాట్లాడుతూ జేబ్రాండ్ల పేరిట జగన్మోహన్ రెడ్డి విషపూరిత మద్యాన్ని సరఫరా చేసి సుమారు 30 లక్షల మంది రాష్ట్ర ప్రజలను అనారోగ్యపాల్చేశారని విమర్శించారు. గడచిన వైకాపా ఐదేళ్ల పాలనలో సరఫరా చేసిన మద్యంలో విషపూరిత పదార్థాలు ఉన్నట్టు చెన్నై, బెంగళూరు ల్యాబ్ లతోపాటు అమెరికా ల్యాబ్లు కూడా స్పష్టం చేశాయన్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కామెరూన్స్ రెడ్డీస్ గ్లోబల్ ఇండస్ట్రీస్ పేరుతో కల్తీ మద్యం వ్యాపారం చేసిన సునీల్ రెడ్డి, అనిల్ రెడ్డి అనే వ్యక్తులు జగన్ రెడ్డికి బినామీలుగా వ్యవహరించిన విషయం అందరికీ తెలుసన్నారు. తమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మద్యం సరఫరా విషయంలో పూర్తి నిబద్ధత, పారదర్శకతతో వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. అందుకు ఉదాహరణే వైసీపీ నుంచి టీడీపీలోకి చేరి లిక్కర్ ఆరోపణలు ఎదుర్కొన్న దాసరిపల్లి జై చంద్రారెడ్డి, కట్టా సురేంద్ర నాయుడు లను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేశారన్నారు. ఇతరత్రా కారణాలతో యాచకుల వంటి వారు ఎవరైనా చనిపోతే ఆ సందర్భాన్ని కూడా కల్తీమద్యంగా అభివర్ణిస్తూ ఆరోపణలు గుప్పిస్తున్నారని విమర్శిం చారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఈఎన్ఎని 13 రకాల పరీక్షలు నిర్వహించడం జరుగుతుంద`న్నారు. మద్యం ఏ స్థాయిలో కూడా కల్తీకి ఆస్కారం లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని, ప్రజలంతా జరుగుతున్నది గమనిస్తున్నారని, వైకాపా నాయకులు బుద్ధితో మసులుకోవాలని హితవు పలికారు.

## మావోయిస్టులు భారత్ బంద్‌కు పిలుపు

చింతూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త

మావోయిస్టులు అక్టోబర్ 24న భారత్ బంద్‌కు పిలుపునివ్వడంతో పోలీసు బలగాలు హై అలెర్ట్ ప్రకటిం చాయి. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల వైపు రాత్రివేళలో వెళ్లే అన్ని బస్సు సర్వీసులను ఇప్పటికే రద్దు చేశారు. ఏజెన్సీలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో హైఅలెర్ట్ ప్రకటించి వాహనాల తనిఖికిని ముమ్మరంగా చేపట్టారు. చత్తీస్గడ్, ఒరిస్సా,ఏపీ,మీదుగా తెలంగాణ(భద్రాచలం) వైపు వెళ్లే అన్ని వాహలను చింతూరు మండలం చట్టి వద్ద నాకబంధి నిర్వహించి కూనవరం మీదుగా వాహనాలను తరలిస్తున్నారు. మన్యంలో ఎటువంటి అవమాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యలకు శ్రీకారం చుట్టారు. మావోయిస్టుల బంధు నేపథ్యంలో ఏజెన్సీ ప్రాంతాల్లో కాస్త ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## శివరాత్రి నాటికి అందుబాటులోకి త్రిశూల్ ప్రాజెక్ట్

విశాఖపట్నం, అక్టోబర్ 23 ప్రభాతవార్త :

కైలాసగిరి పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న త్రిశూల్ ప్రాజెక్ట్ వచ్చే జనవరి నెలాఖరుకు పూర్తి చేసి శివరాత్రి నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకోవాలని వీఎంఆర్డిఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా కైలాసగిరిలో త్రిశూల్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. విశాఖ పర్యాటక అభివృద్ధిలో భాగంగా కైలాసగిరిపై త్రిశూల్ ప్రాజెక్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని తెలిపారు. సుమారు 65 అడుగుల మేర రూ.3.5 కోట్ల ఖర్చుతో నిర్మించ నున్న త్రిశూల్ నగరం నలుమూలల నుంచి కనిపిస్తుందని, పర్యాటకులని విశేషంగా ఆకట్టుకుంటుందని పేర్కొన్నారు. ఈ క్షేత్ర స్థాయి పర్యటనలో జాయింట్ కమిషనర్ కె రమేశ్, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్ భవానీ శంకర్, కార్యనిర్వాహక ఇంజనీర్ దుర్గా ప్రసాద్, పాల్గొన్నారు.

## విశాఖలో నకిలీ నోట్ల తయారీ ముఠా గుట్టురట్టు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

చాలామంది నేరాలు చేసి డబ్బులు సంపాదిస్తుంటారు. మరికొందరైతే అతీతంగా ఆలోచించి కావలసినంత దొంగ నోట్లు ముద్రించుకొని చలామణి చేస్తున్నారు.. ఇదే తరహాలో విశాఖలో నకిలీ కరెన్సీ తయారు చేస్తున్న ఓ అంతర్రాష్ట్ర నేరస్థుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.. నగరం నడిబొడ్డులో ఇంటిని అద్దెకి తీసుకొని దొంగ నోట్లను ముద్రించి చలామణి చేయడానికి ఓ ముఠా సిద్ధంగా ఉన్నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది.. దీంతో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, ఇంచార్జ్ డీసీపీ-1 మేరీ ప్రశాంతి ల ఆదేశాల మేరకు పోలీసులు రంగంలోకి దిగి దొంగ నోట్ల ముఠా కార్యకలాపాలకు చెక్ పెట్టారు.. దీనికి సంబంధించిన వివరాలను గురు వారం ఎంవిపి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిసిపి మేరీ ప్రశాంతి తెలియజేశారు.. కర్మలా గ్రామం, బల్వాడి మండలం, సెంద్వ తాలూకా, బర్వానీ జిల్లా, మధ్యప్రదేశ్ కు చెందిన శ్రీరామ్ అలియాస్ గుప్తా ఆనంద్ అనే అంతర్రాష్ట్ర నేరస్థుడు కొన్ని రోజుల క్రితం కొందరితో ముఠాగా ఏర్పడి దొంగ నోట్లను తయారు చేయడానికి సిద్ధమయ్యాడు. దొంగ నోట్లను ముద్రించుటకు గాను, నోట్లకు కావాల్సిన పేపర్ లను ముంబై నుండి తెప్పించుకుని, ప్రింటర్, ల్యాప్ టాప్ లను ఏర్పాటు చేసుకొని సుమారు పది లక్షల దొంగ నోట్లను తయారుచేసి ఒరిజినల్ నోట్లుగా చలామణి చేయుటకు ప్రయత్నించి విఫలం చెందారు. నకిలీ నోట్ల తయారీ విషయం టాస్క్ ఫోర్స్ కు తెలిసింది.. దీంతో సిటిఎఫ్ సిఐ అప్పలనాయుడు, ఎంవిపి సిఐ కేఎన్ఎస్వి ప్రసాద్ లా నేతృత్వంలోని టాస్క్ ఫోర్స్ ఎస్సై జి హరీష్, ఎం ఏ పీ ఎస్ఐ షేక్ ఖాదర్ బాషా తమ తమ సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందంగా ఏర్పడి ఎంవీపీ కాలనీ సెక్టర్ 11 లో ఫ్లాట్ నెంబర్ 117 పై దాడి నిర్వహించారు.. ఈ మేరకు అక్కడ దొంగ నోట్లను తయారీ చేస్తున్న అంతరాష్ట్ర నేరస్తుడు శ్రీరామ్ అలియాస్ గుప్తా ను అదుపులోనికి తీసుకున్నారు.. అతని నుండి పేపర్ కటింగ్ గ్లాస్ టేబుల్, హెచ్పి ప్రింటర్, రెండు కీప్యాడ్ సెల్ ఫోన్లు, డెల్ ల్యాప్టాప్, 200 రూపాయల దొంగ నోట్లు, 500 రూపాయల దొంగ నోట్లు, తెల్ల పేపర్ కట్టలు, నోట్ల ముద్రణలకు ఉపయోగించే సాఫ్ట్ కాపీలు కలిగిన పెన్ డ్రైవ్, సోనా కోర్టు స్క్రీన్ కోటింగ్ 200 గ్రాములు బాటిల్, గ్రీన్ థ్రెడ్ పీసెస్ తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులకు పట్టుబడిన నేరస్థుడు ఇండోర్, ఉజ్జయిని, ముంబై, బరవాని ప్రాంతాలలో కూడా దొంగ నోట్లు చేసినట్లు ఉజ్జయిని ఎస్టిఎఫ్ లో కేసు నమోదు అయినట్లు గుర్తించారు.. మరలా అదే నేరస్థుడు ఎంవిపి పోలీస్ స్టేషన్ పరిధిలో ముఠాగా ఏర్పడి దొంగ నోట్లనన్ ముద్దురిస్తూ పోలీసులకు చిక్కినట్టు డీసీపీ మేరీ ప్రశాంతి తెలిపారు.. ఎంవిపి పోలీసులు శ్రీరామ్ అలియాస్ గుప్తా ఆనంద్, గంగాధర్ లపై నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దొంగ నోట్ల తయారీ ముఠాలో మిగిలిన నేరస్తులను కనిపెట్టి త్వరలోనే అరెస్టు చేస్తామని డీసీపీ తెలిపారు.. ఈ సమావేశంలో ద్వారకా జోన్ ఎసిపి అన్నెపు నరసింహమూర్తి పాల్గొన్నారు..

## రాష్ట్ర గవర్నర్‌కు ఆత్మీయ వీడ్కోలు

విశాఖపట్నం, అక్టోబర్ 23 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లాలో రెండు రోజుల పర్యటన అనంతరం తిరుగుపయనమైన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు జిల్లా అధికారులు, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ ఆత్మీయ వీడ్కోలు పలికారు. గురువారం సాయంత్రం గవర్నర్ విశాఖపట్నం ఎయిర్పోర్ట్ నుంచి వాయుమార్గంలో బెంగళూరు తిరుగు పయనమయ్యారు.

## క్రికెట్ బెట్టింగ్‌లపై ఉక్కుపాదం

9వ పేజీ తరువాయి ..

డబ్బు పెట్టేలాగా అలవాటు చేస్తూ జీవితాలను నాశనం చేస్తున్న వారిని అదుపు చేసే ప్రక్రియ లో భాగంగా విశాఖపట్నం సిటీ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్స్చేంజ్ 666 అనే అక్రమ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం అందింది.. దర్యాప్తు చేపట్టగా, దర్యాప్తు సమయంలో అధిక లాభాల ఆశతో అదే యాప్‌లో నిరంతరం బెట్టింగ్ ఆడుతూ, ఇతరులకు కూడా ఈ బెట్టింగ్ విధానం చెప్పి, వారికి క్రికెట్ బెట్టింగ్ ఆడటానికి అవసరమైన లింక్స్, ఐడీలు ఇచ్చి, వాటి ద్వారా ఇతరులను క్రికెట్ బెట్టింగ్‌లో ఆడించేవారిగా నిర్ధారించుకొని ముద్దాయిల అయినటువంటి అనకాపల్లి జిల్లా, అచ్యుతాపురం మండలం, మడుతూరు గ్రామమునకు చెందిన మాసారపు దక్షిణామూర్తి(35),చుక్క రఘు రామ్(26) అనే ఇద్దరు వ్యక్తులను ప్రత్యేకమైన నిఘా పెట్టి, సాంకేతిక పరిజ్ఞానంతో వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు . ఈ ముద్దాయిల ద్వారా మరి కొంత మంది బెట్టింగ్ నిర్వహిస్తున్న బుకీల గురించి సమాచారం వెలుగులోకి వచ్చినట్టు సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు. వారిని ,బెట్టింగ్ ఆడుతున్నటువంటి జూదగాళ్ళను ప్రత్యేక బృందాల ద్వారా పట్టుకుని అరెస్టు చేస్తామని తెలిపారు..

## తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా నకిలీ మద్యం..

9వ పేజీ తరువాయి ..

వ్యాఖ్యలు చేశారు. నకిలీ మద్యం కుట్రకు కేంద్రం తాడేపల్లి ప్యాలెస్ అని, జనార్ధన్‌రావు,జోగి రమేష్ సెప్టెంబర్ 23న తాడేపల్లిలో కుట్ర పన్నారని, మరుచటి రోజు ఆఫ్రికాకు వెళ్లాల్సిన జనార్ధన్‌రావును మద్యం కల్తీ కేసులో చిక్కాడన్నారు. జనార్ధన్‌రావు చెప్పినట్టే, జోగి రమేష్ ప్రోత్సాహంతోనే ఇబ్రహీంపట్నం, మొలకలచెరువులో కల్తీ మద్యం తయారైంది. వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతీయాలనే దురుద్దేశ్యంతో కుట్ర పన్నారని మంత్రి అన్నారు. వైసీపీ పాలనలో రూ.3,500 కోట్ల లిక్కర్ మాఫియా నడిచిందని,జే బ్రాండ్లలో విషపూరిత పదార్థాలు ఉన్నట్లు చెన్నై, బెంగళూరు, అమెరికా ల్యాబ్ రిపోర్టులు నిర్ధారించాయన్నారు. ఆ అవినీతి సొమ్ముతో వైసీపీ నేతలు ఆఫ్రికా, దుబాయ్ దేశాల్లో వ్యాపారాలు ప్రారంభించారు. జగన్ బినామీలు వైఎస్ సునీల్ రెడ్డి, వైఎస్ అనిల్ రెడ్డి 2013లో ఆఫ్రికాలో 'రెడ్డీస్ గ్లోబల్ ఇండస్ట్రీస్' పేరిట కల్తీ మద్యం తయారుచేసిన కంపెనీని అక్కడి ప్రభుత్వం సీజ్ చేసినట్లు రికార్డుల్లో ఉందన్నారు. దానిపై నాలుగురు సీనియర్ ఐపీఎస్ అధికారులతో సిట్ ఏర్పాటు చేసామని ఎవరు నిందితులైనా, తగిన శిక్ష తప్పదని అన్నారు. మద్యం కుంభకోణంలో నిందితులుగా ఉన్న దాసరి పల్లి జయచంద్రరెడ్డి, కట్టా సురేంద్రనాయుడు లను వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేశామన్నారు.వైసీపీ తమ మాఫియాను కప్పిపుచ్చేందుకు మమ్మల్ని దోషులుగా చూపించే ప్రయత్నం చేస్తోందని కానీ వాస్తవాలు బయటపడ్డాయి మంత్రి అన్నారు. ఏపీ సురక్షా యాప్ తో మద్యంలో పారదర్శకతకు కొత్త యుగం అన్నారు. ప్రతి మద్యం బాటిల్‌ను యాప్ ద్వారా స్కాన్ చేసి నాణ్యతను పరిశీలించే విధానం ప్రజల్లో విశ్వాసం కల్పిస్తుందని ఆయన తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో 3 లక్షల బెల్ట్ షాపులు నడిచాయని ఇప్పుడు వాటిని పూర్తిగా మూసివేశామని,మద్యం కల్తీపై రూ.5 లక్షల వరకు జరిమానా, కఠిన శిక్షలు అమల్లో ఉన్నాయన్నారు. విశాఖ, కర్నూలు, చిత్తూరు, గుంటూరు, కాకినాడలో నూతన ల్యాబ్‌లు ఏర్పాటు చేసాం. దేశంలో ఎక్కడా లేని విధంగా 13 రకాల ఇఎన్ఏ టెస్టులు నిర్వహిస్తున్నాం. డిస్టిలరీలు, డిపోలు, షాపులు, బార్లలో ఆకస్మిక తనిఖీలు జరుగుతున్నాయని మంత్రి రవీంద్ర తెలిపారు. గూగుల్ రూ.1.30 లక్షల కోట్లతో విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు చేయబోతోందని,ఇది కేవలం ఒక పెట్టుబడి కాదు విశాఖ భవిష్యత్తును మార్చే సంస్కరణ అని,గూగుల్ సీఈవో స్వయంగా విశాఖను 'భారతదేశంలో అద్భుత నగరం'గా అభివర్ణించారు," అని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. డేటా సెంటర్ వస్తుందంటే దాన్ని చుట్టూ వందల కంపెనీలు వస్తాయి. వచ్చే 10 సంవత్సరాల్లో విశాఖ రూపురేఖలే మారిపోతాయి. భారతదేశ చరిత్రలో అతి వేగంగా అభివృద్ధి చెందే నగరం ఏదైనా ఉందంటే అది విశాఖపట్నమే. ఈ దిశలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషి వల్లే గూగుల్ వంటి ప్రపంచ దిగ్గజం రాష్ట్రానికి వచ్చింది అని అన్నారు.విశాఖలో ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్, టెక్ మహీంద్రా వంటి కంపెనీలు కార్యకలాపాలు ప్రారంభించగా, గూగుల్ రాకతో ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ మ్యాప్‌లో స్థానం సంపాదిస్తుందని పల్లా పేర్కొన్నారు. వైసీపీకి అభివృద్ధి పట్ల ఆసక్తే లేదు. గూగుల్ ప్రాజెక్టుపై అపోహలు సృష్టించి ప్రజలను రెచ్చగొడుతున్నారని అన్నారు. నాడు తండ్రి మైక్రోసాఫ్ట్ తెస్తే, నేడు తనయుడు గూగుల్ తెచ్చాడని ప్రపంచం మొత్తం మంత్రి నారా లోకేష్ కృషిని అభినందిస్తుంటే వైసీపీ మాత్రం ఫేక్ ప్రచారంలో మునిగిపోయిందని పక్క రాష్ట్రాలు మన రాష్ట్రానికి గూగుల్ రావడాన్ని జీర్ణించుకోలేకపోతున్నాయని అన్నారు.గూగుల్ క్లౌడ్ సంస్థ ప్రపంచంలోనే అతిపెద్ద ఎ ఐ హబ్ ను విశాఖలో 15 బిలియన్ డాలర్ల (?1.30 లక్షల కోట్లు) పెట్టుబడితో ఏర్పాటు చేయనుంది. ఇది కేవలం డేటా సెంటర్ కాదు, ప్రపంచానికి కనెక్టివిటీ కేంద్రం. సబ్‌సీ గేట్వే ద్వారా గూగుల్ ఇప్పటికే సముద్ర గర్భంలో అమర్చిన కేబుల్లతో విశాఖను ప్రపంచ నెట్‌వర్క్‌కు అనుసంధానిస్తుందని వివరించారు. దీంతో విశాఖ ఎఐ ఇంటర్నెట్ కనెక్టివిటీ, డేటా ఆపరేషన్స్, ఇంజినీరింగ్, సెక్యూరిటీ, ట్రాన్స్‌పోర్టేషన్, హౌసింగ్ రంగాల్లో 1.88 లక్షల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు సృష్టించబడతాయని తెలిపారు. వైసీపీ నేతలు గూగుల్ రాకపై అసత్యాలు పాలకుతున్నారని, గూగుల్‌లో ఎన్ని 'ఓ'లు ఉంటాయో కూడా తెలియని వారు ఇప్పుడు గూగుల్ గురించి మాట్లాడుతున్నారని పల్లా శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పీలా శ్రీనివాసరావు,కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటు వ్యక్తులకు కేటాయిస్తే సహించేది లేదు

అగనంపూడి, ప్రభాతవార్త

ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటు వ్యక్తులకు కేటాయిస్తే సహించేది లేదని మాజీ ఎమ్మెల్యే తెనాలి విజయ్ కుమార్, గాజువాక సమన్వయకర్త తిప్పల దేవం రెడ్డి అన్నారు. గురువారం 85వ వార్డ్ అగనంపూడి కూడలి రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద గత మాజీ ముఖ్యమంత్రిగా వై ఎస్ జగన్మోహన్ రెడ్డి వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో స్థాపించిన 17 ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రయివేటీ కరణకు వ్యతిరేకంగా వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాలు ఉద్యమ కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమం 85వ వార్డ్ కమిటీ మరియు అంబంధ సంఘాలు కలిపి 85వ వార్డు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూర్ణ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా మాజీ శాసన సభ్యులు తైనాల విజయ్ కుమార్, గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తైనాల విజయ్ కుమార్ గారు మాట్లాడుతూ స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజల ఆరోగ్యాలకు భరోసా కల్పిస్తే దానికి మరి రెండు అడుగులు ముందుకు వేసి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు పేద మధ్య తరగతి ప్రజలకు వైద్యంతోపాటు వైద్య విద్యని ఉచితంగా, మరియు అందుబాటులో ఉంచాలనే మంచి ఆలోచనతో రాష్ట్ర చరిత్రలో లేని విధంగా 17 ప్రభుత్వ వైద్య కళాశాలాలను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌తో కూడి జిల్లాకు ఒకటి ఉండేలా ఏర్పాటు చేయడం జరిగింది. కానీ ఈ కూటమి ప్రభుత్వం వాటిని ప్రయివేట్ పరం చేయాలని వైద్య విద్యని, వైద్యాన్ని ప్రయివేట్ వ్యక్తులకు అప్పచెప్పి ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపాలానే నిర్ణయం చేయడం దుర్మాగమైన చర్య అని అన్నారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వ వైద్యాకాలశాలలు గానే కొనసాగించాలనే కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వచ్చే భాగంలో కోటిసంతకాల సేకరించి గవర్నర్‌కి ఇచ్చే కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములవ్వాలని అన్నారు. గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని రాష్ట్రంలో ఉన్న అన్నివర్గాల ప్రజలు వ్యతిరేకస్తున్నారని కోటి సంతకాల ఉద్యమానికి పూర్తి మద్దతూ తెలుపుతున్నారని వైద్యా కళాశాలలు ఎట్టి పరిస్థితిలలోను ప్రభుత్వపరంగా కొనసాగేలా ప్రజలతో కలిసి వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 85వ వార్డు అధ్యక్షులు పూర్ణ నాయకులు నక్కరమణబాబు, యలమంచిలి అప్పారావు, కొల్లిపాక అప్పారావు, ఉబ్బా రాము,ఇల్లపు వాసు,గుర్రం శ్రీను, మామిడి శ్రీను, విందుల ప్రసాద్, వార్డు యూత్ అధ్యక్షులు ఏదూరి పైడిరాజు, మహిళా అధ్యక్షురాలు సేనాపతి పార్వతి, బి సి సెల్ అధ్యక్షులు పితాని నీలకంతరావు ఎస్‌సి సెల్ అధ్యక్షులు ముప్పల రవి, ఇంటలెక్చ్యువల్ అధ్యక్షులు ఎల్వి రమణ, ఐటి విభాగం అధ్యక్షులు కరణం సుందర్, వైఎస్ఆర్‌టిఎఫ్ అధ్యక్షులు తోటాడ చంద్రమౌళి, వార్డు, అనుబంధం సంఘాల కమిటీ సభ్యులు వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యర్థాల పారవేయడంపై నిత్య పర్యవేక్షణకు..

విశాఖపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త

నగరవ్యాప్తంగా వ్యర్థాల పారవేయడాన్ని నియంత్రించేందుకు డ్రోన్ కెమెరాలు, కృత్రిమ మేధస్సు (ఎఐ) సాంకేతికత ద్వారా నిత్య పర్యవేక్షణ జరుగుతోందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. డ్రోన్ల ద్వారా సేకరించిన దృశ్యాలను సిటి ఆపరేషన్ సెంటర్ (%జూజ%) లో ఎఐ సహాయంతో విశ్లేషిస్తున్నామని, ఆ ఆధారంగా జీవీఎంసీ "షీ" టీమ్స్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటున్నాయని, జరిమానాలు విధించేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధం చేస్తున్నామని గురువారం ఆయన తెలిపారు. బుధవారం రాత్రి 4వ జోన్ పరిధిలోని పూర్ణా మార్కెట్ నుంచి కనకమహాలక్ష్మి ఆలయ జంక్షన్ వరకు డ్రోన్, ఎఐ ఆధారిత పర్యవేక్షణ చేపట్టినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో టౌన్ కొత్తరోడ్ నుంచి కనకమహాలక్ష్మి ఆలయం వరకు ఉన్న ఫుట్‌పాత్‌ల వెంట అధికంగా వ్యర్థాలు పేరుకుపోయినట్లు గమనించామని, ఆ ప్రాంతంలోని దుకాణ దారులలో చాలామంది డస్ట్‌బిన్‌లు వినియోగించకపోవడం గుర్తించామని ఆయన తెలిపారు. బహిరంగ ప్రదేశాలు, రహదారులు, ఫుట్‌పాత్‌లు, కాలువలలో వ్యర్థాలు వేయడాన్ని అరికట్టేందుకు జీవీఎంసీ ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లు కమిషనర్ వివరించారు. డ్రోన్లు, ఏఐ సాంకేతికత ద్వారా వ్యర్థాలు వేస్తున్న వ్యక్తులు లేదా వ్యాపారులను గుర్తించి, షీ టీమ్స్ ద్వారా కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ చర్యల్లో భారీ జరిమానాలు విధించడం, ట్రేడ్ లైసెన్సులు రద్దు చేయడం, అవసరమైన అమలు చర్యలు చేపట్టడం ఉంటుందని కమిషనర్ తెలిపారు. నగర పరిశుభ్రతను కాపాడటంలో వ్యాపారులు, ప్రజల సహకారం అత్యంత అవసరమని కమిషనర్ కేతన్ గార్గ్ స్పష్టం చేశారు. ప్రతి వ్యాపారి మరియు పౌరులు తప్పనిసరిగా డస్ట్‌బిన్‌లు ఉపయోగించి, వ్యర్థాలను కేవలం నిర్ణీత సేకరణ వాహనాలకే అప్పగించాలని సూచించారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కోసం అందరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పత్రికా ప్రకటన ద్వారా కోరారు.

## చందన మోహనరావు మృతి వ్యాపార రంగానికి తీరనిలోటు

9వ పేజీ తరువాయి ..

1984లో వస్త్ర వ్యాపారాన్ని ప్రారంభించిన చందన మోహనరావు దీపావళి పర్వదినాన సోమవారం ఉదయం మృతి చెందారు. రాజమహేంద్రవరంలో చందన నాగేశ్వరరావు, వీరమ్మ దంపతులకు 1943లో ప్రథమ సంతానంగా చందన మోహనరావు జన్మించారు. మోహనరావుకు ఐదుగురు అన్నదమ్ములుతో పాటు నలుగురు అక్కా చెల్లెల్లు కూడా ఉన్నారు. ఇక సుబ్బలక్ష్మితో వివాహం చేసుకున్న చందన మోహనరావుకు ముగ్గురు కుమార్తెలు సంతానంగా కలిగిఉన్నారు. చిన్న నాటి నుంచి వ్యాపార రంగంపై ఆసక్తి ఉన్న మోహనరావు 1972లో హోల్సేల్ వస్త్ర వ్యాపారం ప్రారంభించారు. 1976లో రామచంద్రర్లాత్ షోరూమ్ను ప్రారంభించి 1982లో చందన కంచి షారీస్ పేరుతో రాజమహేంద్రవరంలోనే మరో వ్యాపారాన్ని ప్రారంభిం చారు. ఆ తరువాత వ్యాపార రంగంలో అంచలంచెలుగా మోహనరావు ఎదిగారు. ఇక 1984లో జగదాంబ సెంటర్ లో చందన బ్రదర్స్ పేరిట నూతన వస్త్ర వ్యాపారాన్ని ప్రారంభించి హోల్సేల్ రేట్లకే రిటైల్ అమ్మకం అనే కొత్త విధానం ప్రారంభించి ఆపై వస్త్రాల కొనుగోలుపై ఎక్స్చెంజ్ ఆఫర్ విధానాన్ని పరిచయం చేశా రు. ఇంక అక్కడ నుంచి హైదరాబాద్, విజయవాడలో శాఖలు ప్రారంభించి 1998లో జ్యూయలరీ రంగంలో అడుగుపె ట్టి హోల్ మార్క్ బంగారు ఆభరణాలను తెలుగు రాష్ట్రాలకు పరిచయం చేశారు. తనకు పొగడ్తలంటే ఏ మాత్రం ఇష్టపడని మోహనరావు తన పేరు మీద మాల్స్ ప్రారంభించడానికి విముఖత చూపేవారు. అయితే తన అల్లుడ్కైన మావూరి వెంకటరమణ ప్రోద్భలంతో సిఎంఆర్ షాపింగ్ మాల్ ఏర్పాటుకు అంగీకరించి విశాఖకే తలమానికంగా దానిని తీర్చిదిద్దారు. తెలుగు రాష్ట్రాల్లోనే షాపింగ్ మాల్ అనే విధానాన్ని పరిచయం చేసిన ఘనత కూడా సిఎంఆర్ షాపింగ్ మాల్తోనే ఆరంభమైంది. తన మామ మోహనరావు స్ఫూర్తితో, ప్రోత్సాహంతో మావూరి వెంకటరమణ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిషా, కర్నాటకలో శాఖోపశాఖలుగా ఇప్పటికే సుమారు 44 షాపులు ఏర్పాటు చేయడం కూడా అరుద్కైన రికార్డుగా నిలిచింది. అయితే ఇప్పటి వరకు తన మామ చందనమోహనరావు అండ, భరోసాతోనే మావూరి వెంకటరమణ వస్త్ర, జ్యూయలరీ రంగంలో ఉన్నత స్థాయికి అంచలంచెలుగా ఎదిగారు. వేలాది మందికి ఉద్యోగవకాశాలు కల్పించడంతో పాటు సిఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభించి అనేకసేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే చందనమోహనరావు మృతిపట్ల ప్రముఖ వ్యాపారవేత్తలు, ప్రజాప్రతినిధులు, మావూరి వెంకట రమణను పరామర్శించి తమ ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ధ్యేయం

విశాఖపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రథమ ధ్యేయమని విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్పష్టంచేశారు. గురువారం ఆయన 34వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తమ దృష్టికి వచ్చిన సమస్యలను సంబందించిన అధికారులకు తెలియజేసి ,వెంటనే పరిష్కరించమని తెలిపారు. పరిష్కారం కాని సమస్యలపై త్వరలో పూర్తి చేయమని సంబంధిత అధికారులకు తెలిపారు. అనంతరం తీవ్ర అనారోగ్యంతో ఇంటివద్ద చికిత్స పొందుతున్న టిడిపి సీనియర్ నాయకులు మసేన్ ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. వారి ఆరోగ్యంపై కుటుంబ సభ్యుని అడిగి తెలుసుకున్నారు. తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వైద్యం కోసం ఆస్పత్రిలో జాయిన్ కావాలని తెలిపారు. అనంతరం కొబ్బరితోట లో జనసేన నాయకులు సతీష్ గత కొన్ని నెలల క్రితం స్వర్గస్తుల్కైన నేపథ్యంలో ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి.. కుటుంబంతో మాట్లాడి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక నేతల చేతుల మీదుగా నిత్యవసర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం 42 వార్డులో శ్రీ లక్ష్మీ గణేష్ వర్తకుల సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ క్షేమ కాళీ పంచమ రాత్రి మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అమ్మవారిని దర్శించుకున్నారు. స్థానిక నాయకులు ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు

## వైసీపీ మనుగడ కాపాడుకునేందుకే అసత్య ప్రచారాలు

9వ పేజీ తరువాయి ..

ఆయన చెప్పారు. ప్రపంచంలోనే విశాఖపట్నం అంటే ఒక గుర్తింపు ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి లోకేష్ తీసుకువచ్చారని దీంతో మరిన్ని కంపెనీలు విశాఖ వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే కొందరు డేటా సెంటర్ వస్తే ఇబ్బందులు వస్తాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. వారి స్వప్రయోజనాల కోసమే ప్రజల్లో అసత్య ప్రచారం చేయడానికి ప్రయత్నిస్తున్నారని నేటి యువతకు ఇటువంటి ఐటీ కంపెనీలు ఎంత ఉపయోగపడతాయో ప్రజలకు తెలుసని ఆయన తెలిపారు. వీలైతే ప్రజలకు అవగాహన కల్పించాలని రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుతో పట్టించవద్దని హితవు పలికారు.

## జగన్ పాలనలో మద్యం దోపిడి తారా స్థాయికి - ఎంపీ సి.ఎం. రమేష్

### అభివృద్ధిని చూసి తట్టుకోలేక తప్పుడు ఆరోపణలు - మంత్రి కొల్లు రవీంద్ర



అనకాపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త

జగన్మోహన్ రెడ్డి పాలనలో మద్యం వ్యాపారాన్ని విచ్చలవిడిగా దోపిడి జరిగిందని ఎంపీ సి.ఎం.రమేష్, మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. గురువారం ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు మీడియా సమావేశంలో సంయుక్తంగా వీరు మాట్లాడుతూ డిస్టిలరీలను స్వాధీనంలో ఉంచుకొని నాణ్యతలేని మద్యం సరఫరా చేయడం ద్వారా ప్రజల ఆరోగ్యాలను పణంగా పెట్టారని మండిపడ్డారు. మల్టీ లెవెల్ బ్రాండ్లను రాష్ట్రం నుండి తరిమికొట్టి తన అనుచరుల చేత సొంతంగా నకిలీ మద్యం తయారు చేయించి, గవర్నమెంట్ షాపుల పేరుతో లక్ష కోట్ల రూపాయలు దోచుకున్నారని తీవ్రంగా విమర్శించారు. ఈ అవినీతి పాలనను ప్రజలు తట్టుకోలేక గత ఎన్నికల్లో జగన్‌కు గట్టి బుద్ధి చెప్పారని తెలిపారు. "ఇప్పుడు జగన్ హైటెక్ సిటీ గురించి మాట్లాడడం హాస్యాస్పదం" అని వ్యాఖ్యానించారు. హైటెక్ సిటీని సృష్టించి తెలంగాణా అభివృద్ధికి బాటలు వేసినది చంద్రబాబు నాయుడు అని గుర్తుచేశారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఐటీ ఉద్యోగులు నిరసన తెలిపారని, అది చంద్రబాబు ఐటీ రంగానికి చేసిన కృషికి నిదర్శనమని చెప్పారు. "విశాఖను ఆర్థిక రాజధానిగా, ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దడమే చంద్రబాబు ప్రభుత్వ ప్రధాన ధ్యేయం" అని పేర్కొన్నారు. భవిష్యత్తులో విశాఖ మరో హైదరాబాద్‌గా రూపుదిద్దుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గూగుల్ విశాఖలో సెంటర్ ఏర్పాటు చేస్తే ఎంతటి అభివృద్ధి సాధ్యమవుతుందో ప్రజలకు తెలుసని, జగన్ అబద్ధపు మాటలు ప్రజలు ఇక నమ్మరని స్పష్టం చేశారు. "జగన్ అంటేనే అసత్య ప్రచారాలకు, శవ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్" అని అన్నారు. మద్యం విధానంపై మాట్లాడే నైతిక అర్హత జగన్మోహన్ రెడ్డికి లేదని అన్నారు. జగన్ పాలనలో నకిలీ మద్యం తాగి 30 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. జగన్ హయాంలో మద్యం షాపుల్లో డిజిటల్ పేమెంట్లు లేకుండా నగదు ఆధారిత అవినీతి వ్యవస్థ నడిచిందని అన్నారు. సిట్ విచారణలో అనేక వాస్తవాలు బయటపడుతున్నాయని, ఇప్పటికే అరెస్టులు కూడా జరిగాయని తెలిపారు. "దేశంలో జరిగిన బోఫోర్స్ కుంభకోణం కన్నా జగన్ మద్యం స్కాం పెద్దది" అని తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్న కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం జగన్ చేస్తున్నారని, ప్రజలు ఆ తప్పుడు ప్రచారాలకు లోను కాకుండా కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.

వార్త CLASSIFIEDS వార్త

CHANGE OF NAME

★ I, JAIN SHOBHA W/O JAIN CHAMPALAL previously called JAIN SHOBHA KUMARI R/O 18-95-3/28, FNO.503, SAMBHAV TOWERS APTS., CHAKALI VEEDHI, MAHARANIPETA, VIZAG now changed my name from JAIN SHOBHA KUMARI to JAIN SHOBHA. Henceforth I will be called as JAIN SHOBHA for all purposes. (Ro.No.27104)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ప్రచురించేటే ముందు వాస్తవికతను క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములకు "వార్త" దినపత్రిక ఏ విధమైన సంబంధం లేదు.

బ్యాంక్ ఆఫ్ బరోడా

ప్రాంతీయ కార్యాలయం: 10-1-44/10&11, 4వ అంతస్తు, పేజ్ ప్లాజా, పెద్ద వాల్తేరు, హోటల్ ట్రైడెంట్ ఎదురుగా, విశాఖపట్నం-03. e-mail:operations.vis@bankofbaroda.com

సేఫ్ డిపాజిట్ లాకర్ బ్రేక్ ఓపెన్ పబ్లిక్ నోటీసు

| శాఖ పేరు | ఖాతాదారుని పేరు | లాకర్ నెంబర్ | తేదీ | బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| మహారాణిపేట, విశాఖపట్నం | [illegible] | 7555 AX 0061 | 31.12.2021 | రూ.12,980/- |
| యెండాడ | [illegible] | 1418 AX 0050 | 18.02.2023 | రూ.6,372/- |
| సిరిపురం, విశాఖపట్నం | [illegible] | 5227 AX 0060 | 16.04.2023 | రూ.6,814.50 పై |

తేదీ: 23-10-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నారీ శక్తి బ్రాంచ్ - సీతమ్మధార

# 55-8-30/1(A-1), గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి ప్రక్కన, మెయిన్ రోడ్డు, సీతమ్మధార, విశాఖపట్నం-530013. ఇ-మెయిల్: ubin0819191@unionbankofindia.bank

డిమాండ్ నోటీసు సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

| ఋణ స్వభావం | మంజూరు (రూపాయలలో) | బకాయి మొత్తం |
|---|---|---|
| క్యాష్ క్రెడిట్ (212115090000026) | రూ. 70,00,000.00 | రూ. 72,43,638.00 |
| టర్మ్ లోన్ (212116030000001) | రూ. 77,00,000.00 | రూ. 55,81,882.00 |
| సబ్సిడీ లోన్ (212116420000001) | రూ. 10,00,000.00 | రూ. 10,00,000.00 |
| మొత్తం | రూ. 1,57,00,000.00 | రూ. 1,38,25,520.00 |

1) 1. S S BELT VONVENOR, 2. VOC 30KG AUTOMATICE EX MACHINE, 3. VOC 10 KG AUTOMATIC OIL EX MACHINE, 4. CHAKI SET, 5. GEAR BOX, 6. MOTOR & VFD, 7. WOODEN STONE CHAKI, 8. DAL CHAKI, 9. 3 WAY DIN PLUG, 10. SEM AUTO BIG SSBODU ROTATING MACHINE, 11. LENOVA THICK PAD, 12. CPD. SYS DTPLEN, 13. PRINTER, 14. UPS 1100VA, 15. EPSON PROJECTOR, 16. 1 LTR & 5 LTR RECTANGLE PRINTED TIN, 17. VJ 1280 STD WORLD, 18. RP 55, 60, 19. PHOTO ELECTRIC SENSOR, 20. FILTER MACHINE WITH TANK, 21. COCONUT CUTTER, 22. CACKE BREAKER.
2) OILS, PACKING MATERIAL, OIL SEEDS, OTHER RELATED STOCK & PRESENT/FUTURE BOOK DEBTS

తేదీ: 09.10.2025, స్థలం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# 50వ వార్డులో పర్యటించిన జీవీఎంసీ అడిషనల్ కమిషనర్



మాధవధార, అక్టోబర్ 23, ప్రభాతవార్త

జీవీఎంసీ 50వ వార్డు మాధవధారలో జీవీఎంసీ అడిషనల్ కమిషన్ రమణమూర్తి గురువారం పర్యటించారు. జోనల్ కమీషనర్ రాము, శానిటరి ఇన్స్పెక్టర్ సుధాకర్‌తో కలిసి ఇంటింటి నుంచి చెత్త సేకరణ విధానాన్ని పరిశీలించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని అలా చేస్తే జరిమానా విధిస్తామని అవగాహన కల్పించారు. ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పారిశుధ్య పనులను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.సూపర్వైజర్ చిరంజీవి,సిబ్బంది ఉన్నారు.

# నేడు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆనందపురం, అక్టోబర్ 23, ప్రభాతవార్త

ఆనందపురం 33/11 కేవి సబ్ స్టేషన్ యార్డ్‌లో శుక్రవారం మెయింటెనెన్స్ పనులు ఉన్నందున ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని జోన్-3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆపరేషన్), బి.సింహాచలం నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. ఆ కారణంగా మండలంలోని వేముల వలస, ఎల్.వి.పాలెం, ఆనందపురం సత్య కళ్యాణి అపార్ట్ మెంట్, బిపి కల్లాలు, ఈగలవాని పాలెం, దుక్కవాని పాలెం, మెట్టమీద పాలెం, పాలవలస,గుడిలోవ, వెళ్ళంకి, పెద్దిపాలెం, పొడుగుపాలెం, కుసులవాడ, జగన్నాథ పురం, వెంకటాపురం, చందక, గొట్టిపల్లి, తర్లువాడ, నగరంపాలెం, పందలపాక, బాకురుపాలెం, ఇచ్ఛాపురం, చిన్నయ్య పాలెం, రామునాయనిపేట, రేగానిగూడెం, ముకుందపురం కోలని తదితర ప్రాంతాల గృహ, పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఈ ఈ సింహాచలం నాయుడు ఈ సందర్భంగా తెలిపారు.

# భీమిలి సమితి మాజీ ఉపాధ్యక్షులు సిరుగుడి రాములు మృతి

పద్మనాభం, అక్టోబరు 23, ప్రభాతవార్త



మండలంలో రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పూర్వం భీమిలి సమితి మాజీ ఉపాధ్యక్షులు సిరుగుడి రాములు (98), గురువారం కన్ను మూసారు. అలనాడు సమితుల కాలంలో రాములు 1981 నుండి 87 వరకు ఏడు సంవత్సరాల పాటు సమితి ఉపాధ్యక్షుడు గాను, రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గా పదిహేను సంవత్సరాలు ప్రజలకు సేవలందించారు. రాములకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరు వ్యాపారం, ఉద్యోగాలు, రాజకీయాలలో ఉన్నత స్థితిలో ఉన్నారు.

# ఇష్టానుసారంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పార్కింగ్

## సచివాలయాలకు వెళ్లే వారికీ దారి లేక నానా అవస్థలు -చూసి చూడలేనట్టు వ్యవహరిస్తున్న అధికారులు



ఆరిలోవ, అక్టోబర్ 23, ప్రభాతవార్త

ఆరిలోవ ప్రజలకు మెరుగైన వైద్యం, మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం లక్షలు ఖర్చుపెట్టి ఒకే చోట అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూపీహెచ్సీ) అదేవిధంగా మూడు సచివాలయాలు అందుబాటులోకి తీసుకువచ్చారు. కానీ ఆసుపత్రికి, సచివాలయాలకు వచ్చిన వారికి మాత్రం పార్కింగ్ లేక నానా అవస్థలు పడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే జూన్ 2 జీవీఎంసీ 11వ వార్డు బాలాజీ నగర్ లో ఒకే చోట యు పిహెచ్‌సితో పాటు 13, 20, 30 నెంబర్ గల సచివాలయాలు ప్రజలు అవసరాలు నిమిత్తం అందుబాటులోకి ఉన్నాయి. అయితే ఆసుపత్రికి వచ్చే రోగులకు వారి వాహనాలు పెట్టే స్థలం లేకపోవడం అదే విధంగా సచివాలయాలకు వెళ్లేందుకు దారి లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. అదే ప్రాంతంలో ఉన్న కొంత మంది వ్యక్తులకు రాజకీయ నాయకులు అండదండలు ఉండడంతో పదుల సంఖ్యలో కారులు పార్కింగ్ చేసి రోజుల తరబడి వదిలి వేస్తున్నారని, అడుగుతున్న వారిపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని సచివాలయం సిబ్బంది ఆసుపత్రి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సచివాలయాలకు, ఆసుపత్రికు వచ్చే ఉన్నతాధికారులు కూడా చూసి చూడలేనట్లు వ్యవహరించడం విడ్డూరం అనే చెప్పవచ్చు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఆసుపత్రి ప్రాంగణంలో బయట వ్యక్తులు పార్కింగ్ను అరికట్టి సమస్య పరిష్కరించాలని రోగుల బంధువులు, ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు.

# జగన్మోహన్ రెడ్డిని కలిసిన 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ

మాధవధార, అక్టోబర్ 23, ప్రభాతవార్త



విజయవాడలో రాష్ట్ర ఎస్సీ సెల్ సమావేశం వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు సుధాకర్ బాబు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో 51వ వార్డు కార్పొరేటర్,వైయస్సార్సీపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రెయ్యి వెంకటరమణ పాల్గొన్నారు. అనంతరం తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని రెయ్యి వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. వార్డులో చేపడుతున్న కోటి సంతకాల సేకరణ, కూటమి మోసాలపై పార్టీ ఖర్చు చేపట్టిన చేస్తున్న కార్యక్రమాలను జగన్మోహన్ రెడ్డికి వివరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉండాలని జగన్మోహన్ రెడ్డి సూచించినట్లు రెయ్యి వెంకటరమణ పేర్కొన్నారు.

# గ్రామాలలో కుప్పల తెప్పలుగా పేరుకుపోతున్న చెత్త, స్పందించని అధికారులు



పద్మనాభం, అక్టోబరు 23, ప్రభాతవార్త

మండలంలో పలుగ్రామాలలో చెత్తా చెదారం కుప్పలు తెప్పలుగా పేరుకుపోయినా అధికారులు స్పందించలేదని లేదని మండల ప్రజలు వాపోతున్నారు. మండలంలో ఉన్న 22 గ్రామ పంచాయతీలలో ఎక్కడ చూసినా గ్రామ ప్రారంభంలో చెత్తకుప్పలే స్వాగతం పలుకుతున్నాయని గ్రామాలకు వచ్చిన బంధువులు ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలలో మూడవ శనివారం ఫోటోల వరకే పారిశుద్ధ్య పనులు పరిమితం చేస్తున్నారనే ఆరోపణలు అధికారులు మూటకట్టుకుంటున్నారు. గ్రామమంతా ఎన్నడూ కలియతిరిగి పారిశుధ్యంను పరిశీలించలేదని ప్రజలు అధికారులను దుయ్యబడుతున్నారు. జలేల కొయ్యపేటలో డయేరియా ప్రబలడంతో ఎప్పటినుండో చెత్తతో నిండిపోయిన మురికి కాలువలను శుభ్రం చేసారు. గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది కార్యాలయాలకే పరిమితమవుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి పారిశుధ్యంను మెరుగుపర్చాలని ప్రజలు కోరుతున్నారు.

# బాలభాను అర్చక పురోహిత సంఘం ఆధ్వర్యంలో అన్న సమారాధన

ఆరిలోవ, అక్టోబర్ 23, ప్రభాతవార్త



బాలభాను అర్చక పురోహిత సంఘం ఆధ్వర్యంలో పాత డెయిరీ ఫారం శ్రీమతా అభయాంజనేయ స్వామి ఆలయంలో గురువారం అన్న సమారాధన నిర్వహించారు. ఈ సందర్భం గా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జోష్యుల కామేశ్వర శర్మ, మావుడూరు కిషోర్ కుమార్ శర్మ కార్తీక మాసం నెలరోజుల పాటు నగరంలోని వివిధ దేవాలయాల వద్ద ప్రతిరోజు 50 మందికి అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంఘం సభ్యులతోపాటు దాతల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు వారు వివరించారు. అన్నదానం మహాదానం అనే సూక్తితో పాటు కార్తీక మాసంలో ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో మంచిదని పురాణాలు చెబుతున్నాయని పేర్కొన్నారు. నగరం అంతటా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు వివరించారు.

# డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన పద్మనాభం తహశీల్దారుకి ఘన సత్కారం



పద్మనాభం, అక్టోబరు 23, ప్రభాతవార్త

పద్మనాభం తహశీల్దారుగా ఇంతవరకు పనిచేసి డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన ఆనందరావును గురువారం తహశీల్దారు కార్యాలయంలో సిబ్బంది ఘనంగా సన్మానించారు. గత సంవత్సరం అక్టోబరు మాసంలో పదవి తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టి కృష్ణాపురం గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎం ఎస్ ఎం ఈ పార్కుకి సుమారు ఎనభై ఎకరాలను కేటాయించిన ఘనత ఆయనకే దక్కుతుందని సిబ్బంది అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు చంద్రశేఖర్, రఘు, శ్యామల,వీరబాబు పాల్గొన్నారు.

# కృష్ణాపురం గ్రామంలో సిఆర్‌పిఎఫ్ బెటాలియన్‌కి స్థల సేకరణ

పద్మనాభం, అక్టోబరు 23, ప్రభాతవార్త



మండలంలో కృష్ణాపురం గ్రామంలో సిఆర్‌పిఎఫ్ బెటాలియన్ ఏర్పాటుకి గురువారం సాయంత్రం తహశీల్దారు కె.ఆనందరావు, సిఆర్‌పిఎఫ్ బెటాలియన్ ముఖ్య ప్రతినిధి టి.విక్రమ్, ఆనందపురం తహశీల్దారు శ్రీనుబాబు స్థలం పరిశీలించారు. గ్రామ ఆడకొండలలో గొలుసుల గెడ్డవద్ద సర్వేనెంబరు ఒకటిలో సుమారు నలభై ఎకరాలను పరిశీలించారు. ఈ స్థలం సిఆర్‌పిఎఫ్‌కి అనుకూలంగా ఉంటుందని రెవిన్యూ అధికారులు తెలిపారు.

# 10వ వార్డులో కోటి సంతకాల సేకరణ



ఆరిలోవ, అక్టోబర్ 23, ప్రభాతవార్త

ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు తూర్పు నియోజకవర్గం స్థానిక పదో వార్డులో వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు ఆధ్వర్యంలో గురువారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రతి గడపకు వెళ్లి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 17 వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తే వాటిని ప్రస్తుత కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం అన్యాయమని తెలియజేస్తూ కరపత్రాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఏపీ మాజీ ఎడ్యుకేషనల్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి, యువజన అధ్యక్షులు కంటుబోతు తులసిరామ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ రవీంద్ర చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు

ఆనందపురం, అక్టోబర్ 23, ప్రభాతవార్త



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆనందపురంలో మూడు రోజులగా నిర్వహిస్తున్న భీమిలి డివిజన్ స్థాయి బాలుర, బాలికల క్రీడా పోటీలు గురువారం జరిగిన అథ్లెటిక్స్ పోటీలతో ముగిసాయి. పోటీల అనంతరం వివిధ విభాగాలలో గెలుపొందిన క్రీడాకారులకు పతకాలు, సర్టిఫికెట్లు బహుకరించారు. అండర్-17, అండర్- 14 విభాగాలలో మొదటి రోజు 750 మంది, రెండవ రోజు 750 మంది, మూడవరోజు 200 మంది మొత్తం 1700 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. డివిజన్ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నారు. వాతావరణ మార్పులు వలన శుక్రవారం జరగవలసిన జిల్లాస్థాయి పోటీలను వాయిదా వేస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఆనందపురం పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు నరసింహమూర్తి, ప్రసాద్, బుజ్జి, డివిజన్ పరిధిలో గల వ్యాయామ ఉపాధ్యాయులు, ఆనందపురంపాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కృష్ణాపురం గ్రామంలో సిఆర్పి ఎఫ్ బెటాలియన్‌కి స్థల సేకరణ

పద్మనాభం, అక్టోబరు 23, ప్రభాతవార్త



మండలంలో కృష్ణాపురం గ్రామంలో సిఆర్‌పిఎఫ్ బెటాలియన్ ఏర్పాటుకి గురువారం సాయంత్రం తహశీల్దారు కె.ఆనందరావు, సిఆర్‌పిఎఫ్ బెటాలియన్ ముఖ్య ప్రతినిధి టి విక్రమ్, ఆనందపురం తహశీల్దారు శ్రీనుబాబు స్థలం పరిశీలించారు. గ్రామ ఆడకొండలలో గొలుసుల గెడ్డవద్ద సర్వేనెంబురు ఒకటిలో సుమారు నలబై ఎకరాలను పరిశీలించారు. ఈ స్థలం సిఆర్‌పిఎఫికి అనుకూలంగా ఉంటుందని రెవిన్యూ అధికారులు తెలిపారు.

# కేజీహెచ్‌లో ఖాళీ నర్సు పోస్టులను భర్తీ చేయాలి

విశాఖపట్నం, అక్టోబర్ 23 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రధానిగా రోగులకు సేవలు అందజేస్తున్న కింగ్ జార్జ్ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న 108 నర్సింగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం సూపరింటెంట్ డా.ఐ.వానిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డి.రాజశేఖర్ రెడ్డి, ఏపీ జిఈఏ నర్సింగ్ వింగ్ ప్రతినిధులు వి.ఉషాకుమారి, జైతు రవీంద్రనాథ్ ఉన్నారు. వారు మాట్లాడుతూ కేజీహెచ్ లో 34 హెడ్ నర్సు, పది రెగ్యులర్ స్టాఫ్ లు, 43 కాంటాక్ట్ నర్సింగ్ స్టాఫ్ లు అలాగే ట్రామా కేర్ లో 21 కాంటాక్ట్ నర్సింగ్ స్టాఫ్ నర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వీటిని తక్షణమే భర్తీ చేసే విధంగా రాష్ట్రస్థాయి అధికారులతో పాటు ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి, మంత్రి దృష్టికి తీసుకెళ్లి తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఇంత పెద్ద సంఖ్యలో పోస్టులు ఖాళీగా ఉండటంతో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న నర్సింగ్ ఉద్యోగులపై విపరీతమైన పని భారం పడుతుందని, రోగులకు అందించాల్సిన సేవల నాణ్యత తగ్గుతుందని వారు అన్నారు. సిబ్బంది కూడా తీవ్ర మానసిక, శారీరక ఒత్తిడి గురవుతున్నారని, ఒక్కొక్క హెడ్ నర్స్ మూడు నుంచి నాలుగు వార్డులు పర్యవేక్షణ చేయాల్సి వస్తుందన్నారు. తక్షణమే ఈ పోస్టులు భర్తీకి సంబంధించిన విషయంపై డిఎంఈ,డైరెక్టర్ అఫ్ హెల్త్ అధికారులతో మాట్లాడి తగు చర్యలు చేపట్టాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. దీనిపై సూపర్డెంట్ సానుకూలంగా స్పందించారు.

# మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు

## జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్

విశాఖపట్నం, అక్టోబర్ 23 ప్రభాతవార్తల్ల



బడి పిల్లలకు అందించే మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ తెలిపారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పి ఎమ్ పోషన్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకంనకు సంబంధించిన పలు అంశాలపై జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి స్టీరింగ్ కమిటీ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పి ఎమ్ పోషన్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకంనకు సంబంధించిన వివరాలను అధికారుల నుండి జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో క్వాలిటీ మరియు క్వాంటిటీ లలో అధికారులు ఎటువంటి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదన్నారు. ఎంపీడీవోలు, హెడ్మాస్టర్లు ఇతర అధికారులు తరచూ తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. బీసీ, ఎస్సీ హాస్టల్లో మెనూ ప్రకారము విద్యార్థులకు భోజనం అందిస్తున్నది లేనిది తరచూ తనిఖీలు నిర్వహించాలన్నారు. వైద్యాధికారులు స్కూల్స్ ని తనిఖీ చేసి విద్యార్థులకు అవసరమైన ఐరన్ టాబ్లెట్స్ తో పాటు అవసరమైన వారికి ఇతర మందులను పంపిణీ చేయాలని ఆదేశించారు. మండల విద్యాశాఖాధికారులు స్థానిక పి హెచ్‌సి వైద్యాధికారుల సమన్వయంతో విద్యార్థులకు అవసరమైన వైద్య పరీక్షలు చేయించాలన్నారు. నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని డిఎం సివిల్ సప్లై అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. నాణ్యమైన వెజిటబుల్స్ సేకరించాలని, మెనూ ప్రకారం మాత్రమే భోజనాన్ని తయారు చేసి పిల్లలకు అందించాలని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకానికి సరఫరా చేసే కోడిగుడ్లను మొదటి వారంలో నీలం రంగు స్టాంపును, రెండవ వారంలో పింకు రంగు స్టాంపును మూడవ వారంలో పచ్చ రంగు స్టాంపును నాలుగో వారంలో బ్రౌన్ కలర్ స్టాంపును వినియోగించాలన్నారు. బియ్యం, కూరగాయలు, ఇతర వస్తువులను నిలువ చేసే రూముల్లో పరిశుభ్రత పాటించాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. అక్షయపాత్ర ద్వారా విద్యార్థులకు ప్రతిరోజు అందిస్తున్న భోజన వివరాలను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో విద్యా శాఖ అధికారి ఎన్.ప్రేమ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పి.జగదీశ్వరరావు, డి ఎస్ ఓ. భాస్కర రావు, పి డి., డి ఆర్ డి ఎ లక్ష్మీపతి, ఎఫ్ సి ఐ అధికారులు, ఐసిడిఎస్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వేధిస్తున్న కేసులో సోషల్ మీడియా యాక్టీవర్ పట్టా రామ అప్పారావు పై కేసు నమోదు



గాజువాక,అక్టోబర్ 23,ప్రభాతవార్త

సోషల్ మీడియా ద్వారా ఓ వ్యక్తిని వేదించిన కేసులో ఉక్కు మాజీ ఉద్యోగి,సోషల్ మీడియా యాక్టీవర్ పట్టారామ అప్పారావు పై దువ్వాడ పోలీసులు కేసు నమోదు చేసారు. అగనంపూడి పునరావాస కాలనీ కొండయ్య వలస గ్రామానికి చెందిన ఉక్కు కర్మాగారం మాజీ ఉద్యోగి పట్టా రామ అప్పారావు ను బుధవారం దువ్వాడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జీవీఎంసీ 85 వ వార్డ్ కొండయ్యవలస గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వడ్డాది శ్రీనివాసరావు భార్య బాధిత మహిళ వడ్డాది భవాని తెలిపిన వివరాలు ప్రకారం....పట్టా రామ అప్పారావు అనే వ్యక్తి తన భర్తను సోషల్ మీడియా వేదికగా కించపరిచే విధంగా చేసాడని, దింతో జీవితం మీద విరక్తి చెందిన తనభర్త గత నెల సెప్టెంబర్ 9వ తేదీ ఆదివారం రాత్రి పురుగులు మందు తాగి ఆత్మహత్య కు పాల్పడ్డారని అన్నారు. వెంటనే చికిత్స కోసం అగనంపూడి ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యుల సూచనల మేరకు కే జి హెచ్ కి తరలించామని అన్నారు. తర్వాత రోజు ఇంట్లో తన భర్త రాసిన సూసైడ్ లెటర్ దొరికిందనిఅన్నారు. తన భర్త ఆరోగ్యంగా ఉండాలని గుడికి బయలుదేరుతుండగా పట్టా రామ అప్పారావు అనే వ్యక్తి తనను అడ్డుకొని,దుర్భాషలాడుతూ దౌర్జన్యానికి పాల్పడడంతో సూసైడ్ లెటర్ పట్టుకొని దువ్వాడ పోలీస్ లను ఆశ్రయించానని అన్నారు. దింతో రామ అప్పారావు మరి వారి అనుచరులపై దువ్వాడ పోలీసులు విచారణ చేసి పట్టా రామ అప్పారావు వారి అనుచరులు పై కేసు నమోదు చేసారని,తమకు తగిన న్యాయం చేయాలని పోలీసులను కోరామని అన్నారు. దీనిపై కేసు నమోదు చేసి నిందుతునికి 41నోటీస్ జారీ చేశామని పోలీసులు తెలిపారు.

# సంక్షేమం...అభివృద్ధి కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం



గాజువాక,అక్టోబర్ 23,ప్రభాతవార్త

సంక్షేమం, అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 73వ వార్డులో వార్డ్ కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంచేపట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ వైసీపీ పార్టీ హయాంలో అభివృద్ధి కుంటు పడిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు మౌలిక సదుపాయాలు, నియోజక వర్గం అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. ఇప్పటికే గాజువాక నియోజకవర్గంలో చాలావరకు అన్ని వార్డులలో ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి దిశగా నియోజవర్గాన్ని ముందుకు తీసుకువెళ్లామని అన్నారు. ప్రధానంగా రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, పార్కు లు, క్లవర్టు ఇలా అన్ని విభాగాల పై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. రూ. 12 కోట్లు తో రోడ్డు విస్తరన, డ్రైనేజీలు, బ్రిడ్జి పనుల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ లు స్టాలిన్, రాజన రామారావు,ప్రసాదుల శ్రీను, బీజేపీ నాయకులు కరణంరెడ్డి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# భోగాది సన్నీ ఆధ్వర్యంలో "రచ్చ బండ"

గాజువాక,అక్టోబర్ 23,ప్రభాతవార్త



జీవీఎంసీ 69 వ వార్డు వైస్సార్సీపీ కార్యాలయం దగ్గర జీవీఎంసీ 69 వ వార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షులు భోగాది సన్యాసిరావు ( సన్నీ) ఆధ్వర్యంలో గురువారం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ వైద్య కళాశాల ప్రైవేటీ పరం వ్యతిరేకిస్తూ కోటి సంతకాల కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక నియోజకవర్గం పరిశీలికులు తైనాల విజయకుమార్ ,గాజువాక వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని కూటమి తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలను దుయ్య పట్టారు. గత వైకాపా ప్రభుత్వం ప్రజల కోసం ప్రభుత్వ వైద్య కాలేజీలను తీసుకొస్తే అవి ప్రైవేట్ పరం చేయడం దారుణమని మండిపడ్డారు. ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని లేని యెడల ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా ముఖ్య నాయకులు కాకి అప్పల రెడ్డి, అంగ బాబురావు, కమ్మర్ నిషా బేగం, పూజ శ్రీనివాసరావు రెడ్డి, కొల్లి సత్యం, కొల్లి వినోద్ రెడ్డి, కొల్లి కుంచారావు, మద్ది ముసుల్ రెడ్డి, మద్ది గోవింద్ రెడ్డి,గొన్నబత్తుల గుర్నాథరావు, వాకాడ రామిరెడ్డి, వాకాడ దుర్గారెడ్డి, కార్యకర్తలు ,వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అన్న సమారాధన

గాజువాక,అక్టోబర్ 23,ప్రభాతవార్త :

జీవీఎంసీ 69 వ వార్డు షీలానగర్ శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధిలో అన్నసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తిప్పల నితీష్ రెడ్డి,సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి గాజువాక మాజీ ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, తిప్పల గురుమూర్తి రెడ్డి ,గాజువాకవైకాపాఇంచార్జ్ తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 69 వ వార్డు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి భోగాది సన్యాసిరావు ( సన్నీ), ఆలయ ధర్మకర్తలు, పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ లో ప్రతి గురువారం ఉచిత హోమియో వైద్య శిబిరం ఏర్పాటు

## - జీవీఎంసీ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.ఆర్.కె.రెడ్డి



విశాఖపట్నం అక్టోబర్ 23, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో జీవీఎంసీ ఫెన్సర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిబిరం గురువారం ప్రారంభించడం జరిగిం దని, పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె ఆర్ కె రెడ్డి, సభ్యులు అనిల్ కుమార్, ఎం. అప్పారావు తెలిపారు. ఇకపై ప్రతి గురువారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో వున్న పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో మాస్టర్ ఈ. కె.హోమియో శిష్యరికంలో హోమియో అనుభవ జ్ఞులైన జీవీఎంసీలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన పర్యవేక్షకులు, జి.ఎల్.ఎన్. శాస్త్రి ఈ హోమియో వైద్యం శిబిరం ఏర్పాటు చేశారన్నారు. ఈ ఉచిత హోమియో శిబిరం ప్రతి గురువారం ఉద యం 11 గంటల నుండి 1:00 వరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఫెన్సర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేస్తారని, ఈ ఉచిత హోమియో వైద్య శిబిరం ద్వారా అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా మందులు, సూచనలు, సలహాలు అందిస్తారన్నారు. కావున ఉచిత హోమియో వైద్యానికి జీవీఎంసీ ఫెన్సర్లు ,జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లో గల ఉద్యోగులుతోపాటు అన్ని జోన్ల విభాగాల్లోని అధికారులు,ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని జీవీఎంసీ ఫెన్సర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తెలిపారు.




# 'గ్రేటర్' 5వ జోన్‌లో వచ్చే నెల 6న బహిరంగ వేలం

## - జివిఎంసి జోనల్ కమిషనర్ బి. రాము

విశాఖపట్నం అక్టోబర్ 23, ప్రభాతవార్త

జీవీఎంసీ పరిధి 5వ జోన్ పరిధిలోని ఖాళీగా ఉన్న దుకాణాలు, కళ్యాణ మండపాలు, రోడ్ సైడ్ మార్కెట్లకు వచ్చే నెల 6 వ తేదీన ఉదయం 11 గంటలకు 5వ జోన్ (జ్ఞానాపురం) జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించబడునని జోనల్ కమిషనర్ బి.రాము గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. మహా విశాఖ నగర పాలక సంస్థ, జ్ఞానాపురం, జోన్-5, పరిధిలోని వార్డు నెం.40 నుండి 63 వరకు ఖాళీగా ఉన్న దుకాణాలు, కళ్యాణ మండపములు, రోడ్డు సైడ్ మార్కెట్ల కు వచ్చే నెల ఆరవ తేదీ ఉదయం 11.00 లకు జ్ఞానాపురం లో 5వ జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలము నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వార్డు నెం.60 లో గుల్లల పాలెం షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం. 22,23,24,28,46,47,57, అశోక్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణం నెంబర్ 1,2,3 మరియు ములగాడ షాపింగ్ కాంప్లెక్సు లో దుకాణము నెం.03 , ప్రకాష్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం.05 , గుల్లల పాలెం హాకర్ జోన్ షాప్ లో బ్లాక్-ఎ లో 1 నుండి 20 షాప్ లకు , బ్లాక్-బి లో 21 నుండి 38 షాప్ లకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు అలాగే వార్డు నెం 51 (కొత్త వార్డు) లోని మాధవ స్వామి కళ్యాణ మండపం నకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు, మార్కెట్లలో గుల్లలపాలెం దుకాణము, రోడ్ పక్కన మార్కెట్లకు (హాకర్ మండలం) ఒక సంవత్సరం కాల పరిమితి వరకు వేలం పాట జరుగునని 5వ జోన్ జోనల్ కమిషనర్ తెలిపారు. ఆసక్తి కలిగిన వారు వేలం పాటలో పాల్గొనేటప్పుడు వేలంపాటకు సంబంధించి ధరావత్తు మొత్తం డి.డి రూపంలో తీసుకురావాలని, ఎస్.సి రిజర్వుడు కేటగిరి వారు సంబంధిత కుల ధృవీకరణ పత్రం సమర్పించవలసి ఉంటుందని, వేలం పాటలో పాల్గొనే ప్రతి ఒక్కరు ఆధార్, పాన్ కార్డు కలిగి ఉండాలని, తదుపరి పూర్తి వివరణ కొరకు జోన్-5, జ్ఞానాపురం కార్యాలయము పని దినములలో పర్యవేక్షకులను సంప్రదించవచ్చునని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

# సమైక్యత నడక గోడ పత్రిక ఆవిష్కరించిన ఎంపీ శ్రీ భరత్



విశాఖపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త:

ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం చురుగ్గా ఏర్పాట్లు చేస్తోంది. కేంద్ర యువజన వ్యవహారాలు - క్రీడల మంత్రిత్వ శాఖ పరిధిలోని మై భారత్ ఈ బాధ్యతలను చేపట్టింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నిర్వహించే యూనిటీ మార్చ్ (సమైక్యత నడక) గోడ పత్రికను విశాఖపట్నం లోక్ సభ సభ్యులు మాతుకుమిల్లి శ్రీ భరత్ ఆవిష్కరించారు. సమైక్యత నడకకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మార్గ దర్శకాలను ఎంపీ శ్రీ భరత్‌కు మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ గొర్లె మహేశ్వర రావు వివరించారు. ఆవిష్కరించారు. గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్ కోట శాసనసభ్యురాలు ఎన్ఎస్ఎస్ రాష్ట్రపతి అవార్డు గ్రహీత రెడ్డి లీలా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 'సౌత్'లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## ప్రతి హామీ నెరవేర్చాకే ఓట్లు అడుగుతాం : స్పష్టంచేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త



విశాఖ దక్షిణ నియోజకవర్గంలోని వివిధ వార్డుల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గురువారం శంకుస్థాపన చేశారు. 30వ వార్డ్ పరిధిలో రూ.11లక్షల నిధులతో కోడి పంధేల వీధి వద్ద సీసీ డ్రెయిన్ల మరమ్మతులు, కోడిపందేల వీధిలో రూ.10.61లక్షల నిధులతో దెబ్బతిన్న సీసీ రోడ్లకు మరమ్మతు పనులు, రూ.10.45లక్షల నిధులతో కొత్త జాలరిపేట వద్ద సీసీ డ్రెయిన్ మరమ్మతులు, మరో రూ.4.36 లక్షల నిధులతో తాడివీధి వద్ద కాంపౌండ్ వాల్, బయటి ఫ్లోరింగ్ మరమ్మతులతో పాటు మరికొన్ని నిధులతో వార్డు పరిధిలోలోని వివిధ ప్రాంతాల్లో ఫుట్‌పాత్ గ్రేటింగ్‌లు, కవర్ స్లాబ్‌ల ఫిక్సింగ్ పనులు, 32వ వార్డ్ పరిధిలో సౌత్ జైల్ రోడ్డు నందు జీవిఎంసీ నిధులతో రూ.1కోటి 45 లక్షలతో తారురోడ్డు నిర్మాణ పనులకు ఆయన.. టీడీపీ దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జ్ సీతంరాజు సుధాకర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారనీ, వారి ఆదేశాల మేరకు ప్రజలకు దగ్గరగా సేవలు అందించేందుకు పనిచేస్తున్నామనీ గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ లక్ష్మీ, జీవీఎంసీ జోన్ 4 జోనల్ కమిషనర్ మల్లయ్యానాయుడు, వివిధ వార్డు అధ్యక్షులు యజ్ఞశ్రీ, రమణ, అర్జున్, కూటమి సీనియర్ నాయకులు, వివిధ విభాగాల కూటమినేతలు, కార్యకర్తలు, జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.




# మావోయిస్టుల భారత్ బంద్ జిల్లాలో గట్టి భద్రతచర్యలు

: జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్

**పాడేరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

ఈ నెల 24 వ తేదీ(శుక్రవారం) "మావోయిస్టుల భారత్ బంద్ నేపథ్యంలో అల్లూరి జిల్లాలో గట్టి భద్రత చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ పేర్కొన్నారు. 24న మావోయిస్టులు భారత్ బంద్ పిలుపునిచ్చారని ఆయన తెలిపారు. బంద్ పిలుపు మేరకు జిల్లాలో శుక్రవారం గట్టి భద్రతా ఏర్పాట్లు చేసామన్నారు. జిల్లాలోని అన్ని ముఖ్యమైన ప్రాంతాలలో అదనపు పోలీసు బలగాల నియమించామన్నారు. జిల్లా ప్రవేశద్వారాలు, ముఖ్యమైన చోట్ల వాహనాల తనిఖీలు నియంత్రణ కేంద్రాలు ఏర్పాటు చేశామని ఎస్పీ ఆమిత్ బర్దర్ తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో పోలీసు పెట్రోలింగ్ను పెంచడం జరిగిందన్నారు.అలాగే ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాలు, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు చుట్టూ ప్రత్యేక బలగాలు నియమించి గట్టి బందోబస్తు ఏర్పాటు



చేశామన్నారు. కొన్ని ముఖ్యమైన ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా గస్తీ తనిఖీలు నిర్వహిఇస్తున్నామన్నారు.ప్రజలు ఎస్పీ జాగ్రత్తలు సూచనలు చేసారు. ఇంటి నుంచి బయటికి వెళ్లేటప్పుడు ఆధార్ కార్డు, ఓటర్ ఐడి, డ్రైవింగ్ లైసెన్స్ లాంటి గుర్తింపు పత్రం



తప్పనిసరిగా తీసుకునీ వెళ్ళాలని, తనికీ సమయంలో పోలీసులు అడిగితే వాటిని చూపించాలని ఎస్పీ సూచించారు. మావోయిస్టు లబంద్ పిలుపులకు ప్రజలు భయపడకండి. మీ రోజువారీ పనులు సాధారణంగా చేసుకోండి..ఎవరైనా అనుమానాస్పద వ్యక్తి లేదా సంఘటన కనిపిస్తే, వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు తెలియచేయాలని ఎస్పీ కోరారు. పోలీసులు శాంతి భద్రతలను కాపాడటానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నారనీ మీరు కూడా మా తోడుగా ఉండి జిల్లాలో శాంతిని కాపాడండి.. అత్యవసర కోసం 112కి కాల్ చేయాలని ఎస్పీ అమిత్ బర్దర్ విజ్ఞాప్తి చేసారు.

## పన్ను చెల్లించని ట్రాక్టరు పోలీస్‌స్టేషన్‌కు అప్పగింత: మోటాల్ ఇన్‌స్పెక్టర్ రాజేష్

**రాజవొమ్మంగి, అక్టోబరు 23, ప్రభాతవార్త**



ప్రభుత్వానికి పన్నులు సకాలంలో చెల్లించకుండా వాహనాలను వినియోగిస్తే మోటార్ చట్టం ప్రకారం చర్యలను తీసుకొంటామని రంపచోడవరం మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ రాజేష్ అన్నారు. గురువారం జడ్డంగి, రాజవొమ్మంగిల్లో వాహన తనిఖీల్లో పన్నులు చెల్లించని ఎనిమిది వాహనాలకు రూ. 86 వెలు కేసులు వ్రాయగా వాటిలో ఒక వాహనానికి రూ. 13 చెల్లించినట్లు రసీదు చూపగా వాహనాన్ని విడుదల చేసామన్నారు. రాజవొమ్మంగి కి కొయ్యురు నుండి చిప్స్ తీసుకొని వచ్చిన ట్రాక్టర్ ను పట్టుకొని రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ కు అప్పగించామన్నారు. కొయ్యురుకు చెందిన బసా కోటేశ్వరరావు కు చెందిన ఈ ట్రాక్టర్ ఇంజన్ నెంబర్, సీ బుక్ లేదన్నారు. కొయ్యురుకు చెందిన మరో రెండు ఆటోలు కూడా పన్నులు సకాలంలో చెల్లించాలని హెచ్చరించి వదిలి వేసామని రాజేష్ అన్నారు.

## పంచాయితీ అభివృద్ధి ప్రణాళికపై సమావేశం

**రాజవొమ్మంగి, అక్టోబరు 23, ప్రభాతవార్త**



జడ్డంగి పంచాయితీలో గల అన్ని గ్రామాల్లో రాబోయే ఏడాదిలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులపై పంచాయితీ కార్యదర్శి నాగేశ్వరరావు సభను నిర్వహించారు. డ్రైయిన్లు, పూడికతీత, సీసీ రోడ్లు, కొత్త డ్రైన్ల నిర్మాణం పాత డ్రైన్ల రిపేర్లు, క్లాప్ మిత్రలకు జీతాలు, దుర్గమ్మ గుడి వద్ద కల్వర్టు నిర్మాణ పనులు అవసరమని గ్రామసభకు హాజరయిన వారు తెలుపగా వాటిని నమోదు చేసామన్నారు. ఈకార్యక్రమంలో పీసా కార్యదర్శి తెడ్ల రాంబాబు, కానెం బాబ్జి, సచివాలయం సిబ్బంది సన్యాసిరెడ్డి, నారాయణ, వీరలక్ష్మి, వెంకటేశ్వర దొర, శ్రీను, అంగన్వాడి టీచర్లు కనకరత్నం, జానకమ్మ , చిన్నమ్మలు, చిన్నారి ,ముసలమ్మ, కుమారి ఆశ వర్కర్లు వసంతకుమారి, అరుణ కుమారి, మల్లేశ్వరి చంద్రావతి భవాని, ప్రజలు పాల్గొన్నారు.

## సైబర్ సెక్యూరిటి పై ఏపి జెన్ కొ ఉద్యోగులకు అవగాహన

**మోతుగూడెం ప్రభాతవార్త**



ఏ.పి.జెన్ కో ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ విజయవాడ ఇబ్రహీంపట్నం వారి ఆధ్వర్యంలో లోయర్ సీలేరు కాంప్లెక్స్ విద్యుత్ ఉద్యోగులకు సైబర్ సెక్యూరిటీ పై అవగాహన కల్పించడం జరిగింది ఈ అవగాహన కార్యక్రమం మోతుగూడెం డొంకరాయి సీలేరు లో ఈ నెల 23 24తేదీలలో నిర్వహిస్తామని ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ అధికారులు తెలిపారు.మోతుగూడెం లో జరిగిన ఈ కార్యక్రమంలో పలు మీడియా ఛానల్ లో టెక్ ప్రెజెంటర్ గా మరియు తెలంగాణ ప్రభుత్వం లో సిఐడి డిపార్ట్మెంట్ కు సలహాదారుగా పనిచేస్తున్న శ్రీ నల్లమోతు శ్రీధర్ గారు సైబర్ సెక్యూరిటీ పై శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో లోయర్ సీలేరు చీఫ్ ఇంజనీర్ రాజారావు ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ చీఫ్ ఇంజనీర్ శ్రీధర్ ఎస్.ఈ.ఓ అండ్ యం చిన కామేశ్వర రావు, ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు

## వచ్చే నెలాఖరుకు సిలబస్ పూర్తవ్వాలి..

- అసిస్టెంట్ కమీషనర్ శశికుమార్

**రాజవొమ్మంగి, అక్టోబరు 23, ప్రభాతవార్త**



వచ్చే నెలాఖరుకి పదో తరగతి సిలబస్ పూర్తిచేయాలని ఎగ్జామినేషన్ విద్యాశాఖ అసిస్టెంట్ కమీషనర్ శశికుమార్ ఉపాధ్యాయులకు సూచించారు.గురువారం మండలంలో రాజవొమ్మంగి జిల్లాపరిషత్, రాజవొమ్మంగి, బోర్నగూడెం ఆశ్రమోన్నత పాఠశాలను ఆయన తనిఖీలు చేశారు. బి, సి గ్రేడ్ విద్యార్థులకు బోజనాలను అందించి పదోతరగతిలో నూరుశాతం ఫలితాలు సాధించాలన్నారు. స్త్రీ శక్తి కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయాల్లో ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం ద్వారా పదోతరగతి, ఇంటర్ మీడియట్ అడ్మిషన్స్ ఈనెల 31 తేదీ వరకూ అవకాశం ఉందన్నారు. ఓపెన్ స్కూల్ కరపత్రాలను ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, యం. ఇ. ఓ. సూరయ్యరెడ్డి, వెలుగు ఏ.పి. యం నీలి సూరిబాబు, హెచ్. యం లు జంపా రాంబాబు, ఆదిలక్ష్మి, రమేష్ బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్సై సాధిక్ ఆద్వర్యంలో వాహనాల తనిఖీలు

**మోతుగూడెం అక్టోబరు 23 ప్రభాతవార్త**



శుక్రవారం నాడు మావోయిస్తులు దేశవ్యాప్త బంద్ పిలుపు నేపథ్యంలో మోతుగూడెం ఎస్సై సాధిక్ తన సిబ్బందితో పాటు సి.ఆర్.పి.ఎప్ బెటాలియన్ 42 ఆద్వర్యంలో చెక్పపోస్ట్ వద్ద వాహనాల తనిఖి నిర్వహించారు. అనుమానాస్పద వక్తులు ఎవరైన మూరుమూల గిరిజన గ్రామాల్లో సంచరిస్తున్నట్లు తెలిస్తే పోలిసులకు సమాచారం ఇవ్వగలరని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గకుండా ప్రజాప్రతినిదులు ప్రజల సంరక్షణ కోసం ప్రతి క్షణం కర్తవ్యవిదినిర్వహణలా మోతుగూడెం పోలీసులు అందుబాటులో ఉంటమని తెలిపారు.

## ప్రతీ ఒక్కరు మూడు అలవాట్లు కలిగి ఉండాలి

: మానసిక ఉత్సాహం, నేర్చుకోగలిగే తత్వం ఉంటే నిత్యయవ్వనులే

**పాడేరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త**




ప్రతీ ఒక్కరు మూడు అలవాట్లు కలిగి ఉండాలని,మానసిక ఉత్సాహం, నేర్చుకోగలిగే తత్వం ఉంటే నిత్యయవ్వనులే అని ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ అన్నారు. ప్రతి వ్యక్తికి మూడు అలవాట్లు తప్పనిసరిగా ఉండాలని గురువారం స్థానిక డిగ్రీ కళాశాల ఆవరణలో జిల్లా యువజన సర్వీసుల శాఖ ఏర్పాటు చేసిన యువజనోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి హాజరైన వివేకానంద చిత్ర పటనికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మెదడుకు పదును పెట్టడానికి, శరీరం ఆరోగ్యంగా ఉండడానికి శారీరక కలవాట్లు ఆటలు, నడక, నృత్యం తప్పనిసరిగా ఉండాలన్నారు. తద్వారా ఏదైనా కొత్తగా నేర్చుకోవడానికి, నిత్యం చురుకుగా ఉండగలమన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్ పై దృష్టి సారించాలన్నారు. బాగా చదువుకొని ఉద్యోగంలో లేదా వ్యాపారంలో స్థిరపడకపోతే ప్రయోజనం ఉండదని హెచ్చరించారు. సోమరితనం అనేది వయస్సుతో సంబంధం లేదని, అది మనసుకు సంబంధించినదన్నారు. ఏదైనా కొత్తగా నేర్చుకోవాలనే ఉత్సాహం లేకుండా ఉంటే, వారి వల్ల కుటుంబానికి, దేశానికి ప్రయోజనం ఉండదన్నారు. శారీరక వయస్సు కంటే మానసిక వయస్సు ముఖ్యమని, మానసిక ఉత్సాహం, నేర్చుకోగలిగే తత్వం ఉంటే నిత్యం యువకులుగా ఉండవచ్చని పరిశోధనలు చెబుతున్నాయన్నారు. విద్యార్థులు ఎప్పుడు ఉత్సాహంగా ఉండాలని, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనాలని, భవిష్యత్తులో భావి పౌరులుగా ఎదిగిన తర్వాత కూడా నిత్యం తమ హాబీలకు సమయాన్ని కేటాయించాలన్నారు. ఈ యువజనోత్సవ కార్యక్రమంలో సహాయ. కలెక్టర్ సాహిత్, జిల్లా యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ కవిత వివిధ శాఖల అధికారులు వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలి

**రంపచోడవరం, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



ఏజెన్సీ ప్రాంత పర్యాటక ప్రాంతాలలో ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రంపచోడవరం మండలం ఐ.పోలవరం పర్యటక ప్రాంతాన్ని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఈసంవత్సరం కార్తీక మాసంలో మైదాన ప్రాంతం నుండి పర్యటక ప్రాంతాలకు వచ్చిన పర్యాటకులకు కాలువలో స్థానాలకు దిగకుండా హెచ్చరికలకు సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. పర్యటకులు ఎక్కడబడితే అక్కడ చెత్తా చెదారం వేయకుండా తగు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. కొంతమంది యువతి యువకులు ఈ పర్యటక ప్రాంతానికి వచ్చి తిరిగి వారి వారి గ్రామాలకు క్షేమంగా వెళ్లే విధంగా సాధ్యమైనంతవరకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ప్రాజెక్ట్ అధికారి వారి వెంట ఏపీఎం జి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాలకు వైసిపి నూతన పంచాయతీ కమిటీలు ఎన్నిక

**గూడెం కొత్తవీధి, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



గూడెం కొత్త వీధి వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్ ఆధ్వర్యంలో గాలికొండ సర్పంచ్ కాకూరు బుజ్జి బాబు అధ్యక్షతన ఈరోజు గాలికొండ, అమ్మవారి ధారకొండ పంచాయితీలకు సంయుక్తంగా సప్పర్ల గ్రామం లో "నూతన పంచాయితీ కమిటీలు ఎన్నిక" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గాలికొండ పంచాయితీ పార్టీ అధ్యక్షులు గా కొర్ర సుబ్బారావు,ప్రధాన కార్యదర్శి గా లకే గిరిబాబు,యూత్ అధ్యక్షులు గా జర్తా సంతోష్, రైతు విభాగ అధ్యక్షులు గా కాకూరి ఈశ్వర రావు, అమ్మవారి దారకొండ పంచాయితీ అధ్యక్షులు గా వంతల సుబ్బారావు ప్రధాన కార్యదర్శి గా ముర్ల వెంకట్ రావు లను,ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్, జి.కే వీధి ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ, ప్రతీ ఒక్క కార్యకర్త సైనికుని వలే పని చేసి పార్టీనీ బలోపేతం చేయాలని, ఏ సమ్యనైనా తమ దృష్టికి తెలియపరచినట్లయితే ఎం.ఎల్.ఎ,ఎం.పి,ద్వారా పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు నిరసనగా "కోటి సంతకాల సేకరణ" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జి.కె వీధి మండల ఉపాధ్యక్షులు వంతల అరుణ్ కుమార్, మండల ప్రధాన కార్య దర్సులు వంతల చంటి బాబు, పాంగి చంద్రావు, మండల ఎస్.టి సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ, మండల ఆర్.టి.ఐ విభాగ అధ్యక్షులు సోబోయి రాముర్తి, మండల సాంస్కృతిక విభాగ అధ్యక్షులు కొర్ర రాంబాబు, జి.కే వీధి సూపర్ ఎంపీపీ బోయిన వెంకట్, సప్పర్ల,ఎర్రగడ్డ, బత్తునురు, ఆకులురు, జాజిగొంది, పనసలబంద, నల్లమొక్క, గొల్లపల్లి గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా మలేరియా అధికారి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖి చేసిన డిఎంహెచ్ఓ డా. డి కృష్ణమూర్తి నాయక్

**పాడేరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా మలేరియా అధికారి కార్యాలయంలో అకస్మికంగా తనిఖి చేసినట్టు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్ పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అల్లూరి జిల్లా మలేరియా అధికారి తులసి తో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు పి.హెచ్.సిల వారిగా నమోదైన మలేరియా కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.గత సంవత్సరం తో పోల్చుకుంటే జిల్లా వ్యాప్తంగా అధికంగా నమోదైన పాడేరు డివిజన్ పరిధి 3 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, రంపచోడవరం డివిజన్ పరిధి 9 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు చింతూరు డివిజన్ పరిధి 6 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను గుర్తించడం జరిగిందన్నారు. ఆయా పి.హెచ్.సి గ్రామాలలో నమోదైన మలేరియా కేసులకు సిబ్బంది ద్వార అందించిన రాడికల్ ట్రేట్మెంట్ (ఆర్.టి) చికిత్స వివరాలు, మాస్ కాంటాక్ట్ వివరాలు, చేపట్టిన ఏంటి లార్వాల్ ఆపరేషన్స్ మరియు పాగింగ్ చర్యల వివరాలను రిపోర్టు రూపంలో అందజేయాలని జిల్లా మలేరియా అధికారికి నాయక్ సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో మలేరియా నివారణ చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. జిల్లా మలేరియా అధికారి, వి.బి.డి. కన్సల్టెంట్ మరియు ఆరోగ్య విస్తరణ అధికారి కీటక జనిత వ్యాధులు తీసుకుంటున్న చర్యలు కార్యకలాపాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయానికి సమర్పించాలని. సబ్ యూనిట్ పరిధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు సచివాలయంలో నిర్వహిస్తున్న విధులపై ఫీల్డ్ సందర్శనలు నిర్వహించి క్షేత్ర స్థాయి సిబ్బంది సేవలను తనిఖి చేయాలన్నారు. మలేరియా సాంకేతిక పర్యవేక్షకులు మలేరియా నివారణ మరియు నియంత్రణ కార్యక్రమాలకు సంబంధించిన సాంకేతిక విధులు, ఫీల్డ్ పర్యవేక్షణ, సిబ్బంది మార్గదర్శకత్వం, నమూనాల సేకరణ, దోమల నియంత్రణ వంటి కార్యక్రమాలను పర్యవేక్షించాలని అన్నారు. మలేరియా రోగులు సమీప ఆసుపత్రుల నుండి ఇతర జిల్లా ఆసుపత్రులకు రిఫరల్ సేవలపై వెళ్ళిన వారి వివరాలను సమయానికి సేకరిస్తూ జిల్లా కార్యాలయానికి నివేదించాలని అన్నారు. జిల్లా మలేరియా అధికారి కార్యాలయంలో సిబ్బంది సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉండాలని అన్నారు. జిల్లా మలేరియా అధికారి, వి.బి.డి. కన్సల్టెంట్ మరియు ఆరోగ్య విస్తరణ అధికారి ఉన్నతాధికారులు నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్ ,టెలి కాన్ఫరెన్స్ మరియు ఇతర సమావేశాలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వారితో కలిసి హాజరుకావాలని ఆదేశించారు.

## పాడేరులో మద్యం దుకాణాలను ఆకస్మాత్తుగా తనిఖీ చేసిన టిడిపి నేతలు

**పాడేరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



మద్యం దుకాణాల్లో క్యూ ఆర్ కోడ్‌తో మద్యం అమ్ముతున్నారా? లేదా? అన్న విషయంపై పాడేరులో టిడిపి నేతలు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఆ పార్టీ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు, పాడేరు పిఏసిఎస్ చైర్మన్ డప్పోడి వెంకటరమణ (బుజ్జి) ఆధ్వర్యంలో ఈ మద్యం దుకాణ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. క్యూ ఆర్ కోడ్ స్కానింగ్ చేసిన తరువాతే మద్యం బాటిల్ అమ్మాలని బుజ్జి సూచించారు. అక్కడున్నవారికి ఈ విషయంపై కల్పించారు. మద్యం సేవించేవారు ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఒకరికి మూడు బాటలకు మించి అమ్మ రాదని చెప్పారు. మద్యం దుకాణదారులు నాసిరకం మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రజా ఉద్యమ రధసారధులను సిపిఎం ఎన్నటికి మరవబోదు

- సిపిఎం జాతీయ కమిటి సభ్యులు లోకనాథం

**వి.ఆర్.పురం, అక్టోబర్ 23, ప్రభాతవార్త**




నమ్మిన సిద్ధాంతం కోసం అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి, ఉద్యమాలే ఊపిరిగా పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం తపించి, అశువులు బాసిన ప్రజా ఉద్యమ రధసారధులను సిపిఎం ఎన్నటికి మరవబోదని, సిపిఎం జాతీయ కమిటి సభ్యులు లోకనాథం అన్నారు. గురువారం మండల కేంద్రం రేఖపల్లిలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పూనెం.సత్యనారాయణ ప్రథమ వర్ధంతి జరిగింది. తొలుత అమరవీరుల స్థూపం వద్ద నూతనంగా నిర్మించిన స్థూపాన్ని లోకనాథం ఆవిష్కరించారు. అనంతరం బొప్పిన.భీమయ్య భవనం వద్ద జరిగిన సత్యనారాయణ ప్రథమ వర్ధంతి సభలో లోకనాథం మాట్లాడారు. సత్యనారాయణ సిపిఎం కు చేసిన సేవలను గుర్తుచేసి నెమరు వేసుకున్నారు. సత్యనారాయణ అకాల మరణం సిపిఎం, సిపిఎం అనుబంధ ప్రజా సంఘాలకు తీరనిలోటన్నారు. సిపిఎం ఎ.ఎస్.ఆర్ రంపచోవరం జిల్లా కార్యాదర్శి బొప్పిన.కిరణ్ మాట్లాడారు. సత్యనారాయణ ఆశయసాధన కోసం కృషిచేస్తామన్నారు. పార్టీ శ్రేణులు సత్యనారాయణను ఆదర్శంగా తీసుకొని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని పిలుపు నిచ్చారు. సిపిఎం జిల్లా కార్యాదర్శి వర్గ సభ్యులు సున్నం.రాజులు మాట్లాడారు. సత్యనారాయణ సేవలను కొనియాడారు. పార్టీ వారి కుటుంబానికి ఎల్లవేళల అండగా ఉంటుందన్నారు. సిపిఎం జిల్లా కార్యాదర్శి వర్గ సభ్యులు మర్లపాటి.నాగేశ్వరావు మాట్లాడారు. అమరవీరుల స్పూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్మిద్దామని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కారం.లక్ష్మి, సత్యనారాయణ సతీమణి, స్థానిక సర్పంచ్ పూనెం.సరోజిని, ఎంపిటిసి పూనెం. ప్రతీఫ్ కుమార్, సిపిఎం మండల కార్యాదర్శి పులి.సంతోష్ కుమార్, ఆ పార్టీ సీనియర్ నాయకులు పంకు.శ్రీరామ్మూర్తి,సత్తిబాబు, సుత్తిబాబు, వడ్లాది.రమేష్, కమ్మచిచ్చు.సత్తిబాబు, టిడిపి నాయకులు ముత్యాల.రామారావు, బొర్రా. నరసింహారావు, బొర్రా.నరేష్, వైసిపి నాయకులు పొడిఎం.గోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్. సర్ఫాజ్ తదితర నాయకులు, కార్యాకర్తలు, ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఊర్లకులపాడు గ్రామాన్ని పంచాయితీ చేయడానికి గ్రామసభ

**రాజవొమ్మంగి, అక్టోబరు 23, ప్రభాతవార్త**



మండలంలో మారేడుబాక పంచాయతీ లో ఉన్న ఐదు గ్రామాల్లో ఊర్లకులపాడు గ్రామాన్ని పంచాయతీ చేయడానికి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం గురువారం ఊర్లకులపాడు గ్రామంలో మారేడుబాక సర్పంచ్ తొంటా ఆది రాజు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఇటీవల ఊర్లకులపాడు గ్రామాన్ని ప్రత్యేక పంచాయితీ చేయాలని రంపచోడవరం ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారికి గ్రామస్తులు ఇచ్చిన వినతిపత్రం పై గ్రామసభ ను అధికారులు నిర్వహించారు. గ్రామసభలో పంచాయితీ ఏర్పాటు చేయాలని అందరూ అంగీకారం తెలిపారని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు అన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ ఏ. సత్యనారాయణ, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ కోసూరి బుజ్జి చిన్నాలమ్మ, మాజీ సొసైటీ చైర్మన్ గణజాల తాతారావు, పంచాయితీ కార్యదర్శి గంగాధర్, ప్రజలు పాల్గొన్నారు.

## నాగాలాండ్ తరహా సేంద్రియ సాగు పద్ధతులను అల్లూరి జిల్లాలో ప్రవేశపెట్టండి: అభ్యుదయ రైతు గడుతూరి రామలక్ష్మీ

**గూడెం కొత్తవీధి,అక్టోబర్ 23, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లాను సేంద్రియ సాగు జిల్లాగా ప్రకటించిన నేపథ్యంలో అభ్యుదయ రైతు గడుతూరి రామలక్ష్మి మాట్లాడుతూ.. నాగాలాండ్ రాష్ట్రంలో వోఖా జిల్లా లోనీ ప్రభుత్వం ప్రణాళిక మరియు అభివృద్ధి బోర్డు (డి.పి.డి.బి) మరియు కృషి విజ్ఞాన కేంద్రం వారు సహకారంతో దేశవ్యాప్త వివిధ కృషి విజ్ఞాన కేంద్రాలు, పరిశోధన సంస్థల మద్దతుతో అరటి తోటల సాగును ముఖ్యమైన వ్యవసాయ వృత్తిగా ప్రోత్సహించి మరియు ఈ పంట సాగులో శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను పాటించి అభివృద్ధిలోకి ఎలా తీసుకొన్నారో వివరిస్తూ ఇటువంటి కార్యక్రమాలు గిరిజన జిల్లా అయినా అల్లూరి సీతారామరాజు జిల్లాలో కూడా జిల్లా పరిపాలన అధికారులు ట్రైపెడ్ కృషి విజ్ఞాన కేంద్రం (కె.వి.కె) వ్యవసాయ మరియు హార్టికల్చర్ అధికారులు ఏర్పాటు చేయాలని ఆమె పేర్కొన్నారు.అల్లూరి జిల్లాలో గిరిజన రైతులు పండించే పసుపు,రాజ్మా,అల్లం, పిప్పళ్ళు,పాలగుండ (బిత్తిరి పాలుఆరో రూట్),అశ్వగంధ, కలబంద,అనాటో వంటి మెడిసినల్ ప్లాంట్స్ కు ఇతర వ్యవసాయ ఉత్పత్తులకు వాల్యూ ఎడిషన్ చేయాలని, మార్కెటింగ్ సదుపాయం, గిట్టుబాటు ధరలు వాటికి లభించేలా చేయాలని అన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లాను సేంద్రీయ సాగు జిల్లాకు ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలోని రైతులందరూ సేంద్రియ సాగు వైపు ముగ్గు చూపేలా వారందరికీ సేంద్రీయ సాగు సర్టిఫికెట్ ఇప్పించాలని, రైతులు పండించే అరుదైన పంటలకు భౌగోళిక గుర్తింపు (జియో ట్యాగ్) లభించేలా చేసి వాటిని వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్ (ఓ.డి.ఓ.పి) లో ఎంపిక అయ్యేలా చేయాలని అభ్యుదయ రైతు శ్రీమతి గడుతూరి రామలక్ష్మి అన్నారు.

## 25 లోపు పంట నమోదు చేయించుకోవాలి: ఏఓ చక్రధర్

**రాజవొమ్మంగి, అక్టోబరు 23, ప్రభాతవార్త**



ఈ నెల 25వ తేదీ వరకూ పంట నమోదు చేయించుకోడానికి అవకాశం ఉందని మండల వ్యవసాయాధికారి చక్రధర్ తెలియజేస్తున్నారు. ప్రతీ రైతు సమీప సచివాలయంలో పంట నమోదు పై తెలుసుకోవాలన్నారు. మార్పు, చేర్పులకు 30తేదీ వరకూ అవకాశం ఉందన్నారు. 31నరైతు సేవా కేంద్రాల్లో జాబితా ప్రదర్శించబడుతుందన్నారు. ఈ పంట నమోదు వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు. బ్యాంకు నుంచి పంట రుణాలు పొందేందుకు., ధాన్యం ను ధాన్యం కొనుగోలు కేంద్రాలకి అమ్ముకోడానికి సబ్సిడీ, వ్యవసాయ యంత్రాలు సబ్సిడీ పొందేందుకు అవకాశాలు ఉంటాయన్నారు. మండలంలో 22, 108 సర్వే నంబర్లకు ఇప్పటి వరకూ 11,206 సర్వే నంబర్ల గల రైతులు వివరాలు నమోదు అయ్యాయని అన్నారు

## నేడు ప్రజాప్రతినిధులు మారుమూల గ్రామాలకు వెళ్ళవద్దు.. సి.ఐ

**రాజవొమ్మంగి, అక్టోబరు 23, ప్రభాతవార్త**



శుక్రవారం మావోయిస్తులు దేశవ్యాప్త బంద్ పిలుపు నేపథ్యంలో ప్రజాప్రతినిధులు, ముఖ్యమైన నేతలు మారు మూల గ్రామాలకు వెళ్ళవద్దని రాజవొమ్మంగి సి. ఐ. గౌరీశంకర్ తెలియజేస్తున్నారు. ఇప్పటికే ముందస్తు నోటీసులను అందజేసా మన్నారు. రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరుకు నోటీసులు ఇచ్చామన్నారు. జడ్డంగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదుగురుకి నోటీసులను ఇవ్వడం జరిగిందన్నారు. పోలీసులకు తెలియకుండా ఎక్కడికి వెళ్లవద్దని సూచించామని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణ కాంట్రాక్టర్లకు కూడా నోటీసులు ఇచ్చామన్నారు. ఈకార్యక్రమంలో సి. ఐ గౌరీశంకర్, ఎస్.ఐ లు శివకుమార్, చినబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## 26న మాజీ ఎమ్మెల్యే కీ.శే. గొడ్డేటిదేముడు పదో వర్ధంతి

**కొయ్యూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



ఈనెల 26న సిపిఐ ఆధ్వర్యంలో మండలంలోని వెలగలపాలెంలో మాజీ ఎమ్మెల్యే, సిపిఐ నేత కీ. శే. గొడ్డేటి దేముడు పదవ వర్ధంతిని ఘనంగా నిర్వహించనున్నట్టు పార్టీ మండల కార్యదర్శి ఉల్లి సూరిబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ ముఖ్య నేతలు ముఖ్య అతిథులుగా విచ్చేయనున్న ఈ వర్ధంతి కార్యక్రమానికి మండలంలోని సిపిఐ నేతలు, అనుబంధ సంఘాల నేతలు, కార్యకర్తలు, అభిమానులు విధిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 10/23/2025 10:39 PM Page 1






# పలు సమస్యల పైన చర్చించిన మండల సభ్యులు..

## - ప్రశాంతంగా మండల పరిషత్ సమావేశం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని వివిధ విభాగాల్లో నెలకొన్న పలు సమస్యల పైన గురువారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ దృష్టికి సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తీసుకువచ్చారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన మండల పరిషత్ సమావేశంలో శాఖల వారీగా చర్చ ప్రారంభించారు. ఎంపీటీసీ సభ్యులు కుంచె మధు, కొండ్రకాసులు,సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ రెవెన్యూ విభాగంలో ఏ పనులు చేసుకోవాలన్న కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని, బయట వ్యక్తుల ప్రమేయం పెరుగుతుందని ,తక్షణమే దాన్ని నిర్మూలించాలని, రేవోల్ల గ్రామంలో పక్కాగా సర్వే జరిగేటట్లు చూడాలని, ఉన్న లోపాలను సరిదేయాలని తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి దృష్టికి తీసుకువచ్చారు. కార్యాలయాలను పక్కదారి పట్టిస్తున్న బయట వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి కోరారు. స్పందించిన తహసిల్దార్ నరసింహమూర్తి మాట్లాడుతూ అటువంటి సమస్య ఏమి లేదని నేరుగా ఎవరికి ఏ సమస్య ఉన్న కార్యాలయానికి వచ్చి ఆ పని పూర్తి చేసుకోవచ్చని, ఎవర్ని సంప్రదించాల్సిన అవసరం లేదని, అటువంటిది కార్యాలయంలో ఏమీ లేదని చెప్పారు. ప్రజాప్రతినిధులూ నేరుగా ప్రజల పక్షాన ఏ సమస్య ఉన్న మీరు తీసుకొని రావచ్చని, ఎవరిని సంప్రదించాల్సిన అవసరం లేదని చెప్పారు. సంతృప్తి చెందిన సభ్యులు భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు ఎదురు కాకుండా చూడాలని కోరారు. ఇండ్ల స్థలాలకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్న మేరకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, గత ప్రభుత్వంలో ఏకపక్షంగా ఇళ్ల స్థలాలు కేటాయించారని పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి సభ దృష్టికి తీసుకురాగా ఇప్పటివరకు 150 దరఖాస్తులు వచ్చాయని ,ఇంకా దరఖాస్తు చేసుకోవచ్చని తాసిల్దార్ మూర్తి చెప్పగా మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్ల స్థలాలు ఇచ్చామే తప్ప ఎక్కడ కూడా రాజకీయంగా ఎవరికి చేయలేదని సమాధానం ఇచ్చారు. ఆయనతోపాటు జడ్పిటిసి గోశల కాసులమ్మ స్పందించి ఏకపక్షంగా






ఎక్కడ కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని సభ దృష్టికి తీసుకువచ్చారు. అవసరమైతే ఇచ్చిన ఇళ్ల స్థలాలకు విచారణ చేసుకోవచ్చు నానాజీ చెప్పారు. ఇది ఇలా ఉండగా పాత్రికేయులకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు పట్టాలు వెనుకకు తీసుకున్నారు. కనుక అవసరమైన మేరకు స్థలాలు చూసి వారికి ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు కృషి చేయాలని కొప్పిశెట్టి బుజ్జి, కుంచె మధు, దార్ల కృష్ణ తదితరులు సభ దృష్టికి తీసుకురాగా స్పందించిన తాసిల్దార్ నరసింహమూర్తి గత పరిస్థితులు పూర్తిగా పరిశీలించి అర్హులైన వారి అందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తామని, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని ఆయన చెప్పారు. రీ సర్వే విషయంలో గునుపూడి గ్రామ విషయంలో పూర్తిస్థాయిలో సర్వే జరగాలని సర్పంచ్ ఐనంపూడి చిన్న పేర్రాజు (బాబు) కోరారు. ఈ విషయంపై స్పందించిన వీసం నానాజీ మాట్లాడుతూ నక్కపల్లి రెవెన్యూ పరిధిలో ఉన్న బోధిగల్లం సమీపంలో ఉన్న స్థలాన్ని కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని, రెవిన్యూ అధికారులు సిద్ధమైతే వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వగలుగుతామని చెప్పారు. శాఖల వారిగా చర్చించిన అధికారులు రెవెన్యూ పరమైన సమస్యల పైన పూర్తిస్థాయిలో స్పందించి విచారణలు చేపట్టాలని ప్రధానంగా లేఔట్ల విషయంలో చర్యలు చేపట్టాలని ఎంపీటీసీ లు ఆకేటి గోవిందరావు, మెరుగు నాగేశ్వరరావు లు కోరారు. ఆర్డబ్ల్యూఎస్ డీఈ జలజీవన్ మిషన్ పనులకు సంబంధించి పలు విషయాలను సభ లో తీసుకురాగా సభ్యులు పొడగట్ల వెంకటేశ్వరరావు, బచ్చల రాజు, ఎరుపల్లి ముసలయ్య, కుంచె మధు, ఆకేటి గోవిందరావులు స్పందించి ఎక్కడకక్కడ రోడ్లు తవ్వేసారని, ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ఆ పనులు పూర్తి చేయాలని కోరారు. పిఏసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి ,ప్రగడ వీరబాబు, మంచినీటికి సంబంధించిన సమస్యలను ఉపమాక గ్రామంలో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. గొట్టువాడ నుంచి వచ్చే పైపులైన్లు విషయమై పూర్తిస్థాయిలో పరిశీలించి భవిష్యత్తులో ఎటువంటి సమస్య లేకుండా చూడాలని బుజ్జి సూచించారు. స్పందించిన డి ఈ భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకుంటామని చెప్పారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పై ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు పలు విషయాలను తెలియజేశారు. ఏపీవో భాగ్యలక్ష్మి జరుగుతున్న పనులు విషయం వివరించగా ఎంపీటీసీ ఆకేటి గోవిందరావు మెట్లు నియమించే ముందు పరిశీలించాలని కోరారు. అనంతరం పలు సమస్యల పైన మాట్లాడారు. అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు, ఎంఈఓ నరేష్, ఎలక్ట్రికల్ ఏఈ రామచంద్రరావు, వ్యవసాయ శాఖ అధికారి ఉమా ప్రసాద్ లతోపాటు సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, ఎంపిటిసి, సర్పంచులు, పిఎసిఎస్ అధ్యక్షులు మునిషా బేగం, నేతల జయ రత్నకుమారి, వెలగా శ్రీనివాసరావు లతోపాటు పలువురు ఉన్నారు.

## పథకాలను ఉపయోగించుకోండి.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మత్స్యకారులు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సబ్సిడీ పథకాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకునేందుకు ప్రతి ఒక్కరు ప్రయత్నించాలని, అందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా మత్స్యశాఖ అధికారి, నక్కపల్లి మండల పరిషత్ ప్రత్యేక అధికారి విజయ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల పరిషత్ ప్రత్యేక సమావేశం సందర్భంగా మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ అధ్యక్షతన ఆమె పలు విషయాలను సభ దృష్టికి తీసుకువచ్చారు. నవంబర్ నెల 21వ తారీకు లోగా ప్రవేశపెట్టిన పథకాలను ఉపయోగించుకోవాలని, ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా రేవు పోలవరం, పెంటకోటలో పూర్తి చేయడం జరుగుతుందని, అందుకు ప్రత్యేక ప్రణాళికలు తీసుకురావడం జరిగిందని తెలిపారు. పెద్ద తీనార్ల ఎంపిటిసి మెరుగు నాగేశ్వరరావు, మత్స్యకారులకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు విషయమై గ్రామాల్లో గ్రామసభ ద్వారా మత్స్యకారు లకు అవగాహన కల్పించాలని కోరారు. అన్ని గ్రామాల్లో అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తామని తెలిపారు. ఎంపీడీవో దెందుకూరి సీతారామరాజు, అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.

## వృత్తి విద్య కోర్సులుపై విద్యార్థులకు అవగాహన

**నక్కపల్లి, ప్రభాతవార్త**




మండలంలో వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9,10 తరగతి విద్యార్థులకు వృత్తి విద్య కోర్సు లో భాగంగా రిటైల్ అమ్మకాలు అనే అంశంపై శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ శిక్షణలో భాగంగా వ్యాపారానికి సంబంధించిన అవగాహన కోసం ఇండస్ట్రియల్ పరిశీలన లో భాగంగా చిన్నదొడ్డుగల్లు లో ఉన్న ఒక డిపార్ట్మెంటల్ స్టోర్ ను సందర్శించారు. విద్యార్థులకు అమ్మకాలు, కస్టమర్ల సర్వీసును గురించి వివరించారు. రిటైల్ ట్రైనింగ్ శిక్షణ అనంతరం పదవతరగతి విద్యార్థులకు ఎస్ఎస్ సి పబ్లిక్ పరీక్షలు నందు ఒకేషనల్ పరీక్ష జరుగుతుందని, తద్వారా పరీక్ష పాసైన విద్యార్థులకు ఎస్ ఎస్ సి బోర్డు ఒకేషనల్ రిటైల్ సర్టిఫికేట్ అందజేస్తుందని, ఈ సర్టిఫికెట్ ద్వారా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉంటాయని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యు. వరలక్ష్మి తెలిపారు. సమగ్రశిక్షణాభియాన్, పి.యం శ్రీద్వారా అందించే శిక్షణ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఒకేషనర్ ట్రైనర్ మహేశ్వరి విద్యార్థులకు ఫీల్డ్ విజిట్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలం లోని జానకయ్య పేట గ్రామంలో ఖరీఫ్లో భాగంగా రైతులకు యూరియా కూటమి నాయకులు కురుందాసు నూకరాజు, కురుందాసు నాగ సత్య వేణి , సింహాచలం అప్పలరాజు ల చేతుల మీదుగా గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు.

## స్వామి వారి ఆలయానికి మినరల్ వాటర్ కూలర్ వితరణ

**అనకాపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



దేముని గుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి మినరల్ వాటర్ కూలర్ వితరణ కార్యక్రమం గురువారం జరిగింది. దాడి రామయ్య, భార్య అప్పయ్యమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు దాడి సూరిబాబు, భార్య పార్వతి దేవాలయంకు వచ్చే భక్తులకు దాహార్తిని తీర్చడానికి వాటర్ కూలర్ ని బహుకరించడం జరిగింది. దేవాలయ చైర్మన్ బొలిశెట్టి శ్రీనువాసరావు, ఈవో, ప్రధాన అర్చకులు గిరి బాబు, దాడి సూరిబాబు చేతుల మీదుగా ప్రారంభం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో దేవాలయ సిబ్బంది, శ్రీహరి సేన సభ్యులు రాజేశ్వరి పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం...

**ఎలమంచిలి, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

ఎలమంచిలి 33/11, పెద్దపల్లి సబ్ స్టేషన్ పరిధిలో 11 కేవీ కొక్కిరాపల్లి రూరల్ 11 కెవి పెద్దపల్లి 24 గంటల పట్టణ పరిధిలో కొక్కిరాపల్లి, వెంకటాపురం, అత్తిలి వారి చెరువు, మర్రిబంద అగ్రికల్చర్, పెద్దపల్లి అగ్రికల్చర్, పెద్దపల్లి, గొల్లల పాలెం, మంత్రిపాలెం, చిన్న సైకిల్ పాలెం, పెద్ద సైకిల్ పాలెం, చిన్న కొక్కిరాపల్లి, వెంకటాపురం, కొక్కరాపల్లి ప్రాంతాలలో బుధవారం అనగా ఈనెల 25 వ తారీఖున ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఆర్డిఎస్ఎస్ పనుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయబడినని విద్యుత్ శాఖ ఏఈ రాజశేఖర్ తెలిపారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు.

## గాయత్రీ దేవి అలంకరణలో భూలోకమాంబ అమ్మవారు

**ఎలమంచిలి, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



పట్టణంలోని తులసి నగర్ లో వేంచేసి ఉన్న భూలోకమాంబ అమ్మవారి పంచరాత్రుల మహోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు భూలోకమాంబ అమ్మవారు గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం.. భవనంపై పడిన చెట్టు కొమ్మలు...

**ఎలమంచిలి ,అక్టోబర్ 23,ప్రభాతవార్త**



పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం సమీపంలో గల ఎస్సీ కార్పొరేషన్ దుకాణాలపై చెట్టు ఒరగడంతో మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి చెట్టును తొలగించారు. గత కొద్దిరోజులుగా వర్షాలు అధికంగా పడటంతో భారీ వృక్షాలు నాని కొద్దిపాటి గాలులకే ఒరిగిపోతున్నాయి. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించడంతో భారీ ప్రమాదం తప్పింది.

## పాముకాటుకు వ్యక్తి మృతి.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఎస్. రాయవరం మండలం ఏటికొప్పాక గ్రామానికి చెందిన తోట రమణ (50) గురువారం ఉదయం కౌలు రైతు పొలంలో గురువారం ఉదయం కలుపు తీస్తుండగా పాముకాటుకు గురయ్యారు. హుటాహుటిన నక్కపల్లి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై విభీషణరావు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆశావర్కర్ల మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ

**చోడవరం, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



చోడవరంలో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర మహాసభల గోడపత్రికను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వరలక్ష్మి మాట్లాడుతూ ఆశా వర్కర్స్ 26 జిల్లాల నుండి 300 మంది ఆశా కార్యకర్తల నాయకులు మహాసభకు హాజరుకానున్నారని చెప్పారు. ఈ మహాసభలో రాష్ట్రవ్యాప్తంగా ఆశా కార్యకర్తల సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు దిశా, నిర్దేశం చేయనున్నారని అన్నారు. ఆశా కార్యకర్తలు ప్రజలకు సేవలు అందిస్తున్నారని, కనీస వేతనాలు అమలు కావడం లేదని, గత అయితే ఎలాగా వేతనాలు పెరగక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వచ్చే జీవితంలో అధిక భాగం ప్రయాణాలకే ఖర్చు పెట్టాల్సి వస్తుందని, పని భారం విపరీతంగా పెరిగిందని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆశా కార్యకర్తలను పెంచాలని, రాజకీయ జోక్యాన్ని నివారించాలని రాజకీయ వేధింపులు ఎక్కువవుతున్నాయని వీటిని అరికట్టాలనీ కోరారు. ఆశా వర్కర్లకు భద్రత కల్పించాలని రానున్న కాలంలో మరిన్ని పోరాటాలు రూపొందించుకొనుటకు జరుగు ఈ మహాసభను ప్రజలందరూ ఆర్థిక, హార్దిక సహాయ సహకారాలు అందించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు తారా,అర్.సంతోషి,బొడ్డన లక్ష్మి, టి గౌరీ పాల్గొన్నారు

## చదువుతో పాటు పఠనా సంస్కృతి అవసరం

**అనకాపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



సమాజ అభివృద్ధికి చదువుతో పాటు పఠనా సంస్కృతి అవసరమని జీవీఎంసీ జోనల్ కమిషనర్ కె. చక్రవర్తి అన్నారు. గురువారం ఆయన పుస్తక మహోత్సవంకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలు మనిషి ఆలోచనలను విస్తరింపచేస్తాయని అన్నారు. అనకాపల్లిలో జరుగబోయే పుస్తక మహోత్సవం ద్వారా విద్యార్థులు, యువత, సాహిత్యాభిమానులు విభిన్న రంగాలకు చెందిన విజ్ఞానాన్ని పొందే అవకాశం ఉంటుందని, ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ అవసరమైన సూచనలు చేసారు.

## జనసేన పార్టీ కార్యాలయం వద్ద నిత్య అన్నదాన కార్యక్రమం

**నర్సీపట్నం,అక్టోబర్ 23,ప్రభాతవార్త**




నర్సీపట్నం మున్సిపాలిటీ 8వ వార్డు రామారావుపేటలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన జిల్లా కార్యదర్శి పంచాడ హరినాథ్ ఆధ్వర్యంలో ప్రతీ రోజు మధ్యాహ్నం సమయంలో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర గురువారం హాజరై స్వయంగా పేదలకు వడ్డించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ కార్యాలయంలో నిత్య అన్నదానాన్ని ప్రారంభించిన పంచాడ హరినాథ్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ప్రతీ రోజు మధ్యాహ్నం ఎంతో మంది పేదలకు, అభాగ్యులకు అన్నదానం చేయడం మంచి పరిణామమన్నారు. జనసేన పార్టీ పేదలకు ఎప్పుడు అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అల్లాడ సురేష్, నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో టిడిపి నాయకుడు మృతి.!

### - విషాదంలో జి. జగన్నాథపురం

**నక్కపల్లి, ప్రభాతవార్త**





రోడ్డు ప్రమాదంలో మండలంలోని జి .జగన్నాథపురం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మృతి చెందాడు మండలంలోని ఒడ్డిమెట్ట జాతీయ రహదారిపై గురువారం ఉదయం మోపెడ్ బండితో పాయకరావుపేట వైపు జి. జగన్నాథపురం గ్రామానికి చెందిన జల్లూరి సుదర్శన్ వెళుతుండగా అదుపుతప్పి ట్రాలీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో బలమైన గాయాలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సుదర్శన్ మృతి వార్త తెలిసిన వెంటనే గ్రామం అంత విషాద ఛాయలు అలముకున్నాయి. సుదర్శన్ గ్రామ ఉపసర్పంచ్ గా, పిఎసిఎస్ డైరెక్టర్గా ,దళిత సంఘం నాయకుడిగా ఎన్నో పదవులు చేశారు. అటువంటి సుదర్శన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం గ్రామస్తులు జీర్ణించుకోలేక పోతున్నారు. మంచి వ్యక్తిని కోల్పోయాం అంటూ కన్నీరు మున్నీరై విలపించారు. సంఘటన స్థలానికి చేరుకున్న టిడిపి మండల కార్యదర్శి నానేపల్లి రాఘవులు మంచి స్నేహితుడిని కోల్పోయాం అంటూ కన్నీరు పెట్టుకున్నారు. పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, పిఎసిఎస్ అధ్యక్షులు దార్ల కృష్ణ తదితరులు సుదర్శన మృతి పట్ల సంతాప వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై సన్నీ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మంత్రి కొల్లి రవీంద్ర దృష్టికి మత్స్యకారుల సమస్యలు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**





రాష్ట్ర మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లి రవీంద్ర దృష్టికి పాయకరావుపేట నియోజకవర్గం ఉన్న మత్స్యకారులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో ఆయనను ముందుగా మత్స్యకారులు ఘనంగా సత్కరించి రాష్ట్రంలో మత్స్యకారులకు ప్రత్యేకమైన కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అనుబంధ సంఘాల్లో మత్స్యకారులకు ప్రాధాన్యత పెంచాలని,ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద మంత్రి రవీందర్ని కలిసిన వారిలో జిల్లా ,మండల మత్స్యకార నాయకులు గోసల చిన్న తాతారావు, శ్రీకాంత్, చింతకాయల ముత్యాలు, బొంది కాశీ విశ్వనాథ్ ,మెరుగు నాగేశ్వరరావు, బొంది చిట్టి బాబు, దేవుడు, గరికిన సింహాద్రి, తదితరులు కలిసి కొన్ని విషయాలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

## జానకయ్యపేటలో శానిటేషన్ పనులు పరిశీలన.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని సిహెచ్ఎల్ పురం గ్రామంలో గురువారం ఉదయం ఎంపీడీవో దెందుకూరి సీతారామరాజు జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ మేరకు ఇంటింటికి వెళ్లి తడి పొడి చెత్తను ఏ విధంగా చెత్త సంపద కేంద్రానికి తరలించాలి అనేది తెలియజేశారు. కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామంలో జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించిన ఆయన అభినందించారు. ప్రజలకు పూర్తిస్థాయిలో ఎక్కడా చెత్త వేయకుండా చెత్త సంపద కేంద్రానికి తరలించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. చెత్త సంపద కేంద్రాలను పరిశీలించారు. ఆయనతోపాటు డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## బొజ్జన్నకొండ వద్ద హాల్ట్ సౌకర్యం కల్పించాలి

**అనకాపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



ప్రముఖ పర్యాటక బౌద్ధక్షేత్రం బొజ్జన్నకొండ సందర్శకుల సౌలభ్యం నిమిత్తము బొజ్జన్నకొండ జంక్షన్ వద్ద .. ఆ రహదారిలో రాకపోకలు.. చేసే అన్ని ఆర్.టి.సి.. బస్సు లకు హాల్టింగ్ సౌకర్యం కల్పించాలని సిద్దార్థ సోషల్ సర్వీసెస్, కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు బల్లా నాగభూషణం డిమాండ్ చేశారు. గురువారం ఆర్.టి.సి.ప్రధాన కార్యాలయం వద్ద ప్లకార్డులతో నిరసన ప్ర దర్శన నిర్వహించారు. ఆర్.టి.సి. డిపో మేనేజర్ కె.హనుమశ్రీ కి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బౌద్ధక్షేత్రం బొజ్జన్నకొండ కు ఈ కార్తీకమాసం మొదలు నుండి సంక్రాంతి మరుసటి రోజు కనుమతీర్థం వరకు కొన్ని వేలాదిమంది బొజ్జన్నకొండకు విచ్చేస్తారని, అలాగే నిత్యం వేలాదిమంది ప్రజలు, విద్యార్థులు, బౌద్ధ సంఘాల ప్రతినిధులు, దేశ విదేశీ పర్యాటకులు, బౌద్ధబిక్షువులు, పర్యాట కసందర్శకులు రావడం జరుగు తుందని అన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని బొజ్జన్నకొండ జంక్షన్ రహదారి మీదుగా రాకపోకలు సాగించే అన్ని ఆర్.టి.సి. బస్సు లకు బొజ్జన్నకొండ జంక్షన్ వద్ద హాల్టింగ్ సౌకర్యం కల్పించాలని కోరారు. డిపో మేనేజర్ హనుమశ్రీ మాట్లాడుతూ తప్పకుండా బొజ్జన్నకొండ రహదారి గుండా వెళ్లే ప్రతీ ఆర్.టి.సి. బస్సు లకు ఈ కార్తీ కమాస ప్రారంభము నుండి పర్యాటకుల సౌలభ్యం నిమిత్తం తప్పకుండా హాల్టింగ్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ అసోసియేషన్ కార్యదర్శి వినకోట నీలేషగుప్తా, కార్యవర్గ సభ్యులు బొడ్డు సోమరాజు, ఊడా నాగేశ్వరరావు, బుద్దిస్ట్ సొసైటీ సహాయ కార్యదర్శి బండి అప్పారావు, సభ్యులు సాపల నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభాస్ బర్త్డే వేడుకలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని వేంపాడు గ్రామంలో స్టార్ హీరో ప్రభాస్ పుట్టిన రోజు వేడుకలు క్షత్రియ యూత్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా గురువారం రాత్రి నిర్వహించారు. ఈ వేడుకల ప్రభాస్ అభిమానులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.



Main tab page 8_Main tab page 8.qxd 10/23/2025 10:40 PM Page 1



## సిఐటియూ ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలి

**నర్సీపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త**




డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిల భారత మహాసభల ను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో ముఠా కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైనకోటేశ్వరరావు మాట్లాడుతూ, జనవరి 4న ఆర్కే బీచ్ లో భారీ బహిరంగ సభజరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరాయ్ విజయన్ ముఖ్యఅతిథిగా హాజరవబోతున్నారని తెలిపారు. ఈ బహిరంగ సభకు కార్మిక లోకమంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజెపి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు అసంఘటిత కార్మికులైన ముఠా కార్మికులను గాలికి వదిలేసాయని ఆరోపించారు. దేశంలో రాష్ట్రంలో హమాలీల వల్ల కోట్లాది రూపాయలు వ్యాపారం జరుగుతుందని చెప్పారు. దీనితో రవాణా, వివిధ రూపాల్లో ప్రభుత్వాలకు ఆదాయం వస్తుందన్నారు. వచ్చిన ఆదాయంలో సంక్షేమ నిధి ఏర్పాటు చేసి సంక్షేమ బోర్డు ద్వారా ముఠా కార్మికులకు ప్రమాద బీమా, పిల్లలు స్కాలర్‌షిప్, వివిధ రకాల సంక్షేమానికి ఖర్చు పెట్టాలని సిఐటియు డిమాండ్ చేస్తుందన్నారు. ఈ సమస్యను పరిష్కారానికి భవిష్యత్తులో దేశ వ్యాప్త ఉద్యమ నిర్మాణాన్ని చేయడానికి విశాఖపట్నంలో జరుగు మహాసభలు వేదిక కానున్నాయని, కావున ఈ జిల్లాలో ఉన్న కార్మిక లోకం ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, ఈరెల్లి చిరంజీవి, ముఠా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అప్పారావు, కే. నానాజీ, ఎం. గోవిందు, ఎం. రమణ, రాము, సాంబా తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులు భారత్ బంద్‌కు పిలుపు..

**- మన్యంలో పోలీసుల హైఅలర్ట్..బస్సుల బంద్..వాహనాల దారి మళ్లింపు..**

**చింతూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



మావోయిస్టులు అక్టోబర్ 24న భారత్ బంద్ కు పిలుపునివ్వడంతో పోలీసు బలగాలు హై అలెర్ట్ ప్రకటించాయి. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల వైపు రాత్రివేళలో వెళ్లే అన్ని బస్సు సర్వీసులను ఇప్పటికే రద్దు చేశారు. ఏజెన్సీ లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో హై అలెర్ట్



ప్రకటించి వాహనాల తనిఖీలను ముమ్మరంగా చేపట్టారు. చత్తీస్‌గడ్, ఒరిస్సా,ఏపీ,మీదుగా తెలంగాణ (భద్రాచలం) వైపు వెళ్లే అన్ని వాహనాలు చింతూరు మండలం లక్కవరం దగ్గర నాకబంది నిర్వహించి కూనవరం మీదుగా వాహనాలను తరలిస్తున్నారు. మన్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యలు శ్రీకారం చుట్టారు. మావోయిస్టుల బంధు నేపథ్యంలో ఏజెన్సీ ప్రాంతాల్లో కాస్త ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన డాక్టర్ జమాల్ ఖాన్

**చింతూరు అక్టోబర్ 23 ప్రభాతవార్త**



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ ను చింతూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ జమాల్ ఖాన్ గురువారం అనకాపల్లిలో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం నిర్మాణం కోసం స్థలానికి కేటాయించాలని, మండలంలో ఉన్న సమస్య లు ఆయన దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన కలిసి వినతిపత్రం అందజేశారు.

## జాతీయ రహదారిలో ప్రజాసమస్యలు పట్టించుకోండి...

**- చీకట్లో గ్రామాల వద్ద ప్రమాదాలు...**

**- రోడ్డుకు ఇరువైపుల త్రాగునీటి చేతి పంపులు ఏర్పాట్లలో జాప్యం..**

**- బాంబులు శబ్దాలతో హడలిపోతున్న గిరిజనులు..**

**రాజవొమ్మంగి, అక్టోబరు 23, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి మండలంలో జాతీయ రహదారి నిర్మాణ పనులు పూర్తవు తున్నా రహదారికి ఇరుప్రక్కల ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు అలంకారంగా మిగిలాయి. రాత్రివేళ ఈప్రాంతాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. మండలంలో మిరియాలవీధి నుండి శరభవరం గ్రామ శివారు వరకూ సుమారు 25 కి. మీటరిధిలో జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో తొలగించిన త్రాగునీటి చేతిపంపులు నేటికీ నిర్మించలేదు. జాతీయ రహదారి ప్రాంతంలో త్రాగునీటి కోసం ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడింది. జాతీయ రహదారికి ఇరుప్రక్కల ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు వెలుగకపోవడంతో జడ్డంగి, సింగంపల్లి, వట్టిగెడ్డ, దూసరపాము, సూరంపాలెం, రాజవొమ్మంగి గ్రామల్లో రాత్రివేళ భారీ వాహనాలు రాకపోకలతో రహదారిపై నడవడానికి ప్రజలు హడలిపోతు న్నారు. పశువులు రోడ్లపై ఉండటంతో ఇటీవల 108 వాహనం ప్రమాదానికి గురైయి పశువులు మృత్యువాత పడ్డాయి. ద్విచక్ర వాహనదారులు కూడా చీకట్లో పశువులు రోడ్డుపై బస చేయడంతో ప్రమాదాలకు గురౌతున్నారు. ఇప్పటికైనా జాతీయ రహదారి పనుల పర్యవేక్షణ అధికారులు త్రాగునీరు, విద్యుత్ దీపాలు వెలుగులు పట్ల పట్టించుకోని సమస్యలను పరిష్కరించాలని గిరిజన ప్రజలు కోరుతున్నారు. జడ్డంగిలో 516 ఈ జాతీయ రహదారి పనుల్లో కొండని తొలగించే ప్రయత్నంలో పెద్ద పెద్ద బాంబులు పెట్టి పేల్చడం వలన దగ్గరలో ఉన్న చైతన్యనగర్ ఎస్టీకాలనీలో పెద్ద ఎత్తున్న శబ్దం వచ్చి అందరూ ఒక్కసారిగా హడలిపోతున్నామని పిసా కార్యదర్శి తెల్ల రాంబాబు తెలిపారు. కూలీ పనులకు వెళ్లకుండా వృద్ధులు,చిన్న పిల్లలను చూసుకోవాల్సి వస్తోందన్నారు. బాంబు పెట్టే సమయం తెలిస్తే సిద్ధ పడి ఉంటామన్నారు. సమయపాలన, సైరన్ కూడా లేదన్నారు. అనుమతులపై అధికారులు పరిశీలన చేయాలని అన్నారు.



## ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికుల సమ్మెకు సిపిఎం మద్దతు

**అరకులోయ, అక్టోబర్ 23, ప్రభాతవార్త :**



సమస్యలు పరిష్కారం కోరుతూ రాష్ట్ర యూనియన్ నాయకుల పిలుపుమేరకు అరకులోయ ఏరియా ఆసుపత్రి వద్ద సమ్మె చేపట్టిన పారిశుద్ధ్య కార్మికుల సమ్మెకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతును తెలియజేసింది. ఈ మేరకు గురువారం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు మద్దతను తెలియజేసి మాట్లాడారు. స్థానిక సి హెచ్ సి లో పనిచేస్తున్న 39 మంది శానిటేషన్ వర్కర్స్ తమ హక్కులు సాధించుకోవడానికి కార్మికులు చేస్తున్న సమ్మె విజయవంతం కావాలన్నారు. కార్మికుల సమ్మె డిమాండ్ల పరిష్కారం చేయడం కోసం కాంట్రాక్ట్ నిర్లక్ష్యం సరైనది కాదని అన్నారు. అలాగే 2024 నవంబర్ నెలలో విడుదల చేసిన జీవో ప్రకారం 18600 వేతనాలు చెల్లించాలని, కొత్తగా చేరిన కార్మికులకు పిఎఫ్ ఇవ్వాలని, టెండర్స్ విధానం రద్దు చేయాలని, డ్యూటీ షార్ట్ ఇవ్వాలని, జాతీయ సెలవులు వర్తింప చేయాలని, ప్రతి నెల మొదటి వారంలో జీతలు చెల్లించాలని, కార్మికులకు విశ్రాంతి గది కేటాయించాలని, అదనపు పనులు చేయించరాదని, షిఫ్ట్ డ్యూటీ కేటాయించాలని, సేఫ్టీ పరికరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆసుపత్రి పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలి..

**- గూడెం కొత్తవీధి సి.ఐ వరప్రసాద్,ఎస్.ఐ సురేష్.**

**గూడెం కొత్త వీధి అక్టోబర్ 23 ప్రభాతవార్త**

గూడెం కొత్తవీధి మండలం, రింతాడ పంచాయతీ, మాలి వీధిలో గురువారం జరిగిన ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించి సర్పంచ్,ఉప సర్పంచ్ సమక్షంలో గ్రామస్తులకు, యువకులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. జరిగిన ప్రమాద ఘటన గురించి ప్రజలను ఆరా తీసి, పరిశీలించారు. ప్రమాదాలు నివారించడానికి రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించి పోలీసులకు సహకరించాలన్నారు. ప్రయాణ సమయాలలో వాహనదారులు హెల్మెట్ ధరించాలని ,మద్యం సేవించి వాహనం నడపరాదని, వాహనాలకు మధ్య సరైన దూరం పాటించి ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షం మరియు సీతాకాలాం వంటి ప్రతికూల వాతావరణం పరిస్థితిలో అదనపు జాగ్రత్తలు తీసుకోవాలని యువతకు సూచించారు. రోడ్డు పక్కన పెట్టుకున్న దుకాణాలు కూడా జాతీయ రహదారి కి దూరంగా పెట్టుకోవాలని స్థానికులను కోరారు. భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా బ్యారిగేట్స్ ఏర్పాటు చేసే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ సోమేశ్ కుమార్, జీకే వీధి పోలీస్ సిబ్బంది ,వైసిపి నాయకులు, గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## పెదవలస ఫీడర్ లైన్‌పై మరమ్మతులు

**-నేడు విద్యుత్ నిలిపివేత**

**గూడెం కొత్తవీధి, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



గూడెం కొత్తవీధి మండలంలోని రింతాడ, సంకాడ, పెదవలస, దేవరపల్లి, లకవరపుపేట, ధామనపల్లి పంచాయతీలలో అక్టోబర్ 24న (శుక్రవారం) ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పాడేరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. వేణుగోపాల్ తెలిపారు.11 కేవీ పెదవలస ఫీడర్ లైన్‌పై మరమ్మత్తు పనులు చేపడుతున్నందున ఈ నిలిపివేత ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమయంలో ప్రజలు విద్యుత్ శాఖకు సహకరించాలని అనవసర ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను కోరారు.

## ఆ వీఆర్పీపై చర్యలు తీసుకోండి సార్..!

**- ఎంపీడీవో జీడివి ప్రసాద్ రావుకు బకులూరు గ్రామస్తుల ఫిర్యాదు**

**కొయ్యూరు అక్టోబర్ 23 ప్రభాతవార్త**



విధులలో అవకతవకలకు పాల్పడుతున్న మండలంలోని బకులూరు పంచాయతీ, నెల్లిపూడి గ్రామానికి చెందిన వీఆర్పి పొట్టిక శ్రీను పై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో జీడివి ప్రసాద్ రావుకు బకులూరు పంచాయతీ వాసులు గురువారం ఫిర్యాదు చేశారు. వీఆర్పీ పొట్టిగా శ్రీను పంచాయితీకి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా వచ్చిన జీడిమామిడి మొక్కలను గొలుగొండ మండలం, కరక గ్రామానికి చెందిన వ్యక్తికి విక్రయించి, ఆటోపై తరలిస్తుండగా తాము రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామని ఎంపీడీవోకు అందించిన ఫిర్యాదులో నెల్లిపూడి గ్రామానికి చెంది నపొట్టిక అర్జున్ రావు, అంకంపాలెం గ్రామానికి చెందిన కూడా కృష్ణ, అలాగే బకులూరు గ్రామానికి చెందిన బూసరి దేవుడు, నెల్లిపూడి గ్రామానికి చెందిన పొట్టిక రాంబాబులు ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. అలాగే ఉపాధి పనికి ఏనాడూ వెళ్ళని కొంతమందికి అక్రమంగా మస్తర్లు నమోదు చేస్తూ, వారి వద్ద నుండి వేతనాల్లో సగం సొమ్ము తీసుకుంటున్నాడంటూ ఎంపీడీవోకి అందించిన ఫిర్యాదులో వారు ఆరోపించారు. జాబ్ కార్డుల వారీగా విచారణ జరపాలని కోరారు.

## డుంబ్రిగుడ పిహెచ్ సి ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**అరకులోయ, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



డుంబ్రిగుడ మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి కృష్ణమూర్తి నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముందుగా అటెండెన్స్ ను మూమెంట్ రిజిస్టర్ ను పరిశీలించారు. విధులకు హాజరుకాని (పి.యం.ఓ.ఓ) పారామెడికల్ ఆప్తాల్మిక్ అధికారి (యం.పి.హెచ్.ఇ.ఓ) హాజరు పట్టికలో సంతకం చేయకపోవడం తో ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ కేటాయించిన బాధ్యతలు విధిగా నిర్వర్తించాలని, విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పి.హెచ్.సి లో వైద్యం కొరకు వచ్చే రోగులకు సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలను ఈ సందర్భంగా పరిశీలించారు. వైద్యం కొరకు వచ్చిన రోగులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి స్వయంగా పరీక్షించి చికిత్సలు నిర్వహించారు. పి.హెచ్.సి లో సుఖ ప్రసవాలు అధికంగా జరుపుతున్నందుకు సంతృప్తి వ్యక్తం చేసారు. ప్రసవం పొందిన బాలింతలతో మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గూర్చి, వ్యాధి నిరోధక టీకాల గూర్చి, పౌష్టికాహారం గూర్చి అవగాహన కలిపించారు. కాన్పు అనంతరం 48 గంట లు సిబ్బంది పర్యవేక్షణలో ఉండాలని, తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉన్నట్టు నిర్ధారించిన అనంతరం తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనం సహాయంతో వారి గ్రామానికి తరలించాలని సిబ్బందికి ఆదేశించారు. పి.హెచ్.సి కి వచ్చిన రోగులతో ముచ్చటించి గ్రామాలలో అధికంగా ప్రబలుతున్న రోగాల గూర్చి అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో క్షేత్ర స్థాయి సిబ్బంది ఇంటింటి సందర్శనలు గూర్చి, అందిస్తున్న వైద్య సేవల గూర్చి రోగులకు అడిగి తెలుసుకున్నారు. పి.హెచ్.సి లో ఉన్న ప్రసవ నిరీక్షణ కేంద్రాన్ని సందర్శించి గర్భిణి స్త్రీలతో ముచ్చటించారు. అన్ని వార్డులను మరియు ప్రసూతి గదిని క్షుణ్ణంగా పరిశీలించారు. ల్యాబ్ ద్వార నిర్వహిస్తున్న పరిక్షలు, మలేరియా కేసులను, అందించిన చికిత్సలను అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ ని తనిఖి చేసి అందుబాటులో ఉన్న మందులను వ్యాక్సీన్ లను పరిశీలించారు. పి.హెచ్.సి పరిశుభ్రంగా ఉండటంతో సిబ్బందిని ప్రశంసించారు. ఈ కార్యాక్రమంలో పి.హెచ్.సి డుంబ్రిగూడ సిబ్బంది పాల్గున్నారు.

## బదిలీపై వెళ్తున్న సి.ఐ వరప్రసాద్‌కు సన్మానం

**గూడెం కొత్తవీధి అక్టోబర్ 23, ప్రభాతవార్త**





బదిలీపై వెళ్తున్న గూడెం కొత్త వీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్‌ను గూడెం కొత్త వీధి పోలీస్ సిబ్బంది వీడ్కోలు పలుకుతూ సన్మానిం చారు. మరియు జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ కార్యక్రమం అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"సిఐ వరప్రసాద్ సంవత్సరం పాటు జీకే వీధి పరిధిలో విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందించిన సేవలు ప్రశంసనీయం" అని తెలిపారు. సన్మాన కార్యక్రమంలో గూడెం కొత్త వీధి జనసేన పార్టీ అధ్యక్షులు గడుతూరి పరమేశ్వరరావు, వంచుల పంచాయతీ జనసేన ఉపాధ్యక్షులు గుండ్ల రఘువంశి, కార్యదర్శి పాంగి శ్రీను, రింతాడ పంచాయతీ జనసేన ఉపాధ్యక్షులు అనిల్ కుమార్, తాడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో ర్యాలీలు.. నిరసనలకు అనుమతులు లేవు

**పాడేరు,అక్టోబర్23, ప్రభాతవార్త**



ఈ నెల24వ తేదీన మావోయిస్టు లు భారత్ బంద్ కి పిలుపు నిచ్చిన నేపథ్యంలో జిల్లాలో ఎవరైనా ర్యాలీలు గాని , నిరసన కార్యక్రమాలు గాని చేయాలనుకుంటే వందమంది మించకుండా చేసుకోవాలని ప్రజా భద్రతా దృష్ట్యా ఎక్కువ మందికి అనుమతించడం లేదని అలా కాకుండా ఎక్కువ మందితో నిరసన కార్యక్రమం గానీ, ర్యాలీ గానీ చేసినట్లయితే, ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన ప్రజా రవాణాకు ఆటంకం కలిగించిన కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పాడేరు డిఎస్పీ సహాబాజ్ అహ్మద్, పాడేరు సి ఐ దీనబంధు గురువారం విడుదల చేసిన ప్రకటనలో హెచ్చరించారు. కావునా ప్రజలు,వివిధ పార్టీల నాయకులు అందరూ పోలీసులకు సహకరించవలసిందిగా డిఎస్పీ సహాబాజ్ అహ్మద్,సి ఐ దీనబంధు సూచించారు.

## పెట్రోల్ బంక్ కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యం సరికాదు

**- ఏఐటీయూసీ జిల్లా కో.కన్వీనర్ అమర్**

**పాడేరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త**




అల్లూరి జిల్లాలో పెట్రోల్ బంకులలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై అధికారులు నిర్లక్షయం చేయటం సరి కాదని యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అమర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన జి.మాడుగుల పెట్రోల్ బంక్ కార్మికులను కలిసి సమస్యలపై చర్చించి మాట్లాదారు. ఐటిడిఏ మరియు జిసిసి బంకులలో ఏళ్ళ తరబడి పనిచేస్తున్న కార్మికులు యొక్క జీతాలు పెంచటం లేదని, కాంటాక్ట్ కార్మికులకు జీతాలు పెంపుదలతో కూడిన జీవో ను అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం కార్మికులకు అందజేయాలని అన్నారు. అత్యంత దారుణంగా ఐటీడీఏ బంకులలో పనిచేస్తున్న కార్మికులు 12 గంటల పాటు విధులు నిర్వహిస్తున్నారని, కార్మికుల శ్రమను పెద్ద ఎత్తున దోచుకుంటున్నారని అన్నారు. సరిపడా కార్మికులు లేకపోవటం తో అదనపు పనిదినాలుగా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు.కావున సరిపడ కార్మికులను బంక్ లలో నియమించాలని ఐటీడీఏ అధికారులను కోరినప్పటికీ పెడచౌను పెట్టడమే తప్ప కార్మికుల సమస్యలు వారి బాధలను అర్థం చేసుకునే పరిస్థితి లేదని మండిపడ్డారు. జిసిసి మరియు ఐటీడీఏ బంకులలో పనిచేస్తున్న కార్మికులకు నేటికీ ఉద్యోగ గుర్తింపు కార్డులు మంజూరు చేయలేదని, వారు సంవత్సరాల తరబడి బంకులలో పని చేస్తున్నప్పటికీ నేటికీ కూడా పీ.ఎఫ్.ఖాతాలు తెరిపించలేదని మరియు ఈ.ఎస్.ఐ కార్డులు మం జూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలతో కూడిన సెలవు దినాలు మంజూరు చేయకుండా వీరిని కట్టు బానిసలుగా వినియోగించుకుంటున్నారని విమర్శించారు. ఈ విధానాలపై జి.సి.సి. మరియు ఐటిడిఏ బంక్ నిర్వాహకులపై మండిపడ్డారు. తక్షణమే కాంట్రాక్ట్ కార్మికులకు ఇవ్వవల్సిన జీతాలు వీరికి కూడా అందించాలని అలానే వేతనాలతో కూడిన సెలవు దినాలు అమలు చేయాలని, తక్షణమే పి.ఎఫ్. మరియు ఈ.ఎస్.ఐ కార్డులు మంజూరు చేసి కార్మికులను ఆదుకోవాలని అన్నారు. అల్లూరి జిల్లా పెట్రోల్ బంక్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) అనుబంధం ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ కార్మికుల సమస్యల పరిష్కార దిశగా ఉద్యమాల నిర్వహించబోతున్నామని ఆయన తెలియజేశారు. ఈ సమావేశం లో యూనియన్ అధ్యక్షులు శివ శంకర్,ఉపాధ్యక్షులు మత్స్య రాజు,యూనియన్ నాయకులు నాగేశ్వరరావు,మాధవి పాల్గొన్నారు.

## పక్కా ప్రణాళికతోనే జడ్పీటిసి నూకరాజు హత్య..!

**- అదునుచూసి మూకుమ్మడి దాడిఏడుగురు..నిందితులు అరెస్టు రిమాండ్‌కు తరలింపు**

**కొయ్యూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త**




పక్కా ప్రణాళికతోనే కొయ్యూరు జెడ్పీటిసి వారా నూకరాజును నిందితులు మూకుమ్మడిగా చుట్టుముట్టి దాడి చేసి హత్య చేసినట్లు అనకాపల్లి డిఎస్పి ఎం. శ్రావణి పేర్కొన్నారు. ఈనెల 20వ తేదీన హత్యకు గురైన కొయ్యూరు జడ్పీటిసి వారా నూకరాజు హత్య ఉదంతంపై రోలుగుంట పోలీస్ స్టేషన్లో గురువారం అనకాపల్లి డిఎస్పి ఎం. శ్రావణి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కొయ్యూరు జడ్పీటిసి వారా నూకరాజుకు, నిందితులకు మధ్య రోలుగుంట మండలం చటర్జీపురంలోని సర్వే నెంబర్ 139లోగల 10 ఎకరాల భూమి విషయంలో వివాదం కొనసాగుతుందన్నారు. గతంలో ఈ భూ విషయమై వీరి మధ్య తగాదాలు జరిగాయని, ఇరువురు పై బైండోవర్ కేసులు నమోదు చెయ్యడం జరిగిందన్నారు. మరల ఈనెల 20వ తేదీన చటర్జీపురం వివాదాస్పద భూమిలో మృతుడు కొయ్యూరు జడ్పీటిసి వారా నూకరాజుకు, నిందితులకు మధ్య తగాదా జరిగిందన్నారు. ఈ తగాదాలో ఏడుగురు ప్రత్యర్థులు కర్రలు,కత్తులతో దాడిచేసి పక్కా ప్రణాళికతో హతమార్చారని తెలిపారు. నిందితులైన 5గురు మగవారు,ఇద్దరు మహిళల పై కేసు నమోదు చేసి వారిని కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు.

## కలెక్టరేట్ ముట్టడికి ఎటువంటి అనుమతి లేవు

**- జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ స్పష్టీకరణ**

**పాడేరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

ఈ నెల 24న జరప తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడికి ఎటువంటి అనుమతి లేవని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ స్పష్టం చేశారు. అల్లూరి జిల్లాలో శుక్రవారం తలపెట్టనున్న ఖికలెక్టరేట్ ముట్టడిఖి కార్యక్రమానికి పోలీస్ శాఖనుండి ఎటువంటి అనుమతి ఇవ్వలేదని ఎస్పీ స్పష్టం చేసారు. జిల్లా కలెక్టరేట్ పరిసరాలలో ప్రతిపాదించబడిన ఖిముట్టడిఖి కార్యక్రమాన్ని ఏ విధంగానూ అనుమతించబడదన్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ ఈ కార్యక్రమానికి పిలుపు ఇచ్చారని ఈ కార్యక్రమం చట్టబద్ధమైనది కాదన్నారు. ప్రభుత్వ కార్యాలయాల పనితీరు, ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ఉందన్నారు. కలెక్టరేట్ వంటి ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయం వద్ద శాంతి భద్రతలు కాపాడబడతాయని, ప్రజల సాధారణ కార్యకలాపాలు భంగం వాటి కుండా చూసుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు పోలీస్ శాఖ తీసుకుంటుందని ఎస్పీ స్పష్టం చేసారు.ఈ నిషేధాన్ని అమలు పరచడానికి కఠినమైన పోలీసు బలగాలు మోహరించబడతాయని ఎస్పీ హేచ్చరించారు. ప్రతిపాదిత హైడ్రో పవర్ ప్రాజెక్టు పరిస్థితులను వివరంగా అధ్యయనం చేయడానికి ఒక సాంకేతిక బృందం త్వరలో జిల్లాలో పర్యటించబోతుందనీ జిల్లా కలెక్టర్ తెలిపారన్నారు. చట్టవిరుద్ధమైన నిరసనలకు దిగకుండా, ఈ అధికారిక ప్రక్రియలో పాల్గొనమని ప్రతిపక్ష సంఘం సభ్యులను ఎస్పీ అభ్యర్థించారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోనివ్వడం ఏ మాత్రం అనుమతించబడదని, శాంతిభద్రతలను భంగం వాటిల్లితే లేదా ప్రజా స్థలాల్లో అశాంతి సృష్టించే ఎవరైనా వ్యక్తులు లేదా సంస్థలపై కఠిన చట్టపరమైన చర్యలు పోలీస్ శాఖ తీసుకుంటుందని ఎస్పీ అమిత్ బర్దర్ హెచ్చరించారు...



## పి వినీత రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

బలిజిపేట అక్టోబర్ 23 ప్రభాతవార్త

మండలంలో అరసాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పి.వినీత రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయులు ఈశ్వర్‌రావు పిడి బాలకృష్ణ తెలియజేశారు ఇటీవల అండర్ 17 విభాగంలో బలిజిపేట సీతానగరం భోగాపురంలో జరిగిన మండల స్థాయి డివిజన్ స్థాయి జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు. కొద్ది రోజులలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా ప్రతిభ చూపి పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటీకరణపై వైకాపా నిరశన



గరివిడి అక్టోబర్,23 ప్రభాతవార్త

ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటీకరణ ను నిరసిస్తూ గరివిడి మండల వైకాపా నాయకులు కోటి సంతకాలు సేకరణ చేపట్టారు. మండలంలోని గదబవలస,ఎం.దుగ్గివలస గ్రామాల్లో వైఎస్ఆర్‌సిపి నాయకులు కోటి సంతకాల పోస్టర్‌ని ఆవిష్కరించి ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటీకరణ వలన కలిగే నష్టాలు ప్రజలకు వివరించారు. వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ, జిల్లా వైకాపా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, వైకాపా పిఏసి సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ ఆదేశాలు మేరకు గరివిడి మండల వైకాపా అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో కోటి సంతకాల నిరశన కార్యక్రమం నిర్వహించారు. మీసాల విశ్వేశ్వర రావు, జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ గుడివాడ శ్రీరాములు నాయుడు, వైకాపా నాయకులు లెంక సూర్యనారా యణ, పొన్నాడ కుమార్,యలకల అప్పలనాయుడు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని పేద విద్యార్థులకు వైద్య విద్య అందకుండా చేస్తున్న కూటమి సర్కారు తీరు ని గర్హించారు.ప్రజలకు కూటమి ప్రభుత్వ వైఖరిని వివరించారు.



## రామతీర్థం హుండీ ఆదాయం రూ.28.66 లక్షలు

నెల్లిమర్ల, అక్టోబర్ 23, ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ రామస్వామి వారి దేవాలయంలో గురువారం హుండీ లెక్కింపు జరిగింది.సుమారు 150 రోజుల తర్వాత తెరిచిన హుండీల ద్వారా 28,66,257 రూపాయలు వచ్చినట్లు ఈఓ వై. శ్రీనివాసరావు తెలిపారు.ఈ ధర్మహుండీల లెక్కింపు కార్యక్రమము జిల్లా దేవాదాయ ధర్మ దాయ శాఖ సహాయ కమిషనర్ కె.శిరీష పర్యవేక్షణలో జరిగింది. విజయనగరం ఇన్స్పెక్టర్ జి. శ్యామ్ ప్రసాద్. కొట్టాం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి జి.శ్రీనివాస్, బొబ్బిలి వేణుగోపాలస్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహధికారి సి.హెచ్‌టి.వి.ఆర్.లక్ష్మణరావు, నెల్లిమర్ల పోలీస్ సిబ్బంది, రామతీర్థం గ్రామ సచివాలయం సిబ్బంది. శ్రీవారి సేవా సంఘం సభ్యులు రామతీర్థం గ్రామీణ బ్యాంకు సిబ్బంది. దేవాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సస్య సంరక్షణ విధానంపై అలజంగి గ్రామంలో శిక్షణ



బొబ్బిలి అక్టోబర్ 23 ప్రభాతవార్త

మండలంలో రాజ్యాంగ గ్రామంలో జిల్లా ఆత్మ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సస్య సంరక్షణ విధానాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. వరి అపరాల పంటపై ఆత్మ పిడి ఆర్ శ్రీనివాస్ రావు ఏరువాక కేంద్ర కోఆర్డినేటర్ కెల్ల లక్ష్మణరావు శాస్త్రవేత్త తేజేశ్వరరావు బొబ్బిలి ఏడి ఎం మధుసూదన్ రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంకు బొబ్బిలి వ్యవసాయ అధికారి మజ్జి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విస్తృతంగా సమావేశాలు హాజరయ్యారు వ్యవసాయ సహాయకురాలు పెంట లత వేణుగోపాలు పాల్గొన్నారు.

## కోటి సంతకాలతో కూటమి కళ్ళు తెరిపించాలి : మాజీ ఎంపీ బెల్లాన..



చీపురుపల్లి అక్టోబర్ 23 ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పైన జరుపుతున్న కోటి సంతకాల ఉద్యమంతో కూటమి ప్రభుత్వం కళ్లు తెరిపించాలని మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. గురువారం చీపురుపల్లి పట్టణంలోని పలు ప్రాంతాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా పర్యటన చేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి కుట్రలు, కుతంత్రాలు ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతున్నాయి అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇప్పిలి అనంతం, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, చీపురుపల్లి మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసాల వరాల నాయుడు,యూత్ అధ్యక్షులు బెల్లాన వంశీ,వైస్ ఎంపీపీ పతివాడ రాజారావు, ఎంపీటీసీ కోరుకొండ దాలయ్య,గిరిడి రామదాసు, ముళ్ళు పైడిరాజు, గవిడి సురేష్, వార్డ్ మెంబర్ ఇప్పిలి కృష్ణ, మహంతి లక్ష్మి, బలగ రమేష్ మహంతి లక్ష్మణ, రెడ్డి జగదీష్,ముజకీర్, తిరుమల వెంకీ,రాంకీ, పంచాయతీలో గల వైసీపీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## బడ్డీలను తొలగించండి.. బాలికలకు రక్షణ కల్పించండి..

### జిల్లా సామాజిక న్యాయ ఉద్యమ వేదిక కన్వీనర్ గంటానా..



చీపురుపల్లి అక్టోబర్ 23 ప్రభాతవార్త

చీపురుపల్లి అంబేద్కర్ బాలికల గురుకల పాఠశాల ప్రహరీ గోడను ఆనుకొని అక్రమంగా ఏర్పాటు చేసిన బడ్డీ కొట్టులను తొలగించి పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినిలకు రక్షణ కల్పించాలని జిల్లా సామాజిక న్యాయ ఉద్యమ వేదిక కన్వీనర్ గంటానా అప్పారావు డిమాండ్ చేశారు. గురువారం నాడు చీపురుపల్లి ప్రెస్ క్లబ్ వద్ద దళిత నాయకులతో పాటు ఆయన పాత్రికేయలతో మాట్లాడారు. తాజాగా తునిలో జరిగిన సంఘటనను ఆధారంగా చేసుకొని గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు అధికారులు రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. దళిత నాయకులు సంజీవి, సూర్యనారాయణ, వర్రీ రమేష్, భీంపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల పారిశ్రామిక పర్యటన..

చీపురుపల్లి అక్టోబర్ 23 ప్రభాతవార్త

చీపురుపల్లిలని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు గురువారం పారిశ్రామిక పర్యటన నిర్వహించారు. పర్యటనలో భాగంగా గరివిడిలోని అవంతి ఇంజనీరింగ్ కాలేజీలో ఒకేషనల్ ఎడ్యుకేషన్ పర్యటన నిర్వహించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయిని డి ఉమామహేశ్వరి, సెయింట్ అవంతి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జె.బాల బాషకరావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వృత్తి ఉపాధ్యాయుడు జె అలంకార్ పాల్గొన్నారు.

## మాపోరాటం సాగుతూనే ఉంటుంది : జిందాల్ నిర్వాసితులు



శృంగవరపుకోట,అక్టోబర్23, ప్రభాతవార్త

సమస్యలు పరిష్కారించేవరకు మాపోరాటం కొనసాగిస్తామని జిందాల్ నిర్వాసితులు స్పష్టం చేశారు. మండలంలోని బొడ్డవర లో ఎమ్మెల్సీ రఘురాజు నివాసం వద్ద నిర్వహిస్తున్న జిందాల్ నిర్వాసితుల నిరసనలు, నిరాహారదీక్షల కార్యక్రమం గురువారం తో 125వ రోజుకు చేరుకుంది.ఈసందర్భంగా పలు పురు నిర్వాసితులు మాట్లాడుతూ జిందాల్ యాజమాన్యం పరిశ్రమ పేరిట మాభూములను దోచుకున్నారని అప్పుడు ఇచ్చిన హామీలను పరిష్కారించాలని కోరితే జిందాల్ యాజమాన్యం పట్టించుకోలేదని కనీసం ప్రభుత్వం కూడా మాసమస్యలను గుర్తించి పరిష్కార మార్గం చూపలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మాభూములను అప్పగించేవరకు మాపోరాటం ఇంకా విశృతం చేస్తామని నిర్వాసితులు హెచ్చరించారు.

## గిరిజన విద్యార్థుల పట్ల బాధ్యతారహితంగా మాట్లాడిన మంత్రి



### మండిపడ్డ మాజీ ఉపముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి

కురుపాం,అక్టోబర్23 ప్రభాతవార్త

గిరిజన విద్యార్థుల జ్వరాలపై గిరిజన మంత్రిగా ఉంటూ గుమ్మిడి సంధ్యారాణి బాధ్యత రహితంగా మాట్లాడటం మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి మండి పడ్డారు. గురువారం పార్వతిపురం మన్యం జిల్లా జియ్యమ్మ వలస మండలం చిన మేరంగిలో తమ నివాసము వద్ద ఆమె మీడియా సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన్యం జిల్లాలో వందలాది మంది గిరిజన విద్యార్థులు జ్వరాలు బారిన పడి అందులో ఇద్దరు గిరిజన బాలికలు చనిపోతే తనకు ఏమి సంబంధం అని వ్యాఖ్యలు చేసిన సంధ్యారాణి పై తీవ్రంగా విరుచుకుపడ్డారు. గిరిజన విద్యార్థులు కు జ్వరాలు వస్తె గిరిజన శాఖ మంత్రికి ఏమి సంబంధం అని అనడం సిగ్గు చేటు అని ఆమె అన్నారు.వెంటనే గిరిజనులకు క్షేమాపణ చెప్పాలి అని ఆమె డిమాండ్ చేశారు. కురుపాం, కోమరాడ ఎంపీపీ లు శెట్టి పద్మావతి, శ్యామల జడ్పీటీసీ లు గొర్లి సుజాత, నియోజకవర్గ పరిధిలో సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాపై విద్యార్థినిలు అప్రమత్తంగా ఉండాలి

### బొబ్బిలి రూరల్ సీఐ కె నారాయణరావు



రామభద్రపురం, అక్టోబర్23 ప్రభాతవార్త

విద్యార్థులను వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న సీఐ నారాయణ రావు విద్యార్థినిలు సోషల్ మిడియాపై అప్రమత్తంగా ఉండాలని బొబ్బిలి రూరల్ సీఐ కే.నారాయణరావు తెలిపారు. పోలీసు అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా బుధవారం బూసాయవలస కస్తూరిబా పాఠశాలలో విద్యార్థినిలతో మాట్లాడారు. ముఖ్యంగా సోషల్ మీడియా వలన కలిగే నష్టాలను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే సైబర్ నేరాలు, డ్రగ్స్ వినియోగం, శక్తియాప్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల వారోత్సవాలపై పోలీసులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెలమల ప్రసాదరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పేదలకు దుప్పట్లు పంపిణీ

రామభద్రపురం, అక్టోబర్ 23 ప్రభాతవార్త

కేంద్రంలోని సాయిబాబా గుడి ఆవరణలో విశ్రాంతి డిప్యూటీ తాసిల్దార్ సప్పరామారావు సొంత డబ్బులతో 150 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు ప్రభుత్వం తనకు ఇచ్చిన పింఛన్ డబ్బుల్లో పేదలకు సహాయం చేయడంలో తనకు ఎంతో సంతృప్తినిస్తుంది అన్నారు ప్రతి ఏడాది పేదలకు దుప్పట్లో దుస్తులు పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ పంపిణీ చేస్తున్నాను అన్నారు పేదలకు వాళ్లు సేవా కార్యక్రమాలను సాటిస్ఫాక్షన్ రామారావు అన్నారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రామకృష్ణ, కేతిరెడ్డి రామారావు, రాము సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాలల ప్రైవేటీకరణను తిప్పికొట్టాలి : మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ పిలుపు



నెల్లిమర్ల, అక్టోబర్ 23, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తిప్పి కొట్టాలని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సీనియర్ నాయకుడు బడ్డుకొండ అప్పలనాయుడు పిలుపునిచ్చారు. మండలంలోని మొయిధ విజయరాంపురం గ్రామంలోని ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్ బాబు స్వగృహంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో బడ్డుకొండ మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 17 వైద్య కళాశాల మంజూరు చేశారని, ఆ ప్రభుత్వంలోనే సుమారు 5 కళాశాల భవనాల నిర్మాణం పూర్తయిందని అన్నారు. మిగిలిన కళాశాల నిర్మాణం వివిధ దశల్లో ఉందని అన్నారు. వైసిపి మండల కమిటీ అధ్యక్షుడు, జడ్పిటిసి గదల సన్యాసినాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బడ్డుకొండతో పాటు నియోజకవర్గ పరిశీలకుడు నెక్కల నాయుడు బాబు, ఎమ్మెల్సీ డాక్టర్ పివివి సూర్యనారాయణ రాజు (సురేష్ బాబు), ఎంపీపీ అంబల్ల సుధారాణి, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠం, నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, కొండవె లగాడ పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు కోట్ల పైడి నాయుడు, పలు గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దేవి విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభ



కొత్తవలస, అక్టోబర్ 23, ప్రభాతవార్త

కొత్తవలస మండలం తుమ్మకాపల్లి లో ఉన్న వాగ్దేవి విద్యాసంస్థల ఇద్దరు విద్యార్థులు ఎం. పవన్ మరియు ఎం. పవన్ మరియు ఎం. చేతన్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఉద్యోగాలను సాధించారు. కళాశాల కరస్పాండెంట్ కోటిన మహేశ్వరరావు మాట్లాడుతూ వాగ్దేవి చదువులోనే కాదు కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌లో కూడా ఎంతో ముందంజలో వున్నారు అని సెలెక్ట్ అయిన విద్యార్థుల ఉద్దేశిస్తూ వాళ్ల ప్రతిభను కొనియాడారు. అలాగే కళాశాల డైరెక్టర్ అయిన ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మా అకాడమీలో విద్యార్థులకు ఉత్తమ శిక్షణ ఇస్తున్నామని ఇలాంటి విజయాలు ఇంకెన్నో సాధించాల కోరారు. కళాశాల ప్రిన్సిపాల్స్ అయినా సతీష్, రాజ్ కుమార్ సురేష్, లక్ష్మణ్, ఇతర ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది సెలెక్ట్ అయిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## గిరిజనులకు మౌలిక సదుపాయాలు కల్పించడమే సీఎం చంద్రబాబు నాయుడు ధ్యేయం : మంత్రి సంధ్యారాణి



పాచిపెంట, అక్టోబర్ 23, ప్రభాతవార్త

రాష్ట్రంలో గిరిజన గ్రామాల కు మౌలిక సదుపాయాలు కల్పించడమే సీఎం చంద్రబాబు నాయుడుప్రధాన ధ్యేయమని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. మండలంలో సరాయివలస గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల విద్యా బోధన కొరకు నాలుగు కోట్ల 76 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మాణం చేపట్టేందుకు శంకుస్థాపన గురువారం చేశారు. విద్యార్థినిలతో కొంతసేపు ముచ్చటిస్తూ ఉపాధ్యాయులు బృందంతో మాట్లాడారు. తదుపరి అదే గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలో ఎవరూ చేయని విధంగా ఓటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత 18 నెలల్లో ఈ పంచాయతీకి 13 కోట్లు రూపాయలుతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. మండల టిడిపి అధ్యక్షులు యుగంధర్ ఏఎంసీ చైర్మన్ ముఖి మరియు సాలూరు పట్టణ టిడిపి అధ్యక్షులు చిట్టి మండల తెలుగు యువత అధ్యక్షులు సిహెచ్ కనక మాజీ జెడ్పిటిసి పీ ఈశ్వరరావు కేసలి మోసూరు పిఎసిఎస్ అధ్యక్షులు మజ్జావు సింహాచలము ఏఎంసీ డైరెక్టర్ నరసింగరావు, కంఠం దొర ఐటిడిఎ చీఫ్ ఇంజనీర్ ఈఈ మణికుమార్ పలువురు పాల్గొన్నారు.

## కల్తీ మద్యంపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం : మంత్రి



సాలూరు అక్టబర్ 23 ప్రభాతవార్త

గత వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అంతటా కల్తీ మద్యం ఏరులై పారిందని అలాగే కల్తీమద్యం పాపం జగన్ దేనని రాష్ట్ర మంత్రి సంధ్యారాణి విమర్శించారు. ఆమె చరవాణి వాట్సప్ ద్వారా విలేకరుల కు ప్రెస్ నోట్ గురువారం విడుదల చేసారు. అందులో వివరాలు ఆమె మాటల్లో జగన్ హయాంలో "జే బ్రాండ్" పేరుతో కల్తీ మద్యానికి ప్రభుత్వ ముద్ర వేసి విచ్చలవిడిగా విక్రయించారని ఆరోపించారు. అలాగే అప్పుడు 30 వేల మంది ప్రాణాలు కోల్పోగా 30 లక్షల మంది అమాయకులు అనారోగ్యానికి గురయ్యారని గుర్తు చేశారు. ఇప్పుడు కల్తీమద్యం అరికట్టేందుకు "సురక్షా యాప్"ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. మా ప్రభుత్వానికి ప్రజల ఆరోగ్యం ప్రాధాన్యమని కల్తీ మద్యానికి రాష్ట్రంలో చోటుండదని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు.

## పొంగిపొర్లుతున్న కారిగెడ్డ.. ఇరువైపులా నిలిచిపోయిన వాహనదారులు



పాచిపెంట, అక్టబర్ 23 ప్రభాతవార్త

కొద్ది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు వలన ప్రతి రోజు ఏదో సమయంలో ఉధృతంగా ప్రవహించడం వలన కారిగెడ్డ ఇరువైపులా వచ్చిన వాహనదారులు గంటల తరబడి నిరీక్షించుతున్నారు. పలుమార్లు సిపిఎం నాయకులు ఉన్నతాధికారులకు సమస్యను ప్రస్తావించినప్పటికీ కారిగడ్డపై వంతెన నిర్మాణం చేపట్టడం లేదని సిపిఎం నాయకులు కోరాడ ఈశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో కర్రీ వలస పంచాయతీ అమ్మ వలస గ్రామం సమీపంలో ఉన్న కారి గెడ్డ వలన వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులకు రైతులు ప్రయాణికులు గురవుతున్నారు.

## బాలలకు వరం (డిఈఐసి) జిల్లా సత్వర చికిత్సా కేంద్రం


### ఆర్.బిఎస్.కె పిఓ డాక్టర్ జగన్ మోహన్



పార్వతీపురం,అక్టోబర్23, ప్రభాతవార్త

బాలలకు ఆరోగ్యకరమైన భవిష్యత్ అందజేయడమే లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా ఆర్.బిఎస్.కె అధికారి డా.టి.జగన్ మోహనరావు డిఈఐసి వైద్యులు, సిబ్బందికి సూచించారు. జిల్లా కేంద్రంలో గల బాలల సత్వర చికిత్సా కేంద్రాన్ని(డిఈఐసి) గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి ప్రతీ రోజూ ఎంత మంది బాలలకు వైద్య సేవలు అందిస్తున్నారు. గుర్తించిన వైకల్యాలు, ఎదుగుదల లోపాలు చికిత్సా, థెరపీ, ఉపకరణాల ద్వారా ఏమేరకు మెరుగు పడుతున్నాయి. అలాగే బాలల్లో పుట్టుకతో వ్యాదులు గుర్తించిన వారెవరైనా చికిత్స పొందుతున్నారా వివరాలపై ఆరా తీసి నివేదికలు పరిశీలించారు. ఏప్రిల్ నుండి ఇప్పటివరకు 26 మందికి శస్త్ర చికిత్సల ద్వారా లోపాన్ని సరిచేయడం, 700 మందికి వివిధ థెరపీల ద్వారా 4డి సమస్యలు తీవ్రత చెందకుండా నివారించడం జరిగిందన్నారు. డిఈఐసి పిల్లల వైద్య నిపుణులు డా.ఎల్.భరత్ చంద్ర, డెంటల్ వైద్యులు కె.సౌజన్య, థెరపిస్టులు వై.లక్ష్మీనారాయణ, కృష్ణవేణి, స్వాతి సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుధ్యం పనులు చేపట్టక అవస్థలు పడుతున్న పెదమా నాపురం గ్రామం



దత్తిరాజేరు అక్టోబర్ 23 ప్రభాతవార్త

మండలంలోని పెదమా నాపురం గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో కాలువలులో చెత్త చెదారం పేరుకు పోయిందని గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతుమన్నారు ప్రధానంగా కిలుగు వీధిలో కాలువలు మురుగునీరుతో నిండిపోయిందని డ్రైనేజీ కాలువ అస్తవ్యస్తంగా ఉండడంతో నీరు సరిగ్గా వెళ్లకపోవడంతోకాలువులో ఉన్న మురుగు నీరు సిమెంట్ రోడ్డు మీదకు బురద చేరి నడవడానికి కూడా ఇబ్బందికరంగా ఉందని కాలువలో చెత్త పేరుకుపోవడంతో దోమలు విపరీతంగా పేరుకు పోయి అనారోగ్యాలు చేరు తయాని ప్రజలు భయోందాలన చెందుతున్నారు గ్రామ సర్పంచ్ మరణించిన తర్వాత గ్రామంలో పారిశుధ్యం చేపట్టలేదని గ్రామ ప్రజలు తెలిపారు గ్రామంలో అన్ని వీధుల్లో ఇదే సమస్య ఉందని అధికారులు వెంటనే స్పందించి కాలువలులో ఉన్న చెత్తను తీయించి డ్రైనేజీ కాలువు పనులు చేపట్టాలని గ్రామస్తుల తెలిపారు.




## వాహనాలు తనిఖీ చేసిన ఎస్సై నారాయణ రావు

కురుపాం, అక్టోబర్23 ప్రభాతవార్త.

వాహనాలు నడిపేటప్పుడు వాటికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు వాహనాలు దగ్గరే ఉంచాలని కురుపాం ఎస్ఐ నారాయణ రావు అన్నారు. గురువారం వాహనాలను విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. వాహనదారులతో మాట్లాడుతూ వాటికి సంబంధించిన పత్రాలతో పాటు హెల్మెట్ తప్పనిసరిగా తరించాలని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపరదని అన్నారు. ఆయనతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## సురక్ష "యాప్ తో కల్తీ మద్యానికి చెక్: మంత్రి కొండపల్లి శ్రీనివాస్



గజపతినగరం, అక్టోబర్ 23 (ప్రభాతవార్త)

ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన ఏపీ ఎక్సైజ్ సురక్ష అనే మొబైల్ యాప్ కల్తీ మద్యానికి చెక్ పెడుతుందని రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మాత్యులు కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం సాయంత్రం ఆయన ఆకస్మికంగా గజపతినగరంలోని దిగువీధిలో గల మోహన్ వైన్స్ షాపును సందర్శించి, అక్కడ మద్యం నిల్వలను తనిఖీ చేశారు. సురక్ష యాప్ ద్వారా మద్యం బాటిల్లపై గల హెూలోగ్రామ్‌ను స్కాన్ చేసి మద్యం బాటిల్ యొక్క పూర్తి వివరాలను, మద్యం నాణ్యతను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కల్తీ మద్యం పట్టుబడిన నేపథ్యంలో ఈ రకమైన చర్యలకు తమ ప్రభుత్వం ఉపక్రమించింద న్నారు. ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జనార్దన్ రావు, ఎస్సై నరేంద్ర కుమార్, మాజీ జడ్పిటిసి మక్కువ శ్రీధర్ ,వైకుంఠం ప్రదీప్ కుమార్ ,గేదెల ఈశ్వరరావు కూడా ఉన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years



## సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన విజయ్ చంద్ర

పార్వతీపురం, అక్టోబర్23, ప్రభాతవార్త:

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడమే తన ఎజెండా అని స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు వినతల రూపంలో అందించిన సమస్యలను పరిశీలించి వాటిలో తక్షణమే పరిష్కరించాల్సినవి అక్కడికక్కడే పరిష్కార మార్గాన్ని చూపారు. మరి కొన్ని సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పూర్తి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ఈ ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని, దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## డోలీమోతలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే తక్షణ కర్తవ్యం : జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి



పార్వతీపురం, అక్టోబర్ 23, ప్రభాతవార్త

జిల్లాలో డోలీ మోతలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే తక్షణ కర్తవ్యమని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకరరెడ్డి అన్నారు. మండల పరిధి లోని డోలీ గ్రామాలను గుర్తించి, అవసరమైన మేర రోడ్లకు సర్వే చేసి మంజూరు అనుమతులు పొందాలని అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, ఇంజినీరింగ్ అధికారులతో పలు శాఖలకు చెందిన అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఎంపీడీవోలను ఉద్దేశించి జిల్లాల్లో గ్రామాలన్నీ రానున్న నెల రోజుల్లోగా పూర్తి డోలీ మోతలు లేని గ్రామాలు కావాలని స్పష్టం చేశారు. ఇతర జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, డీఈఈలు, ఏఈఈలు తదితరులు పాల్గొన్నారు.



## అభాగ్యుడికి సేకరించిన విరాళం 60 వేలు చెక్కు : మంత్రి

సాలూరు అక్టోబర్ 23 ప్రభాతవార్త

సాలూరు పట్టణంలో నివాసముంటున్న చీపురుపల్లి గణేష్ పెద్ద కుమారుడు సత్య గంగాధర్‌కు అనుకోకుండా రెండు కాళ్లు చేతులు చచ్చుబడి పోయాయి.దీంతో నెలకు రెండుసార్లు వైజాగ్ హాస్పిటల్‌కి తీసుకు వెళ్ళ వలసి ఉంటుంది. అందువలన అతని వైద్య అవసరాల నిమిత్తం సామాజిక కార్యకర్త డాక్టర్ కోడూరు సాయి శ్రీనివాసరావు తన చరవాణి గ్రూపుల ద్వారా కొంత విరాళం సేకరించారు.అందులో భాగంగా గురువారం మంత్రి సంధ్యారాణి చేతుల మీదుగా 60 వేలు చెక్కును గంగాధర్ కుటుంబ సభ్యులకు అందిజేసారు.

## ఉపాధ్యాయిని పార్వతికి ఘన నివాళులు



గరివిడి అక్టోబర్,23 ప్రభాతవార్త

మండలంలోని కోడూరు పాఠశాలలో ఉపాధ్యాయినిగా పనిచేస్తూ మృత్యువాత పడిన పార్వతి 54వ జయంతి సందర్భంగా గురువారం గరివిడి లో ఆమెకు పలువురు జయంతి నివాళులు అర్పించారు. గరివిడి మండల జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు, సహాయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాసరావు, కొండపాలెం సర్పంచ్ ప్రతినిధి పి.కుమార్,ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్ తదితరులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కంది రామారావు, బడిగంటి సీతారాం తదితరులు పాల్గొన్నారు.



## కోటి సంతకాల సేకరణ పోస్టర్లు విడుదల...

పాచిపెంట, అక్టోబర్,23 ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు, వైద్య కళాశాలలో ప్రైవేటీకరణ నిరసిస్తూ పాచిపెంట స్థానిక పార్వతీ పరమేశ్వర కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించిన పార్టీ సమావేశంలో కోటి సంతకాల సేకరణ పోస్టర్లను మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర స్థానిక వైయస్సార్సీపి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. మండల పార్టీ అధ్యక్షులు గొట్టాపు ముత్యాల నాయుడు, ఎంపీపీ బి. ప్రమీల, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొర్రజన్ని సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కడు కూడా పట్టించుకోవడం లేదు : చిన్న శ్రీను




విజయనగరం, అక్టోబర్ 23 ( ప్రభాతవార్త ప్రతినిధి ) :

జిల్లాలో ప్రస్తుతం నెలకొన్న సమస్య లపై కూటమికి చెందిన ఒక్క ప్రజా ప్రతినిధి కూడా స్పందించడం లేదని జిల్లా పరిషత్ చైర్మన్, వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఆరోపించారు. కూటమి నేతలు, ప్రజా ప్రతినిధుల మాటలు కోటలు దాటుతున్నాయే గానీ క్షేత్ర స్థాయిలో కనీసం గుమ్మం కూడా దాటడం లేదని విమర్శించారు. గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి నేతలు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం పై తీవ్ర మైన ఆరోపణలు చేశారు. ఆరోగ్యశ్రీ ని ఏకంగా పడుకోబెట్టేశారని విమర్శించారు. నిజం చెప్పాలంటే వైద్యాన్ని " హరీ" మనిపించారని చిన్న శ్రీను ఆక్షేపించారు. ప్రభుత్వ లేదా కార్పొరేట్ ఆస్పత్రుల్లో పేద వాడికి కనీస వైద్యం కూడా అందడం లేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే మాజీ సీఎం వైఎస్ జగన్ నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వెనక్కి తగ్గేదాకా తాము పోరాడుతామని, కలిసి వచ్చే రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు,మేధావులతో కలిసి ఉద్యమిస్తామని పేర్కొన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రస్తుతం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న కోటి సంతకాల సేకరణతోపాటు ఈనెల 28న విజయనగరం జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పరిధిలో అవగాహనా ర్యాలీలు నిర్వహించనున్నట్టు వివరించారు. నవంబర్ 24 నాటికి సంతకాల సేకరణ పూర్తవుతుందని, ఆ సంతకాల ప్రతులను మాజీ సీఎం జగన్ పార్టీ నాయకులతో కలిసి వెళ్ళి రాష్ట్ర గవర్నర్‌కి అందజేస్తారని తెలియజేశారు.


**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

నారి శక్తి బ్రాంచ్ - సీతమ్మధార

# 55-8-30/1(A-1), గగన్ విహార్, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర, మెయిన్ రోడ్డు, సీతమ్మధార, విశాఖపట్నం-530013. ఇ-మెయిల్ : ubin0819191@unionbankofindia.bank

**డిమాండ్ నోటీసు** సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

టు :

ఋణగ్రహీతలు : 1) M/s ఆర్కా ఆగ్రో అండ్ ఫుడ్ ఇండస్ట్రీ, సర్వే నెం.15-10-81, 15-10-82, 15-10-83, 15-11A, 15-11C, 15-77A, 15-778, బొడ్డవలస గ్రామం మరియు మరియు పంచాయితీ, డెంకాద మండలం, విజయనగరం జిల్లా-535006. మరొక చిరునామా : రెండవ అంతస్తు, డి నెం.9-137/2/33, ఎస్ఎస్ ఎన్‌క్లేవ్, GCC లేఅవుట్, కొమ్మాది, 100 ఫీట్, SBI ప్రక్కన, కొమ్మాది, మధురవాడ, విశాఖపట్నం-530048. మరొక చిరునామా : నెం.4-11-16, MVP కాలనీ, విశాఖపట్నం-530022. 2) శ్రీమతి అంబటి హిమబిందు, భర్త : ఇంద్రసేన, ఇంటి నెం.46-13-9/1, దేవాంగుల వీధి, విశాఖపట్నం-530016. మరొక చిరునామా : D.No.3-135/2, శ్రీ కృష్ణ రెసిడెన్సీ, F-204, వెస్ట్ బ్లాక్, సిరిగుడి నగర్, ఎండాడ, విశాఖపట్నం-530045.

డియర్ సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13 (3)తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద నోటీసు జారీచేయబడినది.

పైన తెలిపిన చిరునామాదారు నెం. 1 & 2 అయిన మీరు మా నారి శక్తి బ్రాంచ్ - సీతమ్మధార లో దిగువ తెలిపిన ఋణసౌకర్యాలను పొందినారు మరియు చెల్లించవలసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఆదాయ గుర్తింపు మరియు ప్రుడెన్షియల్ అకౌంటింగ్ నిబంధనలకు సంబంధించి ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం మీ ఋణఖాతాను తేది.08.07.2025 న నిరర్థక ఆస్తి (NPA) ఖాతాగా వర్గీకరించబడినది. నెం.1 & 2 నుండి క్రింద చూపిన విధముగా ఖాతా/లు నందు తేది 31.07.2025 నాటికి రూ.1,38,25,520/- (అక్షరాల ఒక కోటి ముప్పై ఎనిమిది లక్షల ఇరవై ఐదు వేల ఐదు వందల ఇరవై రూపాయలు మాత్రమే) మా బ్యాంక్‌కు బకాయి పడి ఉన్నది. వివరములు దిగువన తెలుపబడినవి:

| ఋణ స్వభావం | లిమిట్ (రూపాయలలో) | మొత్తం బకాయి (వసూలు కాని వడ్డీతో సహా) (బకాయి రూ.) |
|---|---|---|
| క్యాష్ క్రెడిట్ (212115090000026) | రూ. 70,00,000.00 | రూ. 72,43,638.00 |
| టెర్మ్ లోన్ (212116050000001) | రూ. 77,00,000.00 | రూ. 55,81,882.00 |
| సబ్సిడి లోన్ (212116420000001) | రూ. 10,00,000.00 | రూ. 10,00,000.00 |
| మొత్తం | రూ. 1,57,00,000.00 | రూ. 1,38,25,520.00 |

బకాయి పడిన సొమ్ములు లేదా బ్యాంకుకు చెల్లించాల్సిన సొమ్మును తిరిగి చెల్లించేందుకు M/s. ఆర్కా ఆగ్రో అండ్ ఫుడ్ ఇండస్ట్రీ, ప్రొప్రయిటర్ శ్రీమతి అంబటి హిమబిందు ఈ క్రింది షెడ్యూల్‌లో పేర్కొన్న విధంగా తేది 03.11.2023 పత్రాలను అమలు చేశారు దీని ద్వారా భద్రతా ఆసక్తిని కల్పించారు. వివరములు దిగువన తెలుపబడినవి.

**హైపొథికేట్ చేయబడిన చరాస్తి వివరములు దిగువున తెలుపబడినవి**

1) 1. S S BELT VONVENOR, 2. VOC 30KG AUTOMATICE EX MACHINE, 3. VOC 10 KG AUTOMATIC OIL EX MACHINE, 4. CHAKI SET, 5. GEAR BOX, 6. MOTOR & VFD, 7. WOODEN STONE CHAKI, 8. DAL CHAKI, 9. 3 WAY DIN PLUG, 10. SEM AUTO BIG SSBODU ROTATING MACHINE, 11. LENOVA THICK PAD, 12. CPD. SYS. DTP.LEN, 13. PRINTER, 14. UPS 1100VA, 15. EPSON PROJECTOR, 16. 1 LTR & 5 LTR RECTANGLE PRINTED TIN, 17. VJ 1280 STD WORLD, 18. RP 55, 60, 19. PHOTO ELECTRIC SENSOR, 20. FILTER MACHINE WITH TANK, 21. COCONUT CUTTER, 22. CACKE BREAKER.

2) OILS, PACKING MATERIAL, OIL SEEDS, OTHER RELATED STOCK & PRESENT/FUTURE BOOK DEBTS

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) పరిధిలో మీరు చెల్లించవలసిన రూ.1,38,25,520/- (అక్షరాల ఒక కోటి ముప్పై ఎనిమిది లక్షల ఇరవై ఐదు వేల ఐదు వందల ఇరవై రూపాయలు మాత్రమే) తో పాటు మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్దేశించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు వడ్డీని కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

సదరు చట్టం నందలి సెక్షన్ 13(13) ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

తేది : 09.10.2025, స్థలం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

శ్రీకాకుళం వార్త



## మత్స్యకారులను క్షేమంగా తీసుకు వస్తాం

### కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు -ఇప్పటికే విదేశాంగ శాఖ మంత్రితో మాట్లాడిన రామ్మోహన్ నాయుడు -బంగ్లాదేశ్ ఎంబసీతో నిరంతర సంప్రదింపులు, నిశిత పరిశీలన



శ్రీకాకుళం, అక్టోబర్ 23 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లాకు చెందిన ఎనిమిది మంది మత్స్యకారులు పొరపాటున బంగ్లాదేశ్ సముద్ర జలాల్లోకి ప్రవేశించిన నేపథ్యంలో అక్కడి నేవీ అధికారుల చేతిలో బందీలైన ఘటన ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. డిల్లీలో ఉన్న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే బాధితులను తిరిగి సొంత ప్రాంతాలకు తీసుకువచ్చే చర్యలను వేగవంతం చేశారు. ఇప్పటికే ఈ సమస్యపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌తో చర్చించి పరిస్థితిని వివరించారు. బుధవారం రాత్రి ఇదే విషయంపై విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌తో ప్రత్యేకంగా చర్చించారు. ఈ సమీక్షలో ప్రభుత్వం తరుపున అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా జై శంకర్ తెలియజేశారు. అలానే బంగ్లాదేశ్‌లో ఉన్న ఇండియా మిషన్, మరియు కోస్ట్‌గార్డ్‌లతో నిరంతరం ఇదే విషయంపై ఆ సంప్రదింపులు చేస్తున్నట్టు రామ్మోహన్ నాయుడుకు పరిస్థితిని తెలియజేశారు.కాగా విజయనగరం జిల్లా భోగాపురం ప్రాంతానికి చెందిన ఎనిమిది మంది మత్స్యకారులు ఈ నెల 13న విశాఖలోని రెల్లివీధికి చెందిన సత్యనారాయణకు చెందిన బోటును తీసుకొని చేపల వేటకు వెళ్ళారు. బుధవారం తెల్లవారుజామున వేట కొనసాగిస్తుండగా పొరపాటున బంగ్లాదేశ్ సాగర జలాల్లోకి వెళ్లినట్టు గుర్తించారు. దీంతో అక్కడి నౌకాదళ అధికారులు మత్స్యకారులను అదుపులోకి తీసుకున్నట్లు ప్రాథమిక సమాచారం. ఈ సంఘటనపై ఇప్పటికే దుబాయ్ పర్యటనలో సీఎం చంద్రబాబు నాయుడు సైతం సత్వరమే స్పందించారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా నిరంతరం అధికారులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించడమే కాకుండా వారిని జాగ్రత్తగా రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## వరి పంటలో మేలైన ఫార్మర్స్ పద్ధతులు గురించి అవగాహన



కంచిలి, అక్టోబర్ 23 ప్రభాతవార్త

కంచిలి మండలం బూరగాం మరియు బోగాబెణి గ్రామాలలో జిల్లా వనరులు కేంద్రం శ్రీకాకుళం ఆధ్వర్యంలో పీఎం రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం మరియు ఆత్మ పథకంల క్రింద ఖరీఫ్ 2025 సీజన్‌లో వరి పంటలో మేలైన ఫార్మర్స్ పద్ధతులు అనగా వరి రకాల ఎంపిక, సేంద్రియ ఎరువులు వాడకం లాభాలు, ఎరువుల వినియాగం, కలుపు యాజమాన్యం, నీటి యాజమాన్యం, సస్య రక్షణ, దోమపోటు నివారణ చర్యలు, మరియు రబిలో పెసర, మినుములు, నువ్వులు పంటలపై యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లావనరులు కేంద్రం ఏడీఏ సి.హెచ్.వెంకటరావు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్, ఏఓ కె.సురేష్, వీఏఏ పవన్ మరియు జీవిత, సర్పంచ్‌లు, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి ఎస్‌జిఎఫ్ చేయూత

కవిటి, అక్టోబర్ 23 (ప్రభాతవార్త)



కవిటి మండలం శిలగాం పంచాయతీ పొందూరుపుట్టుగ గ్రామానికి చెందిన దూగాన రామ్మూర్తి, దూగాన ప్రణయ్ తండ్రి కొడుకులు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారు. వీరి చికిత్స ఖర్చు సుమారు రూ.10 లక్షల వరకు ఉంటుందని వైద్యులు తెలిపారు.నిరుపేద కుటుంబం కావడంతో గ్రామ యువత ఈ విషయాన్ని ఎస్‌జిఎఫ్ స్వచ్ఛంద సంస్థ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎస్‌జిఎఫ్ సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, తక్షణ సహాయంగా రూ.15,000లను అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి దాతలు సహృదయంతో ముందుకు వచ్చి చేయూత అందిస్తున్నందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఆధార్ క్యాంప్‌లలో ఆధార్ అప్‌డేట్ సర్వీసులు వినియోగించుకోవాలి

సంతకవిటి, అక్టోబర్ 23 ప్రభాతవార్త

విద్యార్థులు మరియు పిల్లల ఆధార్ అప్డేట్ నిమిత్తం సంతకవిటి మండలంలో ఈ నెల 23 నుంచి 30వ తేదీ వరకు మామిడిపల్లి, సిరిపురం, సంతకవిటి మరియు మంతిన సచివాలయాల నందు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. కావున ఈ అవకాశం వినియోగించుకోవాలని, ఈ ఆధార్ క్యాంప్‌లలో బయోమెట్రిక్ అప్‌డేట్ సర్వీసులు ఉచితంగా చేయబడుతుందని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం నందు గల వేతన దారులందరూ ఈ నెల 25వ తేదీలోగా తమ జాబుకార్డులకు సంబంధించి వారి ఫీల్డ్ అసిస్టెంట్ వద్ద గాని మేట్ వద్ద గాని తీయల వద్ద గాని ఈకేవిసి చేయించుకోవలెను. ఈకేవైసీ చేయించుకోలేని వాళ్లకు డిసెంబరు 25 నుండి ఉపాధిహామీ పనిలోకి తీసుకోబడరు. కావున ఈ విషయాన్ని గమనించాలని ఎండిఓ సూచించారు.

## పవన్‌కళ్యాణ్ దృష్టికి పాలకొండ నియోజకవర్గ సమస్యలు



వీరఘట్టం, అక్టోబర్ 23 ప్రభాతవార్త

జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి పాలకొండ నియోజకవర్గం సమస్యలను ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ తీసుకువెళ్లారు. గురువారం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పవన్ కళ్యాణ్‌ను జయకృష్ణ స్వయంగా కలిసి సమస్యలను లేఖలో పొందుపరిచి ఆయనకు అందజేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలని వీటిని పరిష్కరించాలని కోరుతూ విన్నవించారు. తాను కూడా ప్రజల మధ్యే అనునిత్యం ఉంటూ, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వాటిని తమ దృష్టికి తీసుకు వచ్చానని జయకృష్ణ పవన్ కళ్యాణ్‌కు విన్నవించారు. ఇందుకు పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించి దశలవారీగా సమస్యలను పరిష్కరిస్తానని ఆయన అభయమిచ్చారన్నారు. భవిష్యత్తులో పార్టీని మరింత అభివృద్ధి పరచాలని, ప్రజలకు చేరువగా ఉండాలని, ఎల్లప్పుడూ ప్రజల మధ్యే ఉండాలని, వారికి అవసరమైన పనులన్నీ చేసి పెట్టాలని పవన్ కళ్యాణ్ జయకృష్ణకు సూచించారు.

## కట్యాచార్యులపేట మాజీ సర్పంచ్ మృతి



ఆమదాలవలస, అక్టోబర్ 23 (ప్రభాతవార్త)

మండలంలోని కట్యాచార్యులపేట సీనియర్ మాజీ సర్పంచ్ ఎన్ని సింహాచలం(89) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. సింహాచలం కుమారుడు ఎన్ని రామచంద్రరావు ప్రస్తుత సర్పంచ్‌గా వ్యవహరిస్తున్నారు. మాజీ సర్పంచ్ సింహాచలం మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. సింహాచలం మృతిపై మాజీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం, వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్, ప్రస్తుత సర్పంచ్ రామచంద్రరావుకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## విస్తరిస్తున్న మారుతీనగర్ సత్యసాయి మందిర సేవలు




నరసన్నపేట, అక్టోబర్ 23 ప్రభాతవార్త:

భగవాన్ శ్రీసత్య సాయి బాబా వారి శత వర్ష జన్మదినోత్సవాలలో భాగంగా, స్వామి వారి జన్మదినం రోజున పాతపట్నానికి సమీపంలోని గిరిజన గ్రామం ఆంపురంలో అక్కడి సత్యసాయి భజన మండలి వారిచే స్వామివారి ప్రసాదంగా ఇంటికి ఒక చీర, పసుపు, కుంకుమ, గాజులు, 100 చీరలు, 10 దుప్పట్లు పంపిణీ చేసే సేవా కార్యక్రమాన్ని సత్యసాయి సేవా సమితి మారుతినగర్ స్వామి కుటుంబ సభ్యులతో పాటు, స్కిల్ డెవలప్మెంట్ విద్యార్థులకు స్వామివారు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. స్వామి అనుగ్రహ ఆశీస్సులతో పాటు ఇటువంటి అద్భుతమైన సేవ చేసే అవకాశాన్ని ఇచ్చిన స్వామి వారికి నరసన్నపేట మారుతి నగర్ సత్యసాయి సేవా సమితి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆంపురం సాయి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక సాయిరాంలు తెలుపారు. పాతపట్నం జోనల్ కన్వీనర్, మారుతీ నగర్ సమితి కన్వీనర్, శ్రీనివాసరావు, ఎం.అమ్మాయమ్మ పాల్గొన్నారు.


## స్కూల్ గేమ్స్ పోటీలకు కొల్లిపాడు విద్యార్థినిలు ఎంపిక

సంతబొమ్మాళి, అక్టోబర్ 23 ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకుమండలం లోని కొల్లిపాడు హైస్కూల్ విద్యార్థినిలు ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెట్ట రామారావు తెలిపారు. ఈ విద్యార్థి నిలు శ్రీకాకుళం జిల్లా పెద్దపాడులో జరిగిన జిల్లాస్థాయి సెలక్షన్లలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఈ పోటీలకు ఎంపికయ్యార న్నారు. ఎంపికైన విద్యార్థినిల జాబితా అండర్ 19లో ఎన్.హారికరెడ్డి, అండర్ 17లో డి.ఖ్యాతిరెడ్డి, డి.త్రివేణి, బి.పవిత్ర, ఎన్.ర్యూన్సీ ఎంపికయ్యారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గ్రామానికి మంచి గుర్తింపు తేవాలని ప్రధానోపాధ్యాయులు మెట్ట రామారావు కోరారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, ఉత్సాహానికి, తెలివి తేటలకు, జ్ఞాపకశక్తికి ఎంతో ఉపయోగపడ తాయని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు పిలక ధనుంజయ కుమార్, పి.డిలు కె.శ్రీనివాసరావు, డి.శంకర్, కె.వెంకట్రావు, గ్రామపెద్దలు, ఎస్ఎంసి సభ్యులు, యువత, పూర్వ విద్యార్థులు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## జనసేన పార్టీ అభివృద్ధికి కృషి చేయండి



ఆమదాలవలస, అక్టోబర్ 23 (ప్రభాతవార్త)

జనసేన పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఏపీ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ డైరెక్టర్ గేదెల చైతన్య అన్నారు. గురువారం మంగళగిరి అరణ్య భవన్‌లో బాధ్యతలు చేపట్టిన గేదల చైతన్యను ఆమదాలవలస జనసేన మండల నాయకులు వీరగొట్టపు బాలమురళి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గేదెల చైతన్య మాట్లాడుతూ మండలంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. బాలమురళి మండలంలో ఉన్న సమస్యలను చైతన్య దృష్టికి తెచ్చారు. సమస్యలను ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుని వెళ్తానని అన్నాను. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస జనసేన పార్టీ నాయకులు కలిసిన వారిలో ఉన్నారు.

## జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలి :వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:

నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో వాతావరణ శాఖ అంచనా ప్రకారం జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున జిల్లా అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రికింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. జిల్లాలో విస్తరంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా లెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్‌తో ఫోన్‌లో మాట్లాడి జిల్లాలో వర్షాభావ పరిస్థితులపై ఆరా తీశారు. వర్షాభావ పరిస్థితులు ఎప్పటి కప్పుడు అంచనా వేయాలని ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మత్స్యకారులు చేపలవేటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతాంగం అంతా అప్రమత్తంగా ఉండి పంటలను వీలున్నంత సురక్షిత ప్రాంతాలలో భద్రపరుచుకోవాలని కోరారు. భారీ వర్షాలతో ఎక్కడెక్కడ వాగులు పొంగుతాయో అక్కడి ప్రజలను ముందస్తు చర్యలు చేపట్టాలని అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ముఖ్యంగా వాతావరణ స్థితిగతులు అననుకూలంగా ఉండడంతో రైతాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తమై వ్యవసాయ నిపుణులు చెప్పే సూచనలు పాటిస్తూ ధాన్యం నిల్వలను సురక్షిత ప్రాంతాలకు చేరవేస్తూ, అల్పపీడనం తగ్గు ముఖం పట్టేంత వరకూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గ్రీవెన్స్‌కు వచ్చిన అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. వారి నుండి నేరుగా సమస్యలను తెలుసుకొని, వ్యక్తిగతంగా అర్జీలు స్వీకరించారు. అర్జీదారుల నుంచి వచ్చిన ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు వెంటనే పంపిస్తూ పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నానని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

## రూ.7.91 కోట్లతో వెయ్యి ఎకరాల్లో పసుపు సాగు

### ఐటీడీఏ ప్రాజెక్ట్ ఉద్యానవనాల అధికారి వెల్లడి



సీతంపేట, అక్టోబర్ 23 ప్రభాతవార్త

సీతంపేట ఐటిడిఏ పరిధిలో ఉన్న గిరిజన రైతులకు రూ.7.91 కోట్లతో వెయ్యి ఎకరాల్లో పసుపు సాగు చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్ట్ ఉద్యానవనాల అధికారి వెంకట గణేష్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో ఈ పసుపు మేలు రకానికి చెందిన రోము, సేలం, ప్రగతి రకాలను రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఒక్కొక్క రైతుకు ఎకరా విస్తీర్ణంలో సాగు చేయడానికి వీలుగా 5 వేల రూపాయలు విలువ గల ఆర్గానిక్ మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. వీటితోపాటు బ్యాటరీ స్ప్రేయర్లు రెండు టార్పన్లు 30 ప్లాస్టిక్ కెట్లు 200 బ్రాయిలర్ మిషన్లు 100 పాలిష్ యంత్రాలు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు 20మండలాలకు చెందిన గిరిజన రైతుల నుండి దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని 90 శాతం సబ్సిడీపై పసుపు రైతులకు యూనిట్లు అందజేయడం జరుగుతుందన్నారు.

## కొత్తమ్మతల్లిని దర్శించుకున్న విజిలెన్స్ ఎస్పీ ప్రసాదరావు



కోటబొమ్మాళి, అక్టోబర్ 23 ప్రభాతవార్త :

స్థానిక శ్రీకొత్తమ్మతల్లిని జిల్లా విజిలెన్స్ ఎస్పీ బి.ప్రసాద రావు, సిఐ సతీష్‌లు గురువారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ సాంప్రదాయం ప్రకారం కొత్తమ్మతల్లి ఈవో రాధాక్రిష్ణ, ఆలయ చైర్మన్ కోరాడ గోవిందరావు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ప్రసాదం అందజేశారు. అలాగే అలయ ప్రాంగణంలో సుమారు 2వేలు మందికి ఆలయ అధికారులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

ఇచ్ఛాపురం, అక్టోబర్ 23 ప్రభాతవార్త



స్థానిక రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఈస్ట్‌కోస్ట్ రైల్వే ఖుర్దా డివిజన్ అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్(కోచింగ్) అనిల్‌కుమార్ గైన్ ఆదేశించారు. ఆయన స్టేషన్‌లో జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించారు. తనిఖీలు చేసి అధికారులకు, సిబ్బంది కాంట్రాక్టర్‌కు సూచనలు చేశారు. పర్యటనలో కమర్షియల్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ (బరంపురం) అజయ్‌కుమార్, సిగ్నల్ టెలికమ్యూనికేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ మరియు, సీబుకింగ్ సూపర్ వైజర్ రమణ పాల్గొన్నారు.

## సింధూర జలసిరి ప్రాజెక్టు సరైన రీతిలో ఉపయోగించుకోవాలి



శ్రీకాకుళం, అక్టోబర్ 23 ప్రభాతవార్త

పలాస మునిసిపాలిటీకి ఎంతో శ్రమించి సాధించిన సింధూర జలసిరి ప్రాజెక్టు సరైన రీతిలో ఉపయోగించుకోవాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. గురువారం పలాస ఎమ్మెల్యే కార్యాలయం నందు పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గల అధికారులు మరియు నాయకులతో జరిగిన 'సింధూర జలసిరి'పై సమీక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ మన ప్రాంతంలో కిడ్నీ సంబంధిత వ్యాధులకు మనం త్రాగు నీరు కూడా ఒక కారణమని అందుకే స్వచ్ఛమైన నీళ్లు అందించే బాధ్యత తీసుకున్నామని ప్రజలు దీన్ని వినియోగించేలా నాయకులు, అధికారులు అవగాహన కల్పించాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు, కాలువలు నిర్మాణానికి ప్రాముఖ్యత ఇవ్వాలని అందుకు కావలసిన నిధులు తేవడానికి నా వంతు కృషి చేస్తానని మాట ఇస్తున్నానని చెప్పారు. రానున్న స్థానిక ఎన్నికల్లో మనం పనులు చేసి ప్రజలకు ఓటు అడగడానికి వెళదామని చెప్పారు. అందుకు ఆయా వార్డు ముఖ్య నాయకులు, ఇన్‌చార్జ్‌లు సంబంధిత అధికారులకు సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, పలాస మున్సిపాలిటీ ముఖ్య నాయకులు ఈ పరిధిలోని వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జ్‌లు, మున్సిపల్ కమిషనర్, సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

కవిటి, అక్టోబర్ 23 (ప్రభాతవార్త)



మండలం గొల్లకరాపాడు ప్రాథమిక ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పి.శ్రీనివాస్, రాంజీ, ఎస్.నరేష్ పూలమాలలు వేసి, శాలువాలతో సన్మానించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ ధనుంజయ మజ్జి ఉపాధ్యాయుల సేవలను ప్రశంసిస్తూ, బదిలీ అనంతరం కూడా విద్యారంగ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం బొమ్మాళి తేజేశ్వరరావు, గ్రామ పెద్దలు ఎన్‌ఎం.సోమేశ్వరరావు, ఎం.ధర్మారావు, తోటి ఉపాధ్యాయులు బొత్స కోటేశ్వరరావు, మామిడి చిన్నమ్ముడు, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పెండింగ్ చలానాలపై దృష్టి సాధించిన పోలీసులు



వీరఘట్టం, అక్టోబర్ 23 ప్రభాతవార్త:

ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా నడిపిన వాహనాలకు గతంలో విధించిన పెనాల్టీలపై వీరఘట్టం పోలీస్ శాఖ దృష్టి సారించింది. ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు స్థానిక ఎస్సై జి.కళాధర్ సిబ్బంది గురువారం మండల కేంద్రంలోని పలు కూడళ్ల వద్ద వాహనాలను తనిఖీలు చేపట్టారు. ముందుగా ఆ వాహనాలకు గతంలో ప్రభుత్వానికి చలానా రూపంలో చెల్లించవలసిన బకాయిలు ఏమైనా ఉన్నాయా అంటూ ఆరా తీశారు. ఒకవేళ ఉంటే వాటిని తక్షణమే చలానా రూపంలో చెల్లించే విధంగా చర్యలు చేపట్టారు. అదేవిధంగా వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలు ఉన్నవి, లేనివి కూడా పరిశీలన చేసి వాటిపై కూడా ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలను నడపాలని, అలాగే కారులో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, అతి వేగంగా వాహనాన్ని నడపరాదని, పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను ఎక్కించకూడదని ఎస్ఐ కళాధర్ వాహనదారులకు సూచించారు.

## ప్రజల కోసమే పోలీస్ : ఎస్సై పారినాయుడు

కంచిలి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:



ప్రజలు కోసం సేవలు అందించడమే పోలీసుల కర్తవ్యమని కంచిలి ఎస్సై పి.పారినాయుడు అన్నారు. గురువారం స్థానిక విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా పోలీస్ స్టేషన్ సందర్శించిన సందర్భంగా మాట్లాడారు. పోలీసులు ఎప్పుడు కఠినంగా ఉండరని ఉద్యోగంలో భాగంగా చెడు వ్యక్తులు మార్పు కోసం కఠినంగా వ్యవహరించక తప్పదని అన్నారు. మంచి వ్యక్తులతో ఎప్పుడు స్నేహంగా ఉంటారని చెప్పారు. ప్రజల కోసం ప్రాణాలు కూడా తెగించేది పోలీసు అని అన్నారు. విద్యార్థులకు పోలీస్ స్టేషన్ అంతా తిప్పి పోలీసు విధులను వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అబుదాబిలో యువకుడి మృతి



ఇచ్ఛాపురం, అక్టోబర్ 23 ప్రభాతవార్త

మండలం కేశుపురం పంచాయతీ సన్యాసిపుట్టుగ గ్రామానికి చెందిన మాసుపత్రి విజయ్ అబుదాబిలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. ఏడు నెలల క్రితం ఫిట్టర్ పని నిమిత్తం అబుదాబి వెళ్లిన విజయ్ మృతి చెందినట్లు మృతుడి అన్న బన్నీ ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. బన్నీ కూడా అక్కడే పని చేస్తున్నాడు. మృతుని తండ్రి మాసుపత్రి శంకర్ దినసరి కూలీ కాగా కొడుకు మరణవార్త విని కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకు రావాలని స్థానికులు, కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## సీతయ్య ఫౌండేషన్ అనాధలకు ఆశ్రయం కల్పిస్తోంది

కంచిలి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:



అనాధలకు ఆశ్రయం కల్పిస్తుంది సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమమని సోంపేట పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ వాసంశెట్టి లోవరాజు అన్నారు. గురువారం సోంపేట పోలీస్ స్టేషన్‌లో మండేటి కమల 30 సంవత్సరాలుగా సేవలు అందించి వయస్సు భారం కావడంతో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమెకు శేష జీవితం వృద్ధాశ్రమంలో సుఖంగా ఉండాలని ఆశ్రమంలో చేర్పించారు. సేవలు అందిస్తున్న వృద్ధాశ్రమం సహచర సభ్యులు సానా గణేష్, కిమ్మోజి డిల్లేశ్వరరావు, గుళ్ళ మోహన్‌రావు, గుళ్ళరమేష్‌లకు అభినందనలు తెలిపారు.

## ఉమా సోమనాథేశ్వరాలయంలో శివారాధనలతో శివ విశిష్టత



సరుబుజ్జిలి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:

మండలంలో సరుబుజ్జిలి గ్రామంలో గల ఉమా సోమనాథేశ్వరాలయంలో పరమశివుడికి ప్రీతికరమైన పవిత్ర మాసం దీపావళి ముగిసిన మరుసటి రోజే ప్రారంభమయ్యే మాసం కార్తీక మాసమని పురాతన పురాణాలు చెబుతున్నాయి. 'న కార్తీక సమో మాసః, న దేవం కేశవాత్పరం' అంటే కార్తీక మాసం వంటి పవిత్రమైనది మరొకటి లేదని అర్థం. ఈ మాసం శివుడి ఆరాధనకు అత్యంత ముఖ్యమైనదని, ఈ కార్తీక మాసం అక్టోబర్ 22 బుధవారం నుంచి నవంబర్ 20 గురువారం వరకు ఉంటుంది. ఈ మాసంలో భక్తులు శివనామస్మరణలో మునిగిపోతారు. ప్రతి ఉదయం పవిత్ర స్నానం చేసి, దీపదానం చేయడం, బిల్వ పత్రాలతో శివారాధన చేయడం అత్యంత పుణ్య ప్రదమైనదిగా భావిస్తారు. శివునికి బిల్వదళం సమర్పించడం ద్వారా జన్మజన్మల పాపాలు తొలగిపోతాయని నమ్మకం. దీపదానంతో కార్తీక మాసంలో ప్రతి రోజు దీపం వెలిగించడం లక్ష్మీ కటాక్షానికి కారణమవుతుందంటారు. బ్రహ్మ ముహూర్తంలో పవిత్ర జల స్నానం పాప విమోచనానికి దారి తీస్తుంది. ఈ మాసంలో నదుల్లో దీపదానం చేస్తే అతి పెద్ద పుణ్య ఫలం లభిస్తుంది. ఈ నెలలో చేసే సోమవార వ్రతాలు విశేష ఫలితాన్ని ఇస్తాయి. సాయంత్రం శివారాధన చేస్తే సకల దోషాలు తొలగుతాయని నమ్మకం. ఈ మాసంలో ప్రతి ఇంటి ముందు, తులసి వద్ద దీపాలు వెలిగిస్తే ఆ ఇంటిలో శాంతి, ఆనందం, సిరిసంపదలు స్థిరపడతాయి. అందుకే ఈ నెలను భక్తి, తపస్సు, దీపారాధన, దానధర్మాల మాసంగా పిలుస్తారు. కార్తీక మాసం ప్రత్యేకత ఏమిటంటే భక్తి, దీపం, స్నానం, వ్రతం, సేవ అనే ఐదు పదాల ద్వారా మనం శివునికి చేరవచ్చు.

ఈ మాసం అంతా శివమయమవుతుంది. శివనామస్మరణలో మనసును ముంచిదైతే మన పాపాలు, దుఃఖాలు, దోషాలు తొలగిపోతాయని పురాణాలు చెబుతున్నాయి.

## కారు చీకట్లో మెయిన్ రోడ్డు మలుపులు... మిగతా చోట్ల జిగి జిగేల్లు

### -ఇది వీరఘట్టం సెంట్రల్ లైటింగ్ దుస్థితి



వీరఘట్టం, అక్టోబర్ 23 ప్రభాతవార్త:

స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, శ్రీకాకుళం సుడా సంస్థ చైర్మన్ కొరికాన రవికుమార్ పుణ్యమా అంటూ వీరఘట్టంకు సెంట్రల్ లైటింగ్‌తో సరికొత్త హంగులు తీసుకువచ్చి అందరి అభిమానాన్ని చూరగొన్నారు. ఇంతవరకు బాగానే ఉంది. అయితే అగ్రహారం వీధికి వెళ్లే జంక్షన్‌లోను, మండల కేంద్రం వీరఘట్టానికి అత్యంత పెద్ద జంక్షన్ అయిన అంబేద్కర్ కూడలి వద్ద, అలాగే కొట్టుగుమడ గ్రామానికి వెళ్లే జంక్షన్ మలుపు వద్ద విద్యుత్తు లైట్లు లేకపోవడంతో ఆ ప్రాంతమంతా చీకటిమయమై ఇటు పాదచారులు, అటు వాహనదారులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎంతో రద్దీగా ఉండే ఈ మలుపులు వద్ద సరైన విద్యుత్తు లైట్లు లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. సెంట్రల్ లైటింగ్‌తో వీరఘట్టం జిగి జిగేల్ మని మెరిసిపోతూ వీరఘట్టం వెలిగిపోతుంది. అయితే ఈ ప్రధానమైన కూడళ్ల వద్ద విద్యుత్ కాంతులు లేకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఏర్పడింది. వీరఘట్టంలో రోజురోజుకు కుక్కలు గుంపు ఎక్కువ అవుతున్న తరుణంలో చీకట్లో ఏ కుక్క అయినా కాటు వేస్తుందో ఏమో అని ప్రజలు భయపడుతున్నారు. దీనిపై సుడా సంస్థ, పంచాయతీ అధికారులు దృష్టి సారించి మంచి కాంతులతో కూడిన విద్యుత్తు లైట్లును ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తూ పట్టుబడ్డ 36 మందిపై బైండోవర్ కేసులు




రాజాం, అక్టోబర్ 23 ప్రభాతవార్త

అక్రమ మద్యం అమ్మకాలను నియంత్రించే చర్యలలో భాగంగా రాజాం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గతంలో బెల్ట్ షాపులు నిర్వహించి పట్టుబడిన 8 మంది పాత నేరస్తులను బిఎన్ఎస్ఎస్ చట్టం 2023లో 129, అలాగే నేర నియంత్రణలో భాగంగా బిఎన్ఎస్ఎస్ చట్టంలో 128 సెక్షన్ ప్రకారం 22 మంది అనుమానిత వ్యక్తులను స్థానిక మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ మరియు తహసిల్దార్ సమక్షంలో హాజరుపర్చి బైండోవర్ కేసులు నమోదు చేయడంతో పాటు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు అపరాధ రుసుం, అలాగే పూచీకత్తుపై కేసులు చేయడం జరిగిందని రాజాం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఆర్.జై భీమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు రాజాం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బెల్ట్ షాపులు నిర్వహించి పట్టుబడిన, పాత నేరస్తులు అలాగే అనుమానిత వ్యక్తులు 139 మందికి బైండోవర్ చేసి, మరి ఎప్పుడు బెల్ట్ షాపులు ఏర్పాటు చేయవద్దని కౌన్సిలింగ్ చేశారు. ఈ సందర్భంలో ఎక్సైజ్ సీఐ జై భీమ్ మాట్లాడుతూ బెల్ట్ షాపులు ఎవరైనా నిర్వహించిన, అలాగే నాటు సారా తయారు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఇన్ఫోసిస్ సంస్థ ప్రాంగణ ఎంపికలో 248 మంది జిఎంఆర్‌టి విద్యార్థుల ఎంపిక

రాజాం, అక్టోబర్ 23 ప్రభాతవార్త:



ఇటీవల ఇన్ఫోసిస్ కంపెనీ నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో ఈ కళాశాల నుండి 248 మంది విధ్యార్థులు ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ జె.గిరీశ్ తెలిపారు. కళాశాలలో అకాడమిక్స్‌తో పాటు విద్యార్థుల నైపుణ్యాన్ని మెరుగు పరిచేందుకు వివిధ రకాల శిక్షణలు ఇవ్వటం వలన ఈ అద్భుత ఫలితాలు సాధించామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.ఎల్.వి.ఆర్.ఎస్.వి ప్రసాద్ తెలిపారు. ఒకే కంపెనీలో ఇంత పెద్ద మొత్తంలో విద్యార్థుల ఎంపిక పట్ల కళాశాల ప్లేస్‌మెంట్ విభాగాధిపతి కిరణ్ కుమార్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ అట్టాడ వెంకట రమణ మరియు వివిధ విభాగాధిపతులు విద్యార్థులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## భారత ప్రభుత్వం నుంచి టచ్ కంట్రోల్ ఎనలైజ్ పేటెంట్‌కు ఎంపికైన డా.చిల్లా పండు నాయుడు

శ్రీకాకుళం, అక్టోబర్, 24, ప్రభాతవార్త



రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం శ్రీకాకుళం ప్రాంగణం రసాయన శాస్త్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న డా.చిల్లా పండు నాయుడు భారత ప్రభుత్వం నుంచి టచ్ కంట్రోల్ ఎనలైజ్ పేటెంట్‌కు ఎంపికైనారు. ఈ "రక్త ప్రసరణలో రసాయన విశ్లేషణ అనే వైద్య పరికరం యొక్క డిజైన్‌కి సంబంధించినది. అంటే ఈ పరికరంలో టచ్ ద్వారా నియంత్రించగలిగే ఒక కొత్త రూపకల్పన అభివృద్ధి చేయబడింది. దీని ద్వారా రక్త నమూనాలోని రసాయన పదార్థాల (ఉదా: గ్లూకోజ్, యూరిక్ యాసిడ్, బిలిరుబిన్ మొదలైనవి) విశ్లేషణ చేయవచ్చు. టచ్ స్కిన్ ద్వారా నియంత్రణ పూర్తి చేయవచ్చు. ఇది డిజైన్ రిజిస్ట్రేషన్ కాబట్టి, పరికరానికి ఉన్న బాహ్య రూపకల్పన మీద హక్కు ఇవ్వబడింది, కానీ దాని సాంకేతిక ఆవిష్కరణ మీద కాదు. దీని చట్టబద్ధత 10 సంవత్సరాలు ఉంటుంది, అవసరమైతే 5 సంవత్సరాల పాటు పొడిగించవచ్చు. ఇది "టచ్ కంట్రోల్డ్ బ్లడ్ కెమిస్ట్రీ అనలైజర్" అనే వైద్య పరికరం యొక్క ఆకారం, డిజైన్ మరియు బాహ్య రూపానికి భారత ప్రభుత్వం మంజూరు చేసిన చట్టబద్ధ రక్షణ పత్రం. దీని ద్వారా ఇతరులు అదే రూపకల్పనను అనుమతి లేకుండా ఉపయోగించకూడదు. ఈ సందర్భంగా ఐఐఐటీ శ్రీకాకుళం డైరెక్టర్, ఏవో, పలువురు డీన్లు, అధ్యాపకులు మరియు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.